

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17 వ వసంతంలోకి దిగ్విజయంగా..

4 నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల చప్పుడు తెలంగాణ పత్రిక..

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 290 | ఎడిటర్ : బి. వెంకటేశం | శుక్రవారం, జనవరి,24, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


## సంక్షేమాన్ని ఓర్వలేక అవాకులు, చెవాకులు



హైదరాబాద్, జనవరి,23, తెలంగాణ పత్రిక : ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదోడి ప్రభుత్వం అని,మంచి చేసే ప్రభుత్వాన్ని కించపరుస్తూ వీధి గుండాలా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని ప్రతిపక్షాల నాయకులపై రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిఫైర్అయ్యారు. గురువారంతిరుమలాయ పాలెం మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో భాగం గా,మంత్రి పొంగులేటి మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగాజల్లేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పొంగులేటిమాట్లాడు తూ.. ఇందిరమ్మ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమాలను చూస్తూ..ఓర్వలేకప్రతిపక్షపార్టీ నాయకులు అవాకులు చెవాకులు పేలు తున్నారని మండిపడ్డారు. మంచిని గుర్తించలేని ప్రతిపక్షాలు ఏవైతే ఆరోపణలు చేస్తున్నాయో, గత పదిసంవత్సరాల పాలనలో, గ్రామ సభలు ఏర్పా టు చేసి ప్రజల సమస్య లు తీర్చగలిగారా, నూతన రేషన్ కార్డులు అందించారా,నివాసం ఉండేందుకు ప్రజలకు ఇండ్లు నిర్మించారా అని ప్రశ్నించారు.

## హైదరాబాద్‌లో మరో... డేటా సెంటర్

దావోస్,జనవరి,23: పెట్టుబడులు, మౌలిక సదుపాయాలలో ప్రపంచ అగ్రగామి సంస్థ బ్లాక్‌స్టోన్ హైదరాబాద్‌లో డేటా సెంటర్ ఏర్పాటుకు ఒప్పందం చేసుకుంది. 150 మెగా వాట్ల డేటా సెంటర్ సదుపాయాన్ని ఏర్పాటు చేయనుంది. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ లో బ్లాక్‌స్టోన్ లూమినా (బ్లాక్‌స్టోన్ యొక్క డేటా సెంటర్ విభాగం) తో పాటు జేసీకే ఇన్‌ఫ్రా ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ప్రతిపాదిత డేటా సెంటర్ ?4,500 కోట్ల వరకు పెట్టుబడి పెడుతుం ది. ఇంధన సామర్థ్యం, అధునాతన శీతలీకరణ వ్యవస్థలు, సైబర్ భద్రతా ప్రోటోకాల్ అవసరాలకు సంబంధించి ఏఐ ఆధారిత సేవలను ఈ డేటా సెంటర్ అందిస్తుంది. బ్లాక్‌స్టోన్ లుమి నా ప్రపంచం లోని ప్రముఖ క్లౌడ్ మౌలిక సదుపాయాల ప్రొవైడ ర్లలో కీలకంగా ఉంది. ఈ కంపెనీ ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవటంతో మిగతా విదేశీ కంపెనీలు సైతం తెలంగాణ వైపు చూస్తున్నాయి.

ప్రపంచ దిగ్గజ సంస్థలకు తెలంగాణ గమ్యస్థానంగా మారనుంది. దీంతో పాటు.. అత్యాధునిక సోలార్ సెల్స్,మాడ్యూల్స్ తయారీ యూనిట్ స్థాపించేందుకు మైత్రా ఎనర్జీ గ్రూప్ కంపెనీ అక్షత్ గ్రీన్ టెక్ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది.



### హైదరాబాద్‌లో.. సోలార్ సెల్స్ తయారీ యూనిట్

### బ్లాక్ స్టోన్ రూ. 4,500 కోట్ల పెట్టుబడులు...

### సోలార్ సెల్స్ తయారీ యూనిట్ - రూ.7000 కోట్ల పెట్టుబడులు

ఈ కంపెనీ హైదరాబాద్‌లో 6.9 గిగావాట్ల సోలార్ సెల్స్ మరి యు 6.9 గిగావాట్ల సోలార్ మాడ్యూల్స్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేస్తుంది. ఈ ప్రాజెక్టుపై రూ.7,000 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. దాదాపు 2,500 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. స్థానికంగా మరింత మందికి ఉపాధి లభిస్తుంది. దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సారధ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్ర నిధుల సమక్షంలో అక్షత్ గ్రీన్‌టెక్ తో (మైత్రా గ్రూ ప్) అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ కంపెనీ తరపున డైరెక్టర్ గిరీష్ గెల్లి ఈ సమావేశా నికి ప్రాతినిధ్యం వహించారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవలే క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీని ప్రకటించింది.



## రాహుల్ గాంధీకి అనారోగ్యం.. ఎన్నికల ర్యాలీ రద్దు..

న్యూఢిల్లీ,,జనవరి,23: కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీఅనారోగ్యం పాలయ్యారు. దీంతో ఎన్నికల ప్రచారాన్ని రద్దు చేసుకున్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గురువారంముస్తఫాబాద్‌లో ఎన్నికల ప్రచారాన్ని రాహుల్ గాంధీ నిర్వహించాల్సి ఉంది. అయితే అనా రోగ్యం కారణంగా వైద్యుల సూచన మేరకు ఈ ప్రచార సభ రద్దైందని కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ తెలిపారు. శుక్రవారం మాది పూర్‌లో రాహుల్ గాంధీ ఎన్నికల ర్యాలీ షెడ్యూల్ ప్రకారం జరుగుతుందని చెప్పారు. భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించే అవకాశం ఉందని అన్నారు.

## ప్రభుత్వ పథకాలు అర్హులకే అందిస్తాం


### - రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్

హైదరాబాద్,,జనవరి,23: ప్రభుత్వంఅమలు చేస్తున్న...చేయబోతున్న ప్రజా సం క్షేమ పథకాలను నిజమైన అర్హులకే అందిస్తామనిరాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి సీ.దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం అందోలు మండల పరిధిలోని నేరడిగుంటలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభకు హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్థులతో కలుపుగోలుగా మాట్లాడి,వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ఎవరు అధైర్య పడొద్దని ఆయన అన్నారు.గతపదేండ్లలో రేషన్‌కార్డులు ఇవ్వకుండా గత ప్రభుత్వం విస్మరిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిఒక్కరికి రేషన్‌కార్డును అందించేందుకు చర్యలు తీసుకుందన్నారు. ఈ నెల 26 నుంచి రైతు భరోసా కింద పెట్టుబడి సాయంగా ఎకరానికి రూ. 12వేలను రెండు విడతలో జమ చేస్తామన్నారు. రేషన్ కార్డుల జారీ, రైతు ఆత్మీయభరోసా, ఇందిరమ్మ ఇండ్లను కూడా అర్హులను అందిస్తామ న్నారు.ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని, పరిష్కరించేందుకు గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్డీఓ పాండు,మెప్మా పీడి గీత,తహశీల్దార్ విష్ణు సాగర్,ఎంపీడీఓ రాజేష్,రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి,కాంగ్రెస్ నాయకులు మల్లప్పతో పాటు తదితరులు పాల్గొన్నారు.




## మావోయిస్టుల కోసం జల్లెడ పడుతున్న భద్రతా బలగాలు

హైదరాబాద్,జనవరి,23,తెలంగాణ పత్రిక: ఛత్తీస్‌గఢ్‌లో గరియాబాద్ ఎన్‌కౌంటర్ తర్వాత అడవుల్లో భద్రతా బలగాలు కూంబింగ్ ముమ్మరం చేశాయి. అడవులను జల్లెడ పడుతున్నాయి. మావోయిస్టులను అమర్చిన బాంబులను ఒక్కొక్కటిగా నిర్వీర్యం చేస్తున్నాయి. తాజాగా.. గురువారం బీజాపూర్‌లో ఓ బాంబును గుర్తించి పేల్చివేశారు. భద్రతా బలగాలపై దాడులు చేసేందుకు అడవుల్లోని పలు ప్రాంతాల్లో మందుపాతరలను పాతిపెడతారని పోలీసులు పేర్కొన్నారు. కొన్ని రోజుల క్రితం భద్రతా బలగాల కాన్వాయ్‌ను లక్ష్యంగా చేసుకొని మావోయిస్టులు మందుపాతరలు అమర్చడంతో ఏడుగురు జవాన్లు, ఒక డ్రైవర్ మరణించారు.



## రెండు రోజులు.. మరింత చలి..




(తెలంగాణ పత్రిక బ్యూరో) జనవరి23: ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాల్లో 10 డిగ్రీలలోపు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఆయా జిల్లాల్లో అక్కడక్కడ చలిగాలులు వీస్తాయని,రాబోయే మూడురోజులు అక్కడక్కడ ఉదయం వేళల్లో పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. రెండురోజుల పాటు పలుచోట్ల సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టే ఛాన్స్ ఉందని చెప్పింది. రాబోయే కొద్దిరోజులు పొడి వాతావరణం ఏర్పడుతుందని హెచ్చరించారు.ఇదిలా ఉండగా రాష్ట్రంలో పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 30 డిగ్రీల వరకు నమోదవుతుండగా,కనిష్ఠ ఉష్ణోగ్రతలు పలు జిల్లాల్లో 5 డిగ్రీలకు పడిపోతాయని పేర్కొంది.

చలి కాలం, ప్రాణాలను బలి కోరే ప్రమాదం ఉందంటున్నారు డాక్టర్లు. ఉదయం మార్నింగ్ వాకింగ్, జాగింగ్, రన్నింగ్ లాంటివి ఆపాలని,ఎండ వచ్చాకే ఎక్సర్‌సైజులు చేయాలని వైద్యుడు సూచిస్తున్నారు. నీటిశాతం ఎక్కువగా ఉండే సీజనల్ పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు, తృణధాన్యాలతో చేసిన ఆహార పదార్థాలకు ప్రాధాన్యం ఇవ్వాలని చెబుతున్నారు. చలి తీవ్రతను బట్టి వృద్ధులు, రోగులతో పాటు చిన్న పిల్లలను కూడా జాగ్రత్తగా చూసుకోవాలి

## లంచం ఇచ్చినా... కేసు ఎందుకు పెట్టావ్..?

### సీఐతో వ్యక్తి వాగ్వాదం..! ఆడియో వైరల్..




(తెలంగాణ పత్రిక బ్యూరో) కరీంనగర్ జిల్లా జనవరి23 ? కరీంనగర్ జిల్లా జమ్మికుంట సీఐ రవితో ఓవ్యక్తి మాట్లాడిన ఆడియో వైరల్ గా మారింది. సాబీర్ అనే వ్యక్తి సీఐ రవికి 3 లక్షల రూపాయలు లంచం ఇచ్చాను అనే సారాంశం ఆ ఆడియోలో ఉంది. లంచం తీసుకుని కూడా తనపై ఎఫ్ఐఆర్ ఎలా నమోదు చేశారంటూ అతడు అడిగాడు. సాబీర్అనే వ్యక్తి సీఐతో మాట్లాడిన ఆడియో కాల్ వైరల్ గా మారింది.సీఐ రవి 3లక్షల రూపాయలు లంచం తీసుకుని కేసు నమోదు చేయడాన్ని సాబీర్ అనే వ్యక్తి సోషల్ మీడియాలో ఓ ఆడియోని వైరల్ చేస్తున్నాడు.

సీఐ, సాబీర్ మధ్య జరిగినట్లుగా చెబుతున్న సంభాషణకు సంబంధించిన ఆ ఆడియో క్లిప్ ఇప్పుడు రాష్ట్రమంతా సంచలనంగా మారింది. జమ్మికుంట సీఐ రవి, స్థానికంగా నివాసం ఉండే సాబీర్ మధ్య సంభాషణ ఈ విధంగా జరిగింది. ఓ కేసు విషయంలో సీఐకి 3 లక్షలు ముట్టజెప్పినట్లుగా ఆ ఆడియో సారాంశం. డబ్బులను నేరుగా తాను ఉండే గదిలోని బాత్రూమ్ లో ఒక డబ్బా కింద పెట్టి వెళ్లాలని సీఐ సూచన చేశారని, ఆయన సూచన మేరకే డబ్బులు తాను అక్కడ పెట్టానని సాబీర్ చెబుతున్నాడు. అంతేకాదు, ఆ డబ్బులు అక్కడ పెట్టడాన్ని తాను స్పై కెమెరా ద్వారా రికార్డ్ చేసినట్లుగా సాబీర్ వెల్లడించాడు. వీరిద్దరి మధ్య దాదాపు 10 నిమిషాల పాటు సంభాషణ జరిగింది. ఆ ఆడియోలో సాబీర్ అనే వ్యక్తి సీఐని ప్రశ్నించడం, సీఐ రవి తడబడుతూ సమాధానం చెప్పడం, ఇరువురు 10 నిమిషాల పాటు నిరంతరం మాట్లాడుకోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఇప్పుడీ ఆడియో వైరల్ గా మారింది. సీఐ, సాబీర్ మధ్య సంభాషణ స్థానికంగా సంచలనంగా మారింది. ఈ వ్యవహారం ఉన్నతాధికారుల వరకు వెళ్లింది. దీంతో ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. అసలేం జరిగిందో తెలుసుకునే పనిలో పడ్డారు...

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు




చొప్పదండి, తెలంగాణ పత్రిక, జనవరి 23 మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు, మహనీయులు నేతాజి సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేతాజీ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా చేసిన పోరాటంలో సుభాష్ చంద్రబోస్ గారి త్యాగం మరువలే నిదన్నారు. వారికి మొదటి ప్రాధాన్యత దేశం మాత్రమేనని తర్వా తనే నేను, నా కుటుంబం అనుకునే గొప్ప మహోన్నత వ్యక్తిత్వం కలవారన్నారు. దేశం కోసం చావడానికైనా సిద్ధంగా ఉండాలని, లేకుంటే దేశంలో బ్రతికే హక్కు ఎక్కడిదన్న గొప్ప దేశ భక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు.
కార్యక్రమంలో డీసీసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేశ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్ , వొళ్ళల కృష్ణహరి, గుర్రం రమేష్ గౌడ్, మునీగాల సుధాకర్ గౌడ్, నేరుమాట్ల మల్లేశం,తొడేటి డేవిడ్, దుస కైలాషపతి, పఖూరి ప్రసాద్, చికట్ల గంగరాజు, యమ తిరుపతి,అజయ్ బాబు, కృతం పురుషోత్తం, ఆకుల సురేష్ , జహంగీర్, నెంబర్ కనకయ్య,రజాక్,గడమల్ల గంగారం, ఇరుకుల్ల సంతోష్, బండారి రాజేష్,గొల్లె సంపత్,కల్యాణపు శ్రీనివాస్, ఇసారపు అజయ్, తోడేటి విద్యా సాగర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# భార్య భర్తల పంచాయతిలో ఇరువార్గాలు దాడి

తెలంగాణ పత్రిక జనవరి 23 దండేపల్లి: దండేపల్లి లో పోలీస్ స్టేషన్ పరదీలో గ్రామ కోఆపరేటివ్ ఆఫీసు బిల్డింగ్ వద్ద బుధవారం ఇరువర్గాల మద్యలో జరిగిన పంచాయతీ గోడవకు దారితీయగా. ఇట్టి పంచాయతికి సంబందించిన వివరాల్లోకి వెళితే వెల్గనూర్ గ్రామానికి చెందిన చుంచు లక్ష్మీనారాయణ కూతురు తిరుమల వివాహము 2011 వ సంవత్సరంలో దోనూర్ గ్రామస్థుడు అయిన ముత్యం కమలాకర్ తో జరిగినది. పెళ్లి అయిన కొన్ని సంవత్సరల తర్వాత ముత్యం కమలాకర్ సింగరేణి ఉ ద్యోగం రాగా, అతని భార్యకు పిల్లలు పుట్టడం లేదనే నెపంతో ఆమెను వేదింపులకు గురి చేయగా, సుమారు రెండు సంవత్సరల నుండి వెల్గనూర్ లోని ఆమె తల్లిగారింటి వద్దనే ఉంటున్నది.ఇట్టి విషయం గురించి ఆమె తండ్రి అయిన చుంచు లక్ష్మీనారాయణ, అతడు దండేపల్లి గ్రామంలో కోఆపరేటివ్ ఆఫీసు బిల్డింగ్ వద్ద ఇరువర్గాల మద్యలో పంచాయతీ నిర్వహించగా, ఇట్టి పంచాయతీ లో ముత్యం కమలాకర్ చెందిన చుంచు లక్ష్మీనారాయణ కూతురు తిరుమలను కాపురానికి తీసుకపోవడానికి ఒప్పుకోలేదు అని మరియు పంచాయతీ మళ్లీ 10 రోజులకు పంచయతి వాయిదా పెట్టినారు అనే కోపంతో చుంచు లక్ష్మీనారాయణ, నిందితుల ప్రోద్బలంతో 1) చుంచు జగదీష్, 2) చుంచు రాకేశ్, 3) కన్నూరి తేజ, 4) దహాగామ లక్ష్మీనారాయన, 5) పైడిపల్లి రాజకుమార్, ముత్యం కమలాకర్, అతని కుటుంబ సభ్యులు మరియు వారి తరుపున వచ్చినా



పెద్ద మనుషులను 1) ముత్యం కమలాకర్, 2) ముత్యం వెంకటస్వామి, 3) లాక్కెరసు గణేష్, 4) బిళ్లకురి శంకరయ్య అడ్డగించి వారిని కర్రలు, రాళ్ళతో కొట్టి గాయపర్చినారు. ఇట్టి విషయం గురిచి దండేపల్లి పోలీస్ వారు అరెస్ట్ చేస్తారు అనే బయముతో నిందితులు గురువారం వెల్గనూర్ నుండి ముత్యంపేట మీదుగా మంచెరియల్ కు దస్టర్ కార్ %చీశీ. ఞూ28ణ=%-2828 గల ధానిలో చుంచు జగదీష్, చుంచు రాకేశ్, కన్నూరి తేజ లము మరియు %జుతీఅస్త్రు ఝుతీ చీశీ. ూ19జీ%4456 గల దానిలో పైడిపల్లీ రాజకుమార్ మరియు దహాగామ లక్ష్మీనారాయణ, వెళ్ళు చుండగా ముత్యంపేట బస్ స్టేజ్ వద్ద పట్టుకోవడం జరిగింది. పరారీలో ఉన్న మిగితా నిందితులను గుర్తించి పట్టుకుని విచారణ జరిపి, అట్టి గోడవలో పాల్గొన్నట్లైతే వారిని కూడా రిమాండు కి తరలిస్తామని సిఐ .ఎస్ఐ తెలియజేయడమైనది.,,

# సింగరేణి పాఠశాలల సెక్రెటరీ కొత్తగూడెం జి,శ్రీనివాస్ ఎస్సి హై స్కూల్ ఏయి డెడ్ కళ్యాణ్ ఖని సందర్శన



మందమర్రి టౌన్ జనవరి 23 (తెలంగాణ పత్రిక): సింగరేణి పాఠశాలల సెక్రటరీ కొత్తగూడెం శ్రీ జి శ్రీనివాస్ ఎస్సీ హై స్కూల్ ఎయిడెడ్ కళ్యాణి ఖని సందర్శించి పాఠశాలలోని తరగతుల నిర్వహణ మరియు విద్యార్థుల హాజరు భోజన వసతులు మొదలగునవి పరిశీలించి సంతృప్తి చెందారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణ సాధించి ఎక్కువ గ్రేడ్ పాయింట్స్ సాధించాలని విద్యార్థులకు వివరించారు ఈ సందర్భంగా పాఠశాలల్లోని వివిధ విభాగాలలోని పనితీరును పరిశీలించి వివిధ రంగాలలో బహుమతులు సాధించిన విద్యార్థులను ప్రశంసించడమే కాకుండా వారికి బహుమతులతో ప్రోత్సహించారు ఈ సందర్భంగా పాఠశాలలోని మధ్యాహ్నం భోజనాన్ని పిల్లలకు వడ్డించడమే కాకుండా స్వయంగా రుచి చూశారు ఇటీవల జరిగిన సీఎం కప్ మరియు సైన్స్ ఒలంపియాడ్ లో ప్రతిబి కనపర్చిన విద్యార్థులకు బహుమతులు ఇచ్చారు పాఠశాలలో కర్మచారినిగా పనిచేస్తున్న శ్రీమతి కమలా ని మధ్యాహ్న భోజనం వండుతున్న సిబ్బందిని శాలువాతో సత్కరించి వారి సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీ ఏస్ శ్యాంసుందర్ హెడ్మాస్టర్ జె పురుషోత్తం,పాఠశాల సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది

# కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజాపాలనపై చిత్తశుద్ధి లేదు

## బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కోడె రమేష్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 23:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడె రమేష్ పత్రిక పెట్టడం ద్వారా తెలియజేస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో అధికార పీఠాన్ని ఎక్కి ఇచ్చిన ఆరు గ్యారెంటీ లోనూ ఏ ఒక్కటి నిబద్ధతతో అమలు చేయలేదు కాంగ్రెస్ పార్టీ అధికారమే పరమావధిగా ఇచ్చిన హామీలను అమలు చేసే సత్తా లేక దరఖాస్తుల పేరుతో రాష్ట్ర ప్రజలను అయోమయానికి గురిచేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడానికి తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని రమేష్ పేర్కొన్నారు వంద రోజులలో 6 గ్యారంటీలను అమలు చేస్తామన్నా రేవంత్ రెడ్డి ప్రభుత్వం 400 రోజులు గడచిన ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చెయ్యలేని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో ప్రజాపాలన దరఖాస్తులలో మరియు సమగ్ర కుటుంబ సర్వేలో ప్రతి ఒక్కరు పూర్తి సమాచారాన్ని ఇచ్చినప్పటికీ అర్హులను



గుర్తిం చడంలో ప్రభుత్వ వైఫల్యమా ప్రభుత్వ యంత్రంగా వైఫల్యమా అర్థం కాని పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు అయోమయానికి గురవుతున్నారు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజాపాలనపై చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారందరినీ గుర్తించడంలో విధులు సక్రమంగా నిర్వహించని అధికారులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకొని అర్హులైన వారందరికీ ప్రభుత్వ ప్రకటించిన పథకాలన్నింటి అందించేలగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోడె రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## తెలంగాణ పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన నాగేష్ నాయక్, రవిబాబు..



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 23, (తెలంగాణ పత్రిక):శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్ అధ్యక్షుడు నగేష్ నాయక్ మరియుహా ఎమిగోస్.ఐఏఎస్ కోచింగ్ సెంటర్ నిర్వాహకులుహా హై కోర్ట్ అడ్వొకేట్హా రవిబాబుహా చేతుల మీదుగా తెలంగాణ పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్బంగాహా అధ్యక్షుడు నగేష్ నాయక్ మాట్లాడుతూ నిజం మా విజన్హా అంటు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల సమస్యలను నిర్భాయంగా రాస్తున్న పత్రికహా తెలంగాణ పత్రికహా
సమాజానికి ఉపయోగపడే వార్తలు రాస్తూ తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సొంతం చేకున్న పత్రిక అనిహా ఇంకా ముందు మంచి వార్తలు రాస్తూ ప్రతి ఒక్క రికి చేయూత నివ్వాల్సిందిగా కోరుతున్నను అని అన్నారు అదేవిధంగాహా అడ్వోకేట్ రవిబాబు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి క్షణ క్షణం అనుక్షణం కృషి చేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో తెలంగాణ పత్రిక నిష్పక్ష పాతంగా ముందుకు వెళు తుందని తెలంగాణ పత్రిక యాజమాన్యానికిమా సోదరుడు తెలంగాణ పత్రిక రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ రాజా రవి,కి మరియు సిబ్బందికి విలేకరులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని అన్నారు..

# గ్రామ సభలకు విశేష స్పందన

## - దశాబ్దాల సమస్య నారాయణపూర్ రిజర్వాయర్ ప్రాజెక్ట్- నారాయణపూర్, ముంపు బాధితులను ఆదుకుంటాం:- ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం

గంగాధర జనవరి 23 (తెలంగాణ పత్రిక) :గంగాధర మండలం మధురనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ.. గంగాధర మండలంలోని నారాయణపూర్ ప్రాజెక్టు సమస్య దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న ప్రభుత్వాలు మారిన, పాలకులు మారిన ప్రాజెక్టు అభివృద్ధిపై ఎవరు దృష్టి సారించలేదు అని చాలామంది నారాయణపూర్ గ్రామం నుండి ఎమ్మెల్యేగా గెలిచిన వారు ఉన్నా కూడా నారాయణపూర్ ముంపు సమస్య పరిష్కారం కాలేదు అని నారాయణపూర్ గ్రామ ముంపు సమస్యలను పరిష్కరించి ఆదుకుంటాము అని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లోని పెండింగ్ ప్రాజెక్టులను అన్నిటినీ పూర్తి చేసి, చివరి మడి వరకు సాగునీరు అందజేస్తాం.గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందజేయడానికి ప్రభుత్వం గ్రామ సభలను నిర్వహిస్తోంది అని గ్రామాల్లో నిర్వహిస్తున్న సభలకు విశేష స్పందన లభిస్తోంది అని తెలిపారు.గత పదేండ్లలో అప్పటి ప్రభుత్వం ఒక్క గ్రామ సభను కూడా నిర్వహించలేదు, అని పేర్కొన్నారు. ప్రజలు ఎవ్వరూ అసత్యపు ప్రచారాన్ని నమ్మి ఆందోళనకు గురికావద్దు, అని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని అన్నారు. చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ ప్రకటనను మంత్రి ఉత్తంకుమార్ చేశారు అనినారాయణపూర్ ప్రాజెక్టును పూర్తి చేస్తామని, నారాయణపూర్ గ్రామాన్ని ముంపు గ్రామంగా తీసుకుంటామని ప్రకటించి ఇక్కడి ప్రజలకు భరోసా కల్పిస్తామని చెప్పారు. చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధికి



సహకరిస్తామని ప్రకటించిన మంత్రులు మొత్తం కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ కు నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.గంగాధర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, సత్తు కనుకయ్య, కంకణాల రాజగోపాల్ రెడ్డి ,బుర్గు గంగన్న, అట్లా రాజశేఖరరెడ్డి,దోర్నాల శ్రీనివా సరెడ్డి, రాచమల్ల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్,డైరెక్టర్లు రుద్ర మల్లేశం, పెంచాల చందు, మంత్రి మహేందర్, పడితే పల్లి కిషన్, కొల ప్రభాకర్, గంగాధర సుదర్శన్,మ్యాక వినోద్,వేముల అంజి , గుజ్జుల బాపురెడ్డి, బత్తిని సత్తయ్య, నగేష్, మేర్జ కొండయ్య,కోల పురం లక్ష్మణ్, అల్వాల తిరుపతి, రామ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు వొడ్నాల యగ్నేష్, రోహిత్ రెడ్డి, అనిల్ , సంపత్ అంగిరేకుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల కోసం పలు కీలక వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి..

హుజురాబాద్ జనవరి 23 (తెలంగాణ పత్రిక) హుజురాబాద్ నియోజకవర్గంలోని చల్లూర్ గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి , గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం తీరును తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. దరఖాస్తుల సమస్య ప్రజలు ఎన్ని దఫాలుగా దరఖాస్తులు పెట్టుకోవాలి? ప్రతి దరఖాస్తుపై 30-40 రూపాయల ఖర్చు అవుతోంది. ఇది ప్రజలకు ఆర్థిక భారంగా మారింది. అన్నారు. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ చేయకపోవడం వల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రుణమాఫీపై విమర్శలు:రేవంత్ రెడ్డి రుణమాఫీ పూర్తయిందని చెబుతున్నా, చల్లూర్ గ్రామంలో 50% రైతులకు రుణమాఫీ ఇప్పటికీ అమలు కాలేదు.అన్నారు.రుణమాఫీపై ప్రభుత్వా నికి నిజాయితీ ఉంటే, రాష్ట్రవ్యాప్తంగా అందరికీ జరిగిన రుణమాఫీ వివరాలను శ్వేతపత్రం ద్వారా విడుదల చేయాలి, అని 2 లక్షల రుణమాఫీ హామీ వెంటనే వెంటనే ఇంకా 50% మందికి ఇవ్వాలన్నారు. రైతు సమస్యలు వానకాలం మరియు యాసంగి రైతుబంధు డబ్బులు ఇంకా అందలేదు. రైతులు ప్రభుత్వం తీరుపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు, అని తెలిపారు. రైతు భరోసా పథకాన్ని వానకాలం, యాసంగి కలిపి ఎకరానికి రూ.15,000 ఇవ్వాలని డిమాండ్ చేసారు.ఇళ్ల సమస్యలు: ఎస్సీ, ఎస్టీ లకు రూ.6 లక్షల ఇళ్ల హామీ ఇస్తామని చెప్పి, ఇప్పటివరకు అమలు చేయలేకపోయారు.అర్హులైన పేదలందరికీ ఇళ్లను మంజూరు చేయాలని కోరారు. రేషన్ కార్డులపై విమర్శలు: రేషన్ కార్డుల విషయంలో ఆదాయం పరిమితి పెంచినా, అర్హులందరికీ కార్డులు అందడం లేదు. ఇది ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం,అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. పెన్షన్లలో వివక్షఎన్నికల ముందు రూ.4,000 పెన్షన్ హామీ ఇచ్చి, అమలు




చేయకపోవడం తగదని,ఇతర రాష్ట్రాల్లో పెన్షన్ అమలు జరుగుతున్నా, తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని తెలిపారు.ప్రజా వ్యతిరేక పాలన ప్రస్తుత ప్రభుత్వం మోసాలపై ఆధారపడి ప్రజలనువిస్మరించింది. ప్రజాసమస్యలను ప్రశ్నించే వారిపై అరెస్టులు చేయడం ప్రజా వ్యతిరేక పాలనకు నిదర్శమన్నారు. మహిళా సంక్షేమం:"మహిళల కోసం హామీ ఇచ్చిన మహాలక్ష్మి పథకాన్ని అమలు చేయకపోవడం చాలా బాధాకరమని, ప్రభుత్వం ప్రజల డబ్బులను దుర్వినియోగం చేయడం ఆపాలని . రైతులు, కూలీలు, పేదలు, మహిళల సమస్యలను పట్టించుకొని వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేసారు.లేనిపక్షంలో ప్రజా పోరాటాలు మరింత ఉధృతంగా సాగుతాయి,అని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజి మార్కెట్ చెర్మెన్ వాలా బాలకిషన్ రావు, వీణవంక సింగల్ విండో చెర్మెన్ విజయ్ భాస్కర్ రెడ్డి,మాజి ఎంపీపీ రేణుక తిరుపతి రెడ్డి,మాజి జడ్పీటీసీ మాడ వనమాల సాదవ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల బిజెపి కార్యాలయంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:-జనవరి 23:-నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఈరోజు నేరేడు చర్ల బిజెపి కార్యాలయంలో చంద్రబోస్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకురాలు, హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్ల శ్రీలతరెడ్డి మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ ఆశయాలను ఆలోచనలను సాధించే దిశలో యువత ఎల్లప్పుడూ సిద్దంగా ఉండాలని తెలియజేశారుపట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు నేతాజీ ని ఆదర్శంగా తీసుకోవాలని అందరూ దేశ ఐక్యతకు పాటుపడాలని, తెలియజేయగా మండల అధ్యక్షులు గొడ్డేటి పవన్ కుమార్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం సాధించడంలో సుభాష్ చంద్రబోస్ త్యాగాన్ని ధైర్యాన్ని కొనియాడారుఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ బాల వెంకటేశ్వర్లు జిల్లా కౌన్సిల్ మెంబర్స్ సంకలమద్ది సత్యనారాయణరెడ్డి పార్తనబోయిన విజయ్ కుమార్ పట్టణ ఉపాధ్యక్షులు ఉరిమళ్ళ రామమూర్తి , జూలూరి అశోక్ , మండల ప్రధాన కార్యదర్శి పగిడి శ్రీనివాస్ , పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్ రెడ్డి ,మండల, పట్టణ బూత్ అధ్యక్షులు పుల్లెంల సతీష్ గౌడ్ , ఏమిరెడ్డి శంకర్ రెడ్డి కాలం నాగయ్య , ఎడవల్లి సైదిరెడ్డి , కాల్వ సైదులు కిరణ్ కుమార్ మరియు కార్యకర్తలు కటికోల వినయ్ గౌడ్ , దేవిరెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు పథకాలు అందేలా చూస్తాం మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి



సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 23: సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియజకవర్గంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన లబ్ధిదారుల ఎంపికలో అర్హులకు పథకాలు అందేలా చూస్తామని మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి అన్నారు.గురువారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మున్సిపాలిటీలోని 15, 16,17,1819,వార్డులలో నిర్వహించిన ప్రజాపాలన వార్డు సభలలో మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లీ అర్చన రవి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి పాల్గొని దరఖాస్తులను పరిశీలించి,అర్హులైన వారి వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని గత పది సంవత్సరాల నుంచి ఇవ్వని రేషన్ కార్డులను పెద ప్రజలకు ఇవ్వాలని సదుద్దేశంతో ఈ నెల 26 నుండి రేషన్ కార్డుతో సహా ఇతర పథకాలకు శ్రీకారం చుట్టిందన్నారు.నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా పథకాలకు అర్హులైన అందరి దగ్గర నుండి దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.

# సంపాదకీయం

## వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించేందుకే

చారిత్రాత్మక రైతు ఉద్యమం జరిగి మూడు సంవత్సరాలు దాటింది. 13 మాసాల పాటు ఢిల్లీ పరిసరాలు కేంద్రంగా దేశవ్యాప్తంగా జరిగిన పోరాటం ముగింపు సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఎస్‌కెఎమ్ నాయకత్వానికి రాతపూర్వకంగా హామీ ఇచ్చింది. అప్రజాస్వామికంగా తెచ్చిన మూడు చట్టాలు రద్దు చేస్తామని, సి2౦50 శాతం మద్దతు ధరలు చట్టం చేస్తామని, విద్యుత్ చట్ట సవరణ బిల్లు రైతు సంఘాలతో చర్చించి నిర్ణయిస్తామని, ఉద్యమం సందర్భంగా అసువులు బాసిన రైతు కుటుంబాలకు పరిహారం ఇస్తామని ఎస్‌కెఎమ్ నాయకత్వానికి రాతపూర్వకంగా ఇచ్చింది. చట్టాలను వెనక్కి తీసుకుంది. మిగతా హామీలను అమలు పరచకుండా మూడు చట్టాల రూపకర్తలతోను, ఆ విధానాల మద్దతుదారులతోనూ కమిటీని ఏర్పాటు చేసింది. వ్యవసాయ అనుబంధ రంగాలన్నిటిలో అదానీ, అంబానీ కంపెనీల ఉద్యోగులను సలహాదారులుగా నియమించింది. మూడవసారి ఏర్పడిన మోడీ ప్రభుత్వం కొత్తగా మూడు పథకాలను ప్రకటించింది. ఈ మూడు పథకాల సారాంశం మొత్తం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడమే ధ్యేయంగా ఉన్నాయి. వాస్తవానికి రద్దయిన చట్టాల కన్నా ఘోరంగా ఉన్నాయి. ఈ స్థితిలో ఎస్‌కెఎమ్ నాయకత్వం మరొక దీర్ఘకాల ఉద్యమానికి సన్నద్ధం అవుతున్నది. ఈ క్రమంలో రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 14న చర్చలకు సిద్ధమయింది. డిజిటల్ రంగంలో విద్య, ఆరోగ్యం, ఆర్థిక, రిటైల్ రంగాలలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని పేర్కొంది. సాంప్రదాయ వ్యవసాయాన్ని సాంకేతిక వ్యవసాయంగా మార్చడం లక్ష్యంగా ప్రకటించింది. మన వ్యవసాయ రంగం ప్రపంచంలో పాడి, జ్యూట్ పప్పుధాన్యాలు ఉత్పత్తిలో మొదటి స్థానంలో, గోధుమ, వరి, వేరుశనగ, కూరగాయలు, పళ్ళు, పత్తి, చెరకు ఉత్పత్తిలో రెండవ స్థానంలో ఉన్నప్పటికీ%8౦%చిన్న కమతాల వల్ల సరిపడా ఆదాయం రావడంలేదని పేర్కొంది. వాతావరణ సస్యరక్షణ, సాగునీటి వ్యవస్థ, అధిక ఎరువుల వాడకం సమస్యలు ఎదుర్కొంటున్నదని డిజిటల్ టెక్నాలజీతోనే సంపూర్ణ అభివృద్ధి సాధ్యం అవుతుందని పేర్కొంది. ప్రతి గ్రామంలో బకెటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని అందులో రైతులందరినీ గ్రూప్‌గా ఏర్పరచాలని చెప్పింది. మూడు సంవత్సరాలలో 11 కోట్ల కుటుంబాలను ఈ గ్రూపుల్లో చేర్చడమే లక్ష్యంగా పేర్కొంది. రైతులందరినీ ఒకే గొడుగు కిందకు చేరుస్తుంది. ఈ గొడుగులన్నీ కార్పొరేట్ కంపెనీల అజమాయిషీలోనే వుంటాయి. వ్యవసాయ కార్యకలాపాలన్నీ కంపెనీల అజమాయిషీలోనే నిర్వహించాల్సి వుంటుంది. పేద, మధ్య తరగతి రైతాంగం యావత్తూ కంపెనీలకు బంధీలైపోతారు. రైతులకు అగ్రి స్టాక్ కార్డులు ఇవ్వాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి ప్రభుత్వ పథకాలు, పంట రుణాలు, పశుపోషణ, భూమి సారాలు, వాతావరణ ఫోర్ కాస్ట్, భూమిలో తేమ శాతం, క్రిమి కీటకాల ప్రభావం, క్రాప్ కటింగ్ ఎక్స్‌పరిమెంట్స్ అన్నీ దీని ద్వారా నిర్వహించాలని పేర్కొన్నది. ట్రాక్టర్లు, డ్రోన్లు, హార్వెస్టర్లు తదితర అగ్రికల్చరల్ రోబోట్లను ప్రవేశపెట్టాలని పేర్కొంది. భూములన్నీ ఏకీకృతం చేయడం లక్ష్యంగా ఉంది. ఇవన్నీ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసమే తప్ప వేరుగాదు. రెండు దశాబ్దాలకు పూర్వం కుప్పంలో ఇజ్రాయిల్ కంపెనీతో చేసిన ప్రయోగం తప్ప వేరు కాదు. రాష్ట్రాల జాబితాలో ఉన్న సహకార రంగాన్ని కేంద్రం పరిధిలోకి తీసుకున్నది. సహకార మంత్రిత్వ శాఖను ఏర్పరిచింది. జాతీయ సహకార పాలసీని ప్రకటించింది. గ్రామాలలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలను బహుళ ప్రయోజన ప్రాథమిక సహకార సంఘాలుగా మారుస్తుంది. ఇప్పటివరకు స్వతంత్ర సహకార సంఘాలుగా పని చేస్తున్న పాల సహకార సంఘాలను, మత్స్య సహకార సంఘాలను వీటితో సంధానం చేస్తుంది. వీటిని ప్రతి పంచాయతీ పరిధిలోనూ ఏర్పాటు చేస్తుంది. ఈ సంఘాలు సామాజిక వ్యవసాయం, పాలు, చేపలు, పరపతి, గోడౌన్లు ఏర్పాటు, ధాన్య సేకరణ, ఎరువులు, విత్తనాలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ బంకులు, మందుల షాపులు ఏర్పాటు చేస్తాయి. కామన్ సర్వీస్ సెంటర్లు, మైక్రో ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పు తాయి. రోబోట్ యంత్రాలు, యంత్రాల హైరింగ్ సెంటర్లు, సోలార్ పరికరాలు ఏర్పాటు చేస్తాయి. ఈ సహకార సంఘాలలో వ్యవసాయం చేసే రైతులు, పాలు పోసే రైతులు, చేపలు పెంచే రైతులు సభ్యులుగా ఉన్నారు. సంఘంలో ఎంత షేరు ధనం ఉన్నా ఒక్కొక్కరికి ఒక్కొక్క ఓటు ఉంటుంది. నూతన చట్టం ప్రకారం ఈ సంఘాలలో ఈ మూడు రంగాలతో వ్యాపారం చేసేవారు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నడిపేవారు, పెట్టుబడులు పెట్టేవారు "ఎ" తరగతి సభ్యులుగా చేరవచ్చు. వీరు 20 శాతం షేరు ధనం కట్టవచ్చు. ఓటింగ్ హక్కు కూడా 20 శాతం ఓట్లు ఉంటాయి. వ్యవసాయం చేసే రైతుకు, పాలు పోసే రైతుకు, చేపలు పెంచే రైతుకు ఒక్కొక్కరికి ఒక్కొక్క ఓటు మాత్రమే ఉంటుంది. ఈ సొసైటీలన్నీ వ్యాపారుల, ప్రాసెసింగ్ యూనిట్ యజమానుల, పెట్టుబడిదారులు అయిన అదానీ, అంబానీ, బేయర్, డూపాండ్, మాన్‌సాంటో, ర్యాలీస్ వంటి వాటి వశం అవుతాయి. ఈ సొసైటీలన్నిటికీ వారి ప్రయోజనాలే ప్రధానం అవుతాయి. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉండే ఆర్థిక సంస్థలన్నీ ఈ పథకానికి మద్దతుగా ఉంటాయి. ఇప్పటికే కంపెనీ యాక్ట్‌లోకి వెళ్ళిన విశాఖ డెయిరీ ఎలా నడుస్తున్నదో చూస్తూనే ఉన్నాం. బహుళ ప్రయోజన సహకార సంఘాలు ఏర్పాటు చేసే బాధ్యత ప్రభుత్వం సంస్థలకు అప్పగించింది. నాబార్డ్ ఐదేళ్లలో 70 వేల సంఘాలను ఏర్పాటు చేసి అగ్రి క్లినిక్స్, అగ్రి బిజినెస్ సెంటర్లుగా అభివృద్ధి చేయాలి. నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు ఇప్పుడున్న డెయిరీలను 46 వేల సొసైటీలతో పాటు మరొక 56 వేల సొసైటీలను ఏర్పాటు చేయాలి. ప్రతి జిల్లాలో డెయిరీ ప్రాజెక్టును నెలకొల్పాలి. జాతీయ ఫిషరీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారు 11,500 సొసైటీలు ఏర్పాటు చేయాలి. ఏఎంసి చట్టానికి కేంద్రం 12 సవరణలు చేసింది. సవరణలన్నీ కార్పొరేట్ కంపెనీలకు, ఎగుమతిదారులకు, ప్రాసెసింగ్ కంపెనీల యజమానుల ప్రయోజనాల కోసం చేసినవే. గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజీలు, ప్రైవేట్ మార్కెట్లకు గుర్తింపు ఇచ్చింది. అన్ని మార్కెట్లకు ఈ ట్రేడింగ్ ప్లాట్‌ఫారాలు ఉండాలి. మార్కెట్ ఫీజులు, మార్కెట్ రుసుము, కమిషన్ చార్జీలు హేతుబద్ధం చేసింది. ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలకు రైతులు నేరుగా వెళితే ఫీజు మినహాయింపు. ఇతర రాష్ట్రాల నుండి ప్రాసెసింగ్‌కు తెచ్చిన సరుకులు ఫీజు మినహాయింపు. యార్డుల వెలుపల పండ్ల వ్యాపారాలు నిషేధించింది. దేశంలో ఉన్న 7057 రెగ్యులేటర్ మార్కెట్లను,22 వేల గ్రామీణ అగ్రికల్చర్ మార్కెట్లను ఈనామ్ మార్కెట్లుగా మారుస్తుంది. ఏఎంసీల ద్వారానూ, ప్రైవేట్ మార్కెట్ల ద్వారానూ, ఎఫ్.పి.ఓలు, సొసైటీల ద్వారాను ముందస్తు అగ్రిమెంట్ల ద్వారా అమ్మకాలు, కొనుగోళ్ళు చేయవచ్చు. మద్దతు ధరలు గానీ, మద్దతు ధరలకు కొనుగోలు చేయడం గాని, ధరలు పడిపోతే ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా కొనుగోళ్లు ఉండవు. పైగా మద్దతు ధరల కోసం ప్రత్యేకంగా ఇన్సూరెన్స్ చేసుకోవచ్చని సలహా ఇచ్చింది. ఇప్పటికే ధరల స్థిరీకరణ విధానం ఎత్తివేసింది. అన్ని రాష్ట్రాలు ఈ విధానాలు .

# పాలకుర్తి గ్రామ సభ రసాభాసగా...అధికారుల ఆలసత్వం

**- సామాన్య ప్రజలకు జవాబు చెప్పలేని అధికారుల వైఖరి కి నిరసనగా ప్రతిపక్షాలు, ప్రజాసంఘాల ఆందోళన-అడ్డగించిన పోలీసులు - పోలీసులసమక్షంలోనే ప్రజా సంఘాల నేతల పైకి వీధి రౌడీలా ప్రవర్తించిన ఓ కాంగ్రెస్ కార్యకర్త -లిస్టు చదివి చేతులు దులుపుకున్న అధికారులు-ఉన్నత వర్గాల పేర్లు వచ్చాయి అంటూ నిరసన తెలిపిన ప్రజలు-పట్టింపు లేని అధికారుల తీరు చూసి ముక్కున వేలేసుకున్న ప్రజలు ,-అధికారులకు సమస్యలు విన్నవించకుండా కుర్చీలు ఆక్రమించుకున్న కాంగ్రెస్ నేతలు**



పాలకుర్తి,జనవరి 23(తెలంగాణ పత్రిక): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన గ్రామసభలు గత ప్రభుత్వ నియంతృత్వ వైఖరినే కొనసాగిస్తున్నాయి అనిపిస్తున్నది. ఎక్కడా కూడా ప్రజాస్వామ్య బద్ధంగా గ్రామసభలు నిర్వహిస్తున్న దాఖలాలు కనిపించడం లేదు. గడిచిన రెండు రోజులుగా జిల్లాలోని, మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ సభలు అధికారులు నిర్వహిస్తున్నారు. ఈ గ్రామ సభల్లో ప్రజలు వారికి కావలసిన కనీస సౌకర్యాలైన ప్రభుత్వం ప్రకటిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ భరోసా భూమి లేని వ్యవసాయ కూలీలకు ఇచ్చే పథకం లబ్ది దారుల ప్రకటనలో ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన అధికారులు కాంగ్రెస్ నాయకుల మెప్పు పొందేందుకే సభలు నిర్వహించుకుంటున్న తీరు ఆస్యాస్పదంగా కనిపిస్తున్నాయి.గురువారం పాలకుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొన్న తహసిల్దార్,ఇతర అధికారులు తూతూ మంత్రంగా సభను నిర్వహించుకుని ఉడాయించిన పరిస్థితిని చూసి మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రకటించిన లిస్టులో ఉన్నత వర్గాల పేర్లు పొందుపరిచారని కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన జాబితానే గ్రామ సభలో చదివారని ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు ఆందోళన చేస్తున్న వినిపించుకోని విస్మయం కలిగిస్తోంది. చివరికి మహిళలు కూడా ఎదురు తిరిగే అధికారులను ప్రశ్నించుదామంటే కాంగ్రెస్ నాయకులు అడ్డుపడి ప్రజల మీదికి దురుసుగా ప్రవర్తిస్తూ ఉన్న తీరు సంవత్సరం గడవకముందే అధికారం అహంకారం పెరిగిందని ప్రజలు గోనుక్కుంటున్నారు. కాంగ్రెస్ నాయకుల తీరు గత పాలకులు అవలంబించిన విధానాలనే ఈ నాయకులు అవలంబిస్తూ గత పాలకుల నియంతృత్వ పోకడలనే కొనసాగిస్తున్నారని అనుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఏకంగా ఓ చోట లీడర్ సిపిఐ ఎం ఎల్ జిల్లా కార్యదర్శి సాంబయ్య మీదికి వీధి రౌడీలా ప్రవర్తించిన తీరు సభికులను ఆందోళన గురిచేసింది. ఇద్దరు ఎస్సై ల సమక్షంలోనే ఆ చోట లీడర్ ప్రవర్తన అక్కడున్న వారిని ఒక ఉత్కంఠకు గురి చేసింది. ఇట్లాంటి ప్రజా సమస్యల పట్లఅవగాహనలేని వ్యక్తివల్ల కాంగ్రెస్ పార్టీకి చెడ్డ పేరు వస్తుందని ప్రజలు అనుకుంటున్నారు. నిన్న ఇవాళ రాజకీయాల్లోకి వచ్చిన ఆ నాయకుడు ప్రజల సమస్యలు గానీ ఆందోళనలు ప్రజాస్వామిక పద్ధతులు తెలియకుండా కేవలం దురహంకార పోకడతో అధికారులను నిలదీస్తున్న




ప్రతిపక్ష నేతల పైకి దూసుకు వెళ్లే తీరును చూసి కాంగ్రెస్ నేతలే ముక్కున వేలేసుకున్నారు. ఇట్లాంటి నాయకుల వల్ల కాంగ్రెస్ పార్టీకి మంచి కంటే చెడే ఎక్కువ జరుగుతుందని అదే పార్టీకి చెందిన నాయకులు అనుకోవడం విశేషం. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఇట్లాంటి చిల్లర నాయకుడ్ని అదుపులో ఉంచకపోతే పార్టీకి నష్టం జరుగుతుందని అధికార పార్టీ నేతలే అనుకోవడం ఆశ్చర్యం. ఇప్పటికైనా గ్రామసభలు సక్రమంగా నిర్వహించి నిజమైన లబ్ధిదారులను ప్రకటించాల్సిన అవసరం ఉన్నదని సిపిఐ ఎంఎల్‌ఏ లిబరేషన్. సిపిఐఎం. టిఆర్ఎస్. బిజెపి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు అధికారులను తెలిపారు.

## ప్రతి విద్యార్థి ఉన్నత ఆశయంతో

# చదివి సమాజంలో గుర్తింపు పొందాలి

**-పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలి-కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు పాఠాలు బోధించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 23:- ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి ఉన్నత ఆశయంతో చదివి సమాజంలో మంచి గుర్తింపు పొందాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం స్థానిక సోఫి నగర్ సమీపంలోని నిర్మల్ గ్రామీణం, సోన్ కేజీబీవీ పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నిర్వాహకులకు కీలక సూచనలు చేశారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని నిశిత పరిశీలన జరిపారు. ఆహార పదార్థాలను భద్రపరిచే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేసేలా చూడాలన్నారు. కూరగాయలు, ఆహారం కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రతిరోజూ భోజనం వండడానికి ముందే ఆహార పదార్థాల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించాలని, కాలం చెల్లిన సరుకులు, నాసిరకం కూరగాయలను వినియోగించకూడదని, కోడిగుడ్ల నాణ్యతను కూడా ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. నాసిరకమైన బియ్యం, వంట నూనె, ఇతర సరుకులు సరఫరా చేస్తే వెంటనే అధికారుల దృష్టికి తేవాలని అన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు.అనంతరం తరగతి గదిలో జిల్లా కలెక్టర్ విద్యార్థులతో నేరుగా మమేకమై వారికి అభ్యాసం, లక్ష్యాలు, సబ్జెక్ట్ ల వారీగా పాఠాలు బోధించి సూచనలు చేసారు. విద్యార్థులు తమ పాఠాలను సమర్థవంతంగా చదవడం, సమయ పాలన పాటించడం ముఖ్యమని సూచించారు. భవిష్యత్తు లక్ష్యాలు స్పష్టంగా నిర్ణయించుకొని వాటిని సాధించేందుకు కృషి





చేయాలని అన్నారు. పరీక్షల సమయంలో ఆందోళన లేకుండా విశ్వాసంతో ఉండాలని ప్రోత్సహించారు. గణితం ప్రశ్నలను అడిగి విద్యార్థులతో బోర్డు పై జవాబులను చేయించారు. సబ్జెక్ట్ ల వారీగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయాలనీ ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు.అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ సహపంక్తిహా భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీల కోఆర్డినేటర్ సలోమి కరుణ, ప్రత్యేక అధికారులు సుజాత, లతాదేవి, తహసిల్దార్ రాజు, అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గత రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు



గంగాధర జనవరి 23 (తెలంగాణ పత్రిక) : కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారం తో గంగాధర మండలంలోని ఆచంపల్లి, ఉప్పర మల్యాల గ్రామాలలో అంతర్గత రోడ్ల నిర్మాణం కోసం రూ. 40 లక్షలు నిధులు మంజూరు అయ్యాయి.నిధులు మంజూరు చేసిన సందర్భంగా గంగాధర మండల బీజేపీ శాఖ తరపున బండి సంజయ్ కుమార్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## గంభీరావుపేటలో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 23:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలని ఘనంగా నిర్వహించారు ఈ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా మాజీ జెడ్పిటిసి మా అనాధ వృద్ధాశ్రమ వ్యవస్థాపకులు తెలుగు వెలుగు నంది అవార్డు గ్రహీత మల్లుగారి నర్సయ్య గౌడ్ గంభీరావుపేట ఎస్సై ఎల్ శ్రీకాంత్ నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొట్టమొదట ఇండియన్ ఆర్మీ ని స్థాపించి దేశానికి స్వాతంత్రం రావడానికి కృషి చేసిన గొప్ప వ్యక్తి అని జయంతి ఉండి వర్ధంతి లేని ఏకైక హీరో అని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో గంభీరావుపేట ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్ల నర్సింలు పిట్ల బాబు నాగారపు దేవేందర్ కోడే రమేష్ కర్నాల శ్రీనివాస్ దండవేని మీను బండ రమేష్ తో పాటు ఇతరులు పాల్గొన్నారు

# పట్టపగలే దొంగల హల్ చల్

## రైతు వద్ద నుండి లక్ష నలభై వేలు నగదు అపహరణ

సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి23:సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలో అమరవరం గ్రామానికి చెందిన రామయ్య గతంలో బ్యాంకులో బంగారాన్ని తాకట్టుపెట్టి రుణాన్ని తీసుకున్నాడు రెన్యువల్ చేసుకోవడం కొరకు మిర్యాలగూడ రోడ్ నందు ఉన్న యూనియన్ బ్యాంక్ కు వెళ్ళగా బ్యాంకు మేనేజర్ రెన్యువల్ కు కొన్ని నెలల గడువు ఉందని చెప్పడంతో తిరిగి మరల అమరవరం గ్రామానికి వెళ్తుండగా మార్గం మధ్యలో లింగగిరి రోడ్డు నందు పొంచర్ల వైన్స్ దగ్గర బండి ఆపి వచ్చేసరికి గుర్తు తెలియని వ్యక్తులు తన వాహనంలో ఉన్న లక్ష 40 వేల నగదును పహరించారని బాధితుడు హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు




చేయడం జరిగింది పోలీసులు సిసి ఫుటేజ్ ఆధారంగా దుండగులను పట్టుకొని న్యాయం చేయవలసిందిగా రైతు వేడుకుంటున్నాడు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు . మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



తెలంగాణ పత్రిక రేగోడు: అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందుతాయని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం రేగోడు మండలంలోని సిందోల్ గ్రామం లో ప్రజా పాలన గ్రామసభ కి ఆయన హాజరై మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అం దుతాయని ఆయన అన్నారు. అదేవిధంగా రేగోడు, లింగంపల్లి, ప్యారారం, తిమ్మాపురం, సంగమేశ్వర తండా గ్రామాల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నరేష్, ఎంపీడీవో సీతారావమ్మ, ఆర్ఐ ఫిరోజ్, ఎంపీఓ విట్టల్ రెడ్డి, ఏవో జావిద్, కోఆప్షన్ సభ్యులు చోటు బాయ్, వట్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీధర్ సెట్ , పిసిసి సభ్యులు కిషన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దిగంబర రావు, నాయకులు మన్నె నరేందర్, శ్యామ్ రావు, కుమ్మరి ప్రభాకర్, గోపనపల్లి శంకరప్ప, చిదిరే కృష్ణ, రామా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 15,000 రూపాయలు ఆర్థిక సాయం





తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో :కడ్తాల్ మండలంలోని పలు మృతుల కుటుంబాలను జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ పరామర్శించి, ఆర్థిక సాయం అందజేసింది. ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మరియు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి అయిన జర్పుల దశరథ్ నాయక్ ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించారు.కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన దేవరీ శాంతమ్మ మరియు కుమ్మరి లక్ష్మయ్య మృతదేహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సిద్దిగారి శివ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని, రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మూడు కుటుంబాలకు రూ. 5,000 చొప్పున ఆర్థిక సాయం అందించారు. మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ సిద్దిగారి శివ కుటుంబానికి,30,000 ఆర్థిక సాయం,అందజేశారు.రావిచెడు గ్రామానికి చెందిన కుమ్మరి మల్లయ్య హార్ట్ ఎటాక్‌తో మరణించిన విషయాన్ని తెలుసుకున్న వెంటనే ఆయన కుటుంబాన్ని పరామర్శించి, మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ట్రస్ట్ ద్వారా మల్లయ్య కుటుంబానికి 5,000 ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సేవ్య నాయక్, మాజీ ఎంపీటీసీ కుమార్, రైతు సమితి అధ్యక్షులు నరసింహ బాలకృష్ణ, మాజీ ఏఎంసీ డైరెక్టర్ లాయక్ ఆలీ, మాజీ ఉపసర్పంచ్ శారదా పాండు, మాజీ వార్డు సభ్యులు గణేష్, నాయకులు అంజి, జితేందర్ రెడ్డి, రమేష్, పవన్ కృష్ణ, శ్రీకాంత్, రమేష్, సురేష్, దాసు వెంకటేష్, శివ, యాదయ్య, శ్రీశైలం, సైదులు, టిక్ లాల్, కృష్ణ కుమార్, ఇమ్రాన్, మల్లేష్, శ్రీను, రాజా నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ప్రజల సంక్షేమానికి, మృతుల కుటుంబాలకు నేరుగా సాయం అందించేందుకు కట్టుబడి ఉన్నట్లు మరోసారి చాటిచెప్పింది.

# మాచారెడ్డి గ్రామసభలో పాల్గొన్న అదనపు కలెక్టర్

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 23. అర్హులైన పేదలకు పథకాలు అమలు పరచడం జరుగుతుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మాచారెడ్డీ మండలం అక్కాపూర్, కొత్తపల్లి గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన గ్రామ సభల్లో ఆయన పాల్గొన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గత ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వారికి పథకాలు అమలు కొరకు గ్రామసభలో జాబితాలను చదివి వినిపించడం జరుగుతుందని, అట్టి వాటిలో అభ్యంతరాలు ఉంటే గ్రామసభలో తెలియజేయాలని అన్నారు.ఇంతకు ముందు దరఖాస్తు సమర్పించనీ వారు ప్రస్తుత గ్రామసభల్లో ఏర్పాటుచేసిన కౌంటర్ లలో దరఖాస్తులు సమర్పించవచ్చనీ తెలిపారు. అట్టి దరఖాస్తులను తదుపరి



పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తులు స్వీకరించడం నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, మండల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పిప్రిలో ప్రశాంతంగా ముగిసిన గ్రామసభ..






**- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్న అధికారులు**
**- ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో అనర్హుల ఎంపికపై ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామస్తులు**
**- అభ్యంతరాలు స్వీకరించడంతో ప్రశాంతంగా గ్రామసభ**

నిర్మల్ జిల్లా లోకేశ్వరం జనవరి 23 (తెలంగాణ పత్రిక): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయబోతున్న నాలుగు పథకాలకు సంబంధించి ప్రతి గ్రామంలో గ్రామ సభ నిర్వహించి అర్హుల జాబితాను ప్రకటించడం జరుగుతుంది. ఇందులో భాగంగా గురువారం లోకేశ్వరం మండలంలోని పిప్రి గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ మండల వ్యవసాయ అధికారి గిరిధర్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ముందుగా అధికారులు రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులకు సంబంధించి అర్హుల జాబితాను చదివి వినిపించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో అర్హులకు కాకుండా అనర్హులను ఎంపిక చేయడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఎంపీఓ సోలేమాన్ రాజ్ కలగజేసుకొని పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని అభ్యంతరాలు ఉంటే గ్రామస్థుల నుండి అభ్యర్థనలను స్వీకరించి అర్హత కలిగిన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి లబ్ధి చేకూరేలా నివేదికలను ఉన్నతాధికారులకు చేరేవేస్తామని సర్ది చెప్పడంతో వివాదం సద్దుమణిగింది. అనంతరం అధికారులు గ్రామస్తుల నుండి సంక్షేమ పథకాలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సోలేమాన్ రాజ్, స్థానిక ఎస్సై అశోక్, పంచాయతీ కార్యదర్శి శ్రీహరి,రెవిన్యూ, ఉపాధి, వ్యవసాయ అధికారులు, పంచాయతీ సిబ్బంది,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నారాయణగిరి గ్రామ అభివృద్ధి పనుల నిధుల మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కడియం శ్రీహరి

ధర్మసాగర్ జనవరి 23 (తెలంగాణ పత్రిక): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామంలో గురువారం నారాయణగిరి గ్రామ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి విచ్చేసి మాట్లాడుతూ కోటి రూపాయలతో కట్టు కాలువ 25 లక్షలతో గ్రామ పంచాయతీ భవనం గాంధీనగర్ నుంచి గ్రామపంచాయతీ దాకా డబల్ సిసి రోడ్ ఇరువైపులా సైడ్ కాలువలు మంజూరికి సమ్మతం తెలపడం జరిగింది. ఒక సంవత్సరం లోపు ఈ పనులతో పాటు .మిగతా అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేస్తానని మాట ఇవ్వడం జరిగింది. నారాయణగిరి అభివృద్ధికి స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నుండి నిధులు విడుదల చేయించిన నారాయణగిరి అభివృద్ధి ప్రదాత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వల్లపు రెడ్డి రామ్ రెడ్డికి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్



ఎంపీడీవో అనిల్ కుమార్ తహసిల్దార్ జీ సదానందం , గ్రామ కార్యదర్శి మండల గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ కార్యకర్తలు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరితగతికన పనులు పూర్తి చేయాలి

**- సి పి శ్రీనివాస్ ఐపిఎస్**
**- త్వరలోనే నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవం.**

ఎలిగేడు, జనవరి23, (తెలంగాణ పత్రిక)– రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలో నూతనంగా మహిళ పోలీస్ స్టేషన్, పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్, పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, ఎలిగేడు పోలీస్ స్టేషన్ ల ఏర్పాటు కు ముఖ్యమంత్రి ప్రకటించడంతో తెలంగాణ ప్రభుత్వం జి ఓ ను కూడా విడుదల చేయడం జరిగింది. దానిలో భాగంగా నూతన పోలీస్ స్టేషన్ ల ఏర్పాటు కు భవనాలు, స్థలాలు ఈరోజు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి , పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., ఇతర అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ. పెద్దపల్లి మహిళ పోలీస్ స్టేషన్ కోసం వ్యవసాయ మార్కెట్ లో, పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ కోసం బంధం పల్లి లో ప్రాథమిక పాఠశాల భవనం ప్రతిపదించడం జరిగింది, పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కోసం ఇప్పుడు పోలీస్ స్టేషన్ కొనసాగుతున్న భవనం అదేవిదంగా ఎలిగేడు పోలీస్ స్టేషన్ కోసం పాత ఎం. ఆర్ వో కార్యాలయం లో ఏర్పాటు చేయడం



జరుగుతుంది అని అట్టి భవనాలు పోలీస్ స్టేషన్ లకు అనుగుణంగా మార్పులు చేస్తూ, పునరుద్దరణ పనులు చేయడం జరుగుతుంది, దానికి సంబంధించి పనులు పరిశీలించి అధికారులకు సలహాలు, సూచనలు ఆదేశాలు జారీ చేయడం కోసం సందర్శించడం జరిగింది అని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, సుల్తానాబాద్ సీఐ సుబ్బా రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, పెద్దపల్లి ఎస్ఐ లు లక్ష్మణ్ రావు, జూలపల్లి ఎస్ఐ సనత్ కుమార్, సుల్తానాబాద్ ఎస్ఐ శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అవగాహనా కార్యక్రమం

భీమారం జనవరి 24(తెలంగాణ పత్రిక ): భీమారం మండల కేంద్రం లో ని జెడ్ పి ఎహ్ ఎస్ స్కూల్ లో నిర్వహించిన రోడ్డు భద్రత, ప్రమాదాలు నివారణకు ఏవిదంగా మెలగాలో స్కూల్ పిల్లలకు వివరించిన భీమారం స్థానిక ఎస్ ఐ శ్వేత ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ రోడ్డు మీద వెళ్తున్నప్పుడు హెల్మెట్ పెట్టుకోవాలని కార్ లో వెళ్తున్నప్పుడు సీటు బెల్ట్ పెట్టుకువాలని సిగ్నల్ లను సరిగ్గా చూసుకోని నడవాలని రోడ్డు దాటేటప్పుడు జీబ్రా లైన్ ని చూసి దాటాలని ఏదైనా ఆక్సిడెంట్ జరిగితే 108కి కాల్ చెయ్యాలని అన్నారుఈ కార్యక్రమం లో స్థానిక ఎస్ ఐ శ్వేత,స్కూల్ సిబ్బంది, పత్రిక విలేకరి గజానంద్ మరియు స్కూల్ పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# నారాయణగిరి గ్రామ అభివృద్ధి పనుల నిధుల మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కడియం శ్రీహరి

ధర్మసాగర్ జనవరి 23 (తెలంగాణ పత్రిక): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామంలో గురువారం నారాయణగిరి గ్రామ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి విచ్చేసి మాట్లాడుతూ కోటి రూపాయలతో కట్టు కాలువ 25 లక్షలతో గ్రామ పంచాయతీ భవనం గాంధీనగర్ నుంచి గ్రామపంచాయతీ దాకా డబల్ సిసి రోడ్ ఇరువైపులా సైడ్ కాలువలు మంజూరికి సమ్మతం తెలపడం జరిగింది. ఒక సంవత్సరం లోపు ఈ పనులతో పాటు మిగతా అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేస్తానని మాట ఇవ్వడం జరిగింది. నారాయణగిరి అభివృద్ధికి స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నుండి నిధులు విడుదల చేయించిన నారాయణగిరి అభివృద్ధి ప్రదాత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వల్లపు రెడ్డి





రామ్ రెడ్డికి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ ఎంపీడీవో అనిల్ కుమార్ తహసిల్దార్ జీ సదానందం , గ్రామ కార్యదర్శి మండల గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ కార్యకర్తలు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# నిరుద్యోగ కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మెల్యేకు వినతి

**-మిర్యాలగూడ కళాబృందం**

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 23:ప్రజా పాలనలో పాటకు పట్టం కడుతూ ఉద్యమ కారులను గుర్తించి సముచిత స్థానం కల్పిస్తున్న ప్రజా ప్రభుత్వం లో నిరుద్యోగ కళాకారులను ఆదుకోవాలని ఫిబ్రవరి 10న కళాకారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుట గురించి నకిరేకంటి కిరణ్ ఆధ్వర్యంలో నిరుద్యోగు కళాకారులు స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ ను కలిశారు. తెలంగాణ యుద్ధనౌక గద్దర్ కూతురు వెన్నెలకు సాంస్కృతిక సారధి చైర్మన్ ఇచ్చి గౌరవించడం గద్దర్ పేరు మీద అవార్డ్స్ ఇవ్వడం, జయ జయహే తెలంగాణను రాష్ట్ర గీతంగా ప్రకటించడం తదితరా అంశాలను గమనించుకొని ' ప్రజా ప్రభుత్వం– పాటకు పట్టం పేరుతో మిర్యాలగూడలో జిల్లా స్థాయిలో తెలంగాణ కళాకారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్టు నకిరేకంటి కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించవలసిందిగా ఎమ్మెల్యేను కోరగా ఆయన



సానుకూలంగా స్పందించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో జిల్లా అధ్యక్షులు పందిరి సైదులు,వల్లంపట్ల అబ్రహం,కలకొండ శ్రీను అబ్రహం,రేముడాల శ్రీనివాస్, అంకెపాక కోటేష్, కందుకూరి సుదర్శన్,కె. సైదులు,వేణు, మధు సందీప్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యార్థులకు క్రీడా పోటీల నిర్వహణ

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక) జనవరి 23గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఆలేరు మండలంలోని శారాజిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించడం జరిగింది.ఈ పోటీలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.జ్యోతి రాజు,క్రీడాకారులు పరిచయం చేసుకొని క్రీడలుప్రారంభించడం జరిగింది. అంటే ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ..క్రీడలు మానసిక వికాసానికి శారీరక దృఢత్వానికి దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ గడసంతలమధుసూదన్ ఉపాధ్యాయులు రాజేశ్వరరావు నసీరుద్దీన్



రామ్ చందర్ శ్రీనివాస్ కాంతారావు కృపాకర్ దయాకర్ సంగీత దివాకర్ ఎలేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు...

తెలంగాణ పత్రిక.చందుర్తి మండలం. జనవరి 23.చందుర్తి మండలం మల్యాల గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128 వ జయంతి వేడుకలను స్వామి వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల హెడ్ మాస్టర్ మాట్లాడుతూ, సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర పోరాటంలో దేశంకోసం వారి పూర్తి జీవితాన్ని త్యాగం చేశారని, అందువల్లే మనకు స్వాతంత్రం వచ్చిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈసరి శ్రీనివాస్ మాజీ వార్డు సభ్యులు ప్రసాద్,సతీష్,సుధాకర్, వ్యసాగర్,మధు,సుమన్,మధు,గంగాధర్, రేందర్,శంకర్,శ్రీనివాస్, రాజు మరియు ఉపాధ్యాయ బృందం, సేవా సమితి సభ్యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# వార్డు సభలను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 23 (తెలంగాణ పత్రిక): ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట పట్టణంలోని వివిధ వార్డులలో గురువారం నిర్వహించిన వార్డు సభ కార్యక్రమాలను రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నేత పూజల గోపికృష్ణ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ముద్దం లక్ష్మీ, డిసిసి అధికార ప్రతినిధి బుచ్చిరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు మందపాండు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక విషయంలో ఎలాంటి అవకతవకలు జరగవని... అర్హులందరికీ లబ్ధి చేకూర్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు వహాబ్, పయ్యావుల పూర్ణిమ ఎల్లం, కలిముద్దీన్, వహీద్ ఖాన్, రైయీస్ ఉద్దీన్, చోటే అస్మత్, రాజేష్ ఖన్నా, సాయి నేత, ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షుడు అజ్మత్, జిల్లా




యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రాజిరెడ్డి, వనజ, సంతోషి, సాయి ప్రతాప్ జునైడ్ మరియు వార్డ్ ఇన్చార్జులు ఇంద్రమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తు చేసుకున్న అర్హులకు పథకాలు..

**- ఆఫీసర్స్ కృష్ణవేణి రవి.**

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 23: దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు మంజూరు చేస్తుందని మండల స్పెషలాఫీసర్ కృష్ణవేణి,తహసిల్దార్ ఆకుల రవి లు భరోసా ఇచ్చారు.గురువారం మండల కేంద్రం ఇనుగుర్తి, చిన్న నాగారం ల లో జరిగిన గ్రామసభలలో వారు పాల్గొని మాట్లాడుతూ..జాబితాలో లేనప్పటికీ చేసుకున్న దరఖాస్తుల ఆధారంగా పరిశీలించి పథకాల కోసం మళ్లీ ఎంపిక చేస్తామన్నారు.ఎవరు దిగులు చెందవద్దని సూచించారు. లిస్ట్ లో కొందరి పేర్లు లేకపోవడంతో ఎంపిక పారదర్శకంగా జరగలేదని ఆక్షేపించారు.దీంతో అధికారులు సంబంధిత వ్యక్తుల సందేహాల నివృత్తికి పలుమార్లు వివరణలతో కూడిన ప్రయత్నం చేశారు.చీన్య తండాలో సైతం గ్రామసభ నిర్వహించారు.ఆయా కార్యక్రమాలలో పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న గౌడ్,డైరెక్టర్లు కొట్టం మహేందర్,కొట్టం రాము, ఎంపీఓ హరిప్రసాద్,

# ప్రజలందరూ రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కలిగివుండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**- ఆర్టీవో కార్యాలయంలో రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమం**

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 23:- గురువారం స్థానిక ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయంలో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని, రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వాహన చోదకులందరికీ కంటి చూపు అత్యంత కీలకమన్నారు. ఇటువంటి కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వాహనచోదకులందరికీ కంటి పరీక్షలను నిర్వహించడం ద్వారా దృష్టిలోపాలను గుర్తించి, దానికి అనుగుణంగా చికిత్సలను తీసుకోవడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు. రెండు రోజులపాటు చేపట్టనున్న కంటి వైద్య శిబిరంలో భాగంగా వీలైనంత ఎక్కువ మంది వాహనచోదకులకు కంటి పరీక్షలను నిర్వహించాలన్నారు. అంతకుముందు కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన రవాణా శాఖ సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. రోడ్డు ప్రమాదాల బారినపడి, ఇతర అనారోగ్య కారణాల వల్ల ఎంతోమంది సరైన సమయానికి రక్తం దొరకక మృత్యువాత పడుతున్నారని తెలిపారు. ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించే విధంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి నిర్మల్ ను రోడ్డు ప్రమాదాల రహిత జిల్లాగా మార్చాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 26 ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి, తగిన చర్యలను చేపట్టడం ద్వారా 20 వరకు ప్రమాదకర ప్రాంతాలను ప్రమాద రహిత ప్రదేశాలుగా మార్చినట్లు తెలిపారు. ప్రమాదకర డ్రైవింగ్, హెల్మెట్ లేని డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్ వంటి వాటిపై దృష్టి సారించాలన్నారు. పోలీసు శాఖ సహకారంతో ఎప్పటికప్పుడు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమానికి వచ్చిన పోశెట్టి అనే వృద్ధుని చేతిలో హెల్మెట్ ను గమనించిన కలెక్టర్ ఆయనను అభినందించారు. ప్రతి ఒక్కరు పోశెట్టిని ఆదర్శంగా తీసుకొని ద్విచక్ర వాహనాన్ని నడిపే సమయంలో ఎల్లప్పుడూ హెల్మెట్ ధరించాలని సూచించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో అధికారులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ రవాణా అధికారి దుర్గాప్రసాద్, సహాయ మోటార్ వెహికల్ ఇన్స్ పెక్టర్లు ముర్తాజ అలీ, రానాశ్రీ, అక్షయ్, రజినీకాంత్ లు, డిఎంహెచ్ఓ రాజేందర్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ కుమార్, నిర్మల్ పట్టణ తహసిల్దార్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబాలకు అండగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు



తెలంగాణ పత్రిక జనవరి 23 దండేపల్లి దండేపల్లి మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన నిరుపేదలు అయిన సుద్దాల రాములు,జిల్లపల్లి శ్రీనివాస్,మర్సుకొల చందు,జుల లక్మయ్య,లు వివిధ కారణాలతో అనారోగ్యం తో మృతి చెందగా ఒక్కో కుటుంబానికి 5000 వేల రూపాయల చొప్పున 20000 వేల రూపాల ఆర్థిక సహాయాన్ని మంచిర్యాల శాసనసభ్యుడు ప్రేమ్ సాగర్ రావు ఇవ్వగా ఇట్టి నగదును రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి అందచేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ కమిటీ అధ్యక్షులు గొట్ల మహేందర్,%ంఎ% సెల్ అధ్యక్షులు అరెపల్లి రమేష్,జీళ్లపల్లి బానుచందెర్,బల్లికొండ రాజన్న,జంజిరాల రాజు,బుక్యా రవి,లెంకథి శేకర్ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేత...



**- కోనేరు శశాంక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో...**

కోటగిరి (తెలంగాణా పత్రిక) జనవరి 23...కోటగిరి మండల కేంద్రంలోని బిజెపి కార్యకర్త తల్లి చిగుర్ల అంజవ్వ మరణించడంతో వారి కుటుంబ సభ్యులు కోనేరు శశాంక్ చారిటబుల్ ట్రస్ట్ కమిటీ సభ్యులకు సమాచారం అందించడంతో కోనేరు ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల బిజెపి అధ్యక్షుడు వేముల నవీన్ చేతుల మీదుగా 5000 రూపాయలు అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబానికి చారిటబుల్ ట్రస్ట్ తరఫున ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని పాత్రికేయులతో తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు నవీన్ మామిడి శ్రీనివాస్ సాయిలు రాయుడు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్నేహ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- స్వర్ణలత రెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేయించిన విద్యార్థులు**

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(జనవరి 23 హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలోని కానీపర్తి గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థి, విద్యార్థినులు, కలిసి స్నేహ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తన కూతురు స్వర్ణలతారెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేయించి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు ఫ్యాన్లు, నీటి సదుపాయం, పిల్లలకి బుక్స్ పెన్స్ కూడా అలాగే విద్యార్థులకు ఎన్నో సేవలు చేశారని కొనియాడారు. సుదూర ప్రాంతాల్లో ఉంటూ కూడా విద్యార్థుల బాగోగులు అడిగి తెలుసుకుంటూ వారికి అవసరమైనవి సకాలంలో అందించడం ఆయన సేవా భావానికి నిదర్శనమని అన్నారు. గత పన్నెండు సంవత్సరాల క్రితం స్నేహ ఫౌండేషన్ స్థాపించి గ్రామంలో పేదవారికి అండగా ఉంటూ విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడుతున్న శ్రీనివాస్ రెడ్డి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆ భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, శ్రీనివాస్ రెడ్డి మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని అయన అన్నారు. విద్యార్థులు శ్రీనివాస్ రెడ్డి సేవలను గుర్తు చేసుకుంటూ సంతోషంతో చాక్లెట్లు మరియు బిస్కెట్లు కేకులు అందరికీ పంచి ఆనందం వ్యక్తం చేస్తూ శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజును పండుగల జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు కోడిగుడ్డు చేరాలు, ఇసంపల్లి కొమురయ్య, సురేందర్, మరియు రాజు, ఇసంపల్లి రవీందర్, ఇసంపల్లి మెండయ్య, కత్తెర్ల శ్రీకాంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## హుజూర్ నగర్ లో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 2తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను హుజూర్నగర్ లో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కోదాడ రోడ్డులో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేకు కట్ చేసి , స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నారా లోకేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు . ఏడుకొండల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా తెలుగుదేశం పార్టీకి ఆశాదీపంగా నారా లోకేష్ నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మండవ వెంకటేశ్వర్లు గౌడ్, తమ్మిశెట్టి రాములు , బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చెల్లా వంశీ , కస్తాల కనక రత్నం రౌతు కొండలు , గుండెబోయిన వెంకన్న యాదవ్ , ధరవాతు అంజయ్య నాయక్ , తేజవాత్ సైదులు నాయక్ ,తమ్మిశెట్టి రవి ,మహిళా నాయకురాలు రామేశ్వరి ,రజిత, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం...

**- రైతులు బాగుంటే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి**

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 23రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని, రైతులు బాగుంటే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు.గురువారం వలిగొండ మండలకేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్ లో నిర్వహించిన వ్యవసాయ మార్కెట్ నూతన పాలక మండలి ప్రమాణ స్వీకార మహొత్సవానికి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం లు పాల్గొని ఆయనకు కోలాట బృందం మహిళలు,బోనాలు,లంబాడ నృత్యాలు, డప్పు వాయిద్యాలతో ఘనంగా గజ మాలతో స్వాగతం పలికికారు.మెయిన్ రోడ్డు నుండి ఫంక్షన్ హాలు వరకు భారీ ర్యాలీతో ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. సమావేశంలో నూతన పాలకండలి సభ్యులు ఛైర్మెన్ భూక్యా భీమా నాయక్,వైస్ చైర్మన్ సింగిరెడ్డి మల్లారెడ్డి, సభ్యులు గుండు దానయ్య, జక్క దామోదర్ రెడ్డి, రాచమల్ల తిరుపతయ్య, జూకంటి శివమ్మా, ఉక్కుర్తి చెంద్రయ్య, బోయిని యాదయ్య,గజ్జెనపెల్లి నరేందర్ రెడ్డి, ది%శీ%డిగల్ల సత్తయ్య, కర్నాటి లింగ స్వామి, పెద్దగోని వెంకటేశం, తౌటం నరహరి, నాగెల్లి కృష్ణ మూర్తి, చిట్టెడి వెంకట్రాం రెడ్డి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయించి మంత్రి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిదంగా రైతులకు 2 లక్షల రుణమాఫీకి చేయడం జరిగిందన్నారు.ఈ ప్రాంత సాగు నీటి కాలువలకు 500 కోట్ల నిధులు మంజూరు చేశారని,రైతు బంధు కింద 7625 కోట్ల నిధులు రైతులకు అందజేశారని,రైతులకు సబ్సిడీ కింద వ్యవసాయ పరికరాలు అందజేయాలని 1000 కోట్ల నిధులు విడుదల చేశారని,ఈ ప్రాంత రైతులకు ధాన్యాన్ని నిల్వ చేసుకోవడానికి మార్కెట్లలో గోదాముల నిర్మాణానికి 2 కోట్ల నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగులు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి 3 రోజులలో రైతుల ఖాతాలలో డబ్బులు జమచేసామని,సన్నదాన్యానికి క్వింటాలుకు మద్దతు ధరతో పాటు 500 బోనస్ కూడా అందజేసామని అన్నారు.రైతులు వ్యవసాయ భూములలో ఆయిల్ ఫామ్ లు సాగుచేసుకొని ఆర్థికంగాఎదుగాలని సూచించారు.ఈ నెల 26 న రైతు భరోసా,ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు,భూమిలేని రైతు కూలీలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12 వేల రూపాయల సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందజేస్తామని అన్నారు.లబ్ధిదారులకు రేషన్ కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు రైతులకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం అని అన్నారు. భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..రైతులకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని,రైతులకు సాగు నీటి ఎద్దడి తీర్చడానికి ఈ ప్రాంత సాగు నీటి కాల్వలు బునాదిగాని కాల్వ కు 269 కోట్లు,పిలాయిపల్లి కాల్వకు , ధర్మారెడ్డి పల్లె కాల్వకు నిధులు ఇవ్వడం జరిగింది అన్నారు. అభివృచేసి రైతులకు పూర్తి స్థాయిలో సాగు నీరు అందిస్తామని అన్నారు.గత ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోని ఈ ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి మంత్రి కోమటిరెడ్డి సహకారంతో బిటి రోడ్లు మ%శీ% జూరు చేయించానని,సంగెం వద్ద శిథిలావస్థలో ఉన్న మూసి వంతెన ను నూతన వంతెన మంజూరు చేశారని,మూసి ప్రక్షాళనకై వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి మూసి వద్ద గల భీమా లింగానికి వలయా నిర్మాణానికి 2 కోట్ల నిధులు మంజూరు చేశారని,భువనగిరి ఈ ప్రాంతం లోని రైతులకు మూసి ద్వారా వచ్చే కలుషిత నీటితో ఏర్పడే సమస్యల పరిష్కారానికి మూసి ప్రక్షాళన చేపట్టి గోదావరి జలాలు అందించడానికి కృషి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ...రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు వంటి అనేక సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం జిల్లా గ్రంధాలయ ఛైర్మెన్ ఆవేజ్ చిస్తీ, జెడ్పి సీఈవో శోభారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత, జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్,ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు మాదక ద్రవ్యాల వ్యసనాలకు దూరంగా ఉండాలి





మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతిజగిత్యాల ప్రతినిధి, జనవరి 23, ( తెలంగాణ పత్రిక): విద్యార్థులు మాదక ద్రవ్యాల వ్యసానాలకు దూరంగా ఉండాలని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్ లో ఒకేషనల్ నేతాజీ జూనియర్ కళాశాల విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి హాజరై నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండ మంచి మార్కులు సాధించాలన్నారు. విద్యార్థులకు మంచి పునాది ఇవ్వడంలో ఉపాధ్యాయ బృందం కృషి ఎనలేనిదని విద్యార్థులు గొప్ప ఎత్తులకు ఎదిగి ఉపాధ్యాయుల పేరును నిలబెట్టాలని సూచించారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు బానిసలై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని విద్యార్థులు బాధ్యతతో వ్యవహరిస్తూ చదువుపై దృష్టి పెట్టాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు ఆట పాటలతో అలరించారు. అనంతరం వివిధ అంశాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సింగం భాస్కర్, బలరామకృష్ణ , మనాపూర్ రాజనర్సయ్య, సత్యనారాయణరావు, బి గంగాధర్, హరిఅశోక్ కుమార్, నేతాజీ జూనియర్ కళాశాల యాజమాన్యం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ నాయకుల విగ్రహాలకు రంగులేపిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 23మఠంపల్లి మండలం రఘునాథ పాలెం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధి నాయకురాలు సోనియా గాంధీల విగ్రహాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయుడు లక్ష్మయ్య బొబ్బ రవీందర్ రెడ్డి చింతల వెంకటనారాయణ సనిగిండ్ల పక్కిరాహమ్మద్ మాగం నరసింహారావు సార్ సల్వాది సీతారామయ్య రెడబోతుల శ్రీనివాస్ రెడ్డి బూసిపల్లి కొండలు బొబ్బ సీతారామ రెడ్డి దేవపంగు అచ్చయ్య పందిరి పుల్లా రెడ్డి యాదగిరి కోటయ్య సార్ తోట వెంకటనారాయణ పెద్దారపు పున్నయ్య బుంగ బసవయ్య తోట కోటేశ్వరావు మలికంటి వెంకటేష్ నేరెళ్ల గురువులు నాయుడు గురవయ్య (తాత)బుంగ వెంకటేష్ ఆత్కూరి జయంత్ నాయుడు గురవయ్య, వెన్నా భద్రారెడ్డి, గార్ల పాటి సైద నాయుడు, కోటేశ్వర్ రావు,తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ నియామకం

**- ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు గోపి మాదిగ.**



సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 23సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం వేపల సింగారం గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేరీగా మట్టపల్లి మాదిగ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది.ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా పేరుపొంగుఅశోక్ కుమార్,ఉపాధ్యక్షులుగా నూకపంగు రాంబాబు,చిన్నపంగు విష్ణు ,కోశాధికారి గా చడపంగు కిరణ్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా చడపంగు సురేందర్, కార్యదర్శిగా చిలుక వినోదు చడపంగు పవన్, చడపంగు నరసింహారావు, చిన్నపంగు మహేష్, మరియుమండల అధికార ప్రతినిధిగా చడపంగు విజయ్ కుమార్, కార్యదర్శిగా చిన్నపంగు పురుషోత్తం, సహాయ కార్యదర్శిగా పాల్వాయి విజయ్ కుమార్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్యాపేట జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి మాదాసు గోపి మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ కోసం గత 30 ఏండ్లగా సుదీర్ఘగా పోరాటంలో ఎన్నో ఒడిదుడుకులు, అవమానాలుఎదుర్కొన్నరు ఆయన కృషి ఫలితమే ఈనాడు సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూల తీర్పును ఇవ్వడం జరిగిందని, సుప్రీంకోర్టు అనుకూల తీర్పునివ్వడంతో ఎన్నో ఏండ్ల నుంచి దాని ప్రతి ఫలం అనుభవిస్తున్న మన మాల సోదరులు వర్గీకరణను అడ్డుకోవటం కోసం ఎన్నో ఎత్తులు వేస్తూ అధికార బలం,అంగబలం తో వర్గీకరణకు అడ్డుపడుతున్నారని అన్నారు. మందకృష్ణ మాదిగ తలపెడుతున్న ఫిబ్రవరి 7న హైదరాబాదులో లక్ష డబ్బులు- వేలగొంతులు మహా ప్రదర్శనను జయప్రదం చేయాలని,వాళ్లు వేసే ఎత్తులను,చిత్తూ చేయాలని యువకులు,మాదిగ పెద్దలు, మాదిగ జాతి బిడ్డలు ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘం నాయకులు పెద్ద ఎత్తున కదిలి రావాలని,మన డప్పు చప్పుళ్ల తో హైదరాబాద్ మహానగరం దద్దరిల్లిపోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎం జె ఎఫ్ సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్ మాదిగ,ఎం జె ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు బయ్యారపు రవీంద్ర మాదిగ, యువకులు,మాదిగ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసిన.. జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి.



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 23: కేంద్ర మంత్రివర్యులు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డిని ఢిల్లీలో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ నియమితులైన పల్లె గంగారెడ్డి మొదటిసారి కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ పసుపు బోర్డు చైర్మన్ నియమించినందుకు పార్టీ బలోపేతంతో పాటు పాస్పోర్ట్ రైతులకు అన్ని రకాల సేవలు అందిస్తానన్నారు.

# నేతాజీ జీవితం నేటి యువతకు ఆదర్శం





**-ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 23:మిర్యాలగూడ పట్టణంలోని గాంధీ నగర్ నందు అంబేద్కర్ యువజన సంఘం మిర్యాలగూడ పట్టణ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129 వ జయంతి వేడుకల్లో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. అనంతరం నేతాజీ పాఠశాల విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేతాజీ జీవితం వారి ఆలోచన విధానాలు నేటి యువతకు ఎంతో ఆదర్శం అని అన్నారు.అజాద్ హింద్ ఫౌజ్ ఏర్పాటు చేసి స్వతంత్రం కోసం వారు చేసిన కృషిని వారి పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయాలి అని అన్నారు.జయంతి సందర్భంగా వారిని స్మరించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు బి.ఎల్.ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పూడూరు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రం తనిఖీ





**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్**

కోడిమ్యాల జనవరి 23. తెలంగాణ పత్రిక.కోడి మేల మండల కేంద్రంలోని పూడూరు గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్యం ఎన్ క్యూ ఏ ఎస్. పనుల పరిశీలన.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ పూడూరు ఆయుష్మాన్ ఎన్ క్యూ ఏ ఎస్.ఆరోగ్య మందిర్ లో రేపు 24.01.2025 రోజున జరగబోయే కార్యక్రమం పనులను పరిశీలించారు.నేషనల్ క్వాలిటీ అసెస్మెంట్ స్టాండర్డ్స్(ఎన్ క్యూ ఏ ఎస్) జాతీయ కార్యక్రమ అసెస్మెంట్ బృందం రేపు పూడూరు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించనున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ పూడూరు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రాన్ని తనిఖీ చేశారు రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు.గర్భవతులు వివరాలు నమోదు, చిన్న పిల్లల టీకాల నమోదు, ఎన్ సి డి పేషంట్స్ నమోదు,ఫార్మసీ మరియు ల్యాబ్ లో నిర్వహించే పరీక్షలను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు.వైద్య సిబ్బంది అందరికీ ఎన్ క్యూ ఏ ఎస్.కార్యక్రమ నిర్వహణ గురించి పూర్తి అవగాహన కల్పించారు.రేపు జరిగే కార్యక్రమానికి అందరూ సిద్ధంగా ఉండాలని, ఎన్ క్యూ ఏ ఎస్. బృందం అడిగే ప్రశ్నలన్నింటికీ సమాధానాలు ఇచ్చి,ఎన్ క్యూ ఏ ఎస్. లో విజయం సాధించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ తో పాటు జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ మరియు జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ఆకుల శ్రీనివాస్, మండల వైద్యాధికారి డాక్టర్ పరమేశ్వరి, డాక్టర్ నరేష్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజశేఖర్,ఎన్ క్యూ ఏ ఎస్.జిల్లా మేనేజర్ నాగరాజు, సూపర్వైజర్ అలివేలు, ఎం ఎల్ హెచ్ పి ఉదయ్, దివ్య, హెల్త్ అసిస్టెంట్ విష్ణువర్ధన్, ఏ ఎన్ ఎం లు రాజేశ్వరి, రబియా, సంధ్య, నవ్య, మరియు ఆశాలు పాల్గొన్నారు.

# కంది కొనుగోలు కేంద్రం ప్రారంభించిన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి



తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట జనవరి 23)గురువారం నాడు ఉదయం 12:00 గంటలకు మెదక్ జిల్లా డీసీఎంఎస్ ఆధ్వర్యంలో మార్కుఫెడ్ ద్వారా నాఫెడ్ వారిచే కందుల కొనుగోలు కేంద్రం డీసీఎంఎస్ రైతు సేవా కేంద్రం సదాశివపేట్ నందు టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి చేతుల మీదుగా ప్రారంభత్సవము గావించినారు. ఈ యొక్క కార్యక్రమంలో సి డి సి చైర్మన్ గడిల రామ్ రెడ్డి,ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, ఏఎంసి చైర్మన్ సాడాకుల కుమార్,ఏఎంసి వైస్ చైర్మన్ కంది కృష్ణ,మంజీరా రైతు సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, రైతు సంఘం సెక్రటరీ రవీందర్, మార్కెట్ డైరెక్టర్ శివకుమార్, మధుకర్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు, డి సి ఎం ఎస్ స్టాఫ్, రైతులు తదితరులు పాల్గొన్నారు

# మహనీయుల జీవితాలు మనకు వ్యక్తిత్వ వికాస పాఠాలు::జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



సిరిసిల్ల, జనవరి23,(తెలంగాణ పత్రిక)మహనీయుల జీవితాల నుంచి మనం అనేక వ్యక్తిత్వ వికాస పాఠాలను నేర్చుకోవచ్చని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన స్వర్గీయ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయాక్, జిల్లా అధికారులు లతో కలిసి పాల్గొన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ఆజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించిన మహనీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని, ఆయన జయంతి వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. 1897 సంవత్సరం జనవరి 23న సుభాష్ చంద్రబోస్ జన్మించారని, దేశ స్వాతంత్ర్యం కోసం అనేక ఉద్యమాలలో పాల్గొన్నారని, ఆజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించి పోరాడారని, ఆ సంస్థే నేడు ఇండియన్ నేషనల్ ఆర్మీ గా ఉందని అన్నారు. మహనీయుల జయంతి వేడుకలు నిర్వహించడం ద్వారా వారి జీవితంలోని ముఖ్యంశాల నుంచి మనం వ్యక్తిత్వ వికాస పాఠాలు అనేకం నేర్చుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయాక్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో రామ్ రెడ్డి, కలెక్టర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 19వ వార్డులో ప్రజా పాలన..



తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట జనవరి 23)సదాశివపేట పట్టణంలో 19 వ వార్డు కౌన్సిలర్ పట్లూరి నాగరాజు గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడం కోసం ప్రభుత్వ పాలన గ్రామసభలు నిర్వహిస్తుందన్నారు. గత ప్రభుత్వంలో 10 సంవత్సరాల నుండి కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు అన్నారు. కాంగ్రెస్ పాలన అంటే ప్రజా పాలన అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, కౌన్సిలర్ విశ్వనాథం వార్డ్ ఆఫీసర్ జ్యోతి, ఆర్ పి కిరణ్మయి, బరాడి శివ, మున్సిపల్ సిబ్బందులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఉచిత పశు వైద్య శిబిరం



మల్లాపూర్ జనవరి 23 2025 (తెలంగాణ పత్రిక)మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామంలో పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ మరియు పశువైద్య కళాశాల కోరుట్ల వారి అధ్వర్యంలో ఉచితంగా పశువైద్య శిబిరాన్ని మెట్టుపల్లి మండల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జి.బక్కయ్య మరియు కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ ఎం. శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా 9 ఆవులు, 60 గేదెలకు చూడి పరీక్షలు, గర్భకోశ వ్యాధి చికిత్సలు మరియు దూడలకు నట్టల నివారణ మందులు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముత్యంపేట పశువైద్యాధికారి డాక్టర్ జి. అశోక్, ఇతర మండల పశువైద్యాధికారులు డాక్టర్ గంగప్రసాద్, డాక్టర్ అచ్చె శ్రీనివాస్, డాక్టర్ మనీషా పటేల్, కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ సురేష్, డాక్టర్ ప్రియాంక మరియు కళాశాల విద్యార్థులు పశువైద్య సిబ్బంది ఇక్బల్, రవీందర్ గ్రామస్తులు అశోక్, వినోద్, శంకర్, శ్రీనివాస్ రెడ్డి మరియు పాడిరైతులు పాల్గొన్నారు

# గూడు లేని నిరుపేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**-నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

నర్సంపేట జనవరి 23( తెలంగాణ పత్రికప్రతినిధి)చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో ప్రజా పాలన గ్రామ సభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై అప్లికేషన్లు స్వీకరించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి , ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న 4 పథకాలు ఇందిరమ్మ ఇళు ్ల,రేషన్ కార్డులు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో ప్రజలు ఎవరు అందోళన చెందవద్దు అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి జరుగుతుంది రైతు భరోసా పథకం ద్వారా 12 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుంది దేశంలోనే మొదటి సారిగా భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు 12 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తుంది ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఇప్పటికే అమలు చేస్తున్న పథకాల మాదిరి జనవరి 26న మరో 4 పథకాలు ప్రారంభం కానున్నాయి ప్రజలు ఎవరు అధైర్యపడవద్దు..అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయి అని అన్నారు..ఎలక్షన్లో మాట ఇచ్చినట్టు 2 లక్షల వరకు రుణమాఫీని 22,000 కోట్లతో చేశామన్నారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అర్హులందరికీ అందిస్తున్నామని,మహిళల ఉచిత ప్రయాణానికి ఆర్టీసీకి ప్రతినెల 300 కోట్లు కడుతున్నాం.గ్యాస్ సిలిండర్లు 500లకే ఇస్తున్నామన్నారు..ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో శ్రీమతి సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఆశీస్సులతో ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి కృషి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు అధికారులు పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చందుర్తి నూతన ప్రెస్ క్లబ్ కమిటీ నియామకం




తెలంగాణ పత్రిక.చందుర్తి మండలం.జనవరి 23.చందుర్తి మండల ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు గొట్టే మనోహర్, ఎండీ అజీమ్ ల ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోడం జరిగిందని వారు అన్నారు.అధ్యక్షులుగా లింగాల లింగయ్య (సూర్య రిపోర్టర్) ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఉపాధ్యక్షుడిగా ఏనుగుల కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా రాజూరి విష్ణు కుమార్, సంయుక్త కార్యదర్శిగా బొట్లవర్ శ్రీనివాస్, కోశాధికారిగా లింగాల తిరుమల్, ప్రచార కార్యదర్శి మేడిశెట్టి మధు, కార్యవర్గ సభ్యులు, మ్యాకల కొమురయ్య,మర్రి నిశాంత్, యాకూబ్,కొడగంటి గంగాధర్,రాజూరి సద్గుణ చారి, వంకాయల కార్తీక్, రాజూరి రఘురాం, మొయినుద్దీన్, కృష్ణ లను ఎన్నుకోవడం జరిగిందన్నారు.అనంతరం నూతన అధ్యక్షులు మాట్లాడుతూ...తన నియామకానికి కృషి చేసిన గౌరవ అధ్యక్షులకి , కార్యవర్గ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.జర్నలిస్టులకు ఎలాంటి సమస్యలున్న వారికోసం పాటుపడతానని అన్నారు.

# నథింగ్ లైక్ ఓటింగ్, ఐ ఓట్ ఫర్ ష్యూర్ అనే థీమ్ తో 15వ జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**



జనవరి 25న సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహణ సిరిసిల్ల, జనవరి23,(తెలంగాణ పత్రిక)నథింగ్ లైక్ ఓటింగ్, ఐ ఓట్ ఫర్ ష్యూర్ అనే థీమ్ తో 15వ జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలను సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఓటర్ నమోదు పెంపు, ఎథికల్ ఓటింగ్ పై అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తామని, ఈ సంవత్సరం నథింగ్ లైక్ ఓటింగ్, ఐ ఓట్ ఫర్ ష్యూర్ అనే థీమ్ తో వేడుకలు జరుగుతున్నాయని అన్నారు. జిల్లాలోని ప్రతి బూత్ స్థాయి అధికారి పోలింగ్ స్టేషన్ పరిధిలో నూతన ఓటర్లకు ఓటర్ కార్డుల పంపిణీ, వృద్ధ ఓటర్ల సన్మానం వంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతి గ్రామం, వార్డులలో ఓటర్ ప్లేడ్జ్ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో జనవరి 25న ఉదయం 11 గంటలకు జరిగే జిల్లా స్థాయి జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలకు హాజరై విజయవంతం చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రజాపాలన వార్డు సభలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 23యాదగిరిగుట్ట పట్టణంలోని 7వ వార్డు,8వ వార్డు లో నిర్వహించిన ప్రజాపాలన వార్డు సభలో లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్,వార్డు కౌన్సిలర్లు,ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ..రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియన్నారు. రాష్ట్రంలో 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఆరు లక్షల రేషన్ కార్డులు కట్ చేసి 40 వేల రేషన్ కార్డులు ఇచ్చారన్నారు. మన ప్రజా ప్రభుత్వంలో వాళ్ళు చేసిన తప్పులు,అప్పులను సరిజేసుకుంటూ అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వబోతున్నామన్నారు. కొత్త రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యుడికి 6 కిలోల సన్న బియ్యం ఇవ్వబోతున్నామన్నారు. అదేవిధంగా గత సంవత్సర కాలంలో 20 రోజులు ఉపాధి హామీ పని చేసిన భూమిలేని నిరుపేదలు అందరికీ సంవత్సరానికి 12 వేల రూపాయలు,ఇందిరమ్మ ఇల్లు,ఆత్మీయ భరోసా ఇస్తామన్నారు. గుట్టలకు కొండలకు రియల్ ఎస్టేట్ వెంచర్లకు కాకుండా వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా సంవత్సరానికి ఎకరానికి 12000 ఇవ్వబోతున్నాము. మొదటి దశలో సొంత స్థలం కలిగి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఐదు లక్షలతోకట్టిస్తామన్నరు. ఈ నాలుగు రోజులపాటు జరిగే ప్రజా పాలన గ్రామసభలలోఇంకా ఎవరైనా కొత్త రేషన్ కార్డుకి, ఇందిరమ్మ ఇండ్లకి దరఖాస్తు పెట్టుకుంటే వాటిని కూడా పరిశీలించి గుర్తిస్తామన్నారు. ఈ కార్యక్రమాలన్నీ నిరంతరంగా జరుగుతాయి ఈ జనవరి 26 కు కొంత మందికి మిగతా వారికి దశలవారీగా ఈ కార్యక్రమాలన్నీఅమలుచేయబోతున్నాం. ఎలక్షన్లో మాట ఇచ్చినట్టు 2 లక్షల వరకు రుణమాఫీని 22,000 కోట్లతో చేశామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అర్హులందరికీ అందిస్తున్నామని,మహిళల ఉచిత ప్రయాణానికి ఆర్టీసీకి ప్రతినెల 300 కోట్లు కడుతున్నాం. గ్యాస్ సిలిండర్లు 500 కే ఇస్తున్నామన్నారు. ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో శ్రీమతి సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఆశీస్సులతో ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి కృషి చేస్తున్నామన్నారు.

# భీమారం ఎస్ఐ శ్వేత చేతుల మీదుగా క్రీడాకారులకు క్రీడాసామాగ్రి అందజేత

గొర్ల మేకల సంఘం రాష్ట్రఅధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ సహకారం తో భీమారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో ఎస్సై శ్వేత చేతుల మీదుగా కాజిపల్లి గ్రామ క్రికెట్ టీం యూత్ కి రెండు బ్యాట్లు ఒక్క బాలు అందించారు. అనంతరం ఎస్సై శ్వేత మాట్లాడుతూ యువత విద్యారంగంలో స్పోర్ట్స్ రంగంలో ముందుకుకోన సాగాలని మద్యం గంజాయి డ్రగ్స్ లాంటి పదార్థాలకు బానిస కావద్దని నేటి యువత రేపటి దేశ భవిష్యత్తు అని గొప్ప లక్ష్యలను నిర్దేశించుకొని వాటిని సాదించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు మెండే మలేష్ యాదవ్, రాపల్లి రాజన్న యాదవ్, మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్, దాడి రాజబాబు యాదవ్, బోయిని శ్రీనివాస్ యాదవ్, క్రికెట్ టీం నాయకులు పేగ పవన్, కళ్యాణ్,సతీష్, దుర్గం వంశీ, క్రాంతి, రఘు, చోటు, బోర్లకుంట మల్లేష్, జూట విజయ్, కేశవేణి సత్యనారాయణ యాదవ్, చవ్వ శివ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# కిరణ్ గౌడ్ కు మోకుదెబ్బ రమేష్ గౌడ్ నివాళులు



నర్సంపేట జనవరి 23( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన మోకు దెబ్బ మండల అధ్యక్షులు మేడిపల్లి రాజు గౌడ్ సోదరుడు మేడిపల్లి కిరణ్ గౌడ్ గుండె పోటు తో బుధవారం ఉదయం స్వర్గస్తులయ్యారు. విషయం తెలిసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ కిరణ్ గౌడ్ పార్థీహ దేహం పై పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గౌడ సంఘం అధ్యక్షులు గాదెగోని రమేష్ గౌడ్, తడుక అశోక్ గౌడ్, కోటగిరి నారాయణ గౌడ్, ముత్యాల సుభాష్ గౌడ్,తడుక బీం గౌడ్, కక్కేర్ల సుభాష్ గౌడ్, బీజేపీ మండల అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్, ముత్యాల రాజేందర్ గౌడ్, చుక్క సాంబయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ పట్టణంలో రూ.45లక్షలలో రీడింగ్ రూం

**- శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 23 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని 6వవార్డు లో ఎల్లమ్మగుడి వద్ద రూ.45లక్షల నిర్మాణ వ్యయంతో రీడింగ్ రూం నిర్మాణానికి రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి, గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి, జిల్లా వైశ్య సంఘ అధ్యక్షుడు తనుకు అంజనేయులు, పట్టణ వైశ్య సంఘ అధ్యక్షుడు కొత్త శీను, ఆర్డీఓ రాముర్తి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సుభాష్ చంద్రబోస్ 128 వ జయంతి వేడుకలు

**-నివాళులు అర్పించిన**
**-మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్న**



ర్సంపేట జనవరి 23( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట పట్టణం 21 డివిజన్ లో 128 వ జయంతి సందర్భంగా సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ మాట్లాడుతు.... భారత దేశ స్వేచ్ఛ స్వాతంత్ర పోరాటయోధుడు సుభాష్ చంద్రబోస్ గారని భారత స్వాతంత్రం కోసం నేతాజీ చేసిన పోరాటం త్యాగం అసమానం ఆజాద్ హింద్ ఫౌజ్ భారత స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సొసైటీ చైర్మన్ గుజ్జుల మాధవరెడ్డి మాజీ సొసైటీ వైస్ చైర్మన్ పాలాయి రవి 21 డివిజన్ కౌన్సిలర్ ములకల వినోద సాంబయ్య మాజీ సర్పంచ్ నల్లా మనోహర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ అజ్మీరా శంకర్ నాయక్ మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మసూద్ పాషా ఆడెపు రమాదేవి తక్కళ్లపెల్లి రమాదేవి గద్ద జ్యోతి వేల్పుల దేశి లక్ష్మి వజినపెల్లి శారదా వెంకటేశ్వర్లు 21 డివిజన్ అధ్యక్షుడు రామగోని శ్రీనివాస్ రామగోని సుధాకర్ ఎర్ర జగన్మోహన్ రెడ్డి మాధవరెడ్డి పట్టణ యూత్ కార్యదర్శి దేశి సాయికిరణ్ పటేల్ పాలాయి అభినవ్ పటేల్ పట్టణ పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు పథకాలు అమలు పరచడం జరుగుతుంది

**-అదనపు కలెక్టర్ (రెవిన్యూ)**



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 23.గురువారం కామారెడ్డి మండలం నర్సన్నపల్లి, తాడ్వాయి మండలం సంతాయిపేట్ గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన గ్రామ సభల్లో ఆయన పాల్గొన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గత ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వారికి పథకాలు అమలు కొరకు గ్రామసభలో జాబితాలను చదివి వినిపించడం జరుగుతుందని, అట్టి వాటిలో అభ్యంతరాలు ఉంటే గ్రామసభలో తెలియజేయాలని అన్నారు. ఇంతకు ముందు దరఖాస్తు సమర్పించనీ వారు ప్రస్తుత గ్రామసభల్లో ఏర్పాటుచేసిన కౌంటర్ లలో దరఖాస్తులు సమర్పించవచ్చనీ తెలిపారు. అట్టి దరఖాస్తులను తదుపరి పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తులు స్వీకరించడం నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డీఓ రంగనాథ్ రావు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, మండల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గొల్లకురుమల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంది

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**
**-గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘంట జి ఏం పి ఎస్ఊ జిల్లా క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే దొంతి**



నర్సంపేట జనవరి 23( తెలంగాణ పత్రిక ప్రతినిధి)వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘంట జి ఏం పి ఎస్ఊ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ను గొల్ల కురుమలతో కలిసి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆవిష్కరించారు, అనంతరం జి ఏం పి ఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ గొర్రెల పంపిణీ పై ప్రభుత్వ వైఖరి ఏంటి అని ఎమ్మెల్యే ని అడగ ఎమ్మెల్యే మాధవ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వం గొల్లకురుమల సంక్షేమం కోసం కృషి చేసిందని, గత ప్రభుత్వం చేసిన గొర్రెల పంపిణీలో అనేక అవకతోకలు జరిగాయని, వాటిని నివారించి దశలవారీగా గొర్రెల పంపిణీ చేసే ఆలోచన ఉందని వారు గొల్లకురుమలకు సూచించారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘంట జి ఏం పి ఎస్ఊ వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్, జిల్లా కమిటీ సభ్యులు జక్క రవి, పోతారబోయిన చంద్రమౌళి, జక్క వెంకటేశ్వర్లు, కుక్కల అశోక్, కుండే రాజ్ కుమార్, బోల్లబోయిన రామచందర్, స్వామి,ఉడుగుల రమేష్, మరియు కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతివేడుకలు..



జగిత్యాలజనవరి23(తెలంగాణప్రతికజిల్లాప్రతినిధి) భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి సందర్భంగా రాయికల్ మండలం రామాజీపేటలో గల నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సందర్భంగా సభ్యులు దుగ్యాల రమాపతిరావు మాట్లాడుతూ బ్రిటిష్ పాలనలో మగ్గిపోతున్న ప్రజలకు అండగా నిలిచి, బ్రిటిష్ వారిని గడగడలాడించిన భరతమాత ముద్దుబిడ్డ నేతాజీ అంటూ కొనియాడారు. నిరంకుశ బ్రిటిష్ పాలకులను ఎదుర్కొనేందుకు తనదైన పంథాలో పోరాడిన దేశభక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు స్వతంత్ర భారతావని కోసం ఆయన చేసిన పోరాటన్ని కీర్తించారు దేశం కన్నా ఏదీ మిన్న కాదు అని చెప్పిన ఆ యోధుని స్ఫూర్తి యువతకు ఆదర్శం కావాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ కమిటీ అధ్యక్షులు , కార్యవర్గం , దుగ్యాల రాజేశ్వరరావు, రవీందర్ రావు, కోల రాజు , సంతోష్ రావు,కొత్తకొండ రవి , పుప్పాల సాయి కృష్ణ, పందిరి శ్రీనివాస్ , ఎనుగంటి రాములు ,ఆర్యన్, నాగేల్లి గంగారం , గంగ స్వామి, పల్లికొండ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సుభాష్ చంద్రబోస్ కి ఘన నివాళు లర్పించిన బీ జె పీ నాయకులు

**-128వ జయంతి**



నర్సంపేట జనవరి 23( తెలంగాణ పత్రిక ప్రతినిధి)బీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో 128వ జయంతి సందర్భంగా సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి వారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ మాట్లాడుతూ.....భారత దేశ స్వేచ్ఛా, స్వాతంత్ర్య పోరాట యోధుడు సుభాష్ చంద్రబోస్ గారని, జననమే తప్ప మరణం లేని మహానేత, పోరాటం అన్నది లేకపోతే సగం జీవితాన్ని కోల్పోయినట్లే అన్నారు, స్వాతంత్ర్యం అంటే బ్రతిమాలి తీసుకునే భిక్ష కాదు పోరాడి సాధించుకునే హక్కంటూ నినదించి బ్రిటిషు వారిని వణికించిన ధీరుడు నేతాజీ అని తెలియచేసినారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బిజెపి సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్ బిజెపి,నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కార్యదర్శి పోనుగోటి రవీంద్ర చారి యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చా దయాకర్, జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు కొంకీస విగ్నేష్ గౌడ్, జిల్లా బీజేవైఎం కార్యదర్శి చిలువేరు అన్వేష్, బిజెపి సీనియర్ నాయకులు కాసుల నాగేంద్రబాబు, చేను నరేష్, పిట్ట అశోక్ సోషల్ మీడియా కన్వీనర్ సామల ప్రవీణ్ కుమార్, నర్సంపేట బీజేవైఎం పట్టణ అధ్యక్షులు తప్పెట్ల సతీష్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు

## -కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 23. అర్హులైన నిరు పేదలకు ప్రభుత్వ పథకాలు అమలులో ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం గాంధారి మండలం మాధవపల్లి గ్రామంలో ప్రజాపాలన గ్రామ సభలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాల అమలు నిరుపేద కుటుంబాలకు ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు సంబంధించిన లబ్ధిదారులకు ఈ నెల 26 నుండి అమలు పరచడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా అందించడం జరుగుతుందని తెలిపారు. భూములు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించడం జరుగుతుందని, ఉపాధి జాబ్ కార్డు కలిగి ఉండి, 2023-24 సంవత్సరంలో కనీసం 20 రోజులపాటు పనులు చేసి ఉండాలని తెలిపారు. కొత్త రేషన్ కార్డుల కొరకు గత ప్రజాపాలన దరఖాస్తు చేసుకున్న వారికి, కొత్తగా కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేసుకోవడం కోసం, గతంలో దరఖాస్తు చేసుకోని వారు ప్రస్తుత గ్రామ సభల్లో ఏర్పాటు చేసిన కౌంటర్ లలో దరఖాస్తులు సమర్పించవచ్చునీ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు కొరకు ఇండ్ల స్థలాలు ఉండి పక్క ఇళ్లు లేని నిరుపేదలు, ఇళ్ల స్థలాలు ఉండి పక్క ఇళ్లు లేని వారికి గ్రామ సభ ఆమోదం మేరకు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి నాలుగు పథకాలలో అర్హులైన ముసాయిదా జాబితాలను గ్రామసభలో చదివి వినిపించడం జరుగుతుందని, వాటిపై ఏమైనా అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్నట్లయితే తెలియజేయాలని అన్నారు. పథకాలలో అర్హులైన వారికి అమలు పరచడం నిరంతర ప్రక్రియ అని తెలిపారు. గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో త్రాగు నీటి సమస్య ఉందని, నీటి ట్యాంకు ఉన్నప్పటికీ గ్రామంలోని పైప్ లైన్ సరిగా లేవని తెలిపారు. స్వయం సహాయక బృందానికి సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి భవనం మంజూరు చేయాలని కలెక్టర్ ను కోరారు. గ్రామంలోని నిరుపేదలు అర్హత కలిగిన వృద్ధులకు ఫించన్లు మంజూరు చేయాలని కోరారు. ఈ గ్రామ సభలో తహసీల్దార్ సతీష్ రెడ్డి, ఎంపీడీఓ రాజేశ్వర్, వ్యవసాయ సహాయ సంచాలకురాలు లక్ష్మీ ప్రసన్న, వ్యవసాయ విస్తరణ అధికారి సూర్య ప్రకాష్, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరంగా కొనసాగుతున్న ప్రజాపాలన గ్రామసభలు





## -పోలీసుల పర్యవేక్షణలో ఎలాంటి గొడవలు కాకుండా గట్టి బందోబస్తు ఏర్పాట్లు

తెలంగాణ పత్రిక:జనవరి 23: ఆళ్లపల్లి మండలం:మండల పరిధిలో అనంతోగు,ఆళ్లపల్లి,పెద్ద వెంకటాపురం,మర్కోడు గ్రామపంచాయతీలలో ప్రజా పాలన గ్రామసభలు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వివి శకుంతల ఎంపీఓ సీతారామరాజు,ఎంపీడీవో ధరావత్ శ్రీను,మాట్లాడుతూ ఇవాళ జరిగేటి ప్రజా పాలన గ్రామసభలో అర్హులైన లబ్ధిదారులకు ఈనెల 26వ తారీకు నుంచి తెలంగాణ ప్రభుత్వం ఇవ్వనున్న ఇందిరమ్మ ఇల్లు,కొత్త రేషన్ కార్డులు,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పథకాలను ఇవ్వటం జరుగుతుందని తెలిపారు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని తెలిపారు అర్హులై ఉండి రాకుండా ఉన్నవారు దరఖాస్తులు పెట్టుకోవాలని వాటిని పరిశీలించి కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు ఇవ్వకుండా అర్హులు కాని వారికి మీరు ఎలా ఎంపిక చేశారు అని అధికారులను విమర్శించారు అధికారులు నిరుపేదలును ఎంపిక చేసి ఉంటే బాగుండేదని తెలిపారు ఎవరికి తెలవకుండా ఇలా సెలెక్ట్ చేయడం ఇది ఏ మాత్రం సభము కాదని విమర్శించారు అడపా దడప గొడవలతో ప్రజా పాలన గ్రామసభలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ విజయ్,ఆర్ఐ బుల్లిబాబు,ఏపీవో రఘునాథ్,ఈజీఎస్ ఈసీ, మర్కోడు కార్యదర్శి తంబాల పుష్ప రాజ్, వెంకటాపురం కార్యదర్శి కే శ్రీనివాస్,అనంతోగు కార్యదర్శి పూణెం త్రివేణి, ఆళ్లపల్లి కార్యదర్శి వల్లాల శిరీష,అన్ని పార్టీల నాయకులు ప్రజలు పంచాయతీల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ లో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



నేరేడుచర్ల ( సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:-జనవరి 23:-తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారి జన్మదిన వేడుకలను హుజూర్నగర్ లో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కోదాడ రోడ్డులో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేకు కట్ చేసి , స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నారా లోకేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు . ఏడుకొండల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా తెలుగుదేశం పార్టీకి ఆశాదీపంగా నారా లోకేష్ నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మండవ వెంకటేశ్వర్లు గౌడ్, తమ్మిశెట్టి రాములు , బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చెల్లా వంశీ , కస్తాల కనక రత్నం ,, రౌతు కొండలు , గుండెబోయిన వెంకన్న యాదవ్ , ధరావతు అంజయ్య నాయక్ , తేజావత్ సైదులు నాయక్ ,తమ్మిశెట్టి రవి ,మహిళా నాయకురాలు రామేశ్వరి , రజిత , రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# నేడే బడ్జెట్ పాఠశాలల కొత్త సంఘం ఆవిర్భావం

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 23 (తెలంగాణ పత్రిక): ఈనెల 24న శుక్రవారం ఉదయం 11 గంటలకు తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ బడ్జెట్ పాఠశాలల మరో కొత్త సంఘం ఆవిర్భావం కానుందని కరీంనగర్ నియోజకవర్గం టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి జగ్గ మల్లారెడ్డి తెలిపారు. గురువారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. హైదరాబాదులోని తుర్కయంజాల్ శుభం కన్వెన్షన్ హాల్లో రేపటి రోజున తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేట్ బడ్జెట్ పాఠశాలలు 25 జిల్లాల పాఠశాలల ప్రతినిధులు హాజరై, మరో కొత్త సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సంఘం ఆవిర్భావానికి ముఖ్యఅతిథిగా బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి, ఏఐసిసి కోఆర్డినేటర్ కత్తి వెంకటస్వామి, టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డ హాజరవుతారని తెలిపారు. ఈ సంఘం ఆవిర్భావం తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి, తల్లిదండ్రులకు అందుబాటులో ఫీజులను ఉంచడానికి బడ్జెట్ పాఠశాల సంఘం హామీ ఇస్తుందని తెలిపారు. బంగారు తెలంగాణ పునర్నిర్మాణంలో విద్యార్థులను కంకణ బద్ధులను చేసి, తెలంగాణ అభివృద్ధికి పాటుపడతామని తెలిపారు. ఈ సంఘం ఆవిర్భావానికి రేపు ప్రతి జిల్లాలోని పాఠశాల వ్యవస్థాపకులు అందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రతినిధులు భగవాన్ రెడ్డి, సత్యం, శ్రీకాంత్ , రవీందర్ రెడ్డి, హనుమంత రెడ్డి, వెంకటేష్ , సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నాయకుల విగ్రహాలకు రంగుల బహుకరుణ



మఠంపల్లి, జనవరి 24, (తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని రఘునాథపాలెం గ్రామంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా గ్రామంలోని జాతీయ నాయకుల విగ్రహాలకు రంగులేపిస్తున్న నాయుడు లక్ష్మయ్య,. బొబ్బ రవీందర్ రెడ్డి, చింతల వెంకటనారాయణ,సనిగిండ్ల పక్కిరాహమ్మద్,.మాగం నరసింహారావు సార్ . సల్వాది సీతారామయ్య . రెడబోతుల శ్రీనివాస్ రెడ్డి బూసిపల్లి కొండలు . బొబ్బ సీతారామ రెడ్డి .దేవపంగు అచ్చయ్య . పందిరి పుల్లా రెడ్డి . యాదగిరి కోటయ్య . తోట వెంకటనారాయణ . పెద్దారపు పున్నయ్య . బుంగ బసవయ్య . తోట కోటేశ్వరావు.మలికంటి వెంకటేష్. నేరెళ్ల గురువులు. నాయుడు గురవయ్య (తాత). బుంగ వెంకటేష్. ఆత్కూరి జయంత్. నాయుడు గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాసభల ముసుగులో... ఎన్నికల ప్రచారం.

## -ఆంక్షలు లేకుండా సంక్షేమ పథకాలు అందరికీ అందించాలి.

## - బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కాముని శ్రీనివాస్

చిన్నకోడూరు/సిద్దిపేట, జనవరి 23 (తెలంగాణ పత్రిక): గ్రామాసభల ముసుగులో... గ్రామసభల ద్వారా రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారం చేసుకుంటున్నారని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ లు అన్నారు. గురువారం చిన్నకోడూరు మండల కేంద్రంలో అధికారులు గ్రామసభ నిర్వహించగా.. అట్టి సభకు హాజరైన బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధికారులకు ప్రశ్నలు సంధించగా ఏ ఒక్క ప్రశ్న కూడా సమాధానం చెప్పకపోవడంతో పలు డిమాండ్లతో కూడిన వినతి పాత్రన్ని అధికారులకు అందించ్చి కాముని శ్రీనివాస్, జంగిటి శ్రీనివాస్ ముదిరాజులు మాట్లాడారు. ఇవి కేవలం దరఖాస్తు పెట్టుకున్న వారి లిస్ట్ తప్ప అధికారికంగా ఎలాంటి ప్రోసిడింగ్ గాని, ఎంతమంది లబ్ధిదారులు అనే లిస్టు కానీ లేదని ఇది కేవలం ఎన్నికల స్టంట్ కోసం మాత్రమే దరఖాస్తుదారుల పేర్లు చదివి సాంక్షన్ భ్రమలు కల్పించి స్థానిక ఎన్నికలలో రేవంత్ రెడ్డి నెగ్గాలని చూస్తున్నాడని వారు ఆరోపించారు. గతంలో రుణమాఫీ చేసిన విధంగానే నేటి లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని చెప్పడం ఎగనామం పెట్టడానికే రేవంత్ రెడ్డి కుయుక్తులు పన్నుతున్నాడని అన్నారు. ఎగనామాల రేవంత్ రెడ్డి.. ఇక మీ ఆటలు ఏమాత్రం సాగబోవని, రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పతనం దగ్గర్లోనే ఉందని.. ప్రజలు తిరగబడే రోజులు ఎంతో దూరం లేవని కాంగ్రెస్ మంత్రులను, ఎమ్మెల్యేలను రోడ్డుపై ప్రజలు తిరగనివ్వరని హెచ్చరించారు. ప్రజా ఆగ్రహానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం గురికాక తప్పదని వారు అభిప్రాయపడ్డారు. పోలీస్ పహరలో గ్రామాసభలు ఎప్పుడు జరుగలేదని... రేవంత్ రెడ్డి మాత్రం పోలీసులను ముందు పెట్టి గ్రామ సభలు నిర్వహిస్తున్నాడని, ప్రజల చేత ఎన్నికైన రేవంత్ రెడ్డి అదే ప్రజలను పోలీస్ ప్రహరలో ఉంచడం సిగ్గు చేటని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఇట్టబోయిన శ్రీనివాస్, పానుగంటి రమేష్, యం.డి సాదిఖ్, తడకమడ్ల శ్రీకాంత్, బైండ్ల సుధాకర్, ఇట్టబోయిన శేఖర్, గొల్లపల్లి రాజశేఖరెడ్డి, మన్నే ఆనంద్, అరుణ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# ప్రజా పాలన కాదు దొంగల ప్రజా పాలన అసలైన లబ్ధిదారులకు అన్యాయం

## -బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాయం నరసింహారావు,మాజీ జెడ్పిటిసి కొమరం హనుమంతు రావు



తెలంగాణ పత్రిక:జనవరి 23:ఆళ్లపల్లి మండలం:మండల పరిధిలో జరుగుతున్న ప్రజాపాలన గ్రామసభలు కాంగ్రెస్ పార్టీ గ్రామసభలుగా మారాయి. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాయం నరసింహారావు మాజీ జెడ్పిటిసి కొమరం హనుమంతురావు మాట్లాడుతూ మండలంలో గ్రామసభలు ఎందుకు పెడుతున్నారో అర్థం కావడం లేదని ఎవరికీ లబ్ధి చేకూర్తున్నారో తెలియటం లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అనుగుణంగా మండల అధికారులు తొత్తులుగా మారారని లబ్ధిదారుడు కాకపోయినా ప్రభుత్వ పథకాలు అందిస్తున్నారని ఎద్దేవా చేశారు ఇది ప్రజా పాలన కాదు రైతులను ప్రజలను నిండా ముంచి దరిద్రపు పాలన కొనసాగిస్తున్నారని ఎద్దేవా చేశారు ఎవరైనా ప్రభుత్వాన్ని విమర్శిస్తే వారి మీద కేసులు పెట్టి ఆనంద పడుతున్నారని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏ నదిలో కొట్టుకుపోయాయని ఘాటుగా విమర్శించారు పెన్షన్ 4000 ఇస్తామన్నారు ఏమైనాయి షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి పెళ్లి చేసుకుంటే పెళ్లి పందిరిలో లక్ష రూపాయలు చెక్కు తులం బంగారం ఎటు పోయినాయి గృహజ్యోతి నెలకి 2500 ఎక్కడ,డిగ్రీ చదువుకున్న ఆడపడుచులకి స్కూటీ ఇస్తామన్నావు ఏది,గ్యాస్ సబ్సిడీ అన్నావు ఎవరికి ఇస్తున్నారు,రైతులకు రైతు భరోసా ఎకరాకు 15000 ఇస్తామన్నారు ఎవరికిచ్చారు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నికల్లో పథకాలు ద్వారా ప్రజలను మభ్యపెట్టి దొంగల్లాగా ఓట్లు వేయించుకున్నారు సంవత్సరం అవుతుంది ఇదేనా మీ కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన రానున్న రోజుల్లో ప్రజలు తిరగబడే రోజు వస్తుంది అని తెలిపారు బిఆర్ఎస్ గత పది సంవత్సరాల్లో రైతులు ప్రజలు ఉద్యోగస్తులు అందరూ ప్రశాంతంగా ఉండేవారని తెలిపారు ఇప్పుడు ఉన్న రాక్షస కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో మాకు అన్యాయం జరుగుతుందని తెలిసి ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్స్ రైతులు మహిళలు డాక్టర్స్ ప్రతి ఒక్కరూ ధర్నాలు చేస్తున్నారని ఇలాంటి ధర్నాలు గత మా ప్రభుత్వంలో లేవని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు కొమరం వెంకటేశ్వర్లు, వేమూరి సత్యం,కొమరం జగన్,కనకాచారి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు



భీమారం జనవరి 24(తెలంగాణ పత్రిక ):భీమారం మండలం నర్సింగాపూర్ గ్రామంలోని జెడ్ పి ఎహ్ ఎస్ స్కూల్ లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలని భీమారం గ్రామానికి చెందిన ఎల్ ఐ సి అడ్వాయిసర్ రేషవేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా రేషవేణి శ్రీనివాస్ మాట్లాడుతూమొట్టమొదట ఇండియన్ ఆర్మీ ని స్థాపించి దేశానికి స్వాత్రంత్రం రావడానికి కృషి చేసిన గొప్ప వ్యక్తి అని జయంతి ఉండి వర్ధంతి లేని ఏకైక హీరో అని అన్నారు. అదేవిదంగా స్కూల్ విద్యార్థులకి నేతాజీ సుభాష్ చంద్రబోస్ మీద వ్యాస రచనా పోటీలను నిర్వహించి విద్యార్థుల కు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జి హెడ్మాష్టర్ ప్రమీలా , టీచర్లు గుడిమల్ల నరేందర్, , యువకులు కొమ్ము సురేందర్, కొక్కుల నరేష్ , బానోత్ విజయ్ , పుట్ట అజయ్ లు మరియు విద్యార్థు లు పాల్గొన్నారు.

# పత్తేపురం గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షుడిగా ఒగ్గు వీరబాబు మాదిగ



నేరేడుచర్ల మండలం (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:-నేరేడుచర్ల మండల పత్తేపురం లో గురువారం నాడు ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఒగ్గు వీరబాబు మాదిగ,ఉపాధ్యక్షులుగా సిద్దపంగ రవి.మచ్చ వెంకన్న,ప్రధాన కార్యదర్శిగా వట్టేపు ఉపేందర్,కార్యదర్శిగా అమరారపు సైదులు,కోశాధికారిగా మచ్చ వెంకన్న,అధికారి ప్రతినిధిగా రెడపంగ సందీప్,గౌరవ అధ్యక్షులు,మచ్చ గోపాల్,గౌరవ సలహాదారు,మచ్చ పాపుల,కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఇంజమూరి మల్లయ్య,మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా కార్యదర్శి యడవెల్లి చంద్రయ్య, ఎమ్మార్పీఎస్ మండల పార్టీ అధ్యక్షులు యడవెల్లి అరుణ,ఇంజమూరి పున్నయ్య,ఇంజమూరి రాజేష్,మచ్చ బిక్షం,మచ్చ గోపాల్,మచ్చ శ్రీను,అరే చిన్న సైదులు,అరే పెద్ద సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# టియుఎఫ్ఐడిసి నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్



జనవరి 23 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంజగిత్యాల పట్టణంలోని 17,18,22,23,24,38 వార్డులలో టియుఎఫ్ఐడిసి నిధులు 1 కోటి 3 లక్షలతో ఆయా వార్డులలో అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కమిషనర్ చిరంజీవి,కౌన్సిలర్ లు పద్మ సింగరావు,చుక్క నవీన్,పులి రమ %రాజు% అనిల్ నాయకులు,వార్డు ప్రజలు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ భూములకు నీరు,రహదారులు,మౌలిక వసతులు కల్పిస్తాం

**-వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 23 ఆలేరు,భువనగిరి నియోజకవర్గాలకు వ్యవసాయ భూములకు నీరు,రహదారులు,మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.గురువారం రోజు భువనగిరి నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు.మంత్రి మాట్లాడుతూ..నూతన మార్కెట్ కమిటీ కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. రైతాంగానికి కావాల్సిన నిధులు ఇవ్వాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళు తుందన్నారు. మార్కెట్ కమిటీ అభివృద్ధికి, రైతులకు మేలు చేసే విధంగా మార్కెట్ యార్డ్ ల అభివృద్ధి కొరకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రైతులతో అన్ని రకాల పంటలు పండించే విధంగా కమిటీ చైర్మన్ లు కష్టపడి పని చేయాలన్నారు. రైతులు ధైర్యంగా వ్యవసాయం చేసుకునేందుకు రైతు భరోసా ఇవ్వడం జరుగుతుందన్నారు. మార్కెట్ కమిటీ యార్డ్ లకు గోడౌన్లు, కాంప్లెక్స్,భవనాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రైతులు పండించిన పంటలు ధాన్యం కొనుగోలు సెంటర్లు లో అమ్మిన మూడు రోజుల్లోనే రైతులు ఖాతాలో డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు. రైతులు పండించిన సన్న ధాన్యానికి 500 రూపాయల బోనస్ కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. రైతులకు రుణమాఫీ కూడా చేయడం జరిగిందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని తెలిప ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రైతులకు సేవ చేసే భాగ్యం నూతన పాలకవర్గ సభ్యులకు దక్కిందని,బాధ్యతగా పనిచేసి మార్కెట్ కమిటీ అభివృద్ధి పై దృష్టి పెట్టాలన్నారు.వరి ధాన్యం కొనుగోలు విషయంలో జిల్లా గణనీయంగా ముందున్నారు.రైతు బాగుంటేనే,గ్రామాల అభివృద్ధి చెందుతాయని తెలిపారు. సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ గా ఇవ్వడం జరిగిందన్నారు.భువనగిరి శాసనసభ్యులు కుంభంపాటి అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకున్న పాలకమండలి పదవులు బాధ్యతతో నిర్వహించి అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు. నాలుగు మండలాల్లో అత్యధికంగా వడ్లు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. చెరువులు కూడా నింపడం జరిగిందని అన్నారు. రైతులకు రుణ మాఫీ చేయడం కూడా జరిగిందని అన్నారు. లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ కొనసాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి,రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి,గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ కునుకుంట్ల రేఖ బాబురావు, వైస్ చైర్మన్ రాజేష్ పైలెట్, పాలకవర్గ సభ్యులు, కౌన్సిలర్లు,ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా నాలుగు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక






**-జాబితాలో పేర్లు లేని వారు గ్రామ సభలో ప్రజాపాలన సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలి**

అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలుకోడిమ్యాల జనవరి 23. తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండల కేంద్రంలోని రామకృష్ణ పురం గ్రామం పంచాయతీ ఆవరణలో ప్రజా పాలన గ్రామ సభ కార్యక్రమం ఎంపీడీవో స్వరూప ఆధ్వర్యంలో గ్రామ సభ సమావేశ%శీ% నిర్వహించ డం జరిగింది. ఈ సమావేశంలో రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇల్లు నూతన రేషన్ కార్డులు మంజూరు లాంటి నాలుగు సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేసి వారి అభిప్రాయం సేకరించడానికి గ్రామ సభ ఏర్పాటు చేయడం ఈ నాలుగు పథకాలకి అర్హులైన లబ్ధిదారులకి అన్ని పథకాలు అందించడమే ప్రభుత్వ ఉద్దేశం అని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల అర్హులు జాబితా, రేషన్ కార్డు అర్హుల జాబితా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అర్హుల జాబితా, రైతు భరోసా అర్హుల జాబితా చదివి వినిపించడం జరిగింది. నేడు నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలు రైతు భరోసా పథకం కొరకు 14.దరఖాస్తులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొరకు 17 దరఖాస్తులు ఇందిరమ్మ ఇండ్ల కోసం 14.దరఖాస్తులు.కొత్త రేషన్ కార్డులు 14 దరఖాస్తులు వచ్చాయని ఇట్టి దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించిన తర్వాత అర్హులని గుర్తిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో. స్వరుప, సీనియర్ అసిస్టెంట్ రెవెన్యూ రాజేశ్వర్, ఏ ఈ ఓ.ప్రశాంత్, ఏ పి ఓ. సతీష్ సెక్రటరీ మహేష్, గ్రామ ప్రజలు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మామిడి తోటల సందర్శనలో పాల్గొన్న జిల్లా సేల్స్ ఆఫీసర్

జనవరి 23 (తెలంగాణ పత్రిక) జగిత్యాల రూరల్మల్యాల మండలం లోని ఓగులాపూర్ గ్రామంలో వినూత్న ఆగ్రోటెక్ కంపెనీ ఆధ్వర్యంలో మామిడి తోటల సందర్శనలో జిల్లా సేల్స్ ఆఫీసర్ అనూక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సేల్స్ ఆఫీసర్ రైతులతో మాట్లాడుతూ,సరైన పోషక యాజమాన్య చర్యలు చేపట్టడం ద్వారా వాతావరణ పరిస్థితుల వల్ల పూత,పిందె రాలకుండా అరికట్టవచ్చని, యోదాపోటాష్ ఎరువును సేంద్రియ రూపం లో మొక్కకు అందించడం వల్ల మొక్క పోషకాలు తీసుకునే శాతం పెరుగుతుందని తెలియజేసారు.ప్రధాన సమస్యలైన తేనేమంచు పురుగు, మసి రంగు, తామర పురుగుల నివారణకు చేపట్టవలసిన చర్యల గురించి తెలియజేసారు.ఈ కార్యక్రమం లో గ్రామ రైతులు, వినూత్న ఆగ్రోటెక్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి





**-జిల్లా కలెక్టర్ హనుమంత రావు**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 23అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందించేందుకు జిల్లా యంత్రాంగం విశేషంగా కృషి చేస్తుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.గురువారం రోజు వలిగొండ మండలం లోని నాతళ్లగూడెం, రామన్నపేట మండలంలోని సిరిపురం గ్రామం, సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మూడవ రోజు కొనసాగుతోన్న ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26న ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్ల వంటి నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభించనున్న నేపథ్యంలో ప్రజాపాలన గ్రామ సభలను ఏర్పాటు చేయడం జరిగిందని,అర్హులకు ఈ పథకాల కింద సహాయం అందించాలనేది ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు సంవత్సరానికి రూ.12,000 వేల రూపాయల చొప్పున అందించడం జరుగుతుందని తెలిపారు.ఉపాధి హామీ పథకంలో నమోదు చేయబడి, 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన గుంట భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఈ ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అన్నారు. ప్రజా పాలన గ్రామ సభ లో అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని అన్నారు.వ్యవసాయ యోగ్యమైన భూమికి ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12,000 రూపాయలు చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని అన్నారు.కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం, అలాగే కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడం లేదా తొలగించడం జరగలేదని అన్నారు.ప్రస్తుతం ప్రభుత్వం అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులను జారీ చేయడాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు.ప్రభుత్వ మార్గదర్శకాల అనుగుణంగా కొత్త దరఖాస్తులు గ్రామ సభ లో కూడా దరఖాస్తులను సమర్పించవచ్చని, ఆయా దరఖాస్తులను పరిశీలించి, అర్హులకు ప్రయోజనం చేకూరుస్తామని భరోసా కల్పించారు.ఇందిరమ్మ ఇళ్ల కోసం అధిక ప్రాధాన్యతనిస్తూ ఇల్లు నిర్మించుకునేందుకు 5 లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుంది అన్నారు.లబ్దిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని, ఇది అర్హుల తుది జాబితా కాదని,కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని,అభ్యంతరాలు ఏమైనా ఉంటే తెలియజేయగలరని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల బిజెపి కార్యాలయంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:-జనవరి 23:-నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఈరోజు నేరేడుచర్ల బిజెపి కార్యాలయంలో చంద్రబోస్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకురాలు, హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్ల శ్రీలతరెడ్డి మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ ఆశయాలను ఆలోచనలను సాధించే దిశలో యువత ఎల్లప్పుడూ సిద్దంగా ఉండాలని తెలియజేశారుపట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు నేతాజీ ని ఆదర్శంగా తీసుకోవాలని అందరూ దేశ ఐక్యతకు పాటుపడాలని, తెలియజేయగా మండల అధ్యక్షులు గొడ్డేటి పవన్ కుమార్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం సాధించడంలో సుభాష్ చంద్రబోస్ త్యాగాన్ని ధైర్యాన్ని కొనియాడారుఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ బాల వెంకటేశ్వర్లు జిల్లా కౌన్సిల్ మెంబర్స్ సంకలమద్ది సత్యనారాయణరెడ్డి పార్తనబోయిన విజయ్ కుమార్ పట్టణ ఉపాధ్యక్షులు ఉరిమళ్ళ రామమూర్తి , జూలూరి అశోక్ , మండల ప్రధాన కార్యదర్శి పగిడి శ్రీనివాస్ , పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్ రెడ్డి ,మండల, పట్టణ బూత్ అధ్యక్షులు పుల్లెంల సతీష్ గౌడ్ , ఏమిరెడ్డి శంకర్ రెడ్డి కాలం నాగయ్య , ఎడవల్లి సైదిరెడ్డి , కాల్వ సైదులు కిరణ్ కుమార్ మరియు కార్యకర్తలు కటికోల వినయ్ గౌడ్ , దేవిరెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 23సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ పరిధిలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటి మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 42వ జన్మదినం సందర్భంగా హుజూర్ నగర్ పట్టణంలో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధులు షేక్ అలీ గార్లపాటి శ్రీనివాస్ లా ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు మరియు అన్నదాన కార్యక్రమం కేక్ కటింగ్ ఘనంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముత్తినేని శైలేశ్వరరావు మరియు నేరేడు జిల్లా చిలుకూరు మఠంపల్లి చింతలపాలెం హుజూర్ నగర్ మండల పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమంలో సుమారుగా 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బెల్లంకొండ రామ జోగి నేలపట్ల అంజయ్య ఎలక వెంకటేశ్వర్లు బొమ్మరాజు అంజి తదితరులు పాల్గొని విజయవంతం చేసినారు.

# ఎమ్మార్పీఎస్ ప్రచార రథాన్ని ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్



కోటగిరి (తెలంగాణ పత్రిక) జనవరి 23.కోటగిరి మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న హైదరాబాద్ పట్టణంలో నిర్వహించే లక్ష డప్పుల వెయ్యి గొంతుకల కార్యక్రమం విజయవంతం చేయుటకు కోటగిరి ఉమ్మడి మండలంలోని ప్రతి పల్లెలో ఉన్న మాదిగ బిడ్డలకు తెలిసే విధంగా అవగాహన కల్పించడానికి ప్రచార రథాన్ని ఎఎంసి చైర్మన్ గాయక్వాడ్ హన్మంతు జండా ఊపి ప్రారంభించారు. మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కనుండి బైక్ ర్యాలీతో అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ....మందకృష్ణ ఆధ్వర్యంలో జరుగుతున్న చలో హైదరాబాద్ లక్ష డప్పులు వేల గొంతులు ప్రోగ్రామ్ లో భాగంగా గ్రామ గ్రామాన ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రచారం రథం పై నాయకులందరూ బయలుదేరి వెళ్లడం జరిగిందన్నారు. ఈ నెల 26న మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం ఉన్నందున మండల మాదిగ మిత్రులందరికీ హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల ఎమ్మార్పీఎస్ నాయకులు .పోచిరామ్ గోపు సాయిలు, నగేష్, ఆనంద్, దేగం హనుమంతు, దినేష్, శ్రీనివాస్, సాయిలు దావులయ్య, లాలయ్య, విజయ్ , శ్రీకాంత్, సాయిలు, బలరాం, యాదవ్ రాజేష్,సంజీవ్,గంగారం,తదితరులు పాల్గొన్నారు.

# గొల్లగూడెం లో ప్రజా పాలన కార్యక్రమం



(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట జనవరి 22)

బుధవారం నాడు సదాశివపేట మండలంలోని గొల్లగూడెం గ్రామంలో మాజీ సర్పంచ్ నవీన్ కుమార్ మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు, పథకాలను సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామ సభ నిర్వహించడం జరిగింది . ప్రజా పాలన కార్యక్రమంలో ధరఖాస్తు చేసుకున్న వారికి పథకాల అమలు కోసం గ్రామ సభలో జాబితాలను చదివి వినిపించడం జరిగింది అట్టి వాటిలో అభ్యంతరాలు ఉంటే గ్రామ సభలో తెలియజేయాలని అన్నారు ఇంతకుముందు దరఖాస్తు సమర్పించని వారు ప్రస్తుతం గ్రామ సభలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో దరఖాస్తులు సమర్పించవచ్చని తెలిపారు. అట్టు దరఖాస్తులను తదుపరి పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రాజేష్, స్పెషల్ ఆఫీసర్, మాజీ సర్పంచ్ నవీన్ కుమార్, రెవెన్యూ ఆఫీసర్లు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# గడపగడపకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-నిజమైన అర్హులను వెతికి తీయడమే గ్రామ సభలు**
**-బిఆర్ఎస్ హయాంలో సంక్షేమ పథకాలు దుర్వినియోగం**
**-శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి**




తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 23:మిర్యాలగూడ మండలం గూడూరు, ఆడవిదేవులపల్లి మండల కేంద్రంలో ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా నిర్వహించి కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలపై అర్హుల జాబితా పై ప్రజా అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న గ్రామ సభలలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నిజమైన అర్హులను ప్రజా సమక్షంలో ప్రజల చేత ఆమోదం చేయించి ప్రతి పేద వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.ప్రజలు ఎవ్వరూ ఆందోళన చెందకూడదు ఇది నిరంతర ప్రక్రియ జాబితాలో రాణి వారు తమ దరఖాస్తులను అధికారులకు అందజేయగలరు గత పాలకులు చేసిన సంక్షేమ పథకాల దుర్వినియోగం కాకుండా, గతంలో జరిగిన పొరపాట్లను మరలా జరగకుండా చేసేందుకు ఈ ప్రజా అభిప్రాయ సేకరణ చేయడం జరుగుతుంది అని అన్నారు.

# మృతుడి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత



కొడిమ్యాల జనవరి 23.తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామానికి చెందిన దండు భూమయ్య ఇటీవల మరణించాడు.విషయం తెలుసుకున్న ముదిరాజ్ ఆదర్శ యూత్ సభ్యులు అధ్యక్షులు తూడి సతీష్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం నిత్యావసర సరుకులు అందించారు వారి వెంట ఉపాధ్యక్షుడు రేగుల పరుశు రాములు క్యాషియర్ కోన రాజు కడకుంట్ల శోభన్ ఇండ్ల సతీష్ కోన నరేష్ తూడి శేఖర్ చిరవేణి శ్రీనివాస్,సభ్యులు తదితరులున్నారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి ...





## -జిల్లా కలెక్టర్ హనుమంత రావు

యాదాద్రి భువన జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 23 ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.గురువారం చౌటుప్పల్ మున్సిపాలిటీలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.డాక్టర్స్ సిబ్బంది యొక్క అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించి, ఎంతమంది సిబ్బంది విధులకు హాజరయ్యారని,ఎంత మంది సిబ్బంది ఆబ్సెంట్ అయ్యారని ఆరా తీశారు.విధులకు గైర్హాజరు అయినా వైద్యులకు మరియు సిబ్బందికి షోకాజ్ నోటీసు లు జారీ చేయడం జరిగింది.సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు.హాస్పిటల్ కి వచ్చిన పేషంట్లతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలన్నారు.హాస్పిటల్ లో ఉన్న ల్యాబ్ ను పరిశీలించారు.ఓ. పి రిజిస్టర్ ను పరిశీలించి ప్రతి రోజు ఎంతమంది పేషెంట్లు ఆస్పత్రికి వస్తున్నారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. .ఫార్మాసిస్ట్ ను మందుల స్టాక్ గురించి అడిగి తెలుసుకున్నారు. మందుల కొరత లేకుండా చూడాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలన్నారు.హాస్పటల్ కు వచ్చిన పేషెంట్లను టెస్టుల కోసం ప్రైవేట్ ల్యాబ్ లకు పంపిస్తే చర్యలు తప్పవని అన్నారు.లేబర్ రూమ్ ను పరిశీలించారు.ప్రైవేట్ ఆసుపత్రిలో ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని ఆరా తీశారు,ప్రసవాల సంఖ్య పెరిగేలా చూడాలన్నారు హాస్పటల్ ఆసుపత్రిలో వైద్యులు,సిబ్బంది సమయపాలన పాటించాలని,లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఆసుపత్రిలో ఉన్నవార్డు లను కలెక్టర్ పరిశీలించారు.హాస్పటల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మెరుగైన సేవలు అందించాలని ఆసుపత్రి నిర్వహణ మెరుగ్గా ఉండాలన్నారు.నేచురోపతి విధులకు హాజరు కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.డాక్టర్ నిర్మాణంలో ఉన్న కొత్త హాస్పటల్ భవనం పనులను పరిశీలించారు. నూతన భవనం నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విప్పల్ మడక గ్రామంలో రసభసగా గ్రామసభ

తెలంగాణ పత్రిక ఖమ్మం వైరా ( జనవరి 23)వైరా మండలం విప్పలమడక గ్రామసభలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందలేదని గ్రామంలోని రెండు వర్గాలు సభలో ప్రకటించిన లిస్టులో తమ పేర్లు లేవంటూ ఆందోళన చేపట్టారు గ్రామంలో నివసించని వారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించారంటూ గ్రామసభలో తమ పేర్లు లేవంటూ ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న తమకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించలేదని గ్రామంలో నివసించకపోయిన గ్రామంలో ఇల్లు ఉన్న ఇందిరమ్మ ఇల్లు కేటాయించారంటూ వర్గం ఆరోపణ చేయటంతో మరో వర్గం ఘర్షణకు దిగింది. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి రెండో వర్గాల వారిని ఉదయించారు.గ్రామసభకు వచ్చిన సిపిఎం పార్టీకి చెందిన నాయకులు బొంతు రాంబాబు ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను ఎందుకు పరిగణనగల్లోకి తీసుకోలేదని తాసిల్దారును నిలదీయడంతో ఇవి కేవలం ఆన్లైన్లో చేసిన వాటికి వచ్చినాయని మరల గ్రామసభలో ధరఖాస్తు చేస్తే పరిశీలించి ఇందిరమ్మ ఇండ్లు వచ్చె విధంగా కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు

# ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో రూటు వాచ్ నిర్వహిస్తుండగా





నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 23: బుధవారం సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో అంకాపూర్ గ్రామంలో ఎస్సీ కాలనీ వీధి నెంబర్ 2, నిజాం సాగర్ కెనాల్ బ్రిడ్జ్ వద్ద ఇద్దరు పంచుల సమక్షంలోప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె. స్టీవెన్సన్, ఎస్సై బి. చంద్రమౌళి మరియు సిబ్బందితో కలిసి రూట్ వాచ్ నిర్వహిస్తుండగా తొర్లికొండ నివాసి మరియు ప్రస్తుతం అంకాపూర్ల లో నివసిస్తున్న నూనె శ్రీకాంత్ %ం%/0 రాములు మరియు తొర్లికొండ నివాసి నూనె కిరణ్ %వా/ాా% రాములు తో కలిసి అక్రమంగా ద్విచక్ర వాహనంపై రెండు గంజాయిని రవాణా చేస్తూ ఉండగా, ఎక్సైజ్ అధికారులు తనిఖీ చేస్తుండగా ద్విచక్ర వాహనంపై ఉన్నటువంటి సంచిలో ఎండు గంజాయి లభించింది. ఎండు గంజాయిని ఎక్కడ నుండి తీసుకొస్తున్నారు అని విచారించగా ఇచ్చోడ (అదిలాబాద్ జిల్లా) నుండి గుర్తు తెలియని వ్యక్తుల నుండి కొనుగోలు చేసి చుట్టుపక్కల గ్రామాల్లో చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి విగ్రహిస్తున్నామని తెలిపినారు. గంజాయిని అక్రమంగా రవాణా చేయడం అమ్మడం నేరమని తెలిపి వారి వద్ద నుండి (1.600) కిలో గ్రాముల ఎండు గంజాయిని, ఒక బజాజ్ ప్లాటినా బైక్ మరియు రెండు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని నూనె శ్రీకాంత్ మరియు నూనె కిరణ్ లను చట్టపరమైన చర్యల కొరకు ఆర్మూర్ కోర్టు నందు హాజరు పరచడం జరిగింది. ఈ రైడ్ లో ఆర్మూర్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె. స్టీవెన్సన్ ఎస్సై బి చంద్రమౌళి, సిబ్బంది టి.గంగాధర్ గౌడ్ హెడ్, కానిస్టేబుల్ సాయిలు, మోహన్, దేవిదాస్, వికాస్ గౌడ్, నరేష్, సందీప్, శ్రీనివాస్, సాగర్, కవిత. పాల్గొన్నారు.

# ఆధార్ తరహాలో విద్యార్థులకు అపార్ తప్పనిసరి

## -మండల విద్యాశాఖ అధికారి కృష్ణా



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 23, (తెలంగాణ పత్రిక):నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు ప్రవేశపెడుతోందని విద్యార్థులకు ఓ ప్రత్యేక గుర్తింపు కార్డును తెచ్చేందుకు తాజాగా అందరికీ ఆధార్ తరహాలో ఓ కార్డు జారీ చేసే ప్రక్రియను ప్రారంభించిందని గురువారం గజ్వేల్ ఆర్అండ్ఆర్ కాలనీ పాఠశాలలో జరిగిన సమావేశంలో మండల విద్యా శాఖ అధికారి కృష్ణా, ప్రధానోపాదయుల గజిటెడ్ జిల్లా సంఘ అధ్యక్షుడు కరీమొద్దీన్ అన్నారు. ఈ సమావేశంలో మండలానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాదయులు, ప్రయివేటు పాఠశాలలు టీచర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాని విద్యార్థులకు ఇచ్చే కార్డు పేరే 'అపార్' (ఆటోమేటెడ్ పర్మినెంట్ అకాడమి అకౌంట్ రిజిస్ట్రీ) గురించి వివరిస్తూ ప్రీ ప్రైమరీ నుంచి ఉన్నత విద్యవరకు విద్యాలయాల వారీగా వివరాలను వేర్వేరుగా నమోదు చేసే ప్రక్రియ ప్రస్తుతం అమలులో ఉందని అన్నారు. దీనికి బదులుగా 'వన్ నేషన్-వన్ స్టూడెంట్' లక్ష్యంతో అన్ని రకాల విద్యాసంస్థల్లోనూ కేజీ నుంచి పీజీ వరకు ప్రతి విద్యార్థికి గుర్తింపు కార్డును జారీ చేయడమే నూతన విధానమని 12 సంఖ్యలతో మంజూరు చేయనున్న 'అపార్' ఐడీలో విద్యార్థుల సమగ్ర వివరాలను పొందుపరచాల్సి ఉంటుందని తెలిపారు. ఆన్లైన్లో పూర్తి వివరాల నమోదుకు సంబంధించి రాష్ట్ర విద్యాశాఖ అన్ని జిల్లాల అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసిందని ఇప్పటికే మండలంలోని అన్ని పాఠశాలలు లక్షాన్ని ఏర్పరచుకొని చేయడం జరుగుతుందని అన్నారు. విద్యార్థుల సమగ్ర సమాచారాన్ని 'యూ-డైస్ ప్లస్ (డిస్ట్రిక్ట్ ఇన్ఫరేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్ ప్లస్)' లో నమోదు చేశారని ఒక్కో విద్యార్థికి ఒక 'పర్మినెంట్ ఎడ్యుకేషన్ నంబర్' (పెన్)ను కేటాయించడం జరుగుతున్నదని యూడైస్ ప్లస్ ఆధారంగా అపార్ కార్డులు అందించేలా డీఈవోల ఆధ్వర్యంలో యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నారని తెలిపారు. ఈ కార్డులో భాగంగా విద్యార్థులు సాధించిన విజయాలు, మార్కుల వివరాలు, మెమోలు, ఉపకార వేతనాలు, నైపుణ్యాలను సంక్షిప్తంగా నమోదు చేస్తారని ఇది ఒక విద్యార్థి జీవిత కాల గుర్తింపు కార్డుగా పరిగణిస్తారని అన్నారు. ఎప్పుడు అవసరమైనా విద్యార్థుల సమగ్ర వివరాల ఒకే గొడగు కింద, అధీకృతంగా లభిస్తాయని దీనివల్ల కోర్సుల్లో ప్రవేశాలు పొందే సమయంలో పదే పదే ధ్రువపత్రాలు సమర్పించాల్సిన అవసరం ఉండదన్నారు. కార్డ్ క్యూఆర్ కోడ్ను స్కాన్ చేస్తే సరిపోతుందని అవగాహన కలిపించారు. ప్రవేశ పరీక్షలకు సంబంధించి పూర్తి వివరాలకు బదులు 12 అంకెల సంఖ్యను నమోదు చేస్తే సరిపోతుందని అన్నారు. ఇందుకు కార్డు జారీ చేసే ముందు విద్యార్థుల తల్లిదండ్రుల సమ్మతిని తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ దీన్ని తీసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అపార్ ట్రైనింగ్ ఆఫీసర్లు రాజేందర్, వినోద్, ఆయా పాఠశాలల ప్రధానోపాదయులు, టీచర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్ళాలి

## - బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలి
## - యువజన కాంగ్రెస్ నాయకులు బాధ్యతగా పనిచేయాలి
## - రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నేత పూజల గోపికృష్ణ

సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 23 (తెలంగాణ పత్రిక): రాష్ట్ర ప్రభుత్వం అమలుచేసే ప్రజా సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకువెళ్లే బాధ్యత... బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పి కొట్టవలసిన బాధ్యత యువజన కాంగ్రెస్ నాయకులపై ఉందని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నేత పూజల గోపికృష్ణ అన్నారు.గురువారం కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో యంగ్ ఇండియా కేబుల్ సీజన్ 5 కరపత్రాన్ని విడుదల చేశారు. ఈసందర్భంగా పూజల గోపికృష్ణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి వారి ఆలోచనలతో యువతను ఎవరైతే ప్రేరేపించగలరు... మన దేశ యువతలో ఉన్నటువంటి శక్తివంతమైన వ్యక్తులకు మరియు నాయకులకు ఇదొక వేదిక అని.. దరఖాస్తు చేసిన వారికి భారత యువజన కాంగ్రెస్ ప్రతినిధిగా వారి గళాన్ని వినిపించే అవకాశం కల్పించబడుతుందని చెప్పారు. యువత యొక్క గళాన్ని ప్రోత్సహించడానికి ముఖ్య ఉద్దేశం అని..ఈ అవకాశాన్ని యువజన కాంగ్రెస్ కల్పించిందని తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.40వేలు, రెండో బహుమతి రూ.25వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ యొక్క పోటీలో పాల్గొనేవారు (ఐవైసీ.ఇన్) %ఱఎ.ఱఅ% లింక్ ఓపెన్ చేసి వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, సిద్దిపేట అసెంబ్లీ అధ్యక్షుడు వహాబ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు కార్యదర్శిలు మరియు అధ్యక్షులు మండల అధ్యక్షులు సాదుల పవన్, రామకృష్ణ, రాజిరెడ్డి, వనజ, కరుణాకర్, సంతోషి, అజ్మత్, సాయి ప్రతాప్, మరియు వివిధ నియోజకవర్గ అధ్యక్షులు జిల్లా కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## -అద్దెకు ఉండేవారు కూడా ఇళ్ళు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు
## - జాబితాలో పేర్లు లేని వారు అధికారులను సంప్రదించవచ్చు
## -జగదేవపూర్ ఎంపీడీవో ఖాజామొయినొద్దీన్



కుకునూరుపల్లి, జనవరి 23,(తెలంగాణ పత్రిక): కుకునూరుపల్లి మండలంలో మూడవ రోజు గ్రామ సభలు జరిగాయి. మండల కేంద్రంలోని చిన్నాకిష్టాపూర్ గ్రామంలో జరిగిన గ్రామసభలో జగదేవపూర్ ఎంపీడీవో ఖాజా మొయినొద్దీన్ అధ్యక్ష ప్రసంగం చేస్తూ సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామ సభల ద్వారా ప్రజలు తమకు కావలసిన పథకాల లబ్దిని పొందవచ్చని ఆయన అన్నారు. గతంలో జరిపిన సర్వే ఆధారంగా గ్రామసభలో ప్రజలందరి సమక్షంలో లబ్ధిదారుల జాబితాను ప్రకటిస్తున్నామన్నారు. ఒకవేళ లబ్ధిదారుల పేర్లు ఎవరివన్న జాబితాలో లేనట్టు అయితే మళ్ళీ దరఖాస్తు చేస్కోవచ్చని ఆయన అన్నారు. ఈ గ్రామ సభల ద్వారా రేషన్ కార్డులేని వారు రేషన్ కార్డులకు దరఖాస్తూ చేసుకోవచ్చాన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమి లేని నిరుపేదలకు 12000రూపాయలు అందిచడం జరుగుతుందన్నారు. ఇళ్ళు లేకుండా అద్దెకు ఉండేవారు కూడా దరఖాస్తు చేస్కోవచ్చని ఆయన తెలిపారు. ఆ దరఖాస్తులు పరిశీలన జరిపి వారి సమస్యకు పరిష్కారం చూపడం జరుగుతుంది అన్నారు. సభ ప్రారంభ సమయంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు బహాబాహికి దిగగా అధికారుల సూచనతో గొడవ సద్దుమణిగింది. ఈ కార్యక్రమంలో జగదేవపూర్ మండల ఎంపీడీవో ఖాజా మొయినొద్దీన్, ఐసీడిఎస్ సూపర్వైసర్ రజిత, ఏఈఓ గోవిందా రాజు, స్పెషల్ ఆఫీసర్ వినయ్ కృష్ణ, పంచాయతీ కార్యదర్శి సంతోష్, తాజా మాజీ సర్పంచ్ కర్రోళ్ల కనకయ్య, బీజేపీ మండల అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ భగవంతం, మాజీ ఉపసర్పంచ్ రాజి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోషరెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జైపాల్ రెడ్డి, బాలరాజ్, లింగాల కనకయ్య, లింగాల నవీన్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు పోలీస్ శాఖ సిబ్బంది, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కిష్టాపూర్ లో ప్రజాపాలన కార్యక్రమం





## -ఎం పి డి ఓ బాపూరావు అధ్యక్షతన

జైపూర్ జనవరి 24(తెలంగాణ పత్రిక): జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ప్రజాపాలన గ్రామసభ శ్రీపతి బాబురావు , ప్రత్యేక అధికారి కిష్టాపూర్ మరియు జైపూర్ మండల పంచాయతీ అధికారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ గ్రామ సభలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మరియు రైతు భరోసా కి సంబంధించి అర్హుల జాబితా ప్రకటించి గ్రామసభ ఆమోదం పొందనైనది అదేవిధంగా నూతన అర్హుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ కార్యక్రమం లో గుర్రం సత్యనారాయణ మండల పరిషత్ అభివృద్ధి అధికారి, విద్యాసాగర్ రావు, డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్డబ్ల్యూఎస్) చెన్నూర్ బాలయ్య,ఏపీవో జైపూర్ కుమారి ప్రతిభ,ఏఈఓ కిష్టాపూర్ స్వామి,జూనియర్ అసిస్టెంట్ ఎమ్మార్వో ఆఫీస్ బత్తుల సంతోష్ ,టెక్నికల్ అసిస్టెంట్,కుందారం క్లస్టర్ పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ ,గ్రామపంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ శిరీష, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజలకు స్వేచ్ఛ కరువు

## -కేసీఆర్ ఇలాఖాలో ఎంత మందికి డబుల్ బెడ్రూంలు ఇచ్చారు
## - కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంతోష్ రెడ్డి



కుకునూరుపల్లి, జనవరి 23,(తెలంగాణ పత్రిక):పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఎంతమందికి డబుల్ బెడ్రూంలు ఇచ్చారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంతోష్ రెడ్డి ప్రశ్నించారు. గురువారం కుకునూరుపల్లి మండలం చిన్నకిష్టాపూర్ లో ఆయన విలేకరులతో మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామ సభల నిర్వహణ దేవుడెరుగని ఎద్దేవా చేశారు. ప్రశ్నించిన ప్రతి ఒక్కరిని జైలుకు పంపిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని, ప్రజాస్వామ్యాన్ని కేసీఆర్ ప్రభుత్వం అపహాస్యం చేసిందని, రైతులకు బేడీలు వేసిన ఘన చరిత్రను బిఆర్ఎస్ ప్రభుత్వం మూట కట్టుకుందని ఆయన విమర్శలు చేసారు. ప్రజపాలనలో రేవంత్ సర్కారు ప్రజల వద్దకే పాలనను చేరువ చేసే ఉద్దేశ్యంతో గ్రామసభలు నిర్వహిస్తుంటే ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు దానిని అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజలకు సంక్షేమ పథకాల లబ్ది చేకూరడం బిఆర్ఎస్ కి ఇష్టం లేనట్టుందన్నారు. గతంలో ప్రభుత్వ పథకాలన్నీ పార్టీ కార్యకర్తలకే ఇచ్చుకున్న చరిత్ర బిఆర్ఎస్ పార్టీదన్నారు. ప్రజల సమక్షంలోనే లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ చేయడం ద్వారా అసలైన లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందన్నారు. అభివృద్ధినీ అడ్డుకొని బిఆర్ఎస్ నాయకులు అభివృద్ధి విరోధకులుగా చరిత్రలో నిలిచిపోతారన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా భూమి లేని నిరుపేదలకు 12000 వేల రూపాయల ఆర్థిక సహాయ%శీ%, ఇళ్ళు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇళ్ల నిర్మాణం, రైతులకు రైతు భరోసా ఇలా ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోనున్నారని ఆయన సంపూర్ణ ఆశాభావం వ్యక్తం చేసారు. బిఆర్ఎస్ పార్టీ చిల్లర చేష్టలు మానుకోకపోతే రానున్న రోజుల్లో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే పునరావృతం అవుతయన్నారు. బిఆర్ఎస్ పార్టీనీ ప్రజలు రాజకీయంగా బొంద పెట్టె రోజు కోసం ఎదురు చూస్తున్నారన్నారు.

# అరగంటలో ముగిసిన గ్రామసభ-ఏమైనా డౌట్స్ ఉంటే ఆఫీస్ లో కలవమని చెప్పి వెళ్లిపోయిన ఎమ్మార్వో

-పథకాల విశేషాలు-అరకొరగా హడావిడిగా మాట్లాడేసిన అధికారి

-అనుకూల వ్యక్తుల లిస్ట్ తయారు చేయడంలో రాజకీయం తోడైనట్లు వినికిడి

-రైతు భరోసాలో బీడు, శిఖం భూములు, ఒర్రెలు ఒంతెనల భూములు ముఖ్యంగా దేవాదాయ భూముల ఊసెత్తని అధికారులు

-కుటుంబీకుల పేరు మీద పట్టా చేసేసిన కొందరు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కి సైతం దరఖాస్తు










గ్రామ సభ ముగిసింది అని వెళ్లిపోతున్న మండల అధికారి ఎమ్మార్వో



వినతీ పత్రాలను స్వీకరిస్తున్న పలు శాఖల గ్రామస్థాయి ఉద్యోగులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 23:- జనవరి 22వ తేదీ ఉదయం 9 గంటలకు గ్రామ సభ ఏర్పాటు చేయనున్నట్లు గ్రామస్తులకు ఒకరోజు ముందుగానే సమాచారం అందించారు. అన్నట్లుగానే బుధవారం ఉదయం అధికారులు ఒక్కొక్కరుగా ముధోల్ మండలం కారేగాం గ్రామపంచాయతీ కార్యాలయానికి చేరుకున్నారు. కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇలా నాలుగు అంశాలపై గ్రామసభ నిర్వహించి అర్హులైన వారికి ప్రభుత్వం తరఫున పథకాలను అందించే విధంగా గ్రామసభలో వారి పేర్లను తెలియపరచి ఏవైనా అభ్యంతరాలు ఉంటే దానికి అనుగుణంగా పలువురి సూచనల మేరకు అభ్యంతరాలను స్వీకరించి నిజమైన అర్హులను గుర్తించే ప్రక్రియ గ్రామసభ అని అటు అధికారులకు ఇటు గ్రామస్తులకు తెలుసు. గ్రామ సెక్రటరీ అందించిన వివరాల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు ఎంతమందికి ఇస్తారనే లిస్ట్ తయారుచేసి పేర్లు వినిపించారు. అందులో అనర్హులు ఉన్నప్పటికీ ఎవరు అభ్యంతరం తెలపకపోవడంతో ఆమోదం తెలుపుతున్నట్లు అధికారులు ప్రకటించేశారు. ఇకపోతే రైతు భరోసా పథకానికి సంబంధించిన విషయంలో గ్రామంలోని పలు రకాల భూములను ఉద్దేశించి అధికారులు సేకరించిన వివరాలను గ్రామసభలో ప్రస్తావించారు అందులోనూ ఏ ఒక్కరు అభ్యంతరం తెలుపలేదు కానీ స్థానిక సెక్రటరీ, వ్యవసాయ విస్తరణ అధికారి సేకరించిన వివరాలను మండల ఎమ్మార్వో వినిపించిన వాటిల్లో కొన్ని చెరువు శిఖం భూములు, అక్రమంగా ఆక్రమించుకున్న అటవీ భూములను సాగు చేస్తున్నట్లు చూపిన భూములను గుర్తించలేకపోయారు. ముఖ్యంగా దేవాదాయ శాఖకి సంబంధించిన భూములు సైతం ఉన్నాయి. కానీ వాటి ఊసే ఎత్తకపోవడం గమనార్హం. అలా కొన్ని పేర్లు వినిపించేసి అందరికీ ఆమోదమేనా..! అని మండల ఎమ్మార్వో అనడం గ్రామస్తులు వినడం ఇంతటితో సరిపోయింది. ఇకపోతే ఉపాధి హామీ ఏ.పి.ఓ మరియు టి.ఏ లు సమకూర్చిన సమాచారంలో సైతం మొత్తం తప్పుల తడకగా ఉంది అనడానికి వారిచ్చిన వివరాల లిస్ట్ చివరి పేజీలో కొంతమంది సమాచారం మా వద్ద లభించడం లేదు అందువల్ల అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చు అని మరీ లిస్ట్ తయారు చేసి అధికారి చేతికి అప్పగించారు. దీంతో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించిన అర్హులు భూమిలేని నిరుపేదలకు మాత్రమే వర్తింపచేసేలా ఈ పథకాన్ని రూపొందించారు. దానికి ప్రామాణికంగా ఉపాధి హామీ పథకానికి సంబంధించిన పనుల్లో కనీసం 20 రోజులు మించి కూలి పని చేసినటువంటి కుటుంబాలకు వ్యవసాయ భూములు లేకపోవడం వల్లే కూలి పనులు చేసుకుంటున్నారని భావించి దాదాపు 50 కి పైనే పేర్లను అధికారులు వినిపించారు. ఇందులోనూ పదుల సంఖ్యల ఎకరాలలో భూములు ఉన్నవారు తమ కుటుంబ సభ్యుల పేరు మీద పట్టా చేయించినాక వారి పేరు మీద ఎలాంటి భూమి లేకపోవడం వల్ల వారి ఇంటిలోని ఏ ఒక్కరైనా 20 రోజులకు మించి ఉపాధి హామీ పనులకు వెళ్లినట్లు అందులో కనిపించినట్లయితే దానికి సైతం భూమిలేదనే కారణంతో చాలామంది ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి అప్లై చేసుకున్నారు. ఇదే విషయమై స్థానిక క్షేత్రస్థాయి అధికారిని అడిగితే నాకు తెలిసి 12 నుండి 18 వరకు మాత్రమే నిజమైన భూమిలేని ఉపాధి హామీ బుక్కు ఉండి పనిచేసిన వారిలో ఈ కూలీలు ఉంటారని నిజాయితీగా చెప్పేసాడు. కానీ నేనంటే నేను అంటూ దరఖాస్తులు ఇవ్వడంతో తీసుకోక తప్పలేదు. ఇక చిట్టచివరిగా రేషన్ కార్డులో జాబితా రూపొందించడంలో గ్రామ సెక్రటరీ మరియు అధికారులు పూర్తిగా విఫలమయ్యారని చెప్పవచ్చు. దాదాపు గత 12 సంవత్సరాల నుండి చాలామందికి రేషన్ కార్డులు లేక సతమతమవుతున్న సందర్భంలో గ్రామ సెక్రటరీ సేకరించిన వివరాలు మాత్రం కేవలం 22 కుటుంబాలు మాత్రమే ఉండడం గమనార్హం. అందులోను ప్రభుత్వ ఉద్యోగాలు కలిగినటువంటి రెండు కుటుంబాల రేషన్ కార్డులను తొలగించాలా వద్దా అని మండల రెవెన్యూ అధికారి అడిగినప్పుడు గ్రామ సభలో ఉన్న కొంతమంది తొలగించాలని చెప్పడంతో ఆ రెండు పేర్లను తొలగిస్తున్నట్లు తెలిపారు. నిజానికి గతంలో ప్రజా పాలన ప్రారంభమైనప్పుడు రేషన్ కార్డుల కోసం వందల సంఖ్యలో కుటుంబాలు అప్లై చేసుకున్నాయి. ఆ తర్వాత మొన్నీమధ్య చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే లోను రేషన్ కార్డు లేదని స్పష్టంగా ప్రతి ఒక్క కుటుంబంలోని వ్యక్తులు తెలపడం జరిగింది అయినప్పటికీ దాదాపు 800 ఓట్ల వరకి కలిగిన గ్రామంలో సంవత్సరాల తరబడి ఎదురుచూస్తున్న వారికి కొత్త రేషన్ కార్డు లిస్టులో పేరు రాకపోవడంతో నిరుత్సాహానికి గురయ్యారు. అంత జనాభా కలిగిన గ్రామానికి కేవలం 20 నూతన రేషన్ కార్డులు మాత్రమే అవసరమని ఏ ప్రాతిపదికన అంచనా వేసి లిస్టు తయారు చేశారో గ్రామ సెక్రటరీ కే తెలియాలి. అని కొంతమంది ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకాల లిస్ట్ అనగా పేర్లను ఎంపిక చేసే విషయంలో కొంతమంది రాజకీయపరంగా ఒత్తిళ్లు తెచ్చి మరి రాయించుకున్నారని మరికొంతమంది కావాలని వేరే వారికి రావద్దు అనేలా చేశారని తెలిపేందుకు నిదర్శనంగా గ్రామసభలో కనిపించిన కొన్ని దృశ్యాలను చూస్తే తెలిసిపోయిందని పలువురు అనుకుంటున్నారు. అలా 9:35కు మొదలైన గ్రామసభ 10 గంటల 16 నిమిషాలకి ముగిసిపోయింది. అర్హులైనటువంటి వారి పేర్లు అందులో లేకపోవడం వల్ల జిరాక్స్ సెంటర్ల చుట్టూ దాదాపు నాలుగు కిలోమీటర్లు ప్రయాణం చేసి మరి వచ్చి మళ్ళీ అప్లై చేసుకోవాలి అని చెబితే దాదాపు మధ్యాహ్నం మూడు గంటల వరకు ఒక్కొక్కరిగా దరఖాస్తు చేసుకున్నారు. నిజానికి నిజాయితీగా, నిర్మొహమాటంగా, నిష్పక్షపాతంగా, వృత్తి ధర్మానికి న్యాయం చేయాలి అనే ఆలోచనతో గ్రామంలోని వివరాలను సరైన రీతిలో సేకరించి అధికారులకు అందజేసి ఉండి ఉంటే పదుల సంఖ్యలో పక్కనే ఉన్న వేరే గ్రామానికి వెళ్లి మరి జిరాక్స్ లు తీసుకొని రావాల్సిన పరిస్థితి వచ్చి ఉండేది కాదని పలువురు వాపోయారు. ఏది ఏమైనా లబ్ధిదారుల ఎంపికలో మాత్రం పక్షపాత ధోరణి జరిగి ఉంటుందనే అనుమానం ఆ గ్రామ ప్రజల మనసులో దాగి ఉన్న అంశం. దాదాపు మండల స్థాయి అధికారి ఎమ్మార్వో గ్రామానికి వచ్చి సరైన రీతిలో సరైన పద్ధతిలో ప్రజలను ఎంత మాత్రం నిరుత్సాహపరచకుండా తీరిగ్గా అర్థమయ్యే రీతిలో గ్రామసభను నిర్వహించి ఉండి ఉంటే బాగుండేది. కానీ అలాంటి దృశ్యం అక్కడ కనిపించలేదు. గ్రామసభ చేసామా అయ్యిందా అనే తీరుగా చేసేసి మండల ఎమ్మార్వో శ్రీకాంత్ హడావిడిగా అక్కడి నుండి తన కారులో వెళ్లిపోయాడు. అలా గ్రామంలో ఉన్నటువంటి చాలామందికి ఈ పథకాలపై సరైన అవగాహన లేకపోవడంఒకవైపు మరోవైపు తమ పేరు లిస్టులో ఉంటుందని అనుకున్న వారికి నిరుత్సాహం మిగలడం. అనుకోని వారి పేర్లు అందులో ప్రత్యక్షమవడం గ్రామస్తులను ఒకింత ఆశ్చర్యానికి గురి చేసిందని చెప్పవచ్చు.

## తెలంగాణ పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రభుత్వ ఉన్నతాధికారులు



ధర్మసాగర్ జనవరి 23 (తెలంగాణ పత్రిక): తెలంగాణ పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ 2025 ను బుధవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హనుమకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి సీఐ సతీష్ కాజీపేట సీఐ సుధాకర్ రెడ్డి హనుమకొండ జిల్లా జాయింట్ రిజిస్ట్రార్ ఆనంద్ గురువారం ధర్మసాగర్ తహసిల్దార్ జి సదానందం డిప్యూటీ తహసిల్దార్ సంతోష్ మండల ప్రాథమిక కేంద్ర వైద్యాధికారి డాక్టర్ గోపీనాథ్ తెలంగాణ పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాస్తవాలను వెలికితీయడంలో పత్రికలది ప్రథమ స్థానమని ఆ పేరు నిలిచేలా జర్నలిస్టులు పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పత్రిక జిల్లా స్టాపర్ రాజు నర్సంపేట ఆర్ సి నరేష్ ధర్మసాగర్ మండల తెలంగాణ పత్రిక రిపోర్టర్ పోలుమారి ప్రపుల్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అవగాహనా కార్యక్రమం



భీమారం జనవరి 24(తెలంగాణ పత్రిక ): భీమారం మండల కేంద్రం లో ని జెడ్ పి ఎహ్ ఎస్ స్కూల్ లో నిర్వహించిన రోడ్డు భద్రత, ప్రమాదాలు నివారణకు ఏవిదంగా మెలగాలో స్కూల్ పిల్లలకు వివరించిన భీమారం స్థానిక ఎస్ ఐ శ్వేత ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ రోడ్డు మీద వెళ్తున్నప్పుడు హెల్మెట్ పెట్టుకోవాలని కార్ లో వెళ్తున్నప్పుడు సీటు బెల్ట్ పెట్టుకువాలని సిగ్నల్ లను సరిగ్గా చూసుకోని నడవాలని రోడ్డు దాటేటప్పుడు జీబ్రా లైన్ ని చూసి దాటాలని ఏదైనా ఆక్సిడెంట్ జరిగితే 108కి కాల్ చెయ్యాలని అన్నారు.ఈ కార్యక్రమం లో స్థానిక ఎస్ ఐ శ్వేత,స్కూల్ సిబ్బంది, పత్రిక విలేకరి గజానంద్ మరియు స్కూల్ పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సిఐ బండారి కుమార్ చేతుల మీదుగా వీల్ చైర్ పంపిణీ

వెంకటాపురం (తెలంగాణ పత్రిక ) జనవరి. 23ములుగు జిల్లా వాజేడు మండలంలోని బొల్లారం గ్రామానికి చెందిన శ్యామల శ్రీకాంత్ కొన్ని సంవత్సరాల క్రితం ప్రమాదంలో వెన్నుపూస విరిగిపోయి రెండు కాళ్ళు చచ్చు పడిపోవడం జరిగింది. తనకున్న వీల్ చైర్ కరాబవ్వడంతో సిఐ గారి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి బచ్చు రవిచంద్రను సంప్రదించగా వెంటనే శ్యామల శ్రీకాంత్ కొరకు వీల్ చైర్ తప్పించి వెంకటాపురం మండల పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి కుమార్ చేతుల మీదుగా శ్యామల శ్రీకాంత్ కు వీల్ చైర్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బచ్చు రవిచందర్ చేయూత ఫౌండేషన్ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్ వనపర్తి రవీందర్ ఏఎస్ఐ రామచంద్రు కానిస్టేబుల్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ జయంతి

రాయికల్ జనవరి 23 తెలంగాణ పత్రికరాయికల్ మండలం కుమ్మరి పల్లి గ్రామంలో శ్రీ నేతాజీ యూత్ వారి ఆధ్వర్యంలో నేతాజీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు,గ్రామ యువత, గ్రామ నాయకులు, గ్రామపంచాయతీ సిబ్బంది, అగ్రికల్చర్ ఏ ఈ ఓ లు పాల్గొన్నారు



## మినిస్ట్రీ ఆఫ్ లేబర్ డిపార్ట్మెంట్ నుండి సి ఏస్ ఐ హెల్త్ కేర్ వారి ఆధ్వర్యంలో లేబర్ కార్డు కలిగి ఉన్న వారికి ఉచిత మెడికల్ క్యాంపు





తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 23హుజూర్ నగర్ నియోజక కేంద్రంలో గురువారం 19 వార్డు శ్రీనగర్ కాలనీలో వార్డు కౌన్సిలర్ అట్లూరి మంజుల హరిబాబు ఇంటి వద్ద క్యాంపు నిర్వహించడం జరిగింది.ఈ క్యాంపు కార్యక్రమాన్ని ఉద్దేశించి టి పి సి సి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ ఎండి. అజీజ్ పాషా వార్డ్ కౌన్సిలర్ అట్లూరి హరిబాబు మంజుల ఈ సందర్భంగా మాట్లాడుతూ హుజూర్నగర్ మున్సిపాలిటీ పరిధిలోసుమారు లేబర్ హెల్త్ కార్డులు 5400 మంది ఉన్నారని వీరందరికీ ప్రతినెలా వివిధ ఏరియాలలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందనివివిధ రకాల పరీక్షలు ఈ క్యాంపు నందు లేబర్ కార్డు పై 52 పైగా రకాల పరీక్షలు ఉదాహరణ షుగర్ థైరాయిడ్,విటమిన్ డి ఊపిరితిత్తులు, కిడ్నీ,లివర్ గుండె బ్లడ్ గ్రూపింగ్, ,క్యాన్సర్,ఎలర్జీ సంబందిత సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కోఆర్డినేటర్ రాకేష్, శిబిరం కోఆర్డినేటర్ వినయ్, వైద్య సిబ్బంది రమాదేవి, సంధ్య, గోపి రాజు నవీన్,కరుణాకర్, వీరి ద్వారా నమూనాలు సేకరించి వైద్య పరీక్షలు నిర్వహించారు.లేబర్ కార్డు తీసుకొని వచ్చి లేబర్ కార్డు పోగొట్టుకున్న వారైనా ఎక్కడైనా పెట్టి మర్చిపోయిన వారైనా సరే మెడికల్ క్యాంప్ ని సద్వినియోగ పరుచుకోగలరు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్కే.యూసుబ్,రమ్య,ఎస్.కె మోహిన్,గొట్టే వెంకట్,లక్ష్మయ్య,బాలమ్మ ,శిరీష,రాధా,పున్నమ్మ, నాగుల్,పద్మ,రాజు,కాశమ్మ,జానీ బేగం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చిరుత దాడిలో ఆవు మృతి...





కొడిమ్యాల జనవరి 23. తెలంగాణ పత్రిక.చిరుత దాడిలో ఆవు మృతి చెందిన ఘటన కొండాపూర్ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది.కొడిమ్యాల మండలం కొండాపురం గ్రామ రైతు పొలం శివారులో కోమటిగుట్ట స్మశాన వాటిక ప్రాంతంలో బుధవారం ఎప్పటిలాగే పశువులను మేపుకొని పొలం సమీపంలోని గొట్టంలో కట్టేసి ఇంటికి వచ్చారు గురువారం ఉదయం వెళ్లి చూసేసరికి ఆవు చనిపోయి కనిపించింది ఆవు గొంతు పై గాయం కనిపించడంతో ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. రైతు ఇది చిరుత పులి దాడి గాయాలని అనుమాన పడుతన్న యజమాని బాబు తన చనిపోయిన ఆవు 40 వేల విలువ గల ఆవు దూడ చిరుత (చిత్రగాండు)దాడి లో చనిపోయి కనిపించగా చాలా బాధతోకూమిలిపోతున్నారైతు నేను గరీబ్ బీద పరిస్థితిలో ఉన్నాను నాకు నలుగురు ఆడపిల్లలను వ్యవసాయ ఆధారంగా పోషించుకుంటూ జీవనోపాధిగడుపుతున్నాను అని రైతు వేడుకున్నాడు.ఈ విషయంపై సంబంధిత ప్రభుత్వ అధికారులు పరిశీలించి నాకు నా కుటుంబానికి న్యాయం చేయగలరని రైతు ఆవేదన. కొడిమ్యాల ఫారెస్ట్ అధికారులు ఆవు దూడ చనిపోయిన స్థలం వద్దకు వచ్చి ఘటన స్థలాన్ని పరిశీలించి జంతువు కాలి గుర్తులు పరిశీలిస్తున్నారు (అది చిరుత పులి.లేక చిత్రగాండు)ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది. చుట్టుపక్క పరిసర గ్రామాలకు ఫారెస్ట్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని రైతులకు సమాచారం అందించారు.

## సుల్తాన్ పూర్ గ్రామం లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభ రసాభాస గా మారింది..

ఎలిగేడు, జనవరి23, (తెలంగాణ పత్రిక)- గ్రామ సభలో రైతు బరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు మరియు ఇందిరా ఆత్మీయ బరోసా లబ్ధిదారుల లిస్ట్ అధికారులు చదవడముతో అందులో నిజమైన అర్హులు లేనందున, స్థానిక మాజీ ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్ రావు అద్వర్యంలో %దీ=ూ% మరియు %దీజూ% నాయకులు అధికారులను ప్రజల తరుపున అధికారులను నిలదీయటం జరిగింది. సీఐ జోక్యంతో గ్రామ సభలో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు గ్రామంలో %మీూ% మరియు వారి అనుచరులు చెప్పిన పేర్లు మాత్రమే రావడంతో, నిజమైన లబ్దిదారులకు పథకాలు గ్రామం లోఅందరికి అందాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. కొందరు ప్రజాపాలనలో అప్లికేషన్లల మయమ్ అవ్వటంతో అధికారులను నిలదీశారు. %వీూణూ% మరియు రెవిన్యూ అధికారులు అర్హులందరికీ పథకాలు అందేలా



చేస్తామని అని మాట ఇవ్వటంతో, నాయకులు మరియు గ్రామ ప్రజలు శాంతించారు. కార్యక్రమం లో గ్రామ స్పెసైల్ ఆఫీసర్ ఎంపీడీఓ.మండల స్పెసైల్ ఆఫీసర్ .సెక్రటరీ శివ. %ఖవశీ% రెవిన్యూ అధికారులు .%ఎవశీ% పాల్గొన్నారు.

### మేజర్ గ్రామపంచాయతీ అందులోను మండల కేంద్రం

# గ్రామసభను బహిష్కరించిన గ్రామస్థులు

## కుబీర్ గ్రామంలో పంచాయతీ సెక్రటరీ లేకుండా వివరాలు మీ వద్ద ఎలా వచ్చాయి.!?



**నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–జనవరి 23:–** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న పథకాలలో ప్రజలను ఎప్పటికప్పుడు కాపాడుకోవాల్సిన బాధ్యత తమదేనని వారు ఆర్థికంగా ఎదిగినప్పుడే నిజమైన ఎదుగుదలకి అర్థం దొరుకుతుందని భావించి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నాలుగు పథకాలకు సంబంధించిన వివరాలను గ్రామ సెక్రటరీలతో పట్టణాల్లో అధికారులతో వివరాలు సేకరించి ఎవరికి ఎలాంటి అర్హత ఉందో దానికి అనుగుణంగా పథకాల అమలు కార్యక్రమం చేపడదామనుకుంది. ఇదే అతనుగా భావించిన కొంతమంది అవినీతిపరులు మరి కొంతమంది రాజకీయ నాయకులు ఉన్నది లేనట్టు లేనిది ఉన్నట్టు సృష్టించి గ్రామసభల్లో లేదా పట్టణాల్లోని వార్డుల్లో సమాచారాన్ని అధికారులకు తెలిపే ప్రయత్నం చేస్తున్నారు. ఎలాగైనా ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను అన్ని ఉన్నప్పటికీ తమకు సైతం ఎందుకు రావద్దు అనే కోణంలో ఆలోచిస్తూ చేస్తున్న ఇలాంటి కార్యక్రమాల వల్ల పేద కుటుంబాలకు తీవ్ర నష్టం జరుగుతోంది అనడానికి ఏమాత్రం ఆలోచించాల్సిన అవసరం లేదు. నిజానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆరు గ్యారెంటీలలో భాగంగా ఈనెల 26వ తేదీ నుండి రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, అలా నాలుగు అంశాలపై ఆయా గ్రామాలలో వివరాలు సేకరణ చేపట్టిన విషయం తెలిసిందే. అయినప్పటికీ కొన్ని గ్రామాల్లో తప్పుల తడకగా మొత్తానికి గ్రామసభ అయిపోయింది అనేలా చేస్తే మరికొన్ని చోట్ల అసలు అధికారి లేకపోయినప్పటికీ గ్రామంలో ఎవరికి ఎలాంటి సౌకర్యాలు కావాలో క్షేత్రస్థాయిలో పనిచేసే సెక్రటరీ కి మాత్రమే తెలుస్తుంది అలాంటిది నిర్మల్ జిల్లా కుబీర్ మండల కేంద్రంలో గ్రామ సెక్రటరీ గత నెల రోజుల నుండి విధులకు హాజరు కాకపోవడంతో తమ సమాచారం ఏ రకమైనటువంటి ప్రాతిపదికన తీసుకొని పథకాలను అమలు చేస్తున్నారు అనే ప్రశ్నలు గురువారం గ్రామసభ నిర్వహించేందుకు వెళ్లిన అధికారులకు అడిగారు. గ్రామపంచాయతీ లెవెల్లో ఉండే అధికారులకు మాత్రమే ఏ కుటుంబానికి ఎలాంటి పథకాలు ఉంటే బాగుంటుందో తెలుస్తుంది అలాంటిది నెల రోజుల నుండి సెక్రటరీ లేకపోవడంతో అసలు వివరాలు మండల అధికారులకి ఎలా చేరాయి అన్నది వారి ప్రశ్న. దాంతో గ్రామ సభను నిర్వహించకూడదు అంటూ ఆందోళన వ్యక్తం చేశారు విషయం తెలుసుకున్న అధికారులు నాయకులు ప్రజలను నచ్చచెప్పి గ్రామసభను శుక్రవారం వాయిదా వేశారు.

## తిప్పపూర్ బ్రిడ్జిపై.. ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు ఆధ్వర్యంలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు

**వేములవాడ, జనవరి 23, (తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ట్రాఫిక్ ఎస్ఐ ఎస్సై సముద్రాల రాజు ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బ్రిడ్జిపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాలను ఆపి వారికి బ్రీత్ ఎన్లైజ ర్ తో తనిఖీలు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపి నా, ట్రాఫిక్ నిబంధనలు పాటిం చకపోయినా, అనుమతి పత్రాలు లైసెన్స్ లేకపో యినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరి చారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.**



### కాంగ్రెస్ సర్కార్ దరఖాస్తులకే పరిమితమా?

# సంక్షేమ పథకాలు అమలు చేసేనా?

### భారాస లింగంధన మాజీ గ్రామ అధ్యక్షుడు బండేల తిరుపతి రెడ్డి విమర్శ..



**తెలంగాణ పత్రిక / రంగారెడ్డి జిల్లా బ్యూరో**కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం పట్ల బీఆర్ఎస్ లింగంధన మాజీ గ్రామ అధ్యక్షుడు బండేల తిరుపతి రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో, ప్రజా పాలన పేరుతో దరఖాస్తులు స్వీకరించినప్పటికీ, పథకాలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. "మొదట ప్రజా పాలన పేరుతో దర ఖాస్తులు తీసుకున్నారు. ఆ తర్వాత ఇంటి సర్వే పేరుతో ప్రజలను మోసం చేశారు. ఇప్పుడు మళ్లీ పథకాల కోసం దరఖాస్తులు చేయాలని చెప్పడం పేద ప్రజలను నట్టేట ముంచడం వంటిదే," అని అన్నారు.గ్రామ సభల్లో అధికారులను నిలదీస్తే సరైన సమాధానం ఇవ్వలేని పరిస్థితి ఉందని, పలు ప్రాంతాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు దాడులకు పాల్పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే రోజులు దూర ంలో లేవని హెచ్చరించా రు.ఇందిరమ్మ ఇళ్లు: అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్లను అందజే యాలి.రేషన్ కార్డులు %ద% రైతు భరోసా: అన్ని పథకాలు అర్హులైన వారికి అందించాలి.ప్రజల సమస్యలు పరిష్కరించాలి: పేద ప్రజల ఆకాంక్షలను పక్కాగా నెరవేర్చాలని డిమాండ్ చేశారు.అలాగే, పథకాల అమలుపై నిర్లక్ష్యం కొనసాగితే ప్రజా వ్యతిరేక ఆందోళనలను మరింత ఉద్ధృతం చేస్తామని బండేల తిరుపతి రెడ్డి హెచ్చరించారు.

## కుక్క, పాము కాటు గురైన వారికి తక్షణ వైద్య సేవలు అందించి ప్రాణాలు కాపాడాలి

### – జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 23:**కుక్కకాటు ,పాముకాటు పట్ల అప్రమత్తంగా ఉండాలని, కుక్కపాము కాటుకు గురైన వారికి వెంటనే వైద్యం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.గురువారం ఆమె నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ద్వారా అందిస్తున్న వైద్య సేవలను వైద్యాధికారి ద్వారా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె ఆస్పత్రికి సంబంధించిన వివిధ రిజిస్టర్లను తనిఖీ చేశారు.ఇటీవల కాలంలో కుక్కకాటు ,పాముకాట్లు ఎక్కువ అయ్యాయని, అలాంటివారికి తక్షణ వైద్యసేవలు అందించి ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల పై ఉందని అన్నారు. ఆసుపత్రిలో అవసరమైన అన్ని రకాల మందులను సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు.ప్రభుత్వాసుపత్రుల ద్వారా ప్రసవాల సంఖ్యను పెంచాలని,మరీ ముఖ్యంగా సాధారణ ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.మాత ,శిశు సంరక్షణ చర్యలు పకడ్బందీగా తీసుకోవాలని, మాత శిశు మరణాలు సంభవించకుండా చూడాలన్నారు. వైద్యులు, నర్సులు సిబ్బంది అందరూ సకాలంలో విధులకు హాజరుకావాలని, ముందస్తు అనుమతి లేకుండా ఎవరు గైర్హాజరవ్వవద్దని, ఒకవేళ గైరు హాజరైనట్లయితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలోని సౌకర్యాలను తదితరులను పరిశీలించారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు

**రాజేంద్రనగర్ ప్రతినిధి, జనవరి 23,తెలంగాణ పత్రిక..** రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం కొవ్వగూడ గ్రామంలో ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ మండలంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లతో పాటు రేషన్ కార్డులు, రైతుబంధు ఆసరా పింఛన్లు, తప్పకుండా ప్రతి కుటుంబానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం హయంలో తప్పకుండా ప్రతి కుటుంబానికి అందిస్తామని ప్రజలకు తెలిపారు, ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల్ ఎంపీడీఓ,ఎంపీఓ, పంచాయతీ సెక్రటరీ అధికారులు, కవ్వగూడ మాజీ సర్పంచ్, వార్డు సభ్యులు,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్త రాకేష్ గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



### చంద్రుగొండ మండలం లో

# రసాభాసగా ప్రజాపాలన గ్రామ సభ



**చంద్రుగొండ మండలం, జనవరి23, (తెలంగాణ పత్రిక).** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండల కేంద్రంలోని రైతు వేదిక నందు గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ గ్రామ సభలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు మరియు ఇందిరా ఆత్మీయ భరోసా లబ్ధిదారుల లిస్ట్ అధికారులు చదవడంతో అందులో నిజమైన అర్హులు లేనందున, స్థానిక మాజీ జడ్పిటిసి వెంకటరెడ్డి అద్వర్యంలో బిఆర్ఎస్ మరియు బిజెపి, వామపక్ష పార్టీ నాయకులు అధికారులను ప్రజల తరుపున నిలదీయటం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం పట్ల గ్రామ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా పాలన పేరుతో దరఖాస్తులు స్వీకరించినప్పటికీ, పథకాలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. మొదట ప్రజా పాలన పేరుతో దరఖాస్తులు తీసుకున్నారు. ఆ తర్వాత ఇంటి సర్వే పేరుతో ప్రజలను మోసం చేశారు. ఇప్పుడు మళ్లీ పథకాల కోసం దరఖాస్తులు చేయాలని చెప్పడం పేద ప్రజలను నట్టేట ముంచడం వంటిదే," అని అన్నారు.గ్రామ సభల్లో అధికారులను నిలదీస్తే సరైన సమాధానం ఇవ్వలేని పరిస్థితి ఉందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే రోజులు దూరంలో లేవని హెచ్చరించారు.ఇందిరమ్మ ఇళ్లు: అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్లను అందజేయాలి.రేషన్ కార్డులు %ద% రైతు భరోసా: అన్ని పథకాలు అర్హులైన వారికి అందించాలి.ప్రజల సమస్యలు పరిష్కరించాలి: పేద ప్రజల ఆకాంక్షలను పక్కాగా నెరవేర్చాలని డిమాండ్ చేశారు.అలాగే, పథకాల అమలుపై నిర్లక్ష్యం కొనసాగితే ప్రజా వ్యతిరేక ఆందోళనలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అశోక్, స్పెషల్ ఆఫీసర్ ఖాన్, పంచాయతీ కార్యదర్శి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



### రాష్ట్ర ఖో ఖో సంఘం అధ్యక్షుడు ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్

## చైర్మన్ జంగా రాఘవ రెడ్డి ని సత్కరించిన సద్దాంలి

**వేలేరు జనవరి 23 (తెలంగాణ పత్రిక):** గురువారం పీకులగూడెం గ్రామంలో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ రాష్ట్ర ఖో ఖో సంఘం అధ్యక్షుడు జంగా రాఘవ రెడ్డిని వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్ మర్యాద పూర్వకంగా కలిసి ఇటీవల జరిగిన ఖో ఖో పోటీల్లో భారత్ కు మొట్టమొదటి వరల్డ్ కప్ విజయాన్ని అందించిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలుపుతూ పోటీలలో పాల్గొన్న మన తెలంగాణ క్రీడాకారులకు అన్ని విధాలుగా అండగా ఉన్నందుకు జంగా కు కృతజ్ఞతలు తెలియచేసి శాలువాతో సత్కరించారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# పల్లె పల్లెనా గ్రామసభలు

**ఎలిగేడు, జనవరి23, (తెలంగాణ పత్రిక)–** ఎలిగేడు మండల్ ముప్పిరితోట గ్రామంలో జరిగిన ప్రజా పాలన గ్రామసభలో పెద్దపెల్లి జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు పాల్గొన్నారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇంతకుముందు దరఖాస్తు సమర్పించని వారు ప్రస్తుత గ్రామసభలో ఏర్పాటు చేసిన కౌంటర్లో దరఖాస్తులు సమర్పించవచ్చని తెలిపారు. తదుపరి దరఖాస్తులు పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో బషీరుద్దీ, ఎంపీడీవో భాస్కరరావు, ఎంపీఓ ఆరిఫ్, ఆర్ ఐ జయలక్ష్మి, కార్యదర్శి శిరీష, మహేష్, ఫీల్డ్ అసిస్టెంట్ సంపత్, కారోబార్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## వ్యభిచార గృహంపై పోలీసుల మెరుపు దాడి..

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 23:** నిజామాబాద్ లో వ్యభిచార గృహంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు బుధవారం దాడులు నిర్వహించారు. టాస్క్ ఫోర్స్ ఏసిపి నాగేంద్ర చారి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ అంజయ్య, సిసిఎస్ సిబ్బంది నరేష్, అనిల్ నాలుగో టౌన్ పరిధిలోని పంచముఖి హనుమాన్ రోడ్ నంబర్ 7 లో దాడులు నిర్వహించారు. ఈ దాడిలో ఒక ఆర్గనైజర్, ఇద్దరు మహిళలు, ఇద్దరు విటులను పట్టుకున్నారు. వారి నుండి 6 సెల్ ఫోన్లు, నగదును సీజ్ చేశారు.



Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## గ్రామశాఖ అధ్యక్షులుగా గడమల్ల గంగారాం నియామకం



చొప్పదండి, తెలంగాణ పత్రిక, జనవరి 23 మండలంలోని ఆర్నకొండ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడిగా గడమల్ల గంగారాం ను నియమిస్తూ చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. రాబోవు రోజుల్లో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక ఎన్నికల్లో విజయం సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. తన నియామకానికి సహకరించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కు గంగారాం కృతజ్ఞతలు తెలియజేశారు.

## మందమర్రి 15వ,వార్డులో గ్రామసభ అధిక సంఖ్యలో ప్రజలు





మందమర్రి టౌన్ జనవరి 23 (తెలంగాణ పత్రిక): మందమర్రి మున్సిపాలిటీ లోని 15వ వార్డు లో గ్రామసభ నిర్వహించారు ఈ సభకి మందమర్రి మున్సిపల్ కమిషనర్ వచ్చి ప్రజల యొక్క సమస్యలు తెలుసు కుని వారికి సంబంధిత అప్లికేషన్ పెట్టుకోవాలని చెప్పడం జరిగింది అలాగే ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు లేనివారు కొత్తగా అప్లికేషన్స్ పెట్టుకోవాలని కోరడం జరిగింది ఈ సభలో కాంగ్రెస్ నాయకులు పైడిమల్ల నర్సింగ్, ఎద్దు వెంకటాద్రి,కొండే రామకృష్ణ, సుద్దాల రాజ్ కుమార్, కాంగ్రెస్ కార్యకర్తలు సభలో పాల్గొనడం జరిగింది

## పత్తేపురం గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షుడిగా ఒగ్గు వీరబాబు మాదిగ



నేరేడుచర్ల మండలం (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:– నేరేడుచర్ల మండల పత్తేపురం లో గురువారం నాడు ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఒగ్గు వీరబాబు మాదిగ,ఉపాధ్యక్షులుగా సిద్ధపంగ రవి.మచ్చ వెంకన్న,ప్రధాన కార్యదర్శిగా వట్టేపు ఉపేందర్,కార్యదర్శిగా అమరారపు సైదులు,కోశాధికారిగా మచ్చ వెంకన్న,అధికారి ప్రతినిధిగా రెడపంగ సందీప్,గౌరవ అధ్యక్షులు,మచ్చ గోపాల్,గౌరవ సలహాదారు, మచ్చ పాపుల,కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఇంజమూరి మల్లయ్య,మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా కార్యదర్శి యడవెల్లి చంద్రయ్య, ఎమ్మార్పీఎస్ మండల పార్టీ అధ్యక్షులు యడవెల్లి అరుణ,ఇంజమూరి పున్నయ్య,ఇంజమూరి రాజేష్,మచ్చ బిక్షం,మచ్చ గోపాల్,మచ్చ శ్రీను,అరే చిన్న సైదులు,అరే పెద్ద సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## చేతి పంపు వెంటనే మరమ్మత్తు చేపించండి..

### - మున్సిపల్ మేనేజర్ కి వినతి పత్రం..

### - బిజెపి వార్డు అధ్యక్షుడు గట్టు రాకేష్.

హుజురాబాద్ జనవరి 23 (తెలంగాణ పత్రిక):గురువారం రోజు 29వ వార్డ్ లొ గల బాయ్స్ హై స్కూల్ సమీపంలో వినాయక మండపం ప్రక్కన ఉన్న చేతి బోరు పంపు సుమారుగా నెల రోజులుగా పని చేయడం లేదు. కావున గురువారం రోజు బిజేపి 29వ వార్డ్ అధ్యక్షుడు గట్టు రాకేష్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి కీ వినతిపత్రం అందించిన వెంటనే స్పందించి మరమ్మత్తులు పూర్తి చేయవలసిందిగా సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ పబ్బు రవీందర్ మరియు బిజేపి యువ నాయకులు బత్తిని మహేష్, బోగి వంశీ ,రాపర్తి అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## జమ్మికుంట ప్రెస్ క్లబ్‌లో జర్నలిస్టుల సమావేశం..

### - జర్నలిస్టుల సమస్యల పరిష్కరించాలి- ప్రమాదవశాత్తు గాయపడిన సీనియర్ జర్నలిస్టు రాజశేఖర్ ను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి- నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు, సౌడమల్ల యోహాన్, ఏ బూ సి సంపత్..

హుజురాబాద్ జనవరి 23 (తెలంగాణ పత్రిక): హుజురాబాద్ నియోజకవర్గం కమిటీ సమావేశం జమ్మికుంట పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో అధ్యక్షులు యోహాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా దృష్టి సారించి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ పెద్దపెల్లి జిల్లా సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ బందెల రాజశేఖర్ ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంపై నుండి పడి కాలు కోల్పోయాడని అతనిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే జర్నలిస్టుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని గత ప్రభుత్వం 10 సంవత్సరాలు జర్నలిస్టుల కోసం ఎలాంటి సంక్షేమ పథకాలు గాని జర్నలిస్టు లు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టకుండా జర్నలిస్టులను అనేక ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టు సమస్యల పైన ప్రత్యేక దృష్టి పెట్టి జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు




భూపతి సంతోష్, జిల్లా సహాయ కార్యదర్శి దొడ్డే రాజేంద్రప్రసాద్, నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు, సౌడమల్ల యోహాన్, ఏ బూసి. సంపత్, వలపి రెడ్డి. శ్రీనివాస్, ఎండి కాజా ఖాన్, దయ్యాల సుధాకర్, ఎండి రఫీ, పెద్ది సంతోష్ కుమార్, రచ్చ రవి కృష్ణ, రాజేంద్రప్రసాద్, నవీన్, వంశీకృష్ణ, రాజు, విజయ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బస్వాపూర్, హెగ్డోలి గ్రామాలలో ప్రజాపాలన గ్రామసభలు

### పాల్గొన్న ఎమ్మెల్యే, రాష్ట్ర ఆగ్రో చైర్మన్...

కోటగిరి (తెలంగాణ పత్రిక) జనవరి 23: కోటగిరి ఉమ్మడి మండలంలోని బస్వాపూర్, అడ్కాస్ పల్లి, హెగ్డోల్లి గ్రామాలలో ప్రజాపాలన గ్రామసభలో ముఖ్య అతిథులుగా బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ పాల్గొని ప్రజా పాలన సభలో పాల్గొని వారు నాలుగు అంశాలపై మాట్లాడారు. రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డు ఇందిరమ్మ ఇండ్లు జాబితాలో పేరు వచ్చిన వారందరూ అర్హులని అన్నారు. జాబితాలో పేరు రాని వారు నిరాశ పడద్దని గ్రామ ప్రజలకు సభలో తెలిపారు. ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా ప్రజా పాలన సభలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం నిరంతరముగా కొనసాగుతుందని గ్రామ ప్రజలకు తెలిపారు. నాలుగు పథకాలలో పేరు రానివారందరూ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ పథకాలన్నీ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. విడుదలవారీగా పథకాలు అందరికీ అందుతాయాన్నారు. నియోజకవర్గ గ్రామాల అభివృద్ధియే మా ఇద్దరి ప్రధాన లక్ష్యమని పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఉపాధి హామీలో కనీసం 20 రోజులు కూలి పని చేసిన



వారికి ఆత్మీయ భరోసా అందుతుందన్నారు .సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా పథకం ప్రవేశపెట్టి నిర్ణయం తీసుకోవడంలో రాష్ట్ర ప్రజలకు చాలా గొప్ప గర్వించదగ్గ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధికారులు తహసిల్దార్ గంగాధర్ ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి ఏవో నిషిత ఏఈఓ శంకర్ జిపి కార్యదర్శి జగదీష్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుప్పాల శంకర్ ఏఎంసీ చైర్మన్ గాయక్వాడ్ హన్మంతు మాజీ జెడ్పిటిసి శంకర్ పటేల్ ఏజాజ్ ఖాన్ పుట్ట శ్రీధర్ జిల్లా కోఆప్షన్ మెంబర్ సిరాజ్ మాజీ ఎంపిటిసి కొట్టం మనోహర్ రాంబాబు అభిషేక్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

## సజావుగా సాగీన 15 వ వార్డు ప్రజా పాలన సభ పేర్లు జాబితాలో రానివారుఆందోళన చెందొద్దు

### కౌన్సిలర్ ఆడెపు కమల మధు.

కోరుట్ల,జనవరి 23(తెలంగాణ పత్రిక )కోరుట్ల పట్టణంలోని హాజీపూర సినారే కళభవనం లో 15వ వార్డు ప్రజా పాలన సభ గురువారం రోజున సజావుగా సాగింది.టీపీఓ ప్రవీణ్,వార్డు ఆఫీసర్ దేవేందర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్లు ఇందిరమ్మ అత్మయ భోరోసా రేషన్ కార్డు తదితరులు పథకాలు పై అవగాహన కల్పించారు.వార్డు అఫిసర్ ప్రభుత్వం నుంచి లబ్ధి పొందినా లబ్దిదారుల పేర్లు వార్డు సభలో చదివి వినిపించారు.అనంతరం వివిధ పథకాలకు లబ్దిదారుల నుంచి దారఖాస్తు స్వికరించారు.ఈ సందర్భంగా 15వ వార్డు కౌన్సిలర్ ఆడెపు కమల మధు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.వార్డుల వారీగా అర్హుల జాబితా పై అభ్యంతరాలు గురించి వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాబితాలో పేరు రాని వారు వార్డు సభ లో దరఖాస్తు చేసుకోవాలని



కోరారు. అర్హులైన లబ్ధిదారులకు అందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో 15వ వార్డ్ కౌన్సిలర్ ఆడెపు కమలమధు, టీపీఓ ప్రవీణ్, వార్డ్ ఆఫీసర్ దేవేందర్, తౌఫిక్, నాయకులు ఆడెపు మధు, నజ్జు,మూర్తజా బేగ్ వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్,గొలుసుకట్టు మార్కెటింగ్ యాప్ వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి సీఐ శ్రీనివాస్ నాయక్...




తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి: షేక్ జానీ. తెలంగాణ పత్రిక జనవరి 23. తుంగతుర్తి మండల కేంద్రంలో గురువారం రోజున సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమక్షంలో తుంగతుర్తి సర్కిల్ సీఐ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ. ఆన్లైన్,గొలుసు కట్టు,మల్టీ లెవెల్ మార్కెటింగ్ పేరుతో మోసాలు రోజురోజుకు పెరుగుతున్నాయని,గొలుసుకట్టు వ్యాపారాల జోలికి వెళ్లి మోసపోవద్దని తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభాలు అంటూ మోసపూరిత ప్రచారాల పట్ల,ఈజీ మనీ ఆశలో పడి మోసపోవద్దని అన్నారు.కొన్ని గంటల్లో,ఒక రోజులోనే,వారం రోజుల్లోనే రెట్టింపు నగదు ఇస్తానంటూ,ఆన్లైన్ ట్రేడింగ్ లో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయంటూ,ఆశావాహులకు ఎర వేస్తున్నారని,ఆన్లైన్ ట్రేడింగ్, గొలుసుకట్టు వ్యాపారాల పేరుతో అమాయక ప్రజలకు కుచ్చుటోపి పెడుతున్నారని,వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. స్టూడెంట్స్, రిటైర్డ్ ఉద్యోగులు,మధ్యతరగతి ప్రజలను టార్గెట్ చేస్తూ ఆకట్టుకునే ప్రకటనలతో,నమ్మిస్తూ కంపెనీలలో పెట్టుబడి పెట్టిన సంవత్సరానికి రెట్టింపు అవుతుందని,తమ కంపెనీ మెంబర్గా జాయిన్ అయ్యి వాటిని అమ్మితే లక్షలు సంపాదించుకోవచ్చు అని మాయమాటలు చెప్పి జాయిన్ చేయించడం జరుగుతుందన్నారు. ప్రొడక్ట్స్,గృహోపకరణాలు, వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు,క్రిప్టో కరెన్సీ తో పాటు ఎడ్యుకేషన్ కు సంబంధించిన మల్టీ లెవెల్ మార్కెటింగ్ సెమినార్లు పెట్టి లక్షలాది మందిని బురిడీ కొట్టిస్తున్నారు అని అన్నారు.సైబర్ నేరగాళ్లు కొన్ని వాట్సాప్ గ్రూపులు క్రియేట్ చేసి అందులో మిమ్మల్ని ఆడ్ చేసి ఆ గ్రూపులో ఉన్న మిగతా సభ్యులు చాలా డబ్బులు గెలుచుకున్నట్లుగా మెసేజ్లు స్క్రీన్ షాట్లు పెడుతూ మిమ్మల్ని నమ్మించడానికి ప్రయత్నం చేస్తారని తెలిపారు.చాలామంది విదేశాల్లో ఉండి మల్టీ లెవెల్ మార్కెటింగ్ ను ఒక రాకెట్ గా నడుపుతారని భారీ లాభాలతో పాటు లగ్జరీకార్లు, ఫారెన్ టూర్ల పేరిట తమ ముఠాలతో అమాయకులకు వల పన్నుతారని తెలిపారు.సోషల్ మీడియాలో మోసపూరిత ప్రకటనలు చూసి కొన్ని సంవత్సరాలుగా కష్టపడి సంపాదించిన సొమ్మును అనాలోచితంగా అత్యాశకు పోయి గుర్తు తెలియని యాప్ లలో పెట్టుబడి పెట్టి మీ కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసుకోవద్దని అన్నారు. అనుమానాస్పద ప్రకటనలు,వెబ్ లింకులు,ఏపీకే ఫైల్స్ లాంటివి డౌన్లోడ్ చేయవద్దని, ఆర్థిక మోసాలకు గురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 లేదా జిల్లా సైబర్ వాట్సాప్ నెంబర్ 8712672222 ద్వారా ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఇంటింటి సర్వేలో ఎటువంటి అవకతవకలు జరిగినా కఠిన చర్యలు చేపడతాం,కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 23 ( తెలంగాణ పత్రిక): చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డ్ ఇంటింటి సర్వే ను జిహెచ్ఎంసి సిబ్బందితో కలిసి పలు కాలనీలో బస్తీల్లో పర్యవేక్షించడం జరిగింది,అనంతరం వారు మాట్లాడుతూ నిజమైన లబ్ధిదారునికి అన్యాయం జరగకుండా చూడాలని, సర్వే చేసే సిబ్బంది లిస్ట్ లో ఉన్న ప్రతి ఒక్కరి ఇంటిని సందర్శించాలని సర్వేని పారదర్శకంగా జరపాలని సర్వేలో ఎటువంటి అవకతవకులు జరగకుండా చూడాలని ఆదేశించారు,



## జనవరి 31న చలో కార్మిక భవన్ హైదరాబాద్ సభను విజయవంతం చేయండి



ధర్మసాగర్ జనవరి 23 ( తెలంగాణ పత్రిక): జనవరి 31న కార్మిక సమస్యలపై తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తలపెట్టిన చలో కార్మిక భవన్ హైదరాబాద్ మహాసభను విజయవంతం చేయాలని తెలంగాణ భవన నిర్మాణ రంగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గిన్నరకు మహేందర్ మాట్లాడుతూ జనవరి 31న హైదరాబాదులోనిర్వహించనున్న కార్మిక సభకు ఊరూరా వాడవాడ నుండి పెద్ద ఎత్తులో కార్మికులు తరలిరావాలని కార్మికుల సమస్యలు తీరాలంటే ఈ సభను విజయవంతం చేయాలని పత్రిక ముఖంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు వార్డు సభను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు







మందమర్రి టౌన్ జనవరి 23 (తెలంగాణ పత్రిక):రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన 4 పథకాల అమలులో భాగంగా మందమర్రి మున్సిపాలిటీలోని 23వ వార్డులో ఏర్పాటు చేసిన వార్డు సభను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి సహకారంతో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందచేయటమే లక్ష్యంగా కృషి చేస్తామని, ప్రజల వద్దకే పాలన ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు, ఆర్ పి లు,23వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బత్తుల రమేష్, నాయకులు దుర్గం ప్రభాకర్, ఎర్ర రాజు, జక్కని సత్యం, దాసరి శ్రావణ్ కుమార్, సారయ్య మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



మల్లాపూర్: జనవరి 23 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలం లోని రెగుంట గ్రామంలో నేతాజీ రెడ్డీస్ యూత్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్లు పంపిణీ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.. నేతాజీ సేవలని స్మరించుకున్నారు. పంచాయతీ కార్యదర్శి వినీత జయంతి నిర్వహణ ప్రదాత గడ్డం అశోక్ రెడ్డి ,నిమ్మల రాజు రేగుంట ఆల్ యూత్ అసోసియేషన్ మరియు స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్,మాజీ సర్పంచ్ నిమ్మల భూమారెడ్డి, ఏనుగు రాజు ఎడమల శిశుపాల్ రెడ్డి, కుందేళ్ల రాజేష్,సురకంటి తిరుపతి రెడ్డి, ఇట్టేడి రాజేశ్వర్ రెడ్డి,తిప్పనవేని సుధాకర్, కలసాని రాజన్న ఇట్టేడి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ లో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

నేరేడుచర్ల ( సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:–జనవరి 23:–తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారి జన్మదిన వేడుకలను హుజూర్నగర్ లో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కోదాడ రోడ్డులో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేకు కట్ చేసి , స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నారా లోకేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు . ఏడుకొండల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా తెలుగుదేశం పార్టీకి ఆశాదీపంగా నారా లోకేష్ నిలవాలని ఆకాంక్షించారు.తెలుగుదేశం పార్టీ నాయకులు మండవ వెంకటేశ్వర్లు గౌడ్, తమ్మిశెట్టి రాములు , బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చెల్లా వంశీ , కస్తాల కనక రత్నం ,, రౌతు కొండలు , గుండెబోయిన వెంకన్న యాదవ్ , ధరవాతు అంజయ్య నాయక్ , తేజవాత్ సైదులు నాయక్ ,తమ్మిశెట్టి రవి ,మహిళా నాయకురాలు రామేశ్వరి , రజిత , రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు



## పత్తేపురం గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షుడిగా ఒగ్గు వీరబాబు మాదిగ



నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా ) తెలంగాణ పత్రిక ప్రతినిధి:-జనవరి 23 :నేరేడుచర్ల మండల పత్తేపురం లో గురువారం నాడు ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఒగ్గు వీరబాబు మాదిగ,ఉపాధ్యక్షులుగా సిద్దపంగ రవి.మచ్చ వెంకన్న,ప్రధాన కార్యదర్శిగా వట్టేపు ఉపేందర్,కార్యదర్శిగా అమరారపు సైదులు,కోశాధికారిగా మచ్చ వెంకన్న,అధికారి ప్రతినిధిగా రెడపంగ సందీప్,గౌరవ అధ్యక్షులు,మచ్చ గోపాల్,గౌరవ సలహాదారు, మచ్చ పాపుల,కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఇంజమూరి మల్లయ్య,మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా కార్యదర్శి యడవెల్లి చంద్రయ్య, ఎమ్మార్పీఎస్ మండల పార్టీ అధ్యక్షులు యడవెల్లి అరుణ,ఇంజమూరి పున్నయ్య,ఇంజమూరి రాజేష్,మచ్చ బిక్షం,మచ్చ గోపాల్,మచ్చ శ్రీను,అరే చిన్న సైదులు,అరే పెద్ద సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## భవితాలో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి




(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట జనవరి 23) సదాశివపేట పట్టణంలోని భవిత జూనియర్ కళాశాలలో ఈరోజు భారత స్వతంత్ర సమరయోధుడు అజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ బాలరాజు నివాళులర్పించారు బ్రిటిష్ పాలనలో మగ్గిపోతున్న ప్రజలకు అండగా నిలిచి బ్రిటిష్ వారిని గడగడలాడించిన భరతమాత ముద్దుబిడ్డ నేతాజీ అంటూ కొనియాడారు నిరంకుశ బ్రిటిష్ పాలకులను ఎదిరించేందుకు తనదైన పద్ధతిలో పోరాడిన దేశభక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని ప్రిన్సిపాల్ బాలరాజు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ మధుకర్ రెడ్డి రాజు అధ్యాపకులు మల్లేశం నీలోత్పల్ రెడ్డి సుజాత సంతోషి మంజుల రెడ్డి లలిత పావని మొదలగువారు పాల్గొన్నారు

## తెలంగాణ పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌హో కొండా విజయ్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరణ..



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 23, (తెలంగాణ పత్రిక)తెలంగాణ పత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ప్రజా సేవకుడు హెూప్ ఫౌండేషన్ అధినేత, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ శేరిలింగంపల్లి ప్రెసిడెంట్, కొండా విజయ్ కుమార్, ఆవిష్కరించారు, ఈ సందర్భంగా కొండా విజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ పత్రిక ప్రజా సమస్యలను ఎత్తిచూపుతూ నిత్యం ప్రజా సేవే లక్ష్యంగా ప్రజల పత్రికగా ఎదుగుతున్న పత్రికా తెలంగాణ పత్రిక, నిజం మా విజన్, అంటూ రెండు తెలుగు రాష్ట్రాలలో గణనీయమైన ప్రజాధరణతో తెలంగాణ పత్రిక మరిన్ని పేరు ప్రఖ్యాతలతో ముందుకెళ్లాలని కోరుకుంటూ, తెలంగాణ పత్రిక యాజమాన్యానికి మా సోదరుడు పాత్రికేయ మిత్రుడు తెలంగాణ పత్రికహొ రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్, రాజా రవి,కి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాత్రికేయ మిత్రులు గిరిబాబు, సూర్య కిరణ్, శ్రీనివాస్, పాల్గొన్నారు..

## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

నార్సింగి జనవరి 23 తెలంగాణ పత్రిక:మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వతంత్ర సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఉపాధ్యాయులు పూర్ణచందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని, పరాక్రమ్ దివస్ అని కూడా పిలుస్తారు,ఇది భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధ స్వాతంత్ర్య సమరయోధులలో ఒకరైన సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం జనవరి 23న జరుపుకుంటారుని అన్నారు.ఈ రోజు దేశ స్వాతంత్ర్యం కోసం భారతదేశం యొక్క పోరాటానికి అతని అచంచలమైన అంకితభావాన్ని గుర్తు చేస్తుందిని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర శర్మ, రామకృష్ణ, స్వామి, వెంకటేశం, శివరాములు, కిషన్, భాస్కర్, ప్రసాద్, రమేష్, సంతోష్, స్వప్న, పుష్పలత, లలిత,మాధవి తదితరులు పాల్గొన్నారు.




# కాసారం రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర తెలంగాణ పత్రిక జనవరి 23: గంగాధర మండలం కాసారం గ్రామ ప్రజల నిరీక్షణకు తెరపడింది. గ్రామ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరింది. కాసారం నుండి గర్శకుర్తి వరకు బీటీ రోడ్డు వేయిస్తామని ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రోడ్డు నిర్మాణానికి రూ. 2.50 కోట్ల నిధులు మంజూరు చేయించారు.అధికారుల ను, కాంట్రాక్టర్ ను సమన్వయం చేస్తూ యుద్ధ ప్రాతిపదికన రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయించారు. ప్రభుత్వాలు మారిన,పాలకులు మారిన కాసారం రోడ్డును పూర్తి చేస్తామని ఇచ్చిన హామీలు హామీలుగానే మిగిలిపోయాయి. ఏ నాయకుడు కూడా రోడ్డు నిర్మాణం పై దృష్టి పెట్టలేదు. చొప్పదండి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత రోడ్డు నిర్మాణంపై దృష్టి పెట్టారు , ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయించి మరోసారి తన చిత్తశుద్ధిని చాటుకున్నారు గురువారం గంగాధర మండలం కాసారం వద్ద నూతనంగా వేసిన రోడ్డును ప్రారంభించిన గ్రామ ప్రజలు చెప్పారు, ఎమ్మెల్యే సత్యం విలేకరులతో మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గం లోని పల్లెల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. కాసారం గ్రామ ప్రజల చిరకాల స్వప్నం కాసారం గర్షకుర్తి రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తాను ఆమె తెలిపారు. ఎన్నికల సమయంలో ఈ గ్రామానికి వచ్చినప్పుడు రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఆరోజు ఇచ్చిన హామీని గుర్తుపెట్టుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి పల్లెను అభివృద్ధి పదంలో నిలుపుతామని పేర్కొన్నారు.ఈ



కార్యక్రమంలో గంగాధర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, సత్తు కనుకయ్య, కంకణాల రాజగోపాల్ రెడ్డి ,బుర్గు గంగన్న, అట్లా రాజశేఖరరెడ్డి,దోర్నాల శ్రీనివాసరెడ్డి, రాచమల్ల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్ , జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్, డైరెక్టర్లు రుద్ర మల్లేశం, పెంచాల చందు, మంత్రి మహేందర్, పడితే పల్లి కిషన్, కొల ప్రభాకర్, గంగాధర సుదర్శన్,మ్యాక వినోద్,వేముల అంజి , గుజ్జుల బాపురెడ్డి, బత్తిని సత్తయ్య, నగేష్, మేర్గ కొండయ్య,కోల పురం లక్ష్మణ్, అల్వాల తిరుపతి, రామ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు వొడ్నాల యగ్నేష్, రోహిత్ రెడ్డి, అనిల్ , సంపత్ అంగిరేకుల నరేష్, గుండా రాజేశం, పాల్గొన్నారు.

# ప్రజాపాలన గ్రామసభలు కాదు ప్రజలను మోసగించడానికి నిర్వహిస్తున్న గ్రామసభలు

## స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్ అధికారులను నిలదీసిన బి ఆర్ ఎస్, బిజెపి నాయకులు

వెల్దుర్తి మండలం జనవరి 23 తెలంగాణ పత్రిక:మెదక్ జిల్లా వెల్దుర్తిమండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో గందరగోళం నెలకొంది. అసలైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, రేషన్ కార్డులు ఇవ్వడం లేదంటూ బీ జే పీ, బీఆర్ఎస్ నాయకులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వందలాదిమంది రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకుంటే పదుల సంఖ్యలో రేషన్ కార్డులు మంజూరు చేశారని, అందులో కూడా కాంగ్రెస్ పార్టీ నాయకుల పేర్లే ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతోమంది నిరుపేదలు సొంత ఇంటి కోసం దరఖాస్తు చేసుకుంటే కొంత మందికిఇల్లు మాత్రమే మంజూరు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో నిరుపేదల పేర్లు లేవని అధికారులను నిలదీశారు. అర్హులైన నిరుపేదల అందరికీ సంక్షేమ పథకాలు అందించాలని బి ఆర్ ఎస్, బిజెపి నాయకులు డిమాండ్ చేశారు.ప్రజా పాలన పేరుతో ప్రజలను మరోసారి మోసగించేందుకే గ్రామ సభలు నిర్వహిస్తున్నారని స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకోవడానికి పథకాల పేరుతో కాలయాపన చేస్తున్నారని ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారే తప్ప ఒక పథకం కూడా అమలు చేసింది లేదన్నారు బి ఆర్ ఎస్ బిజెపి నాయకులుఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు



మోహన్ రెడ్డి కృష్ణ గౌడ్ అశోక్ గౌడ్ తోట నరసింహులు చినిగి కిష్టయ్య యాదవ్ చల్ల మహేష్ యాదవ్ బిజెపి నాయకులు శేఖర్ గౌడ్ నవీన్ చిచ్చుగారి గోనయ్య మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# కొమరం వారి ఇలవేల్పు రెక్కల రామక్క మహా జాతర వచ్చే నెలలో 18 వ తారీకు ప్రారంభం

తెలంగాణ పత్రిక:జనవరి 23:ఆళ్లపల్లి మండలం:మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీ పెద్దూరు గ్రామం లో కొమరం వారి ఇలవేల్పు రెక్కల రామక్క ఫిబ్రవరి 18 వ తారీఖున జరగబోవు మహా జాతర మహెూత్సవానికి ముస్తాబు అవుతున్న సందర్భంగా కొమరం వారి ఆచార సాంప్రదాయాలు నృత్యం చేస్తున్నటువంటి ఆడపడుచుల చిత్రాలు పాదాచారులు ప్రహరీ గోడపై వేసినటువంటి కుడ్యా నృత్యపు చిత్రాలు కన్నుల విందుగా ఉన్నాయని భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.కొమరం వారి సాంస్కృతిక సాంప్రదాయాల చిత్రాలను వేయడం రాబోవు తరాలకు తెలియజేసే విధంగా ఉన్నాయని వ్యక్తం చేశారు రెక్కల రామక్క జాతరకు అన్ని జిల్లాల నుంచి వచ్చే భక్తులకు అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో కొమరం బన్నీ, కొమరం




కనకరాజు,గోగ్గల వెంకన్న ఏడుల్ల నారాయణ,కొమరం సత్యనారాయన,గోగ్గల సత్యం నగేష్ కొమరం వెంకటకృష్ణ,కొమరం రామ్మూర్తి,తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ యుగాన్ని తలపిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి సర్కార్

**- ఏడాదిలోనే ప్రతిష్టాత్మక పథకాలతో దూసుకెళ్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం- ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి**



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 23, (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలతో రాష్ట్రం స్వర్ణయుగాన్ని తలపిస్తోందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో పర్యటించి అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలసి దరఖాస్తులు స్వీకరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఖజానాపై భారం పడుతున్నప్పటికీ రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ 2 లక్షల పంట రుణమాఫీ చేసి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నట్లు గుర్తు చేశారు. అంతేకాకుండా ఆరు గ్యారంటీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పేద వర్గాలకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ సరఫరా, రూ 500కే గ్యాస్ సిలిండర్ పంపిణీ తదితర సంక్షేమ పథకాలు వర్తింపజేయగా, ప్రస్తుతం అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, ఇంటి నిర్మాణం కోసం రూ 5 లక్షలు ఇస్తున్న క్రమంలో ప్రతిపక్ష బిఆర్ఎస్ నేతలు జీర్ణించుకోలేక పోతున్నారని ఎద్దేవా చేశారు. పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి అన్ని రకాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ముఖ్యంగా గజ్వేల్ నియోజకవర్గం గత పదేళ్లుగా ఎవరూ లేని అనాదగా మారిందని, కష్టాలు చెప్పుకునేందుకు వినేవారు కరువైనట్లు ఆవేదన వ్యక్తం చేశారు. మూడుసార్లు కేసిఆర్ కు ఓటేసి గెలిపిస్తే పత్తా లేకుండా పోగా, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలతో జల్సాలు చేస్తున్నట్లు విమర్శించారు. అంతే కాకుండా బిఆర్ఎస్ పదేళ్ల కాలంలో ఒరగబెట్టిందేమీ లేదని, వారి స్వంత ఆస్తులు కూడబెట్టుకోవడానికి సమయం సరిపోయి%శీ%దని ఎద్దేవా చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న తీరును గమనించి ప్రజలు బిఆర్ఎస్ అవినీతి, అక్రమాలపై నిలదీయాలని సూచించారు. ఇక్కడి యువత కోసం, నిరుద్యోగ నిర్మూలన లక్ష్యంగా రాష్ట్రానికి భారీ పెట్టుబడులు సాధిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి రుణపడి ఉందామని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, మజీద్ కమిటీ చైర్మన్ మతిన్, వార్డు ఇన్చార్జి రమేష్ గౌడ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంక్షరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, నాయకులు గుంటుకు శ్రీనివాస్, ఊడెం శ్రీనివాసరెడ్డి, గాడిపల్లి శ్రీనివాస్, బలరాం, అజహార్, సురేష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సామరసత వేదిక క్యాలెండర్ ఆవిష్కరణ



నార్సింగి జనవరి 23 తెలంగాణ పత్రిక:మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో హోలియా బాయి హెూల్కర్ త్రి శతాబ్ది జయంతి ఉత్సవాల సామాజిక సామరసత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి సామాజిక సామరసత వేదిక క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం సఫై కార్మికులకు సన్మాన కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజేషన్ వైరం నర్సింలు, జిల్లా ప్రముఖ్ ఆముద వెంకటేశం,ఖండ ప్రముఖ్ నవీన్, వివిధ క్షేత్ర కార్యకర్తలు,సోమరాజు, సత్యపాల్ రెడ్డి, సతీష్, సాయి,రాజు సపాయి కార్మికులు,నారాయణ తదితరులు పాల్గొన్నారు

## పల్లె పల్లెనా ముగిసిన గ్రామసభలు



నార్సింగి జనవరి 23 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మంలంలో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులకై అర్హుల జాబితాలను గ్రామాల వారీగా గ్రామ సభలు నిర్వహించి ప్రకటించారు. ఇందిరమ్మ కమిటీల సమక్షంలో మండల వ్యాప్తంగా అర్హుల ప్రకటన కోసం జరిపిన గ్రామ సభలు గురువారం ముగిసాయి.గ్రామ సభలలో వివిధ పథకాల కోసం నూతనంగా అందిన దరఖాస్తుల వివరాలను స్థానిక ఎంపిడిఓ ఆనంద్ మీడియా కు వెల్లడించారు.మండల వ్యాప్తంగా గురువారం వరకు రేషన్ కార్డు సంభందిత 682, ఇందిరమ్మ ఇల్లు 385, ఆత్మీయ భరోసా కు సంభందించి 159 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అర్హులుగా ప్రకటించిన వారి జాబితాలను ఆన్లైన్ ద్వారా పై అధికారులకు పంపడం జరుతుందని, అనంతరం అక్కడి నుంచి అందే ఆదేశాల మేరకు తదుపరి కార్యాచరణ ఉంటుందని అన్నారు.అర్హుల లిస్ట్ లో పేర్లు లేని వారు ఆందోళన చెందవద్దని, ఇది నిరంతర ప్రక్రియని మళ్ళీ దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.

## 8వ వార్డులో ప్రజాపాలనకార్యక్రమం



నర్సంపేట జనవరి 23( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి గారి ఆదేశాల మేరకు నర్సంపేట పట్టణ పరిధిలోని 8వ వార్డులో ప్రజాపాలన ( గ్రామ సభ )కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా వార్డు పరిధిలో గల ప్రజలు ఇందిరమ్మ ఇళ్ళు మరియు రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. మున్సిపల్ అధికారులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాడెం నాగేశ్వర్, గిరగాని రమేష్, తునగర్ చిన్న, మరియు,కాంగ్రెస్ నాయకులు గుడిపూడి రవీందర్ రావు, గడ్డం పవన్ ఎర్రబెల్లి రమేష్, ఆకుల శ్రీనివాస్, ముత్యాల వీర స్వామి, రాస మల్ల కనకయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## కార్యకర్తలకు అండగా ధర్మపురి అరవింద్ ఫౌండేషన్..



మల్లాపూర్ జనవరి 13 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని పలు గ్రామాలలోని బూతు స్థాయి కార్యకర్తల కుటుంబాలకు ధర్మపురి అరవింద్ ఫౌండేషన్ చేయూతనిచ్చింది. ఇటీవల కాలంలో అనారోగ్యం పాలైన కుటుంబాలకు, అలాగే గృహప్రవేశం జరిపిన పలు కుటుంబాలకు ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం అందించి వారికి అండగా నిలిచింది. దీనికి గాను మల్లాపూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి పార్టీ తరఫున నిజామా బాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కి కృతజ్ఞతలు తెలిపారు. వీరి వెంట మండల బిజెపి కార్యదర్శి ఎర్ర లక్ష్మి మరియు పలువురు బిజెపి కార్యకర్తలు నాయకులు యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# ఆస్ట్రేలియా మిషనరీ హతసాక్షి డాక్టర్ గ్రాహం స్టెయిన్స్ 25 వ వర్ధంతి

## భారతదేశం, ఒరిస్సా లో కుష్టురోగులకు వారు చేసిన సేవా మరువలేనిది బిషప్ దుర్గం ప్రభాకర్ సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు

**సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 23** సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణ కేంద్రం టౌన్ హాల్ నందు రెవ. ఉటుకూరి రాజు ఆధ్వర్యంలో ఆస్ట్రేలియా మిషనరీ హతసాక్షి డాక్టర్ గ్రాహం స్టెయిన్స్ 25 వ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి సేవా కుటుంబం కొరకు రెవ. డా. మీసా దేవసహాయం ప్రత్యేక ప్రార్ధన చేయగ రెవ. డా. మేడి పాల్ ఆశీర్వాదం ఇచ్చారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిధులుగా సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ పాల్గొని మాట్లాడుతూ గొప్ప దైవజనుని భారత దేశం కోల్పోయిందని గ్రాహం స్టువర్ట్ స్టెయిన్స్ (18 జనవరి 1941 – 23 జనవరి 1999) ఆస్ట్రేలియన్ క్రిస్టియన్ గ్రాహం స్టెయిన్స్ ఆస్ట్రేలియాలోని క్వీన్స్‌ల్యాండ్‌లోని సన్‌షైన్ కోస్ట్ శివారులోని పామ్‌వుడ్స్‌లో జన్మించాడు . అతను 1965లో మయూర్‌భంజ్‌లోని ఎవాంజెలికల్ మిషనరీ సొసైటీ (%జుమీవీ%)లో చేరడం ద్వారా మొదటిసారిగా భారతదేశాన్ని సందర్శించాడు, మరియు ఒడిషా రాష్ట్రంలోని మారుమూల గిరిజన ప్రాంతంలో పనిచేశాడు, ఇది చురుకైన క్రైస్తవ మిషనరీ శైలిలో సుదీర్ఘ చరిత్ర కలిగి ఉందనీ. అతను 1982లో మయూర్‌భంజ్ లెప్రసీ హెూమ్‌ను రిజిస్టర్డ్ సొసైటీగా స్థాపించడంలో సహాయం చేసిన తర్వాత 1983లో బరిపడ వద్ద మిషన్ నిర్వహణను చేపట్టాడనీ అక్కడ మారుమూల ప్రాంత వాసులు కుష్ఠ వ్యాధితో అనారోగ్యం తో బాధపడుతున్న వారికీ ఎంతో గొప్ప చేశారాని అది ఓర్వలేక మతోన్మాదులు అద్దరాత్రి.మిషనరీ , ఇతను అతని ఇద్దరు కుమారులు, ఫిలిప్ (10 సంవత్సరాల వయస్సు) మరియు తిమోతి (వయస్సు 6)తో కలిసి భారతదేశంలో ఒడిశా జిల్లా పరిధిలో ఉన్న మయూర్‌భంజ్ మరియు కియోంఝర్ గిరిజన గ్రామాల మధ్య సరిహద్దులో అతను తన కుమారులతో కలిసి కెందుఝర్ గ్రామానికి ప్రయాణిస్తుండగా, రాత్రి బాగా చలి ఉండడంతో కారు ఆపి నిద్రపోగా స్టెయిన్స్ మరియు అతని కుమారులు గాఢనిద్రలో ఉన్న సమయంలో దాదాపు యాభైహొమంది వ్యక్తులతోహొకూడిన గుంపుహొ,హొగొడ్డళు మరియు ఇతర పనిముట్లతో వాహనంపై దాడి చేసి,హొస్టేషన్ బండికిహొనిప్పంటించి, వారిని లోపల బంధించి,క్రూరంగా కాల్చివేసారనీ అన్నారు. స్టెయిన్స్ 1965 నుండి ఒడిశాలో "మయూర్‌భంజ్ లెప్రసీ హెూమ్" అనే సువార్త మిషనరీ సంస్థలో భాగంగాహొకుష్ఠ వ్యాధితోహొబాధపడుతున్న వ్యక్తులను చూసుకోవడం మరియుహొదుర్భరమైన పేదరికంలోహొఉన్నహొగిరిజన ప్రజలనుహొచూసుకోవడంలోహొభాగంగా ఒడిశా లో చురుకుగా పనిచేస్తున్నారనీ అన్నారు అందుకు 2005లో, ఆమెకు గుర్తింపుగా భారతదేశం యొక్క నాల్గవ అత్యున్నత పౌర గౌరవం పద్మశ్రీ ఇచ్చి భారత ప్రభుత్వం సత్కరించారనీ,2016లో ఆమె సామాజిక న్యాయం కోసం మదర్ థెరిసా మెమోరియల్ అంతర్జాతీయ అవార్డును కూడా అందుకుందనీ అన్నారు.

అది మాత్రమే కాకా తన భర్త పిల్లలను హత మార్చిన దుండగులను క్షమించిన గొప్ప మనస్సు ఆమేదని, క్రైస్తవుల ప్రేమ గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమం లో హుజూర్నగర్ పాస్టర్స్ పెలోషిప్ పెద్దలు రెవ. తలకప్పల సుధాకర్, రెవ. అన్నెపక రవికాంత్, రెవ. పెద్దపంగ ఆమోస్, పాస్టర్ పాతకోటి జాషువా, పాస్టర్ కుర్రి ఆశీర్వదం,పాస్టర్ దేవదానం, పాస్టర్ కొండేటి లాజర్ తదితరులు పాల్గొన్నారు.

## 3వ,రోజు కొనసాగిన గ్రామసభలు..



**(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు జనవరి 23:** మండలంలోని బంజార,దుర్గా భవాని తండా, హనుమాన్ నగర్ తండ,జామ తండ,నల్లగుట్ట తండ,వస్రాం తండ,రామన్నగూడెం,బోటిమీది తండ,రాజ్య తండా లలో 3వ,రోజు గురువారం గ్రామసభలు కొనసాగాయి.ఆయా గ్రామాలలో లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేనివారు అధికారుల తీరును ఆక్షేపించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బాలరాజు బంజర, జామ తండలో మాట్లాడుతూ..జాబితాలో పేర్లు లేని అరుపులు అందరు దరఖాస్తులు కౌంటర్లలో అందచేయాలని,ప్రతి అర్హునికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను మంజూరు చేస్తుందన్నారు.ఆయా కార్యక్రమాలలో ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు,పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీకి ఘననివాళి



**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 23:**నగరంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూరు ఆధ్వర్యంలో నేతాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. సుభాష్‌నగర్‌లోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం క్లబ్ అధ్యక్షుడు అబ్బాయి లింబాద్రి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో నేతాజీ వీరోచిత పోరాటం చేశారని.. ఆయన జయంతిని పరాక్రమ్ దివస్‌గా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి రవీంద్రనాథ్ గుప్తా, క్లబ్ అదనపు కార్యదర్శి కరిపె రవీందర్, కోశాధికారి రాఘవేందర్, ప్రోగ్రామ్ ఛైర్మన్ రాజేందర్ డాక్టర్: వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో గ్రామపంచాయతీలు

## - గ్రామపంచాయతీలను పట్టించుకోని ప్రత్యేక అధికారులు
## - గ్రామల అభివృద్ధికై గ్రామ సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలి
## -అలీ కోల్ తండా సీనియర్ నాయకులు రాజు



**రాజేంద్రనగర్, జనవరి 23, తెలంగాణ పత్రిక..**తెలంగాణ వ్యాప్తంగా గ్రామాలలో గ్రామ సర్పంచ్ లేక గ్రామాలలో సమస్యలు పేరుకు పోయాయి. స్పెషల్ ఆఫీసర్లను నియమించినప్పటికీ వారు గ్రామాలలో సరిగ్గా విధులు నిర్వహించక ఎక్కడి సమస్యలు అక్కడ పేరుకుపోయాయి. సంవత్సరం కాలం పాటు ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేసిన ప్రభుత్వం వెంటనే గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించి సర్పంచులను ఏర్పాటు చేయాలని అల్లికొల్ తండ గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు రాజు అన్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ శంషాబాద్ మండల పరిధిలోని అలికోల్ తండా లో గురువారం గ్రామ నాయకులు రాజు మాట్లాడుతూ తెలంగాణలో సర్పంచ్ ఎన్నికలు లేక గ్రామాల్లో అనేక సమస్యలు తలెత్తున్నాయాయని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయని రాజు అన్నారు.ఎమ్మెల్యే ఎలక్షన్ అయ్యి సంవత్సరం అవుతుందని ఇప్పటివరకు గ్రామాలలో గ్రామపంచాయతీకి సర్పంచ్ ఎన్నికలు లేకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటు పడింది అన్నారు. పారిశుధ్య సమస్య డ్రైనేజీ వ్యవస్థ లతో పాటు వివిధ మౌలిక సదుపాయాలు లేక గ్రామాలలో ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని అన్నారు , గత ప్రభుత్వము లో గ్రామాలకు ఎన్నో నిధులు వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో గ్రామాలు పండుగ వాతావరణం లో ఉండేవని పల్లె ప్రగతి పట్టణ ప్రగతి కార్యక్రమాలు



ఎంతో వైభవంగా జరిగేవి అన్నారు. ఇప్పుడు మాత్రం ఎలాంటి అభివృధి కార్యక్రమాల ఊసే లేదన్నారు. గ్రామాలలో అభివృద్ధి వ్యవస్థ కోసం నిధులు రాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కనుక ప్రభుత్వం గ్రామాల సమస్యలు ప్రజల సమస్యను గుర్తించి వెంటనే సర్పంచ్ ఎన్నికలను నిర్వహించాలని అన్నారు, గ్రామాలలో సర్పంచ్లు లేకపోతే ప్రజల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని అన్నారు. ప్రజల సమస్యను తీర్చేది సర్పంచులే కాబట్టి తొందరగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సు బోల్తా



**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 23:**ప్రైవేటు స్కూల్ బస్సు బోల్తా పడిన ఘటన నవీపేట మండలం కమలాపూర్ వద్ద చోటుచేసుకుంది. గురువారం ఉదయం నాడాపూర్ నుంచి పిల్లలను తీసుకుని నవీపేట్ లోని ఓ ప్రైవేట్ స్కూల్ కు వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. ప్రమాదం జరిగిన సమయంలో సుమారు 30 మంది పిల్లలు బస్సులో ఉన్నట్లు సమాచారం. ఘటనలో విద్యార్థులంతా సురక్షింగా బయట పడ్డారు. ఈ ప్రమాదానికి బస్సు డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని తెలుస్తోంది

# పారదర్శకంగా నాలుగు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక

## జాబితాలో పేర్లు లేని వారు గ్రామ సభలో,ప్రజాపాలన సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలి అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు



**సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 23**సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం పరిధిలో కౌన్సిలర్ అట్లూరి మంజుల హరిబాబు అధ్యక్షతన 19 వార్డ్ శ్రీనగర్ కాలనీలో ప్రజాపాలన గ్రామ సభ నిర్వహించడమైనది వైస్ ఛైర్ పర్సన్ కోతి సంపత్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఏఎస్ఐ బలరాంరెడ్డి ఈ గ్రామ సభలో పాల్గొని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జనవరి 26 నుండి అమలు చేయబోయే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, నూతన రేషన్ కార్డులు మంజూరు లాంటి నాలుగు సంక్షేమ పథకాల గురించి ప్రజలకి తెలియజేసి, వారి అభిప్రాయాలను సేకరించటానికి ఈ గ్రామ సభలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.ఈ నాలుగు పథకాలకి అర్హులైన లబ్దిదారులకి అన్ని పథకాలు అందించటమే ప్రభుత్వ ఉద్దేశ్యం అని తెలిపారు. రైతు భరోసావ్యవసాయ అభివృద్ధి, రైతు సంక్షేమం కొరకు రైతు భరోసా పథకం ద్వారా సేద్యం చేయు ప్రతి ఎకరానికి పెట్టుబడి సహాయానికి 12,000 రూపాయలను ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. సిబ్బంది సర్వే చేసి గుర్తించటం జరిగిందని అట్టి భూములకి అభ్యంతరాలు ఉంటే ధరఖాస్తు చేసుకోవాలని అట్టి దరఖాస్తులను క్షేత్ర స్థాయి లో పరిశీలించి రైతు భరోసా పథకానికి అర్హులైన వారి జాబితాను జనవరి 26 నుండి విడుదల చేయటం జరుగుతుందని కమిషనర్ తెలిపారు.. నూతన రేషన్ కార్డులురేషన్ కార్డు లేని వారు మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న, ప్రజాపాలన లో దరఖాస్తు చేసుకున్న, అదనపు కుటుంబ సభ్యులను చేర్చడానికి 648 దరఖాస్తులు వచ్చాయని కొత్త రేషన్ కార్డులకి సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియపర్చాలని తదుపరి అర్హులైన లబ్ధిదారులను జనవరి 26 నుండి ఎంపిక చేయటం జరుగుతుందని కమిషనర్ తెలిపారు...ఇందిరమ్మ ఇల్లులు ఇండ్లు లేని వారు ప్రజాపాలన సభ లో దరఖాస్తు లు స్వీకరించటం జరిగిందని ఈ దరఖాస్తులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి గుడిసెలు, రేకులు, పెంకుటిల్లులు, పక్కా ఇల్లులు, కిరాయి ఇండ్లలో ఉంటున్న వారిని గుర్తించి వారిలో అర్హులైన సొంత స్థలం ఉండి ఇండ్లు లేని నిరుపేదలను 356 దరఖాస్తులతో ఒక జాబితా, స్థలం లేని నిరుపేదలను 226 దరఖాస్తులతో మరో జాబితా తయారు చేయటం జరిగిందని ఇందిరమ్మ ఇల్లులకి సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియపర్చాలని తదుపరి జనవరి 26 నుండి



ఇల్లులేని అర్హులైన నిరుపేదలను ఎంపిక చేయటం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా తెలిపారు...ప్రజాపాలన గ్రామసభలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు కొరకు ప్రకటించిన లబ్ధిదారుల జాబితా లో పేర్లు లేకపోయినా,ఏమైనా అధికారుల తప్పిద్దాల వల్ల జాబితాలో అర్హులని అనర్హులుగా గుర్తించిన గ్రామ సభలో కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని అలాగే స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవకేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.తదుపరి సిబ్బంది క్షేత్ర స్థాయి లో పరిశీలించి అర్హులైన నిరుపేదలను గుర్తించి జనవరి 26 నుండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారి మున్సిపాలిటీ వాట్ ఆఫీసర్ టీ నాగేశ్వరరావు,సిబ్బంది ఆర్పీలు, వల్లపు దాసు కృష్ణ, అజీజ్ పాషా, ఎస్.కె మోహిన్, నాగుల్ మీరా, ఎం ఈ ఎఫ్ సీనియర్ నాయకులు బయ్యారపు రామారావు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాలుర గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 23**నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణ శివారులో గల ప్రభుత్వ సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్ ని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, సరుకుల నాణ్యతను విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహత ఉన్నారు.

# కానిపర్తిలో ప్రజా పాలన గ్రామసభలో ఉద్రిక్తత

## - అర్హులైన వ్యక్తులకే ప్రభుత్వ పథకాలను అందజేయాలని డిమాండ్

**కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(జనవరి 23)**హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్ర పరిధిలోని కానిపర్తి గ్రామంలో ప్రభుత్వ ప్రజా పాలన సభ రసాభాసగా మారింది. రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాను, అధికారులు చదవగానే గ్రామ సభలో గందరగోళం నెలకొంది. ఆ జాబితాలో అనర్హుల పేర్లే ఎక్కువగా ఉన్నాయని, అర్హులైన వారి పేర్లు లేవని, అధికారులతో వాగ్వాదానికి దిగారు. ప్రభుత్వ పథకాలన్నీ ఉన్నవారికి అధికారులు కట్టబెడుతున్నారని, నిరుపేదల పైన అధికారులు వివక్ష చూపుతున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి క్షేత్ర స్థాయిలో అర్హులైన వారిని గుర్తించి వారికి న్యాయం చేయాలని గ్రామ ప్రజలు కోరారు. ప్రభుత్వ రాజకీయ నాయకుల అండదండలతో అధికార పలుకుబడితో అధికారులపై ఒత్తిడి తెచ్చి అనర్హులైన వారు (డబ్బున్న వారు )



వారికి వచ్చేలా నిరుపేదల పథకాలను బలవంతంగా పొందుతున్నారని, మండిపడ్డారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద ప్రజలకు అండగా ఉండాలని వారు కోరుకుంటున్నారు.కానిపర్తి గ్రామంలో అధికారులు చదివిన జాబితా సరి అయింది కాదని దానిని పునర్ పరిశీలించి పేదలకు న్యాయం చేయగలరని కోరుతున్నారు.


# గంజాయి విక్రయిస్తున్న ఒకరి అరెస్ట్..

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 23:**గంజాయి విక్రయిస్తున్న ఒకరిని అరెస్ట్ చేసినట్లు మాక్లూర్ ఎస్సై తెలిపారు. దాస్‌నగర్ వద్ద పోలీసులు గురువారం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా.. ఓ వ్యక్తి వారిని చూసి పరారయ్యే ప్రయత్నం చేశాడు. దీంతో పోలీసులు అతడిని పట్టుకోగా 100 గ్రాముల గంజాయి లభ్యమైంది. నిందితుడిని నవీపేట్ మండలం కమలానగర్‌కు చెందిన మెట్టుమల్ల శ్రీకాంత్‌గా గుర్తించారు. అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శ్రీకాంత్ మహారాష్ట్రలోని నాందేడ్ నుంచి గంజాయి కొనుగోలు చేసి నిజామాబాద్ పరిసర గ్రామాల్లో విక్రయిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# కామన్ డైట్ మెనూను పకడ్బందీగా అమలు చేయాలి

## - అడిషనల్ కలెక్టర్ లెనిల్ వత్సల్ టోప్పో



**కసముద్రం ప్రతినిధి, జనవరి 23( తెలంగాణ పత్రిక)**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కామన్ డైట్ నూతన మెనూను పకడ్బందీగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ లెనిల్ వత్సల్ టోప్పో హాస్టల్ ఆఫీసర్లను ఆదేశించారు. గురువారం కేసముద్రం మండలంలోని మహాత్మా జ్యోతి బా పూలే తెలంగాణ వెనక బడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలికల పాటశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టోర్, కిచెన్ గదులు, టాయిలెట్స్, క్లాస్, స్టడీ రూమ్స్



పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధన అందించాలన్నారు. చుట్టూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, రాత్రి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, స్వచ్ఛమైన ఆర్వో ప్లాంట్ వాటర్ నీరు విద్యార్థులకు అందించాలని చెప్పారు. షెడ్యూల్ ప్రకారం విద్యార్థులందరికీ వైద్యపరీక్షలు నిర్వహించాలని, విద్యతోపాటు మానసిక వికాస తరగతులు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలో స్థానిక ఎం.పి.డి.ఓ, ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఆదర్శం నేతాజీ సుభాష్ చంద్రబోస్

## -వాసవి రెసిడెన్షియల్,ఒకేషనల్ జూనియర్ కళాశాల చైర్మన్ మాదారం రమేష్ గౌడ్

**ఇబ్రహీంపట్నం జనవరి 23 (తెలంగాణ పత్రిక):**–యువతకు ఆదర్శం నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని వాసవి రెసిడెన్షియల్,ఒకేషనల్ జూనియర్ కళాశాల చైర్మన్ మాదారం రమేష్ గౌడ్ అన్నారు .ఇబ్రహీంపట్నంలోని వాసవి రెసిడెన్షియల్,ఒకేషనల్ జూనియర్ కళాశాలలో నేతాజి సుభాష్ చంద్రబోస్ జన్మదిన సందర్భంగా కళాశాల చైర్మన్ మాదారం రమేష్ గౌడ్ మాట్లాడుతూ1887 జనవరి 23వ తేదీన కటక్లో ఒక సంపన్న కుటుంబంలో జన్మించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ అన్నారు.ఇండియన్ సివిల్ సర్వీసెస్ ఉద్యోగం విడిచిపెట్టి దేశ స్వాతంత్ర్యం కోసం కదనరంగంలో దూకిన ధైర్యశాలి అని ఒక్కమాటలో చెప్పాలంటే,బ్రిటిష్ వారిని మనదేశం నుంచి తరిమికొట్టడానికి సైనిక చర్య ద్వారానే సాధ్యం అని నమ్మి ఇండియన్ నేషనల్ ఆర్మీని స్థాపించి,ఎందరో యువకులను స్వాతంత్ర్య ఉద్యమంలో




పాల్గొనేటట్టు చేశారన్నారు.మీ రక్తాన్ని ఇవ్వండి,నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తాను అని ఉగ్రూతలూగించిన నేతాజి అందరికి నేటికీ ఆదర్శం అనడంలో అతిశయోక్తి లేదు అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శేఖర్ గౌడ్,ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పి సి పి ఎన్ డి టి అడ్వైజరీ కమిటీ సమావేశం

**సిరిసిల్ల, జనవరి 23,(తెలంగాణ పత్రిక)**కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ హైదరాబాద్ తెలంగాణ వారి ఆదేశాల ప్రకారం ఈరోజు జిల్లా కలెక్టర్ రాజన్న సిరిసిల్ల , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్ రజిత ఆధ్వర్యంలో పి సి పి ఎన్ డి టి అడ్వైజరీ కమిటీ సమావేశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేయనైనది. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో గల స్కానింగ్ సెంటర్లకు నిబంధన అనుసరించి నిర్వహించాలని స్కానింగ్ సెంటర్లో తనిఖీలలో గుర్తించిన ఫామ్ ఎఫ్ ఆడిట్లను, స్కానింగ్ సెంటర్ల వివరాలను ఈ కమిటీ సమావేశంలో చర్చించి రేడియాలజిస్ట్ లచే స్కానింగ్ నిర్వహించాలని వారి యొక్క పేర్లను నమోదు చేసుకోవాలని, నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహించే స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు చట్టపరమైన చర్యలు గైకొంటామని ఈ సందర్భంగా తెలియజేసినారు. ఈ అడ్వైజరీ కమిటీ సమావేశంలో గవర్నమెంట్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ లక్ష్మీనారాయణ, పి ఓ



ఎం ఎస్ ఎన్ డాక్టర్ అంజలి ఆల్ఫ్రెడ్, డి జి ఓ శోభారాణి , ఎన్జీవో చింతోజ్ భాస్కర్, లీగల్ అడ్వైజర్ శాంతి ప్రకాష్ శుక్ల, రామాంజునమ్మ, ఝాన్సీ లక్ష్మి, హెచ్ ఇ బాలయ్య పాల్గొన్నారు.

# భువన్ క్రికెట్ పోటీలో గెలుపొందిన ఉడ్బల్ టీం

**జహీరాబాద్ తెలంగాణ పత్రిక జనవరి 23** మండలం సత్వార్ గ్రామంలో జరుగుతున్న భువన్ క్రికెట్ టవర్నమెంట్ లో ఉడ్బల్ మ్యాచ్ ఫైనల్ లో గెలిపోండింది. ఉడ్బల్ మరియు సత్వార్ జట్ల మధ్య జరిగిన పోటీలో మొదట బాటింగ్ చేసిన ఉడ్బల్ జట్టు నిర్ధారిత 10 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 85 పరుగులు చేసింది. 86 పరుగుల లక్ష్యంతో బరిలో దిగిన సత్వార్ జట్టు నిర్ధారిత 10 ఓవర్లలలో 8 వికెట్లు కోల్పోయి 76 పరుగులు మాత్రమే చేసింది. దింతో ఉడ్బల్ జట్టు 9 పరుగులతో విజయం సాధించింది. ఈ క్రికెట్ టవర్నమెంట్ బైండ్ల నర్సిములు ఆధ్వర్యంలో నిర్వాహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిరాగ్ పల్లి ఎస్ ఐ రాజేందర్ రెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. ఫైనలో గెలుపొందిన ఉడ్బల్ టీం కు 25,000 వేలు, రనర్ గా నిలిచిన గా సత్వార్ టీం కు 15,000 వేల రూపాయలు ఎస్ ఐ అందజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ మాజీ సర్పంచ్ చెంద్రశేఖర్ రెడ్డి వెంకట్ రెడ్డి బుచ్చనెల్లి మాజీ మాణిక్ రెడ్డి తీన్మార్ మల్లన్న టీం జహీరాబాద్ ఇంచార్జ్ నర్సిములు బీ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు





# అడవి జంతువులను వేటాడే వారికి కఠిన శిక్షార్హులు. పేరూరు

**వాజేడు (తెలంగాణ పత్రిక) జనవరి 23.**ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని భువనపల్లి గ్రామస్తులకు అడవి ప్రాంతంలో గాని పంట చేన్లో వద్ద గాని కరెంటు తీగలు అమరచడం వల్ల కలిగే నష్టాల గురించి వివరించడం జరిగింది.అడవి జంతువులను వేటాడే ఉద్దేశంతో అటవీ ప్రాంతంలో గాని పంట చేన్ల వద్ద గాని కరెంటు తీగలను అమర్చి జంతువులను వేటాడే ఉద్దేశంతో గాని పంట చేన్ల ను కాపాడుకొనే ఉదేశ్యముతో గాని ఎవరైనా కరెంటు తీగలను అమర్చినట్లయితే వారి మీద చట్టపరమైన కఠిన చర్యలను తీసుకుంటామని పేరూరు ఎస్సై జి కృష్ణ ప్రసాద్ హెచ్చరించినారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని భువనపల్లి గ్రామంలో గ్రామస్థులలతో మాట్లాడి వారికీ తగు సూచనలు ఇచ్చి ఇలాంటి జంతువులను వేటాడే



ఉద్దేశంతో అటవీ ప్రాంతంలో గాని పంట చేన్ల వద్ద గాని కరెంటు తీగలను అమర్చడం వలన జరిగే ప్రమాదాల గురించి తగు కౌన్సిలింగ్ ఇవ్వనినది.

# లారీ ఢీకొని ఒకరి మృతి..

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 23**లారీ ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన నగరంలోని అర్సపల్లిలో చోటు చేసుకుంది. ఆరో టౌన్ ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. అర్సపల్లికి చెందిన తరికంటి యాదయ్య(78) టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై గురువారం తన పొలానికి వెళ్లాడు. పని ముగించుకుని తిరిగి వెళు తుండగా.. అర్సపల్లి రైల్వే గేటు సమీపంలో లారీ ఢీకొట్టింది. దీంతో యాదయ్య తలకు బలమైన గాయాలవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు ఆరో టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.



# దమ్మపేటలో అధికారుల నిర్లక్ష్యం...ఎండలో నిలుచున్న గ్రామ ప్రజలు



**దమ్మపేట తెలంగాణ పత్రిక జనవరి 23**చంటి పిల్లలు తో వచ్చిన మహిళలు ఎండలో ఎండాల్సి వచ్చిందిఓసభలో సృహ తప్పి పడిపోయిన ఒక మహిళ హాస్పిటల్ కి తరలింపుభద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట గ్రామ సభ గందరగోళంగా సాగినది, అధికారుల నిర్లక్ష్యం వల్ల సగం గ్రామ ప్రజలు ఎండలో ఉండాల్సి వచ్చినది, కనీసం సౌకర్యాలు ఏర్పాటు చేయలేదని ప్రజల అసహనం వ్యక్తం చేశారు,ఒక మహిళ సృహ కోల్పోవడంతో పంచాయతీ సిబ్బంది హాస్పిటల్ తరలించడం జరిగినది,మిట్ట మధ్యాహ్నం గ్రామ సభ నిర్వహించడం వల్ల ప్రజల



ఆవేదన వ్యక్తం చేశారు,పోలీసులు జోక్యం చేసుకొని ఆందోళనకారులకు నచ్చ చెప్పారు,గందరగోళం మధ్య సభ కొనసాగినది, తుదుం దెబ్బ నాయకులు తంబల్ల రవి మాట్లాడుతూ ఇల్లు ఉన్న వాళ్లకే ఇల్లు కేటాయించారు,పార్టీ కార్యకర్తలకు వారికి అనుకులంగా ఉన్న వారికి మాత్రమే లిస్ట్ ల పేర్లు రావడం జరిగినది,ఊర్లో ఉన్న కొంత మంది సంపన్నులకు కూడా ఇల్లు కేటాయించడం జరిగినది,ఇది దుర్మార్గమైన చర్య, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పేదలకు ఇల్లు వస్తాయి అనీ ప్రజలు ఓట్లేసి గెలిపించుకుంటే కనీస అవగాహన లేకుండా ఇల్లు కేటాయిస్తున్నారని తంబల్ల రవి అన్నారు

# పేదల కోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండా

## - మిర్యాలగూడలో గాదే శ్రీనివాస్ రెడ్డి విగ్రహావిష్కరణ
## -25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో సీపీఎం రాష్ట్ర మహాసభలు
## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం





**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 23**:పాలకుల విధానాలు చూసి ప్రజలు విసిగిపోయారని రాబోయే కాలమంతా ఎర్రజెండాదేనని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడలో గురువారం గాదే శ్రీనివాస్ రెడ్డి విగ్రహావిష్కరణకు హాజరయ్యారు. ముందుగా ఈదులగూడెంలోని సుందరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడే సిపిఎం జెండాను సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు ఆవిష్కరించారు. అక్కడినుండి రాజీవ్ చౌక్ మీదుగా రామచంద్ర గూడంలోని గాదె శ్రీనివాసరెడ్డి స్తూపం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. గాదే శ్రీనివాస్ రెడ్డి స్తూపాన్ని ఆవిష్కరించిన అనంతరం జరిగిన సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మితో కలిసి ఆయన మాట్లాడారు. పేదల కోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండా మాత్రమేనన్నారు. దోపిడి ఉన్నంతవరకు ఎర్రజెండా ఉంటుందని కమ్యూనిస్టులను అంత చేయడం ఎవరి తరం కాదని చెప్పారు. ప్రజా సమస్యలపై ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమాలు చేస్తామని తెలిపారు అమెరికాలో ట్రంప్ గెలిస్తే దేశానికి లాభం జరుగుతుందని కొందరు భావించారని కానీ భవిష్యత్తులో 200% పనులు సరిగా అవకాశం ఉందని ఇది దేశ ఆర్థిక వ్యవస్థ పై భారం పడుతుందని చెప్పారు. ట్రంపు ఆంక్షలు వల్ల భవిష్యత్తులో దేశ యువతకు నష్టం జరుగుతుందన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం మెజార్టీ కోల్పోయిన స్వభావం మాత్రం మార్చుకోలేదని విమర్శించారు సంక్షేమాన్ని రద్దుచేసి రాజ్యాంగాన్ని చట్టాన్ని తన గుప్పెట్లో పెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆరోపించారు మైనార్టీలపై దాడులు చేస్తూ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందని విమర్శించారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా రైతు ఉద్యమాలు జరుగుతున్నాయని భవిష్యత్తులో శ్రామికరంగా ఉద్యమాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ఇచ్చిందని ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్యం స్వేచ్ఛ కల్పిస్తూ నిర్బంధాలను రద్దు చేస్తామని చెప్పారని గుర్తు చేశారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో అఖిలపక్షాల అభిప్రాయాలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో ప్రజా ఉద్యమాలకు గురికావాల్సి వస్తుందని చెప్పారు. ప్రజా సమస్యలను చర్చించి భవిష్యత్తు కార్యచరణ రూపొందించేందుకు ఈనెల 25 నుంచి 28వ తేదీ వరకు సంగారెడ్డిలో సిపిఎం రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, డబ్బికార్ మల్లేష్, నారీ ఐలయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందాల ప్రమీల, పాలడుగు ప్రభావతి, పాలడుగు నాగార్జున, వీరేపల్లి వెంకటేశ్వర్లు, వన్ టౌన్, టూ టౌన్ కార్యదర్శిలు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, భవాండ్ల పాండు, రవి నాయక్ శశిధర్ రెడ్డి, వరలక్ష్మి పరశురాములు, రాగిరెడ్డి మంగారెడ్డి,వినోద్ నాయక్, ఆయూబ్ గాదె శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు గాదె పద్మ, ప్రభాకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందే విధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుంది

## -మంథన్ గౌరెల్లి మాజీ ఎంపీటీసీ కొర్ర అరవింద్ నాయక్

**యాచారం జనవరి 23 (తెలంగాణ పత్రిక):**–ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందే విధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుంది అని మంథన్ గౌరెల్లి మాజీ ఎంపీటీసీ కొర్ర అరవింద్ నాయక్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు దశాబ్ద కాలం అధికారంలో ఉండి ఏ ఒక్కరికి ఒక్క ఇల్లు కూడా ఇవ్వని గత ప్రభుత్వం,ప్రతిపక్ష నాయకులు ఇవాళ గ్రామ సభలలో ప్రజలను రెచ్చగొడుతున్నారని అన్నారు.అన్ని గ్రామాల ప్రజలు గ్రామ సభలలో అధికారులు చెప్పే విషయాలను పాటిస్తూ అధికారుల సలహాలు,సూచనలు తీసుకోవాలన్నారు.ఆరు గ్యారెంటీలతో ప్రజల కలను నెరవేర్చనున్న ప్రజా ప్రభుత్వం అని,కొంత మంది టిఆర్ఎస్ నాయకులు గ్రామసభలలో ప్రజలను రెచ్చగొట్టి అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు.గ్రామ సభలో లేని ఎజెండాలను లేవనెత్తి ప్రజలని అయోమయానికి గురి చేసి గొడవలకు దారి తీస్తున్నారని,అటువంటి వారికి ఖబర్దార్. ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు.పది సంవత్సరాలు అధికారంలో ఉండి నియోజకవర్గ మొత్తంలో ఏ ఒక్కరికి ఒక్క ఇల్లు ఇవ్వలేదని,కనీసం రేషన్ కార్డు ఇవ్వలేదని అలాంటి మీరు అధికారం కోల్పోయాక ప్రజల కష్టాల గురించి మాట్లాడటం



ఎంతవరకు సమంజసము అనేది ప్రజలు గుర్తుచేసుకోవాలి అన్నారు.అమాయక ప్రజలను రెచ్చగొట్టి గ్రామ సభలలో వచ్చే అధికారులను ఇబ్బంది పెట్టి పేద కుటుంబాలకు అన్యాయం చేసే దిశగా టిఆర్ఎస్ చేస్తుందని,అన్ని గ్రామాల ప్రజలు గమనించి ఏ ఏ పథకాలకు అర్హులైనవారో ఆ పథకాలు పొందాలని అన్నారు.గ్రామ సభలో ఎన్ని ఎజెండాలు ఉన్నాయో అధికారులు క్లుప్తంగా మీకు వివరిస్తారని,మీకున్న సందేహాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకోవాలన్నారు.

# అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ పథకాలు..





**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 23**:అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని నుడా ఛైర్మన్ కేశవేణు పేర్కొన్నారు. నగరంలోని 13వ డివిజన్లో రూ.10లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం 12, 34 డివిజన్లలోని వార్డు సభల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించాలనే ఉద్దేశంతోనే వార్డు సభలను నిర్వహిస్తున్నామన్నారు. అర్హులైన వారందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రం, కార్పొరేటర్ హరూన్, మాజీ డిప్యూటీ మేయర్ ఫహీం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబుద్‌బీన్ హందాన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రబ్బానీ, సాజిద్, ఖుద్దూస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇనుగుర్తి గురుకులం బాలికల ఘనత..

## 4 జిల్లా ప్రథమ బహుమతులు కైవసం

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 23: మండల కేంద్రం ఇనుగుర్తి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బాలికలు వ్యాసరచన పోటీల్లో జిల్లాస్థాయి లో నాలుగు ప్రథమ బహుమతులు సాధించి తమ ఘనతను చాటుకున్నారు.ఈ పోటీలు సత్య సాయి సేవ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు.జూనియర్ విభాగం ప్రథమ తెలుగు,ఇంగ్లీషులలో 8 వ తరగతి కి చెందిన ఎ.హర్షద,జి.శ్రీజ లు,సీనియర్ తెలుగు, ఆంగ్లంల లో ఇంటర్ సెకండ్ ఇయర్ సిఇసి కి చెందిన జె.అర్చన,వి.అంజలి ప్రథమ బహుమతు లు సాధించారు. విజేతలైన బాలికలను,ఎస్కార్ట్ టీచర్ ఎస్.స్వప్న తో పాటు ఆంగ్ల టీచర్స్ ను ప్రిన్సిపాల్



జయశ్రీ అభినందించారు.

# ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఒక లక్ష ఆర్థిక విరాళం..

## గౌడ సంఘం కమ్యూనిటీ విగ్రహా ప్రతిష్టకు

**కేసముద్రం ప్రతినిధి, జనవరి 23(తెలంగాణ పత్రిక)**కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామంలో గౌడ సంఘ కమ్యూనిటీ విగ్రహ ప్రతిష్టకు రూపాయలు ఒక్క లక్ష (1,00,000–) ఆర్థిక విరాళం గురువారం హైదరాబాద్ లో గాయత్రి గ్రానైట్ అధి నత రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అందజేశారు. ఈసందర్భంగా వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్టకు తన వంతుగా విరాళం అందజేయడం జరుగుతుంది అని అన్నారు. అలాగే విగ్రహ ప్రతిష్టకు ఇంటికన్నె గౌడ సంఘం తరఫున బి.ఆర్.ఎస్ ఎంపీ వద్ది రాజు రవిచంద్ర ను ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెదగాని వెంకటేశ్వర్లు కారు పోతుల యాకయ్య కోతి బాల జగన్ గౌడ్ నలమసా సందీప్ కోతి సాయి చిర్ర సందీప్ తదితరులు ఉన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**-సినిమాటోగ్రఫీ,రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**-ఆదిభట్లలో రూ.25 కోట్లతో రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన**





**ఇబ్రహీంపట్నం జనవరి 23 (తెలంగాణ పత్రిక):**-రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేస్తామని రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.ఆదిభట్ల మున్సిపాలిటీలో స్థానిక శాసనసభ్యులు మల్రెడ్డి రంగారెడ్డి,మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డితో కలిసి ఆదిభట్ల నుండి కొంగరకలాన్ చౌరస్తా మీదుగా మంగళపల్లి వరకు రూ.25 కోట్ల రూపాయల నిధులతో రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందుతాయని,ఇది నిరంతర ప్రక్రియ అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,అదేవిధంగా రూ.500 లకే సిలిండర్ అందిస్తున్నామని చెప్పారు.ఇందిరమ్మ ఇల్లు,కొత్త రేషన్ కార్డులు,రైతు భరోసా ప్రజలకు ఇచ్చిన హామీలను ఎన్ని ఇబ్బందులు ఎదురైనా అందిస్తామని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రజా పాలనలో ప్రజల కోసం నిరంతరం కష్టపడుతున్నామని వారి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో పట్టుబట్టి అధిక నిధులు తీసుకొచ్చారని ఆదిభట్ల మున్సిపాలిటీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారు అని అన్నారు.ఆదిభట్ల మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.త్వరలో మరిన్ని నిధులు వెచ్చించి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానన్నారు.అనంతరం గత పది ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేని మాజీ మంత్రులు నేడు విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు.ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి,రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్,మార్కెట్ కమిటీ చైర్మన్ లు చిలుక మధుసూదన్ రెడ్డి,కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి,వైస్ చైర్మన్ లు భాస్కర చారి,కరుణాకర్,ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ స్రవంతి చందు,మాజీ జెడ్పీటీసీ మహిపాల్,మున్సిపల్ అధ్యక్షులు బాలరాజుగౌడ్,లక్ష్మీపతి గౌడ్,పార్టీ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# షేక్ సాబీర్ అలీ ఒక బ్లాక్ మెయిలర్

**- జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి..**




**హుజురాబాద్ జనవరి 23 (తెలంగాణ పత్రిక)**పైసలు ఇచ్చినా కేసు నమోదు ఎలా చేసావని ఓ వ్యక్తి ఫోన్ లో కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గ%శీ% జమ్మికుంట సిఐ తో వాగ్వాదానికి దిగిన ఆడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది.సిఐ పై వస్తున్న ఆడియో గురించి వివరణ కోరగాజమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో నివాసముంటున్న షేక్ సాబీర్ అలీ అనే వ్యక్తి అధికారులను,ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ఆడియోను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నాడని చెప్పారు. ఒక బ్లాక్ మెయిలర్ గా కొనసాగుతున్నాడని అన్నారు. సామాజిక కార్యకర్తనంటూ, హెచ్ఆర్సీలో పనిచేస్తున్నానంటూ ప్రచారం చేసుకుంటూ తిరుగుతున్నాడు. ప్రజలను, ప్రజలతో సంబంధాలున్న నాయకులను, అధికారుల ను, సిబ్బందిని, తదితరులను బెదిరింపులకు గురిచేస్తున్నాడు. పంచాయతీలు చేస్తూ జీవితం గడుపుతున్నారు. గతంలో అతనిపై పలు కేసులు నమోదయ్యాయి. అతనిపై ఇప్పటివరకు ఒక్క జమ్మికుంట పోలీస్ స్టేషన్లోనే నమోదైన కేసులు ఇలా ఉన్నాయన్నారు.2023 లో జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ గా కే సమ్మయ్య పనిచేస్తున్న సమయంలో అతడిని పలు రకాలుగా ఇబ్బందులకు గురి చేశాడు. అంతేకాకుండా రూ. 15000 ఇవ్వాలని బ్లాక్మెయిల్ చేశాడు. దీన్ని భరించలేని కమిషనర్ సమ్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.2023 లో పట్టణంలోని సురక్ష హాస్పిటల్ లో ఒక వ్యక్తి మృతి చెందగా,ఆసుపత్రికి వెళ్లి గొడవ చేసాడు. హాస్పిటల్ నిర్వాహకుడు, డాక్టర్ తిరుపతి ని ఒక లక్ష డిమాండ్ చేశాడు. బాధితుడు ఫిర్యాదు మేరకుకేసు నమోదు చేశారు. 2020 లో జమ్మికుంట స్టేషన్లో పనిచేస్తున్న మేకల ఐలయ్య ను దూషించడం,విధులకు ఆటంకం కలిగించాడు. దీంతో ఐలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసీ బైండ్ ఓవర్ చేసినట్లు తెలిపారు.ఈనెల 22 గురువారం సిఐని ఏకవచనంతో సంబోధిస్తూ ఇష్టానుసారంగా మాట్లాడి, ఎస్ ఆర్ కే డైరీ కృష్ణారావు కేసు విషయంలో మూడు లక్షలు బాత్రూంలో పెట్టాను అంటూ వాయిస్ రికార్డులను వాట్సాప్ లో పోస్టులు చేశాడు. ఒక పోలీసు అధికారిని బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారు.గతంలో మండలంలో నాగంపేట గ్రామానికి చెందిన ఓ వ్యక్తి క్లినికల్ ట్రైలర్స్ లో మృతి చెందగా,ఆ విషయంలో ఇతను బాధితులను రెచ్చగొట్టడం చేశాడు. అంతేకాకుండా పలువురిపై బ్లాక్ మెయిల్ కు పాల్పడ్డాడనీ ఆరోపణ లు ఉన్నాయన్నారు.సామాజిక కార్యకర్త, హెచ్ఆర్సి ముసుగులో షేక్ సాబీర్ ఆలీ చేస్తున్న బెదిరింపులు, ఆగడాలపై బాధితులు బయటకు రావాలి. ఫిర్యాదులు చేసేందుకు ముందుకు రావాలి. ప్రజలకు అధికారులకు ఇబ్బందులు కలిగించేసే వ్యక్తిని ప్రజలు వ్యతిరేకించాలని కోరారు.

# మైనార్టీ విద్యార్థులు విద్యలో ఉన్నతంగా రాణించాలి

**-ఎంఐఎం ఆధ్వర్యంలో మోడల్ పుస్తకాల పంపిణీ. -ముఖ్యఅతిథిగా పాల్గొన్న మలక్ పేట్ ఎమ్మెల్యే హైమద్ అబ్దుల్ బాలాల**



**నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి జనవరి 23**మైనార్టీ విద్యార్థులు విద్యలో ఉన్నతంగా రాణించి అత్యున్నత స్థానాలు అందుకోవాలని,బిన్ జియాద్ అల్-ముస్లిమీన్ మిలాద్-ఉన్-నబి (సల్లల్లాహు అలైహి వ సల్లం) పేరుతో కూలీ పనుల ద్వారా సేకరించిన విరాళాల ద్వారా పేద పిల్లలకు బోధన సామాగ్రి ని అందజేశారు. నగరంలోని బ్లూ డైమండ్ ఫంక్షన్ హాల్లో జరిగిన ఒక కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ సీనియర్ నేత, మలక్ పేట్ శాసనసభ్యులు హైమద్ అబ్దుల్ బలాల ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని రోజుల్లో కార్పొరేటర్లు కూడా మాజీ కార్పొరేటర్లు అవుతారని మీరు ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా విద్యా ప్రమాణాలు మెరుగ్గా ఉంటాయన్నారు. హైదరాబాద్లోని ఉర్దూ మీడియం పిల్లలందరికీ మజ్లిస్-ఎ-యాద్-ఉల్- ముస్లిమీన్ ప్రభుత్వ పాఠశాలలు కూడా అన్ని విధాలుగా సహాయం చేస్తాయన్నారు. ఈ విషయాలన్నింటి ముఖ్య ఉద్దేశ్యం భవిష్యత్తు కోసం కష్టపడి పనిచేయలన్నారు. మీరందరూ దీనిని పూర్తిగా అధ్యయనం చేయాలని అభ్యర్థించారు.ఈ మోడల్ పుస్తకం నుండి కాకుండా ఎ ఒక్క ప్రశ్న కూడా వేరే పుస్తకం నుంచి మీకు రాదన్నారు.మీరు బాగా చదువుకుంటే అన్ని సబ్జెక్టులపై మీకున్న ఆకలి తీరుతుందన్నారు. మంచి మార్కులతో విజయం సాధించాలని ఆకాంక్షించారు. మజ్లిస్ మీ పార్టీ. మీ కుటుంబం, పిల్లలు, పెద్దల పట్ల కూడా బాధ్యత ఉందని, ఎల్లప్పుడూ మజ్లిస్తో కనెక్ట్ అయి ఉండలాని మన కోసం, మైనారిటీల కోసం, భారతదేశంలోని బలహీన వర్గాల కోసం, ముస్లిం యూనిటీ కౌన్సిల్ నుండి మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్, బరాష్ రసుద్దీన్ కృషి చేస్తున్నాయన్నారు. భవిష్యత్తులో ఓటర్లుగా మారే మన పిల్లలలో రాజకీయ అవగాహన పెంచడానికి ఈ అవకాశం. మన గ్రామాల్లో రాజకీయ అవగాహన కలిగి ఉండటం ముఖ్యమన్నారు.నేడు మనం ఏ యుగంలో ఉన్నాం ఈ దేశంలో పరిస్థితి ఎలా ఉంది, ప్రతిదీ మీ వైపు, కాబట్టి మీరు బాగా చదువుకోండి, ఉత్తమ విద్యను పొందండి, మీ కుటుంబం పేరును ప్రకాశింపజేయలన్నారు. ఈ కార్యక్రమంలో మజ్లిస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఫయాజ్ అహ్మద్, డిప్యూటీ మేయర్ ఇద్రిష్ ఖాన్, సీనియర్ నాయకులు మీర్ మజాజ్ అలీ, మున్వర్ ఖాన్, మజ్లిస్ పార్టీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# బాసర ఆర్జికెటియు లో మెరుగైన వసతులు కల్పించాలలి

**-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**





**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 23:-** గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ బాసర ఆర్జికెటియు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వర్సిటీలో విద్యార్థులకు ఎటువంటి సమస్యలు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆర్జికెటియులో జరుగుతున్న అన్ని అభివృద్ధి పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకుని, వర్సిటీ అభివృద్ధి, మరమ్మత్తుల పనులన్నీ పూర్తి చేయాలని తెలిపారు. వర్సిటీ ప్రాంగణంలో నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలను కొనసాగించి పరిశుభ్రతను పాటించాలన్నారు. వర్సిటీలో విద్యను అభ్యసించే విద్యార్థులందరికీ నాణ్యమైన రుచికరమైన, ఆహారాన్ని అందించాలన్నారు. విద్యార్థులతో కమిటీలు ఏర్పాటు చేసి భోజన మెనూలో వారి సూచనలు, సలహాలు పాటించాలన్నారు. ప్రస్తుతం విద్యార్థులకు అందిస్తున్న భోజన మెనూ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్సిటీలో చేపట్టిన కార్యక్రమాల వివరాల నివేదికలను ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. ఇప్పుడు ఉన్న డిజిటల్ లైబ్రరీలకు అనుగుణంగా మరికొన్ని డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటు చేస్తామన్నారు. గ్రంథాలయంలో సీటింగ్ సామర్థ్యాన్ని పెంచి, పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేవారికి సౌకర్యంగా పోటీ పరీక్షల ప్రత్యేక పుస్తకాలు సరిపడినన్ని సమకూర్చుకోవాలన్నారు. వర్సిటీ ప్రాంగణంలో మహిళా శక్తి క్యాంటీన్ ల ఏర్పాటుకు అవకాశాలను పరిశీలించాలాన్నారు. దశల వారీగా విద్యుత్ వినియోగాన్ని తగ్గిస్తూ, సోలార్ విద్యుత్ వైపుకు మళ్లాలన్నారు. వర్సిటీ విద్యార్థులచే ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు మోటివేషన్ తరగతులను నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో బాసర ఆర్జికెటియు కార్యాలయ పర్యవేక్షకులు ప్రొఫెసర్ రణధీర్, బైంసా ఆర్డిఓ కోమల్ రెడ్డి, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాలు,సైబర్ నేరల పై వస్త్ర వ్యాపార మార్చేంట్ అసోసియేషన్ సభ్యులకు అవగాహనా కార్యక్రమం




**నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి జనవరి 23**నిజామాబాద్ నగరంలో సాయంత్రం 11 గంటలకు ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి , 1వ టౌన్ ఇన్స్పెక్టర్ రఘుపతి లు 1వ టౌన్ ఏరియా లో ఉన్న వస్త్ర భవన్ (క్లాత్ భవన్) వస్త్ర వ్యాపారులకు (మర్చేంట్) ఓనర్స్ కి ప్రస్తుతం జరుగున్న దొంగతనాలు, సైబర్ నేరల పై అవగాహనా మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఈ క్రింద తెలిపిన సూచనలు చేయటం జరిగింది. 1.ఫిసికల్ సెక్యూరిటీ గార్డు లను నియమించుకోవాలి.2. హై సెక్యూరిటీ లాక్ లను వాడాలి,3.బిజినెస్ హవర్స్ తరువాత గోల్డ్ మరియు క్యాష్ సేఫర్ లో భద్రపర్చాలి, సేఫర్ లు ఎవరికీ కనిపించని ప్లేస్ లో పెట్టాలి,4.క్యాష్ ట్రాన్సక్షన్స్ ను తగ్గించి,డిజిటల్ ట్రాన్సక్షన్స్ మాత్రమే చేయాలి,5.షాప్ లల్లో హై రిజల్యుషన్ సీసీటీవీ కెమెరాలు బిగించాలి,వాటిని క్లౌడ్ స్టోరేజ్ కి అనుసంధానం చేయాలి,6.షాప్ లల్లో అలారం సిస్టం ని ఇన్స్టాల్ చేసుకోవాలి, వాటిని పోలీస్ స్టేషన్ కి అనుసంధానం చేయాలి,7.ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఏ విధంగా నడుచుకోవాలో పని వాళ్లకు ముందే ట్రయల్ చేపించాలి,8.సరి పడు గూర్కాలని నియమించి, తగు పెట్రోలింగ్ ని ఏర్పాటు చేయాలి,9.పానిక్ బటన్స్ ని ఏర్పాటు చేసుకొని అవసరం అయినప్పుడు ఉపయోగించాలి,10.క్యాష్, గోల్డ్ తరలించే వాహనాల కు %జీూ% ట్రాకెర్స్ ను ఏర్పాటు చేయాలి,11. దొంగతనం,దొమ్మి,డామేజెస్ సెక్యూర్ కంప్రెహేన్సివే ఇన్సూరెన్సు కవరేజ్ చేపించాలి.ఇందులో దాదాపు 80 మంది వస్త్ర వ్యాపారులు,షాప్ యజమానులు పాల్గొన్నారు.

# బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన

**-కలెక్టర్ అభిలాష అభినవ్ పలు శాఖల అధికారులు**



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 23:- గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన చాంబర్లో అదనపు కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ, మహిళా సాధికారత కేంద్ర%శీ% (మిషన్ శక్తి ) బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాల వేడుకలను ఈనెల 22వ తేదీ నుంచి మార్చి 8వ తేదీ వరకు 45 రోజుల పాటు వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. భేటీ బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అవగాహన సదస్సులు నిర్వహించాలని తెలిపారు. ఆడపిల్లల ప్రాముఖ్యత తెలియజేస్తూ ఆడపిల్ల పేరు మీదుగా మొక్కలు నాటించాలన్నారు. గర్భస శిశు లింగ నిర్ధారణ చట్టం గురించి అవగాహన కల్పిస్తూ లింగ సమానత్వం, ఆడపిల్లల చదువు ను ప్రోత్సహించాలని తెలిపారు. పాఠశాలలు కళాశాలలు మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్ కిషోర్ కుమార్, డిఆర్డిఓ విజయలక్ష్మి, మహిళ సంక్షేమ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# డిండి ప్రాజెక్టుతో నల్లగొండ జిల్లా సస్యశ్యామలం

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**




తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 23:నల్లగొండ జిల్లాలో కరువును శాశ్వతంగా పారద్రోలేందుకు, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కు 6,190 కోట్ల రూపాయల కేటాయించిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి, సాగునీటి పారుదల శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్లగొండ జిల్లా ప్రజల పక్షాన ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.శ్రీశైలం ఫోర్ షోర్ నుంచి ఎదుల రిజర్వాయర్ ద్వారా డిండి, సింగరాజుపల్లి, ఎర్రవల్లి-గోకారం, గొట్టెముక్కుల, ఇర్విన్, చింతపల్లి, కిష్టరాంపల్లి, శివన్నగూడెం రిజర్వాయర్లను నింపి వచ్చే మూడేండ్లలో నల్లగొండ జిల్లాలోని ప్రతీ ఎకరాకు సాగునీరు అందిస్తామని ఆయన ప్రకటించారు.ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తిచేసి దశబ్ధాల సాగునీటి కరువును తరమేయడంతో పాటు, ఫ్లోరైడ్ తో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న నల్లగొండ జిల్లా ప్రజల త్రాగునీటి కష్టాలను తీర్చుతామని, నల్లగొండ జిల్లా నుంచి ఫ్లోరైడ్ ను శాశ్వతంగా తరమేస్తామని ఆయన చెప్పారు.ఇవ్వాల అధికారం పోయిందనే బాధలో కుటిల రాజకీయాల కోసం నల్లగొండ జిల్లాలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్న ప్రతిపక్షాలు.. పదేండ్లుగా నల్లగొండ జిల్లా ప్రాజెక్టులను ఎందుకు పడావు పెట్టారో ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్నప్పుడు నల్లగొండ ప్రజలను ద్వితీయశ్రేణి పౌరులుగా పరిగణించినవారు, ఇక్కడి ప్రాజెక్టులకు నిధులు ఇవ్వకుండా.. అభివృద్ధికి ఆమడదూరం ఉంచిన నేతలంతా.. అధికారం పోవడంతో నల్లగొండ మీద పడ్డారని ఆయన ఎద్దేవా చేశారు. 70 శాతం పూర్తయిన %యాదీజ% టన్నెల్ పనులను పదేండ్లలో ఎందుకు పూర్తి చేయలేదని ఆయన నిలదీశారు.మాది ప్రజల ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వమని.. దశబ్ద కాలంగా అభివృద్ధికి దూరంగా ఉన్న నల్లగొండను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజాప్రభుత్వం రావడంలో కీలకపాత్ర పోషించిన నల్లగొండ ప్రజల రుణం తీర్చుకుంటామని ఆయన ప్రకటించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు






**రాజేంద్రనగర్ ప్రతినిధి, జనవరి 22, తెలంగాణ పత్రిక..**రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని బండ్లగూడ జాగీర్ మునిసిపల్ కార్పొరేషన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన గ్రామసభలు నిర్వహిస్తున్న సందర్భంలో అందులో భాగంగా హైదర్షాకోట్ ప్రభుత్వ పాఠశాలలో ప్రజా పాలన వార్డ్ సభ కార్యక్రమం నిర్వహించారు.ఈ కారిక్రమానికి బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎం.లతా ప్రేమ్ గౌడ్,ముదిరాజ్ చైర్మన్ జ్ఞానేశ్వర్, డిప్యూటీ మేయర్ రాజేందర్ రెడ్డి గారు పాల్గొన్నారు.ఈ సభలో లతా ప్రేమ్ గౌడ్ మాట్లాడుతు లబ్ధి దారులకు కచ్చితంగా లబ్ది చేకూర్చే విధంగా బాధ్యత చేపడతామని.అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో బాగంగా మునిసిపల్ కమీషనర్, కార్పొరేటర్ లు హాజరయ్యారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**బోయినిపల్లి, జనవరి 23,(తెలంగాణ పత్రిక)**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం గ్రామ శివారులోని వరద వెల్లి కాలువ గేట్ల వద్ద గుర్తుతెలియని మగ వ్యక్తి శవము నీటిపై తేలుతూ కనిపించాడు. ఈ వ్యక్తి ఎత్తు 5 అడుగులు కలిగి వయసు 30 నుండి 40 సంవత్సరాల మధ్యలో ఉంటాడని కొంచెం బట్టతల కలిగి రెండు మూడు రోజుల క్రితం నీటిలో పడినట్టు బోయినిపల్లి ఎస్సై తెలిపాడు.ఈ వ్యక్తి తెలుపు రంగు చొక్కా ధరించి నలుపు రంగులో ఉన్నాడనీ , లుంగీ ధరించి ఉన్నాడనీ తెలిపాడు. ఇట్టి వ్యక్తి ఆచూకీ ఎవరికైనా తెలిసినట్లయితే బోయినిపల్లి పోలీస్ స్టేషన్ను ఆశ్రయించగలరని లేని యెడల ఈ క్రింది నంబర్ కు ఫోన్ చేయగలరని తెలపారు ఫోన్ నెంబర్: 8712656418

# కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో అలజడి !

## భుజాలపై పార్టీ మోసిన వారికి చేదు అనుభవాలు

**- పేట సీనియర్ నాయకులు పార్టీకి దూరం పడుతున్న వైనం- రోజురోజుకు పార్టీలో ముసురుతున్న ముసలం- ఎక్కడ చూసినా వలసవాదుల ఆధిపత్యం- కష్టపడి పార్టీని గెలిపిస్తే మర్యాద దక్కని పరిస్థితి- సోషల్ మీడియాలో ఆడియోను విడుదల చేస్తున్న కార్యకర్తలు- బి ఆర్ ఎస్ వాదుల వల్ల పార్టీకి పెనుముప్పంటూ విమర్శలు-వింత పరిణామాలు చోటు చేసుకుంటున్న పేట రాజకీయాలు**




అశ్వారావుపేట జనవరి 23 (తెలంగాణ పత్రిక):నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో అలజడ ప్రకంపనలు సృష్టిస్తున్నాయి భుజాలపై పార్టీని ఒంటెద్దులాగా మూసుకుంటూ వచ్చిన వారికి నేడు చేదు అనుభవాలు ఎదురవుతున్న మౌనం వహించాల్సి వస్తుందని పేట సీనియర్ నాయకులు సైతం పలు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండటమే ప్రధాన అంశంగా మారింది కాంగ్రెస్ పార్టీలోని రోజురోజుకీ ముసురుతున్న ముస్లిం లాగా తయారవుతుందని ఎక్కడ చూసినా వలసలవాదులు ఆధిపత్యమే కొనసాగుతుందని కనీసం ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా పాత కాంగ్రెస్ నాయకులకు కనీసం మర్యాదలు కూడా దక్కని పరిస్థితి ఏర్పడుతుందని తేటతెలమవుతుంది కష్టపడి పార్టీని గెలిపిస్తే మర్యాద కూడా ఇచ్చే పరిస్థితి లేదని సోషల్ మీడియా లో కార్యకర్తలు వీడియోలను విడుదల చేసే స్థాయికి దిగజారటం నియోజకవర్గం లో చర్చిని అంశంగా మారింది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం లోని దమ్మపేట ములకలపల్లి అన్నపరెడ్డి పల్లి చంద్రుగొండ వంటి మండలాల్లో గత పది సంవత్సరాలు బీఆర్ఎస్ పాలనలో ఆధిపత్యం చెలాయించి నేడు ఓ కథానాయకుడుతో కాంగ్రెస్ పార్టీని కండవాకప్పుకొని కొందరు కార్యకర్తలు పాత కాంగ్రెస్ కార్యకర్తలను పాతాళానికి తొక్కినట్లు స్పష్టంగా కనిపిస్తుంది ప్రభుత్వ కార్యాలయాల్లో సైతం తమ స్వంత పనులను సైతం చేయించుకోలేని పరిస్థితిలో సీనియర్ నాయకులు కనిపిస్తున్నారని కాంగ్రెస్ కార్యకర్తల ఆవేదన నిజానికి అప్పడ బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆధిపత్యం చెలాయించి నేడు అదే కార్యకర్తలు ప్రభుత్వ కార్యాలయాలు కాంట్రాక్టర్లు అవతారాలు ఉన్నారని దీనికి ప్రస్తుతం పంచాయతీరాజ్ ఐటీడీఏ శాఖల నుండి వచ్చిన పనులను సైతం వారు కనుసైగలను చేస్తున్నారని పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ కూడా పాత కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట వినే పరిస్థితి కనిపించట్లేదని స్పష్టంగా కనిపిస్తుంది అష్ట కష్టాలు పడి పార్టీని సొంత భుజాలపై మూసుకుని వచ్చి పార్టీని బతికిస్తే నేడు వారి పరవం అయ్యిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇట్టి విషయాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ మరదలు ఇచ్చే పరిస్థితి లేకపోవడం దురదృష్టకరంగా మారిందని కొందరు కార్యకర్తలు సోషల్ మీడియాలో సోషల్ సైతం పెడుతున్నారు.

**- సీనియర్ నాయకులు పార్టీ కార్యక్రమాలకు దూరమా**

నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ పథకాలకు సీనియర్ నాయకులను ఆహ్వానించాలంటే వలసవాదులకు పెద్ద తలనొప్పిగా మారింది నిజానికి ప్రభుత్వ శంకుస్థాపన కార్యక్రమాలకు వారిని స్థానిక ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా ఆహ్వానించినప్పటికీ కొందరు నాయకులు ఎడ మొఖం పెడ మొహం పెట్టుకుంటున్నట్లు తెలుస్తుంది పార్టీని బతికించుకొని ఎవరో ఒకళ్ళ వల్ల పార్టీని బయటికి వెళ్లి పని సాధ్యం కాదని ఆలోచన భావంతో పార్టీని అంటబెట్టుకొని కాలాన్ని నెట్టుకొస్తున్నట్లు తెలుస్తుంది నిజానికి ఆధిపత్యం చలాయించేవారు అన్ని సందర్భంలో వారు నా అవమానించడం మానసికంగా బాధ కలిగించినప్పటికీ చేసేదేమీ లేక మౌనం వహించడమే తెలుస్తుందని కొందరు కార్యకర్తలు సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇటువంటి విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే జారీ ఆదినారాయణకు పలుమార్లు విన్నవించుకున్న ఫలితం శూన్యం దీనికి ప్రధాన కారణం అశ్వరావుపేటలోని రెండు వర్గాల మధ్య వర్గ పోరు నడపడం ప్రధానాంసమే కాకుండా వలసవాదమే.

**- కాంట్రాక్టర్లు అవతారం ఎత్తిన వలసవాదులు**

గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రభుత్వ పథకాలైన మన ఊరు మన బడి సిసి రోడ్లు అంగన్వాడి భవనాలు వంటి పనులను ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన కార్యకర్తలే కాంట్రాక్టర్ అవతారాలు ఎత్తి భారీ స్థాయిలో సొమ్ము చేసుకున్నారు పార్టీ ఓడిపోతుందని గ్రహించిన కొందరు ఆరు నెలల క్రితం కొందరు నాయకులతో కాంగ్రెస్ పార్టీలోకి వలస రావడంతో వారితోపాటు మేము ! మా ప్రయాణం ! అంటూ కాంగ్రెస్ కండవా



కప్పుకొని ప్రస్తుతం సిసి రోడ్లు రహదారులపై కలవట్లు వంటి కాంట్రాక్ట్ పనులను కొనసాగిస్తున్నారు.

**- నేటికీ చేయాలని మండల అధ్యక్షుడు పదవులు**

బీఆర్ఎస్ ప్రభుత్వం అటమిపాలై సంవత్సరం పూర్తయినప్పటికీ నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల్లో నేటికీ అధ్యక్షులు పదవులు వరించిన దాఖలాలు లేవు మండల అధ్యక్షుడు పదవుల కోసం ఇప్పటికే




కొందరు వలసవాదులు జిల్లా స్థాయి నాయకులు వద్దకు పంచాయతీ పెట్టినట్లు విశ్వసనీయ సమాచారం ఇంత రాధాంతో నడిచినప్పటికీ నేటికీ మండల అధ్యక్షులు పదవులు మాత్రం ఎవర్ని వరించలేదని తెలుస్తుంది రాబోయే కాలంలో మండల అధ్యక్షులు పదవులు వలసవాదుల వరిస్తుందా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఒరిస్తోందా తెలుసుకోవాల్సిన సమయం ఉన్నప్పటికీ కొందరు కార్యకర్తలు మౌనవహించడం వెనక అంతర్గత రహస్యం ఏమిటో తెలియాలి ! ఏది ఏమైనా అశ్వరావుపేట నియోజకవర్గం లోని పాత కాంగ్రెస్ కార్యకర్తల కు తీరని లోటుగా కనిపిస్తుంది. ఇట్టి విషయాన్ని పలుమార్లు పార్టీ కార్యాలయంలో చర్చలు జరిపినప్పటికీ ఫలితం మాత్రం శూన్యమే అయినప్పటికీ నియోజవర్గ ఎమ్మెల్యే జారీ ఆదినారాయణ సర్వతో కొందరు పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసినప్పటికీ ఎడ మొఖం పెడ మొఖం పెట్టుకొని ఉండటం తదుపరి క్షణాల్లో కొట్టుకున్న సందర్భాలు కూడా చోటు చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం ఏది ఏమైనా కాంగ్రెస్ కార్యకర్తల అలజడి ఎటువైపు ప్రయాణం చేస్తుందో చూడాలి మరి !

# అర్హులైన అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

## జాబితాల్లో పేర్లు లేని వారు ఎలాంటి ఆందోళన చెందవద్దు వారి నుండి మళ్లీ దరఖాస్తుల స్వీకరణ

**- ముంపు గ్రామాల ప్రజలకు ఉపాధి కోసం పరిశ్రమలు ఏర్పాటు- పదేళ్లుగా రేషన్ కార్డులు,ఇండ్లు ఇవ్వని వారు ఆత్మ పరిశీలన చేసుకోవాలి:-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ, జనవరి 23,(తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలంలోని రుద్రవరం గ్రామంలో అర్హులైన అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో గురువారం జరిగిన ప్రజా పాలన గ్రామసభకు ప్రభుత్వ విప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ప్రజాపాలన గ్రామసభల్లో చదివిన జాబితాల్లో వివిధ పథకాల కింద పేర్లు రాని అర్హులు మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అధికారులు దరఖాస్తులపై తక్షణమే విచారణ జరిపి వారిని ఎంపిక చేయడం జరుగుతుందని ప్రభుత్వ విప్ స్పష్టం చేశారు.దరఖాస్తుదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. గతంలో లాగ నాలుగు గోడల మధ్య లబ్ధిదారుల ఎంపిక చేయడం లేదని ప్రజా మధ్య వారి సమక్షంలో లబ్ధిదారులకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.. గత పది సంవత్సరాలుగా ప్రజలు కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూసిన బీఆర్ఎస్ సర్కార్ ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందించిన పాపాన పోలేదని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు దశల వారిగా సంక్షేమ పథకాలను అమలు చేస్తు ముందుకు పోతున్నామన్నారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12 వేలు వారి ఖాతాల్లో జమ, పంటలకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా పెంపు వంటి సంక్షేమ పథకాలను ఈనెల 26 నుండి అందించడం జరుగుతుందని చెప్పారు. పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ఉ ంటుందన్నారు.గతంలో ఎమ్మెల్యే కోటా కింద ,మంత్రుల కోటా కింద ఇండ్లు ఇచ్చారని కానీ ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 3500 ఇండ్లు ప్రజా కోటా కింద పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.. ఏ సమస్యలు ఉన్నా వాటికి పరిష్కారం చేస్తూ ముందుకు పోతున్నామన్నారు.ముంపు గ్రామాల్లో 3600 పై చిలుకు ఉన్నా దరఖాస్తులను ప్రభుత్వం పరిశీలిస్తుందని వాటిని త్వరలోనే శాశ్వత పరిష్కారం అవుతుందని చెప్పారు.. నూతన రేషన్ కార్డులు మంజూరు చేసినా తర్వాత సన్నం



బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు.. ఇప్పటికే ప్రభుత్వం ఆనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అడ తల్లులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షల పెంపు,200 యూనిట్ల విద్యుత్ అందజేయడం జరుగుతుందన్నారు..ముంపు గ్రామాల ప్రజలకు ఉపాధి కల్పించడానికి మంత్రివర్యులు శ్రీధర్ బాబు తో ఇప్పటికే మాట్లాడటం జరిగిందని పేర్కొన్నారు..

## ప్రభుత్వ పథకాల కార్యచరణలో పారదర్శకంగా వ్యవహరించాలన్న ఉప్పల్ బిజెపి నాయకులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 23 ( తెలంగాణ పత్రిక)బిజెపి ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు రెడ్డిగారి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ జిహెచ్ఎంసి కమిషనర్ ఆంజనేయులును కలిసి ప్రభుత్వ పథకాల విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని ముఖ్యంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో గానీ కొత్త రేషన్ కార్డ్ ల విషయంలో అర్హులందరికీ అందేలా చూడాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది, సానుకూలంగా స్పందించిన కమిషనర్ ప్రభుత్వం నుండి ఆదేశాలు రాగానే పథకాలకు సంబంధించిన కార్యాచరణ చేపట్టుతమని ప్రస్తుతం ఇంటి ఇంటి సర్వే జరుగుతుంది తెలిపారు, ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్ బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పా రెడ్డి ఏసూరి యాదగిరి,రేవెల్లి రాజు సింగారం కార్తీక్ ,వర్కల రాజేందర్ గౌడ్, గొరిగే వెంకటేష్, బోరంపేట మురళి, ఈదులకంటి నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభలకు ఆటంకం కలిగించే కఠిన చర్యలు తప్పవుఅధికారులకు ప్రజలు సహకరించాలి:జిల్లా ఎస్పీ



తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 23:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా కనగల్ మండలంలో కనగల్ గ్రామం,బచ్చన గూడెం గ్రామాలను సందర్శించి గ్రామ సభ కార్యక్రమాలు పరిశీలించిన జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్. అనంతరం వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా రేషన్ కార్డులు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం నిజమైన లబ్ధిదారులను గుర్తించేందుకు ప్రభుత్వం గ్రామ సభలు ఏర్పాటు చేస్తుంది. గ్రామసభలకు అధికారులకు ప్రజలకు సహకరించాలి లిస్టులో పేరు రానివారు అనర్హులని వాట్సాప్ గ్రూప్ లలో చక్కర్లు కొడుతున్న వార్తలు నమ్మవద్దు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయి. గ్రామసభ నిర్వహించే అధికారులపై గోడలకు దారి తీసే ప్రయత్నాలు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని సూచించారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం..

**- ప్రజా పాలనలో భాగంగా ప్రజల వద్దకే అధికారులతో గ్రామ సభలు.**

**- యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు..**

హుజరాబాద్ జనవరి 23 (తెలంగాణ పత్రిక):జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామ సభలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు గ్రామ సభలలో లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో నాలుగు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టిందని అన్నారు. రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల విషయంలో నిజమైన లబ్ధిదారుల ఎంపిక మరియు పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తూ, గ్రామసభల ద్వారా లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుందనీ ప్రజలకు తెలియజేశా రు. బిఆర్ఎస్ పది సంవత్సరాలలో జరగని అభివృద్ధి! తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ సంక్షేమ ప్రజా పాలనలో, వచ్చిన సంవత్సరంలోనే అనేకమైన ప్రజారంజక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, అర్హులైన కుటుంబాలకు ప్రతి పేద ఇంటికి సంక్షేమ ఫలాలు అందే విధంగా ప్రజా ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. పది సంవత్సరాల పాలనలో ఏ ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వకుండా నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం కాలం వెల్లదీసిందని అనేక రకాల ఇబ్బందులకు గురిచేసిందని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అందరికి రేషన్ కార్డులతో పాటు



లబ్ధిదారులకు ప్రతి పథకాన్ని అందజేయడానికి, పారదర్శకంగా అమలు చేయడం జరుగుతుంది అని అన్నారు. బిఆర్ఎస్, బిజెపి నాయకుల మాయ మాటలు నమ్మి అధైర్యపడవద్దని పర్లపల్లి నాగరాజు ప్రజలకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి ఉమ్మడి సందీప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల ప్రశాంత్, నాగండ్ల నరేష్, గుర్రపు సంపత్ రెడ్డి, పర్లపల్లి విజయ్, కావటి తిరుపతి కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎంపి రవిచంద్ర రూ.5 లక్షల విరాళం.. ఇనుగుర్తి లో అంబేద్కర్ కాంస్య విగ్రహం..

(తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి జనవరి 23: మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలో భారతరత్న అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు కోసం ఇ నుగుర్తి ముద్దుబిడ్డ, రాజ్యసభ సభ్యులు వద్ది రాజు రవిచంద్ర రూ.5 లక్షల విరాళం ప్రకటించారు. అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆ గ్రామస్తులు హైదరాబాదుకు వెళ్లి రాజ్యాంగ నిర్మాత విగ్రహం ఏర్పాటు కోసం అభ్యర్థించిన వెంటనే ఎంపీ రవిచంద్ర స్పందించారు.దీంతో గ్రామస్తులు రవిచంద్ర ఉదారత పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.వద్దిరాజు వద్దకు వెళ్లిన వారిలో అధ్యక్షులు పప్పుల వెంకన్న,ప్రధాన కార్యదర్శి రామ్ సలీం,కోశాధికారి కోపం దాస్ కృష్ణ,గుజ్జునూరి బాబురావు, దార్ల రామ్మూర్తి,హరిచంద్,పింగిలిచంద్రయ్య,గండు నాగయ్య,చిన్నాల కట్టయ్య, పప్పుల వెంకన్న (టీచర్), గుజ్జునూరి వెంకన్న,మల్లిపాక రమేష్,బూర రజిని కాంత్,నాగెల్లి సుధీర్,గంజి రమేష్,రమేష్ లు ఉన్నారు.

## నాగారంలో నారా లోకేష్ 42వ జన్మదిన వేడుకలు,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 23 (తెలంగాణ పత్రిక)నాగారం మున్సిపాలిటీ పరిధిలో తెలుగు దేశం నాయకులు కొండ జంగారెడ్డి ఆద్వర్యం లో తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు 42 వ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించటం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా కన్వీనర్ మేడ్చల్ పార్లమెంటు మాజీ అధ్యక్షుడు అశోక్ కుమార్ గౌడ్ మల్కాజ్గిరి పార్లమెంట్ అడక్ కమిటీ సభ్యులు కొండ జంగారెడ్డి నాగారం మున్సిపాలిటీ 5వ వాడు కాంటాక్ట్స్ కౌన్సిలర్ కొండ సుజాత మాదిరెడ్డి యాదిరెడ్డి ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు ప్రకాష్ ప్రతిభ సావిత్రిఎన్ కృష్ణారావు ఉమా శంకర్ గౌడ్ జేఏసీ కమలాకర్ సతీష్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## రాష్ట్రంలో ప్రజా పాలన నిర్వహించడం లేదు:బీజేపీ

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 23, (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన అనేది ప్రజాపాలన కాదని కాంగ్రెస్ పార్టీ పాలన లాగా ఉన్నదని గజ్వేల్ మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ ఆరోపించారు. గురువారం ఆయన గజ్వేల్ ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాపాలన అనేది ప్రజల పాలన లాగా లేదని కాంగ్రెస్ పార్టీ పాలనలాగా ఉందని ఆరోపించారు. కనీసం ఫ్రోటో కాల్ పట్టించుకోకుండా స్థానిక ఎంపీ అయిన రఘునందన్ రావు పోటో లేకుండా గ్రామ సభలు నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే పథకాలు వర్తింపజేయడం హేయమైన చర్య అని, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్ కార్డుఅనేవి నిజమైన అర్హులైన నిరుపేదలకు వర్తింపజేయకుండా కాంగ్రెస్ పార్టీకి వంతపాడే నాయకులకు ఎకరాల జాగ వుండి బంగ్లాలు వున్న నాయకులుకు పథకాలు వర్తింపజేస్తు



న్నారని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం నాయకులు వ్యవహరిస్తే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ బండారి మహెష్, సీనియర్ నాయకులు పెండ్యాల శ్రీనివాస్, మండల నాయకులు కూర స్వామి, భీం కూమార్, శాతం స్వామి, గణపతి, నరసింహరెడ్డి, సత్యం, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘట్ కేసర్ లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి,

మేడ్చ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 23, ( తెలంగాణ పత్రిక) ఘట్ కేసర్ పట్టణంలో గురువారం స్వాతంత్ర్య సమరయోధుడు–ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు స్వర్గీయ నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి నిర్వహించారు. కేవిఆర్ఆర్ గార్డెన్ లో మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు–మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు పాల్గొని నేతాజీ చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చ అధ్యక్షులు కె.కరుణాకర్, మున్సిపల్ యువమోర్చ అధ్యక్షులు కె.విక్రాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు అనిల్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సురేంద్ర, బూత్ అధ్యక్షురాలు పుష్ప తదితరులు పాల్గొన్నారు.



## నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు



ఈరోజు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి ని పురస్కరించుక ొని... బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం ఎల్లమ్మ గుట్ట, నిజామాబాద్. నందు... దాదన్న గారి విఠల్ రావు నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడ జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మీడియాతో దాదన్న విఠల్ రావు మాట్లాడు తూ... బి మన బి ఆర్ ఎస్ పార్టీ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు అలుపెరుగని పోరాటంతో మనకు తెలంగాణ రాష్ట్రం ఎలాగైతే సాధించి పెట్టారో మరి అదేవిధంగా.. సాయుధ పోరాటంతో ఆంగ్లేయులకు కంటిమీద కునుకు లేకుండా చేసిన వీరుడు, భారత స్వాతంత్ర సమరవీరులలో అగ్రగన్యుడు, అలుపెరుగని పోరాటంతో, ఓటమి ఎరుగని వ్యక్తిత్వంతో, మాతృభూమి సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత, ఆజాద్ హింద్ పౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్128వ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నాము నేతాజీ సుభాష్ చంద్రబోస్ అమర్ రహే... జై తెలం గాణ...జై బి ఆర్ ఎస్ అంటూ ముగించారు. ఈ కార్యక్రమంలో... బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు: తెలంగాణ శంకర్, శేఖర్ రాజు, మీసాల శంకర్, ఫయీమ్ ఖురేషి, విజయ్, జమల్ పూర్ రమేష్, సాదిక్, కృష్ణ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## బైండోవర్ ఉల్లంఘించిన వ్యక్తికి జైలు శిక్ష...



జగిత్యాల జనవరి 23(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):రాయికల్ మండలంలోని ఉప్పుమడుగు గ్రామానికి చెందిన అల్లెపు వెంకట నర్సయ్య ఎక్సైజ్ నేరంలో పట్టుబడి ఒక లక్ష రపాయలకు బైండోవర్ చేయగా ఆ బైండోవర్ను ఉల్లంఘించి మళ్ళీ నాటుసారా విక్రస్తూ పట్టుబడటం తో లక్ష రూపాయలు జరిమానా విధించారు. సకాలంలో జరిమానా చెలించలేకపోవడం తో తహసీల్దార్ ఖయ్యూం ముందు ఎక్సైజ్ సిఐ హాజరు పరచగా అతనికి తహసీల్దార్ జైలు శిక్షను విధించినారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సి ఐ మాట్లాడుతూ నాటుసారా ఎవరైనా తయారు చేసిన విక్రయించినరవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జగిత్యాల ఎక్సైజ్ సి ఐ సర్వేశ్వరరావు ,డి టి ఫ్ సి ఐ సి హెచ్ రాజమౌళి, ఎస్ ఐ లు స్వప్న, రాజేందర్ , రాయికల్ ఎస్ ఐ సి హెచ్. సుదీర్ రావు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన జుక్కల్ ఎమ్మెల్యే



తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి : జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి , ఉమ్మడి జిల్లా డిసిసిబి చైర్మన్ కుంట రమేష్ రెడ్డి. కృష్ణారెడ్డి,దేవేందర్ రెడ్డి, అడ్వకేట్ రాంరెడ్డి ,సొసైటీ చైర్మన్ ఒంటరి శపథం రెడ్డి గారు, మాజీ జెడ్పిటిసి మురళి గౌడ్ గారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంబిగ హనుమాన్లు బీసీ సంఘం సభ్యులు జిల్లా ఉపాధ్యక్షుడు నీలకంటి సంతోష్, జుక్కల్ నియోజకవర్గ ఇన్చార్జి ఆకుల లక్ష్మణ్ యాదవ్, మండల ఉపాధ్యక్షుడు సన్నపుల మధు, సోషల్ మీడియా ఇన్చార్జి అఫ్రోజ్ , మరగల దయానంద గారు తదితరులు పాల్గొన్నారు

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### -అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు

ఇబ్రహీంపట్నం జనవరి 23 (తెలంగాణ పత్రిక):-రాష్ట్రంలోని పేదల సంక్షేమమే ఎజెండాగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బర్రె రాజ్ కుమార్ పేర్కొన్నారు.గ్రామాలు,వార్డులలో ప్రజాపాలన సభల నిర్వహణపై గురువారం ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన వార్డు,గ్రామ సభలకు విశేష స్పందన లభిస్తోందని అన్నారు.గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో పేదలకు కనీసం రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని చెప్పారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని ప్రజలను మోసం చేశారని దుయ్యబట్టారు.ప్రజా ప్రభుత్వంలో పేదలందరికీ రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.అర్హులు ఏదేని కారణం వల్ల జాబితాలో వారి పేర్లు రాకపోయినా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు.రేపు కూడా సమయం ఉందనీ మరోసారి దరఖాస్తులు గ్రామ పంచాయతీ కార్యాలయంలో అందజేయవచ్చని తెలిపారు.



## పదో తరగతి విద్యార్థులను నూరు శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా తయారు చేయాలి

### జిల్లా కలెక్టరు హనుమంతరావు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 23:మార్చి 2025 లో జరగబోవు పదవ తరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థులను నూరు శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా తయారు చేయాలని జిల్లా కలెక్టరు హనుమంతరావు ప్రభుత్వ, స్థానిక సంస్థల, ఆదర్శ పాఠశాలల,కేజీబీవీలు మరియు సంక్షేమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జూమ్ శిక్షణ కార్యక్రమం ద్వారా తెలియజేయడం జరిగినది. పదవ తరగతి ఫలితాలలో యాదాద్రి భువనగిరి జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలని తెలియజేశారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించి ముఖ్యంగా సి గ్రేడ్ విద్యార్థులను పరీక్షలో ఉత్తీర్ణలయ్యే విధంగా ఉపాధ్యాయులచే తర్ఫీదు ఇవ్వాలని సూచన చేశారు. విద్యార్థులకు పంపిణీ చేయబడిన అభ్యాస దీపికల ద్వారా ప్రాక్టీస్ చేయించాలని,తరచూ స్లిప్ టెస్ట్ లు పెట్టి వారిలో పరీక్షల పట్ల భయం తొలగించాలని సూచించారు.ఉదయము మరియు సాయంత్రం ప్రత్యేక తరగతులను నిర్వహించి విద్యార్థులకు వచ్చే సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి



సత్యనారాయణ,సహాయ సంచాలకులు ఎన్ ప్రశాంత్ రెడ్డి,జిల్లా కామన్ పరీక్షల సెక్రటరీ పాండు నాయక్,అకడమిక్ మానిటరింగ్ అధికారి జే శ్రీనివాసులు,ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రీహరి అయ్యంగార్,కమ్యూనిటీ మొబైల్జింగ్ కోఆర్డినేటర్ లింగారెడ్డి,వివిధ మండలాల విద్యాధికారులు మరియు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## తండ్రి ఆశయ సాధన కోసమే జాబ్ మేళా

### - టిజిఐడిసి మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్-500 యువకులకు ఉద్యోగాలు-జాబ్ మేళాక విశేష స్పందన-110 కంపెనీల హెచ్ఆర్లు

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతిని(జనవరి 23):తన తండ్రి మాజీ మంత్రి మహమ్మద్ ఫరీదోద్దీన్ ఆశయ సాధన కోసమే మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేయడం జరిగిందని మాజీ టీఎస్ ఐడిసి చైర్మన్ మహ మ్మద్ తన్వీర్ అన్నారు గురువారం జహీరాబాద్ పట్టణంలోని ఫ్రెండ్స్ కల్యాణ మండపంలో మహమ్మద్ ఫరీదోద్దీన్ మెమోరియల్ మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని తన సోదరి డాక్టర్ ఆపియా తంజీంతో కలిసి ప్రారంభించారుఅనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లా డుతూ తన తండ్రి కుటుంబ సభ్యులతో కలిసి కూర్చున్నప్పుడు ఒకే మాట చెప్పేవారు తన చుట్టుపక్కల ఉన్నటువంటి వారు కూడా సుఖసంతో షాలతో ఉండేటట్లు చూసుకోవాలని తన నియోజకవర్గం లోని యువతి యువకులకు ఉద్యోగాలు కల్పించి వారికి ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని సూచించేవారని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసమే మెగా జాబ్ మేళా ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు ఈ జాబ్ మేళాకు మార్మూల ప్రాంతమైనటువంటి జహీరాబాద్ పట్టణానికి రాష్ట్ర నలుమూలల నుండి వివిధ పరిశ్రమల నిర్వాహకులు వారి యొక్క హెచ్ఆర్ సిబ్బందిని పంపించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు జహీరాబాద్ ప్రజలకు నిరుద్యోగులకు చక్కటి సదవకాశం కల్పించాలన్న లక్ష్యంతో తన తండ్రి అభిమానులు ఎంతోమంది ఈ జాబ్ మేళా దిగ్విజయం చేసేందుకు రాత్రింబవళ్లు కష్టపడ్డారని అన్నారు. ఈ జాబ్ మేళాలో మొత్తం 110 పరిశ్రమల నిర్వాహకులు 600 పై మంది యువకులకు ఉద్యోగాల కోసం ఎంపిక చేసుకోవడం జరిగిందని అన్నారు ఇందులో



360 మంది యువకులకు స్పాట్లోనే నియామక పత్రాలను అందజేయడం జరిగిందని అన్నారు మిగతా వారికి వివిధ కంపెనీలు వారం రోజులు లోపట నియామక పత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు

## చిలుక నగర్‌లో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదిన వేడుకలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 23( తెలంగాణ పత్రిక): చిలక నగర్ ప్రధాన రహదారిలో గల వివేకానంద విగ్రహం పక్కన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా చిలకనగర్ బిజెపి అధ్యక్షులు గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ కణకణ మండే నిప్పు కణం..భారతజాతి వేకువ కిరణం.. స్వాతంత్ర్య కాంక్షను రగిలించిన సూర్యుడు.. జయంతే కాని వర్ధంతి లేని అమరుడు.. అజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించి తెల్లవారి గుండెల్లో నిద్రించిన వీరుడు.. అణువణువునా దేశభక్తిని నింపుకున్న శూరుడు.. జై హింద్ అంటూ నినదించిన ధీరుడు..స్వాతంత్ర్య సాధనే తన జీవిత ధ్యేయంగా తపించిన భరతమాత ముద్దు బిడ్డ, ఆజాద్ హింద్ ఫౌజ్ జీవగడ్డ, ఆజాద్ సుభాష్ చంద్రబోస్‌గ జయంతి సందర్భంగా ఆ మహానీ యుడికి ఘన నివాళు లు అర్పించారు,చిలకనగర్ డివిజన్ బిజెపి నాయకులు సుభాష్ చంద్రబోస్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ని కలిసిన ఎంపీ అర్వింద్, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డిలు...

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 23:ఈరోజు ఢిల్లీలోని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ ని వారి కార్యాలయంలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి మరియు జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి మర్యాదపూర్వకం గా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జాతీయ పసుపు బోర్డు చైర్మన్ గా ఎన్నికైన పల్లె గంగారెడ్డి కి మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. దశాబ్దాల కల సాకారమైందనందున పసుపు రైతుల సంక్షేమానికి తోడ్పడాలని మంత్రి అన్నారు. అంతేగాకుండా పసుపు ఎగుమతులు, మార్కెటింగ్ తదితర అంశాలపై వారు చర్చించారు. అతి త్వరగా పసుపు బోర్డు కార్యక్రమాలను మొదలుపెడతామని మంత్రి తెలియజేశారు. ఈ సందర్భంగా పల్లె గంగారెడ్డి తనను జాతీయ పసుపు బోర్డు చైర్మన్ గా



నియమించడం పట్ల ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో వారితోపాటు జగిత్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మోరెపల్లి సత్యనారాయణ కూడా పాల్గొన్నారు.

## చౌటపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 23: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ అదేశాల మేరకు చౌటపల్లి గ్రామంలోనూతన గ్రామ కమిటీని మండల అధ్యక్షులు ఇరుగు ప్రభు వారి ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది.. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా నాయకులు చింత్రియల బాలచంద్రు,నియోజకవర్గం ఇంచార్జ్ బచ్చలకూరి ప్రసాద్ ఎంఎస్పి మండల అధ్యక్షులు కస్తాల వెంకటేశ్వర్లు, సాంస్కృతిక కళాకారుల మండల ఉపాధ్యక్షులు గోపి మరియు మాదిగ కుల పెద్దలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. గ్రామనూతన కమిటీ అధ్యక్షులు గా గుండెపంగు నవీన్ ఉపాధ్యక్షులు కొమ్ము కరుణాకర్ అధికార ప్రతినిధి గుండెపంగు ముక్కంటి ప్రధాన కార్యదర్శి గుండెపంగు నాగరాజు గౌరవ సలహాదారుడు గుండెపంగు కృష్ణయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఇరుగు ప్రభు మాట్లాడుతూ ఫిబ్రవరి 7వ తారీఖున హైదరాబాదులో జరుగు



వెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమాన్ని మన మఠంపల్లి మండలం నుంచి భారి జనసందోహంతో వెళ్లాలని పిలుపునిచ్చినారు

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు



వెల్దుర్తి మండలం జనవరి 23 తెలంగాణ పత్రిక:మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మానేపల్లి గ్రామంలో గురువారం ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి సురేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభకు పలు పార్టీల నాయకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా లబ్ధిదారుల వివరాలను సభలో వివరించారు ఎవరైనా జాబితాలో లేని వారు ఉంటే తిరిగి ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ రాజ్ అధికారి విగ్నేశ్వర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేందర్ రెడ్డి పంచాయతీ సెక్రెటరీ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పార్టీలకు అతీతంగా పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలి : ఎమ్మెల్యే మాణిక్ రావు



తెలంగాణ పత్రిక ప్రతినిధి(జనవరి 23) జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం పార్టీలకు అతీతంగా పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలనిరాజకీయాలకు అతీతంగా పథకాలకు లబ్దిదారుల ఎంపిక జరపాలని, ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లురేషన్ కార్డులు అందజేయాలని,పథకాలకు గతంలో దరఖాస్తు చేసుకోని వారికి, దరఖాస్తు చేసుకున్నా పేరు రాని వారికి మళ్లీ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలనిప్రతి దరఖాస్తునూ క్షుణ్ణంగా పరిశీలించి అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేయాలని అన్నారుఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశం మాజి ఎంపీపీ బొగ్గుల సంగమేశ్వర్ మాజి సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు బొగ్గుల జగదీశ్వర్ పట్టణ అధ్యక్షులు ఎజాస్ బాబా నాగన్న పటేల్ విలాస్ సంగన్నా బలరాజ్ ఫయాజ్ అతీక్ అజర్ ఉద్దీన్ సద్దాం తదితరులు పాల్గొన్నారు

## కోటగిరి మైనార్టీ పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం.:ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖాలిక్

కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 23: మండల కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో 2025- 26 సంవత్సరానికి విద్యార్థులను నుండి దరఖాస్తులను కోరడం జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపల్ మహమ్మద్ అబ్దుల్ ఖాలిక్ తెలిపారు. 5వ తరగతిలో మైనార్టీకి 60సీట్లు, నాన్ మైనార్టీ వారికి 20 సీట్లు, బీసీ వారికి 10 సీట్లు, ఎస్ సి వారికి 5, ఎస్‌టీ వారికి 3, ఓసి వారికి 3, ఆరవ తరగతిలో మైనార్టీ వారికి 30 సీట్లు, ఏడవ తరగతిలో మైనార్టీ వారికి 11 సీట్లు, 8వ తరగతిలో మైనార్టీ వారికి 15 సీట్లు ఉన్నాయన్నారు. టీజీ ఎంఆర్ఎఫ్ వెబ్ సైట్లో దరఖాస్తులు చేసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచిం చారు. ఫిబ్రవరి 28వ తేదీ వరకు దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

## బోయినిపల్లిమండలంలోని మార్కెట్ కమిటీ సమావేశం



బోయినిపల్లి, జనవరి 23,(తెలంగాణ పత్రిక) :రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ అధ్యక్షతన పాలక వర్గం 2వ సాధారణ సమావేశం ఏర్పాటు చేసుకువడం జరిగింది.ఇట్టి సమావేశంలో సభ్యులు అందరూ కలసి పలు అంశాల పట్ల చర్చించి తీర్మానం చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో బోయినపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ఎండీ బాబు, అనుముల హరికృష్ణ , గుడి శేఖర్ రెడ్డి, కళ్లపెల్లి సతీష్,మెరుపుల మహేష్,నిరటి ప్రదీప్,అద్దంకి రమేష్, రోమల అజయ్, ట్రేడర్ జక్కని సందీప్, మార్కెట్ కార్యదర్శి పి. రమణ మరియు మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు

## పోగొట్టుకున్న సెల్ఫోన్ అందించిన పోలీసులు

నంగునూరు, జనవరి 23 (తెలంగాణ పత్రిక):పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ సీ ఈ ఐఆర్ టెక్నాలజీతో స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించినట్లు రాజగోపాల్ పేటఎస్ఐ అసిఫ్ తెలిపారు. మండల పరిధిలోని నాగరాజు పల్లి గ్రామానికి చెందిన ఇప్పల స్వరూప రెడ్ మీ నోట్ 12 ప్రో మొబైల్ ను ఈ నెల 17న గ్రామంలో పోగొట్టుకున్నది. దీంతో సి ఈ ఐ ఆర్ వెబ్సైట్లో ఫిర్యాదు చేశారు. వెబ్ సైట్ ద్వారా గుర్తించి స్వాధీనం చేసుకొని బాధితురాలికి గురువారం అప్పగించినట్లు ఎస్సై ఆసిఫ్ తెలిపారు.



## కౌశిక్ రెడ్డి వింత చేష్టలు మానుకో...

### బిజిగిరి శ్రీకాంత్ యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శి..



హుజురాబాద్ జనవరి 23 (తెలంగాణ పత్రిక):జమ్మికుంట మండలం సైదాబాద్ గ్రామంలో గ్రామ సభ లో కౌశిక్ రెడ్డి వింత పోకడలకు పోయి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామసభ కార్యక్రమం సజావుగా జరగకుండా ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాడు మరి కౌశిక్ రెడ్డికి మతిభ్రమించిందో ఏందో 10 సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఏ ఒక్కరికైనా రేషన్ కార్డు ఇచ్చారా మరియు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చారా పేద ప్రజలను ఏ రోజు పట్టించుకోని టిఆర్ఎస్ ప్రభుత్వం ఈరోజు ప్రజల పక్షాన మేమున్నాం అని అనడం సిగ్గుచేటు ఏ రోజన్న ఆత్మ పరిశీలన చేసుకో కౌశిక్ రెడ్డి నీ పిచ్చి చేష్టలు హుజురాబాద్ జనం మొత్తం చూస్తున్నారు ఇప్పటికైనా నీ చేష్టలు మానుకొని నీవు ఒక ఎమ్మెల్యేగా వ్యవహరించాలని నీకు హెచ్చరిస్తున్నాం మరియు అర్హులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని అర్హులు వారి పేరు లిస్టులో రాకపోయినా బాధపడనవసరం లేదు మళ్లీ దరఖాస్తు చేసుకొని అర్హులకు పథకాలు అందేలా చూస్తామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల జనరల్ సెక్రెటరీ బిజిగిరి శ్రీకాంత్, సాగర్ల మహేష్, ఉయ్యాల సది, సలిగంటి సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలలో గందరగోళాలు !

## సానుకూలంగా స్పందించాలంటూ యంత్రాంగం సూచనలు

- బహుళ అంతస్తులు ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు అంటూ ఆగ్రహం-ఇంటింటా సర్వేలో అంతా డబ్బు మైనే అంటూ బిఆర్ఎస్ పార్టీ-అందరికీ సమాన న్యాయం అంటూ మేస్టేట్ అధికారులు-కార్యకర్తల తో బీఆర్ఎస్ నాయకులు దౌర్జన్యం-గందరగోళం లో నిలిచిన గ్రామసభలు





అశ్వరావుపేట.జనవరి 24. (తెలంగాణ పత్రిక):రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోని అర్హులందరికీ ఇందిరమ్మ, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు ,ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ప్రతి గ్రామాలలోనూ గ్రామ సభలో నిర్వహించే పంచాయతీల స్పెషల అధికారుల చేత విజయవంతంగా నడపాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకోవడంతో పలు గ్రామాల్లోని గందరగోళంతోనే ముగుస్తున్నాయి. అధికార యంత్రంగాలు సానుకూలంగా స్పందించాలంటూ సూచనలు ఇచ్చినప్పటికీ కొందరు బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలను మభ్య పెట్టేందుకు విష ప్రయత్నాలు చేస్తూ గ్రామసభల ప్రాంగణంలోకి గందరగోళంగా సృష్టిస్తున్నారు. బహుళ అంతస్తులో ఉన్న వారికే ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యే అంటూ ఇంటింటి సర్వేలో అంత ధనం మయంగా గా నడిచిందని అందరికీ సమానం న్యాయం చేసే విధంగా చేయాలని గందరగోళం సృష్టించినప్పటికీ అందరికీ సామాన్య న్యాయంగా ప్రభుత్వ పథకాలు అందుతాయని ఆయా పంచాయతీల మేజిస్ట్రేట్ అధికారులే చెబుతున్న బీఆర్ఎస్ నాయకులు మాత్రం విమర్శను ఆపడం లేదు. గత పదేళ్ల నుండి ప్రజలు సంక్షేమ పథకాల కోసం ఎదురుచూస్తున్నారని అటువంటి వాటిని ఏ భేషరతులు లేకుండా అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటే మాకు ఎటువంటి అభ్యంతరాలు ఉండవని కొందరు నాయకులు సభాముఖంగా చెబుతున్న అధికార యంత్రాంగం మాత్రం ప్రస్తుతం గ్రామాలలోని వితంతువులు వికలాంగులకు పూర్తిగా గృహాలు లేని నిరాశలకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అవి కూడా స్థలాలు కలిగిన వారికి మాత్రమే ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు ఐదు లక్షల రూపాయలను మంజూరు చేయడం జరుగుతుందని అధికార యంత్రం చెప్తున్నా బీఆర్ఎస్ కార్యకర్తలు మాత్రం తగ్గేది లేదంటూ విమర్శలను చేస్తున్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పట్టణంలోని పేరాయిగూడెం పంచాయతీలందు గురువారం జరిగిన కాంగ్రెస్ గ్రామసభ లో గందరగోళం సృష్టించడం జరిగింది ఇటువంటి సందర్భంలో అమాయక ప్రజలు గొంతెత్తి అధికారుల నిలదీయడం బహుళ అంతస్తులు వారికి మాత్రమే ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయని అలాగే ఆత్మీయ భరోసా పథకం కూడా అధికారుల బంధువులకి ప్రజాప్రతినిధులకు మాత్రమే వచ్చాయని గ్రామంలోని ఉన్న ఎస్సైన్మెంట్ భూములను ఎక్కువగా దళితులు ఉండటం వారికి నేటికీ పట్టా పాస్ పుస్తకాలు జారీ కావడం లేదని అటువంటి వాటికి ప్రభుత్వ తరపు నుండి రైతు భరోసా ఎలా వస్తుందని గ్రామస్తులు అధికారులు నిలదీశారు దీంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి వల్ల రాబోయే కాలంలో నిరాస్తులకు పట్టా పుస్తకాలు మంజూరహితాయని అటువంటి దానికి ఆందోళన చెందవద్దని మేజిస్ట్రేట్ తాసిల్దారు కృష్ణ ప్రసాద్ సర్ది చెప్పడం జరిగింది అలాగే రేషన్ కార్డులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలల్లో ఏ ఒక్కటి కూడా మంజూరు చేసిన దాఖల లేవని కాంగ్రెస్ పాలన సంవత్సరం లోనే నిరాస్తులకు కార్డులను మంజూరు చేయటం జరుగుతుందని ఇది నిరానంతర ప్రక్రియ గా కొనసాగుతుందని గ్రామసభలో వెల్లడించిన పేర్లు ఏ మాత్రం అభ్యంతరాలు ఉన్న తెలియజేయాలని స్థానిక తహసిల్దారుల కార్యాలయంలో రాను వారు దరఖాస్తు పెట్టుకోవాలని సూచనలు సలహాలు చేశారు ఈ కార్యక్రమంలో మహాత్మ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది పంచాయితీ సిబ్బంది పోలీస్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## రాయికోడ్ లో సభలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య



రాయికోడ్ తెలంగాణ పత్రిక జనవరి 23 మండలంలోని రాయికోడ్ గ్రామాలలో నిర్వహిస్తున్న గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి జగదీష్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు ఏసప్ప కేదార్నాథ్ పటేల్ మండల దేవాలయ కమిటీ చైర్మన్ ప్రభాకర్( సతీష్) సూచించారు అందులో భాగంగా మండలంలోని గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 24 వరకు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డు పథకాలను నిజమైన లబ్ధిదారులకు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ గ్రామ పంచాయతీ కార్యాలయాలలో గ్రామ సభలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రాయికోడ్ మండల కేంద్రంలో ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయాలలో పకడ్బందీగా గ్రామసభలు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో వీరభద్రేశ్వర ఆలయ చైర్మన్ ప్రభాకర్ ( సతీష్ ) వైస్ చైర్మన్ భీమన్న బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విఠల్ మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ పంచాయతీ కార్యదర్శిశివశంకర్ తియ్య తుక్కప్ప ఫీల్డ్ అసిస్టెంట్ యాదప్ప మరియు తదితరులు పాల్గొన్నారు

## హామీలపై సర్కార్‌ను ప్రశ్నించండి

### కాంగ్రెస్ అన్యాయాలను నిలదీయండి...

#### మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 23 ప్రభుత్వ వెన్ను పోటు పై ప్రజల తిరుగు బాటు ఆరు గ్యారెంటీలకే గతి లేదు ఇక ఇళ్లు, రేషన్ కార్డులు ఇస్తామంటే నమ్మేదెవరు? గ్రామ సభల్లో ప్రజావ్యతిరేకతే కాంగ్రెస్ పతనానికి నాంది గ్రామసభల టెంట్లు స్థానిక ఎన్నికల స్టంట్లు హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రజల్లో తిరగలేరు నిజామాబాద్ జిల్లా ప్రజలంతా నిరసన గళమెత్తాలి ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై సర్కార్ ను ప్రశ్నించండి అని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ గ్రామసభల సాక్షిగా కాంగ్రెస్ అన్యాయా లను నిలదీయాలన్నారు. ప్రభుత్వ వెన్ను పోటు పై ప్రజల తిరుగు బాటు జరుగుతోందన్నారు. ఏడాది దాటినా ఆరు గ్యారెంటీలకే గతి లేదు. ఇక ఇళ్లు, రేషన్ కార్డులు ఇస్తామంటే నమ్మేదెవరు? అని జీవన్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డుల మంజూరు పేరుతో నిర్వహిస్తున్న గ్రామసభల్లో ప్రజల తిరుగుబాటు కాంగ్రెస్ ప్రజావ్యతిరేక పాలనకు నిలువెత్తు నిదర్శనమన్నారు. ఆరు గ్యారంటీలకే ఉప్పు పాతరేసి కొత్తగా ఈ డ్రామాలేమిటని ప్రజలు నిలదీస్తు న్నారన్నారు. ఎక్కడికక్కడ హామీల అమలుపై ఎమ్మెల్యేలను ప్రజలు నిలబెట్టి అడుగుతూ ఒరగబెట్టి కడుగుతున్నారు. ఆర్మూర్ లో ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి పై ఇళ్లు ఎప్పుడు కట్టిస్తావని మహిళలు తిరగబడ్డారని, భువనగిరి ఎమ్మెల్యే ను ఉరికిచ్చికొట్టారని ఆయన తెలిపారు. కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు ఇస్తామని నాగర్ కర్నూలు కాంగ్రెస్ ఎమ్మెల్యే అనడం కాంగ్రెస్ ప్రభుత్వ దుర్నీతికి నిదర్శనమని ఆయన విమర్శించారు.ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డుల సర్కస్ పీట్లు లోకల్ బాడీ ఓట్ల కోసం కాంగ్రెస్ పడుతున్న పాట్లు అని జీవన్ రెడ్డి మండిపడ్డారు.ఇది పీపుల్స్ సర్కార్ కాదు, గ్రాఫిక్స్ సర్కార్ అని ఆయన ధ్వజమెత్తారు. అబద్దాలు చెబుతూ అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారు.ఇచ్చిన మాటకు కట్టుబడకుండా ప్రజలకు నరకం చూపిస్తున్నారు. అమలుకాని ఆరు గ్యారెంటీలే కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి నాంది. గ్రామసభల టెంట్లు స్థానిక ఎన్నికల స్టంట్లు. ఇందిరమ్మ ఇళ్ళు ఎండమావిలో నీళ్లు. ఉత్తుత్తి రేషన్ కార్డ్ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎండ్ కార్డ్. స్థానిక సంస్థల ఎన్నికల్లో హీరో కావాలని ఇన్ని మోసాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ జీరో కాకతప్పదు అని ఆయన అన్నారు. గ్రామ సభల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి దేశం లోనే లేరని, మంత్రులు పత్తా లేకుండా పోయారని, ఎమ్మెల్యేలను గ్రామాలకు రానివ్వడం లేదని ఆయన చెప్పారు. హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రజల్లో తిరగలేరన్నారు. నిజామాబాద్ జిల్లా ప్రజలంతా ప్రభుత్వ మోసాలపై నిరసన గళమెత్తాలని జీవన్ రెడ్డి పిలుపు నిచ్చారు.

### పాఠశాల స్థాయిలోనే రహదారి

## భద్రత గూర్చిన అవగాహన పెంచుకోవాలి

### డాక్టర్ రామ్ధన్ ధర్మసాగర్ మండల విద్యాధికారి



ధర్మసాగర్ జనవరి 23 (తెలంగాణ పత్రిక): గురువారం హనుమకొండ జిల్లా పాలనాధికారి జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు ధర్మసాగర్ మండల స్థాయి లో రహదారి భద్రతపై పాఠశాల విద్యార్థులకు ధర్మసాగర్ మండల కేంద్రంలోని,జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు.ధర్మసాగర్ స్కూల్ కాంప్లెక్స్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సమావేశం లో ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి డాక్టర్ రామ్ధన్ మాట్లాడుతూ కాబోయే బాధ్యత గల పౌరులుగా విద్యార్థులంతా రహదారి భద్రత గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యమని రోడ్డు భద్రత అంటే కేవలం నియమాలు పాటించడమే కాదనీ ఇది రహదారులపై నడిచే అందరి ప్రజల భద్రతని అర్థం చేసుకోవాలని ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల కారణంగా వేలాది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారనీ దీనికి ముఖ్య కారణం సరియైన భద్రత మార్గదర్శకాలు అనుసరించకపోవడం వల్లే అన్నారు.సమావేశ అధ్యక్షులు ధర్మ ప్రకాష్ మాట్లాడుతూ రహదారి భద్రత ప్రతి ఒక్కరి సమిష్టి బాధ్యతనీ సురక్షితమైన బాధ్యతాయుతమైన పౌర సమాజ నిర్మాణంలో విద్యార్థులుగా నిర్మాణాత్మక పాత్ర పోషించాలని అన్నారు.రహదారి భద్రతపై జూనియర్ సీనియర్ విభాగంలో వ్యాసరచన వకృత్వం స్కిట్ మరియు క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీలలో ఉపాధ్యాయులు కవిత పద్మజ శ్రీనివాసరెడ్డి రామకృష్ణ లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.ఈ మండల స్థాయి పోటీలలో గెలుపొందిన విద్యార్థుల వివరాలు సంబంధిత టీచర్లకు అందజేయగా వారంతా 24 జనవరి రోజున ప్రభుత్వ బాలిక పాఠశాల లష్కర్ బజార్ హనుమకొండ యందు జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారని జ మండల విద్యాధికారి రామ్ ధన్ తెలియజేశారు.

## క్రీడలు శరీరక, మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

- ఘనంగా ప్రారంభమైన జిల్లా స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ గేమ్స్
- హాజరైన ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్సి రాజమౌళి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 23, (తెలంగాణ పత్రిక):ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, గజ్వేల్ లో జరుగుతున్న డిస్ట్రిక్ట్ లెవెల్ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2024 -25 గురువారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ (స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ) రవీంద్ర ఆధ్వర్యంలో ఈ పోటీలు ప్రారంభం అయ్యాయి. ఈ స్పోర్ట్స్ మీట్ లో దాదాపు 15 కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభోపన్యాసం చేశారు. వారితో పాటు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి గుప్తా, ఏఎంసి చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆంక్షారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారుక్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. క్రీడలతో శారీరక దారుఢ్యం పెరుగుతుందన్నారు. మొదటి రోజు అన్ని ఆటలు ప్రారంభం అయ్యాయి. ముఖ్యంగా బాలికల ఆటలు దాదాపు పూర్తయ్యాయి. శుక్రవారం ఆఖరి రోజున బాలురు, బాలికల ఆటలు ముగుస్తాయి. సాయంత్రం ముగింపు ఉత్సవం జరుగుతుంది. కార్యక్రమానికి విచ్చేసిన వారందరికీ కళాశాల ప్రిన్సిపల్ వెంకట కృష్ణారావు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊడెం శ్రీనివాస్ రెడ్డి, అజహార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసింది



సిద్దిపేట, జనవరి 23, (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రైతులను మోసం చేసిందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు గడిల బైరవరెడ్డి అన్నారు. గురువారం సిద్దిపేట పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని ఆంక్షలు పెట్టి పరిమితులు, పెట్టి సగం మంది రైతులకు మాఫీ చేసి మిగతా వారికి ఎగనామం పెట్టినాడన్నారు. రుణమాఫీ కానీ రైతుల బ్రతుకులు ఆగము చేసినాడని.. ప్రతిపక్షాలు మరియు రైతులు అల్లరి చేస్తే నవంబరు మాసంలో మూడు లక్షల రూపాయలు మూడు లక్షల రైతులకు మాఫీ లిస్టు ఇచ్చినారు కానీ ఇంతవరకు వారి ఖాతాలో డబ్బులు పడలేదన్నారు. రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతూ వేసారి పోయినారని... వానకాలం రైతు భరోసా ఇవ్వలేదు, ప్రస్తుత యాసంగి రైతు భరోసా ఇంతవరకు వేయలేదు.. అన్ని వాయిదాలు వేస్తూ సంక్రాంతికి ఇస్తానని మరలా జనవరి 26 తారీకు అంటున్నాడంటే పూటకో మాట మాట్లాడుతూ రైతులను మోసం చేస్తున్నట్టే అని అన్నారు. రైతులు అయోమయంలో పడుతున్నారని... ప్రస్తుతము గ్రామ సభలు పెట్టినా .. అన్ని సభలలో రైతులు గగ్గోలు పెడుతున్నారని అన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా అందరికీ వేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘాల సమాఖ్య పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరామ్ రెడ్డి, రాష్ట్ర సలహాదారులు పులి రంగారెడ్డి, జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, జిల్లా సలహాదార్ వంగా గాల్ రెడ్డి, సిద్దిపేట రూరల్ మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి, మిరుదొడ్డి మండల అధ్యక్షులు గుండం మల్లారెడ్డి, సిద్దిపేట మండల ప్రధాన కార్యదర్శి రామచంద్రరెడ్డి, సిద్దిపేట జిల్లా కార్యదర్శి మల్లయ్య, మమ్మద్ పాషా, గోత్రాల సంతోష్ పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం నేరడిగుంట గ్రామంలో జరిగిన గ్రామసభలో మంత్రి దామోదర రాజనర్సింహ కామెంట్స్...



తెలంగాణ దినపత్రిక ఆందోల్ నియోజకవర్గం జనవరి 23 రాబోయే 10 రోజుల్లో నేరేడుగుంట నుంచి ఇళ్ల నిర్మాణం ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణం శంకుస్థాపన గ్రామస్తులకు హామీ ఇవ్వడం జరిగింది చేపడతాం ప్రతి పేదవానికి ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోంది 1994లో మహిళల అభివృద్ధి కోసం ఐదెకరాల భూమిని కేటాయించను మహిళల కోసం కోళ్ల ఫోరం పెట్టు వల్ల అభివృద్ధి చెందే ఆలోచన చేశాం ఇప్పుడు ఆ ఐదు ఎకరాల భూమిని ఇందిరమ్మ ఇళ్ల ఏర్పాటుకు కేటాయిస్తున్న నేరేడు గుంటలో పేదలు ఎవరైతే ఉన్నారో వారికి ముందు ఇళ్లు కేటాయిస్తాం అబద్ధాలు వద్దు, అర్హత ఉన్న వారికి ఇళ్లు కేటాయిద్దాం ఇంకా రుణమాఫీ కావాల్సి ఉంది..ఆందోల్ నియోజకవర్గంలో అంతర్గత రోడ్లను ఏర్పాటు చేస్తాం రాబోయే 10 రోజుల్లో ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని ఆర్డీవో సర్వే చేయిస్తారు సర్వే చేసిన భూమిని నిరుపేదలకు ఇళ్లకు కేటాయిస్తారు వితంతు, వృద్ధాప్య, వికలాంగుల పించన్ ఇంకా రావాల్సిన వారికి ప్రభుత్వం అందిస్తాది ఇచ్చిన అన్ని హామీలు త్వరలో నెరవేరుస్తాం

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతాయి...

## -.అనిత రామచంద్రన్-పారదర్శకంగా సంక్షేమ పథకాల లబ్దిదారుల జాబితా-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి23::అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు భరోసా ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని రాష్ట్ర మహిళ ,శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ,నల్గొండ జిల్లా ప్రత్యేక అధికారి అనిత రామచంద్రన్ అన్నారు.ప్రజా పాలన గ్రామసభలలో భాగంగా గురువారం ఆమె నల్గొండ జిల్లా,చిట్యాల మండలం,పెద్దకాపర్తి లో నిర్వహించిన గ్రామసభకు హాజరయ్యారు.రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేద ప్రజలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించేందుకు ప్రజా పాలన గ్రామసభలను నిర్వహిస్తున్నదని తెలిపారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమిలేని నిరుపేద కూలీలు 2023- 24 లో ప్రతినెల 20 రోజులు పని చేసిన ఉంటే రెండు విడుతలుగా 6000 చొప్పున ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఇప్పటివరకు రేషన్ కార్డులు లేని వారికి ,అలాగే కార్డులలో ఎవరి పేరైనా చేర్చాల్సి వస్తే దరఖాస్తు చేసుకున్న, అర్హతను ప్రతి ఒక్కరికి ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఇప్పటివరకు ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోనట్లయితే గ్రామ సభలలో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, గతంలో దరఖాస్తు చేసుకున్నవారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు .ప్రజా పాలన ,మీసేవ, గ్రామసభల్లో ధరకాస్తూ చేసుకున్న వారందరికీ, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు వస్తాయని చెప్పారు.ఇందిరమ్మ ఇండ్ల లోభాగంగా గతంలో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ వస్తాయని, ఎవరైనా దరఖాస్తు చేసుకోనట్లయితే తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని ప్రభుత్వం గుర్తించిన అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందన్నారు.రైతు భరోసా కింద ఇండ్లు, ప్లాట్లు, రాళ్లు, రప్పలు, కొండలు ఉన్న భూములకి రాదని, సేద్యం చేసే వ్యవసాయ యోగ్యమైన భూమికి వస్తుందని ఇవన్నీ నిరంతర ప్రక్రియ అని, ఈ నెల 26 నుండి ఈ నాలుగు పథకాలను అందించడం జరుగుతుందని చెప్పారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, తదితర పథకాల కింద గ్రామ సభలలో చదువుతున్న జాబితా ఖరారు అయినది కాదని స్పష్టం చేశారు. ప్రజా పాలన, ప్రజావాణి, కులగనన ,గ్రామసభల ద్వారా వచ్చిన దరఖాస్తులను మాత్రమే చదవడం జరుగుతుందని చెప్పారు.ఇప్పటివరకు తెలంగాణ వ్యాప్తంగా ఏ ఒక్కరికి రేషన్ కార్డు కానీ ,ఇందిరమ్మ ఇండ్లు



గాని మంజూరు చేయలేదు అన్నారు.కాబట్టి ప్రజలు ఎవరు అపోహలకు గురికా వద్దన్నారు.రేషన్ కార్డులకు కూడా ఇది వరకే ఈ సేవ ,ప్రజా పాలన, మండలాల లో సమర్పించిన దరఖాస్తులు ,ప్రస్తుతం కొంతమంది గ్రామసభల్లో కూడా ఇస్తున్నారని వాటిని స్వీకరిస్తామని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. గ్రామసభలు అయిపోయిన తర్వాత కూడా వీటికి దరఖాస్తు చేసుకోవచ్చని, ఎంపిడిఓ కార్యాలయం లేదా మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తులు సమర్పించవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇండ్లలో భాగంగా స్థలం వేరే చోట ఉండి దరఖాస్తు దారువేరే చోట ఉన్నట్లయితే స్థలమున్నచోటికి దరఖాస్తు బదలాయింపు చేయడం జరుగుతుందని, ఈ పథకాలను నిరంతరం కొనసాగుతాయన్నారు. ఈనెల 21 నుండి 24 వరకు మాత్రమే గ్రామసభలు నిర్వహిస్తామని, ఇది చివరి అవకాశం కాదని వెల్లడించారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనాలను ప్రారంభించిన జుక్కల్ ఎమ్మెల్యే...



తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి: కామారెడ్డి జిల్లా గురువారం పిట్లం ప్రజాపాలన గ్రామసభలో జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు పాల్గొన్నారు పిట్లం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో గురువారం పాల్గొని ఆయన మాట్లాడారు. సంక్షేమ పథకాలలో ఈరోజు విడుదల చేసిన జాబితా తుది జాబితా కాదని అర్హులు నిరాశ పడకుండా మళ్లీ దరఖాస్తు చేసుకుంటే అధికారులు పరిశీలించి లబ్ధిదారులకు లబ్ధి చేకూరే విధంగా చర్యలు చేపడతారన్నారు. పిట్లం మండలకేంద్రంలో తోపాటు రాంపూర్, కరేగావ్, తిమ్మానగర్ గ్రామాల్లో పి ఎ సి ఎస్సి కార్యాలయ నూతన భవనాలు మరియు దుకాణ సముదాయాన్ని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి గారు,ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంట రమేష్ రెడ్డి గారు,మరియు పిఏసిఎస్ చైర్మన్,వైస్ చైర్మన్,డైరెక్టర్లు,స్థానిక మండల నాయకులు పాల్గొన్నారు.

## హర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు:- 21వ వార్డు అధ్యక్షులు అజ్మత్ అలీ



సిద్దిపేట, జనవరి23(తెలంగాణ పత్రిక):సిద్దిపేట మున్సిపల్ పరిధిలోనీ 21వ వార్డులో గురువారం ప్రజాపాలన వార్డు సభ నిర్వహించారు. సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పూజల హరికృష్ణ ఆదేశాల మేరకు వార్డు అధ్యక్షులు, ఎన్ఎస్ యుఐ జిల్లా ఉపాధ్యక్షులు అజ్మత్ అలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అజ్మత్ అలీ మాట్లాడుతూ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయన్నారు.అర్హులై ఉండి రేషన్ కార్డు జాబితాలో పేర్లు రాని వారి నుండి దరఖాస్తులు స్వీకరించామని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రజాపాలనలో తప్పకుండా న్యాయం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జి అఖిల్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు దిలీప్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు



బోయినిపెల్లి జనవరి 23 (తెలంగాణ పత్రిక) :బోయినపల్లి మండలం మనువాడ గ్రామంలో గురువారం రోజున గ్రామ సభ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలు కోసం ఎలాంటి అభ్యంతరాలు ఉన్న దరఖాస్తుల చేసుకోవచ్చు అని ఇది నిరంతర ప్రక్రియ అని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి మండల ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆత్మీయభరోసా రూ.12 వేలు అందరికివ్వాలి: సిపిఎం.

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 23: ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో ఇచ్చే రూ.12 వేలు భూమిలేని పేదలందరికివ్వాలని కోరుతూ.. ఎంపీ ఓ,గ్రామ స్పెషలాఫీసర్ హరి ప్రసాద్ కు సిపిఎం ఇనుగుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు అపుల వెంకన్న ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి గొడిషాల వెంకన్న మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలందరికి చెందాలన్నారు. వికలాంగులు,వృద్దులు,ఒంటరి మహిళలు తదితరులు పెన్షన్ల కోసం ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్నారని వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.అంతకుముందు ఈ మేరకు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు కావటి నరసయ్య,పేశెట్టి ఉప్పలయ్య,మల్లెపాక యాకయ్య ,ఎస్కే అమీర్, శేష బోయిన కుమార్, సోమారపు ఎల్లయ్య పాల్గొన్నారు.



## 32 వ్యాపార సముదాయాల కేటాయింపు పత్రాలను అందజేసిన ప్రభుత్వ సలహాదారు

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 23:కామారెడ్డి పట్టణంలోని డైలీ మార్కెట్లో సూర్యవంశ ఆరెకటికలకు వ్యాపార సముదాయాలను కేటాయించి వారికి 32 వ్యాపార సముదాయాల కేటాయింపు పత్రాలను గురువారం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ అందజేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలో గత 23 సంవత్సరాల క్రితం తాను మంత్రిగా ఉన్న సమయంలో నిర్మించిన మటన్ షాపులు నేటి వరకు వారికి కేటాయింపు చేలేదన్నారు. 23 సంవత్సరాల తర్వాత మళ్లీ నా దృష్టికి ఈ సమస్య వచ్చినప్పుడు వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి 32 మందికి దుకాణ కేటాయింపు పత్రాలు నా చేతులు మీదుగానే అందియడం చాలా ఆనందంగా ఉందన్నారు. వారి ఆమోద యోగ్యమైన సమస్యలన్నీ పరిష్కారానికి కృషి చేస్తాను అన్నారు. జనవరి 26న రైతు భరోసా తో పాటు కొత్త రేషన్ కార్డులు పేదలకు అందిస్తాయని అని పేర్కొన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూములకే రైతు భరోసా అందేలా చూడాలని అధికారులు ఆదేశించాం అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకాల అమల్లో గ్రామ సభ నిర్ణయాలే కీలకం అని చెప్పారు. గ్రామసభలో వచ్చిన అభ్యంతరాలను 10 రోజుల్లో అధికారులు నివృత్తి చేస్తారన్నారు. కొత్త రేషన్ కార్డులు ఇస్తున్న వేళ పాత రేషన్ కార్డులు తొలగిస్తారని వస్తున్న వార్తల్లో నిజం లేదని అన్నారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ



ఇళ్ల పంపిణీ అనేవి నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. తెలంగాణ రైతులకు రైతుభరోసా నిధుల విడుదల, అదే రోజున రైతు కూలీలకు అకౌంట్లోకి ఏకరాకు రూ.12 వేల చొప్పున పెట్టుబడి సాయన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. వ్యవసాయానికి యోగ్యమైన భూములకే, అది కూడా భూభారతిలో నమోదైన భూమికే రైతు భరోసా ఇస్తామని మార్గదర్శకాల్లో స్పష్టం చేసిందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువగానే అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డం ఇందుకు ఆ చంద్రశేఖర్ రెడ్డి, కౌన్సిలర్ కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## షబ్బీర్ అలీనీ కలిసిన ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యం



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 23.:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ నీ కామారెడ్డి పట్టణంలోని ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్య బృందం గురువారం హైదరాబాద్లో ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేసిరెడ్డి గురువేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నుండి తమ డిగ్రీ కళాశాలలకు ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న బోధన రుసుములను త్వరగా విడుదల చేయాలని కోరారు. దీనిపై షబ్బీర్ అలీ స్పందిస్తూ వీలైనంత త్వరలో పెండింగ్లో ఉన్న బోధన రుసుములను చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. డిగ్రీ కళాశాలల యాజమాన్య బృందం సభ్యులు కేసిరెడ్డి గురువేందర్ రెడ్డి షబ్బీర్ అలీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కే సి రెడ్డి గురవేందర్ రెడ్డి, బాలాజీ రావు, సత్యనారాయణ, విజయ్ గౌడ్, దత్తాత్రి, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి పునాదులు వేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్...



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 23: నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ అభివృద్ధిని మరింత వేగవంతం చేసేందుకు ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గారి ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో సీసీ రోడ్లు – బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. 7వ డివిజన్ న్యాల్కల్ రోడ్, 24వ డివిజన్ గాయత్రి నగర్, 26వ డివిజన్ పెద్ద బజారు, 48వ డివిజన్ కోటగల్లి గర్ల్స్ హై స్కూల్, 50వ డివిజన్ పెద్ద బజారు, 28వ డివిజన్ గాజుల్ పేట్ వంటి ముఖ్య ప్రాంతాల్లో ఈ పనులు ప్రారంభమయ్యాయి. అభివృద్ధి పనులపై కీలక వ్యాఖ్యలుఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ, 14వ ఫైనాన్స్ కమిషన్ ద్వారా ప్రతి డివిజన్కు ?10 లక్షలు నిధులు కేటాయించామని తెలిపారు. సీసీ రోడ్లు %ద% బీటీ రోడ్ల నిర్మాణంతో పాటు ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసి, నియోజకవర్గ అభివృద్ధి కోసం ?100 కోట్ల నిధుల విడుదలకు విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు. ప్రజల అవసరాలు నెరవేర్చడం, అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయడం నా ధ్యేయం," అని చెప్పారు. అభివృద్ధి కోసం నిరంతరం కృషి నగరంలో ఉన్న మౌలిక సదుపాయాలు, ప్రజల అవసరాల సాధన కోసం తాను నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే ధన్ పాల్ హామీ ఇచ్చారు. అభివృద్ధి పనుల్లో ప్రతి ఒక్కరి సహకారం కోరుతూ, ప్రజల అవసరాలను తక్షణం నెరవేర్చేందుకు అన్ని విధాల కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేయర్ నీతూ కిరణ్ , స్థానిక కార్పొరేటర్లు సక్కు పద్మ (7వ డివిజన్), ఇప్పకాయల సుమిత్ర, కిషోర్ (24వ డివిజన్), బంటు వైష్ణవి, రాము (26వ డివిజన్), బట్టు రాఘవేందర్ (50వ డివిజన్), చందుపట్ల వనిత, శ్రీనివాస్ (48వ డివిజన్), ఇల్లెందుల మమత, ప్రభాకర్ (28వ డివిజన్) సహా పలువురు నాయకులు, స్థానిక ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆర్థిక సహాయం అందజేత.



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జనవరి 23. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో.ఇటీవల అనారోగ్యం వలన కీర్తిశేషులు చిట్యాల ముత్యమ్మ పరమపదించినారు, వారి కుటుంబాన్ని గ్రామ శాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి పరామర్శించి. వారి కుటుంబానికి 10000 రూపాయలు గ్రామ శాఖ సమక్షంలో ఆర్థిక సహాయం అందజేసినారు. ఈ కార్యక్రమంలో జక్క నరసింహారెడ్డి, దేగల అంజయ్య,మాజీ ఉప సర్పంచ్ జక్కా రాజేందర్ రెడ్డి,పన్నాల మల్లారెడ్డి,వంగాల కుమార్,చిట్యాల నాగేష్,చిట్యాల నరసింహా,కందుల శ్రీను,చిట్యాల ముత్యమ్మ, రావి శ్రీనివాస్ రెడ్డి,పెద్దింటి అంజిరెడ్డి, చిట్యాల ఎల్లమ్మ, వీరపాక నరసింహా ,తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీకి ఘనంగా నివాళులు అర్పించిన గజ్వేల్ బీజేపీ నేతలు

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 23, (తెలంగాణ పత్రిక):భారత స్వాతంత్ర్య సమరవీరులలో అగ్రగణ్యుడు, అలుపెరుగని పోరాటంతో ఓటమి ఎరుగని వ్యక్తిత్వంతో, మాతృభూమి సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనేత నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి (పరాక్రమ దివస్) సందర్భంగా గజ్వేల్ పట్టణంలో గజ్వేల్ పట్టణ, మండల అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, పంజాల అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో గజ్వేల్ బీజేపీ సీనియర్ నాయకులు, గజ్వేల్ పట్టణ మండల బీజేపీ నాయకులు గురువారం నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నేతాజీ చేసిన సేవలను కొనియాడారు. బీజేపీ సీనియర్ నాయకులు యెల్లు రాంరెడ్డి, కుడిక్యాల రాములు, ఉప్పల మధుసూదన్, నత్తి శివకుమార్, చెప్యాల వెంకట్ రెడ్డి, దుబ్బకుంట నరేష్, సుమతి, పెంద్యాల శ్రీనివాస్, నాయిని సందీప్, కుంకుమ రాణి, మంతురి మమత, బాల్ అరవింద్, శ్రీనివాస్, గణపతి, వేణు, శివ ప్రసాద్, చందు తదితరులు పాల్గొన్నారు.



## పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి

### గజ్వేల్ ఏఎంసి డైరెక్టర్ వెల్దండ నరసింహారెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కూరాకుల రమేష్



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 23, (తెలంగాణ పత్రిక):పార్టీల కతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని, అర్హత కలిగిన ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని గజ్వేల్ ఏఎంసి డైరెక్టర్ వెల్దండ నరసింహారెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కూరాకుల రమేష్ లు పేర్కొన్నారు. గజ్వేల్ పట్టణంలోని ఆర్అండ్ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్ లో గురువారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలో వారు మాట్లాడారు. గత బిఆర్ఎస్ పదేండ్ల పరిపాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇచ్చిన పాపాన పోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామ సభలను ఏర్పాటు చేసి అర్హులను ఎంపిక చేస్తుంటే జీర్ణించుకోలేని బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ప్రజలు బిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మవద్దని, వారి ట్రాప్ లో పడి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం కావద్దని సూచించారు. మల్లన్న సాగర్ ముంపు గ్రామాల ప్రజలకు ఇందిరమ్మ ఆత్మీయ పథకాన్ని వర్తింపజేసేందుకు కలెక్టర్ ను కలిసి విజ్ఞప్తి చేస్తామని పేర్కొన్నారు.సీఎం వరకు ఈ విషయాన్ని తీసుకెళ్లి మల్లన్న సాగర్ ముంపు గ్రామాల ప్రజలకు న్యాయం చేసేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. స్పెషల్ ఆఫీసర్ శ్రీలక్ష్మి, సెక్రెటరీ శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ నర్సింహా రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కూరకుల రమేష్, రాజశేఖర్ రెడ్డి, నరేష్, ప్రమోద్, పరశురాములు, మాజీ పిఏసిఎస్ చైర్మన్ కరకుల మల్లేశం, గ్రామ పెద్దలు కిష్టారెడ్డి, పాపిరెడ్డి, రాజిరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

### పి ఆర్ సి అమలు చేయాలి

## తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్




నంగునూరు, జనవరి 23(తెలంగాణ పత్రిక):ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రావాల్సిన ఐదు డిఏలను వెంటనే విడుదల చేయాలని, పెండింగులో ఉన్న మెడికల్, జిపిఎఫ్ రుణాలు, పార్ట్ ఫైనల్ బకాయిలు వెంటనే విడుదల చేసి,జూలై 2023 నుండి రావాల్సిన పి ఆర్ సి ని వెంటనే అమలు చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు జి. తిరుపతి రెడ్డి డిమాండ్ చేశారు.సిద్దిపేట జిల్లా నంగునూర్ మండల శాఖ ఆధ్వర్యంలో సమస్యల సేకరణ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ముండ్రాయి, వెంకటాపూర్, నర్మెట్ట, అంక్షాపూర్, బద్దిపడగ, రాజగోపాల పేట, పాలమాకుల, గట్లమల్యాల తదితర పాఠశాలలను సందర్శించారు.నంగునూరు ఉన్నత పాఠశాలలో క్యాలెండర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగ, ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ అనంతరం రావాల్సిన డబ్బులు రాక మానసిక ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. మధ్యాహ్న భోజనం పథకానికి సంబంధించిన పెండింగ్ బిల్లులన్ని వెంటనే విడుదల చేయాలని కోరారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఎస్ జి.టీ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ ఎం ఎల్ సి ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఐక్య ఉద్యమాల ద్వారా సమస్యల పరిష్కారం కోసం టీపీటీఎఫ్ పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ సీనియర్ నాయకులు ఎస్. కనకయ్య , పొన్నమల రాములు, జిల్లా ఉపాధ్యక్షులు ఏ. సత్యనారాయణ, సుశీల, మల్లేశం,మండల శాఖ అధ్యక్షుడు పొన్న మల హరికృష్ణ, నాగయ్య, మహబూబ్ అలీ, నంగునూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి ఉపాధ్యాయులు దుబ్బుడు రవీందర్ రెడ్డి, గిరి తిరుపతి, ఏల రాజిరెడ్డి, కన్యాలాల్, గందె రాజమౌళి, రాజు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సుభాష్ చంద్రబోస్ పోరాటం నేటి యువతకు ఆదర్శం



నంగునూరు, జనవరి 23 (తెలంగాణ పత్రిక):భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ నేటి యువతరానికి ఆదర్శమని సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాధన పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఎండీ ఇమ్రాన్ అన్నారు. సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు నంగునూరు మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం నేతాజీ సుభాష్ చంద్రబోస్ చేసిన పోరాటం నేటి యువతకు ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపించి భారతీయుల్లో పోరాట స్ఫూర్తిని నింపిన యోధుడనీ, బ్రిటిష్ పాలనలో మగ్గిపోతున్న ప్రజలకు అండగా నిలిచి, బ్రిటిష్ వారిని గడగడలాడించిన భరతమాత ముద్దుబిడ్డ నేతాజీ అని కొనియాడారు. నిరంకుశ బ్రిటిష్ పాలకులను ఎదిరించేందుకు తనదైన పంథాలో పోరాడిన దేశభక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని పేర్కొన్నారు. స్వతంత్ర భారతావని కోసం ఆయన చేసిన పోరాటం చాలా గొప్పదని కీర్తించారు. దేశం కన్నా ఏదీ మిన్న కాదని, నేతాజీ స్ఫూర్తి ఎప్పటికీ అనుసరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బడే అశోక్, నవీన్, నాగుల గోపి, శ్రీధర్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

### తెలిసి తెలియని వయసులో

## ప్రేమ పెళ్లి అంటూ నమ్మి మోసపోవద్దు

**- జీవితానికి ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకుని విద్యను అభ్యసించాలి- సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి- గజ్వేల్ షీటీం ఏఎస్ఐ శ్రీరాములు**






గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 23, (తెలంగాణ పత్రిక): తెలిసి తెలియని వయసులో ప్రేమ పెళ్లి అంటూ నమ్మి మోసపోవద్దని, జీవితానికి ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని విద్యను అభ్యసించాలని, సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని గజ్వేల్ షీటీం ఏఎస్ఐ శ్రీరాములు పేర్కొన్నారు. శ్రద్ధ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ గజ్వేల్ విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి, అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మాటలు నమ్మవద్దని, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందను, మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, మహిళల భద్రత మా ముఖ్య బాధ్యతఅని అవగాహన కల్పించారు. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని, సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిదని, సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉందని, దానికి అలవాటు పడి బానిసలు కావద్దని, విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని, మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని, సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని అవగాహన కల్పిచారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ శ్రవణ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పీహెచ్ డీ సాధించిన చంద్రబాబు



సూర్యాపేట జనవరి 23,తెలంగాణ పత్రిక : ఉస్మానియా యూనివర్సిటీ లో బల్గూరి చంద్రబాబు పీహెచ్డీ సాధించినట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇన్వెస్టిగేటింగ్ పోలెన్ కాంపోజిషన్ ఇన్ ఎపీస్ హనీ శాంపిల్స్ ఫ్రమ్ నల్లగొండ డిస్ట్రిక్ట్ ఆఫ్ తెలంగాణ స్టేట్, ఇండియా అనే అంశం మీద డాక్టర్ ఛాయా పర్యవేక్షణలో సమర్పించిన సిద్ధాంత గ్రంథానికి పిహెచ్డి ప్రధానం చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం చంద్రబాబు సూర్యాపేట జిల్లా నాగారం మండలం పసునూరు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్గా పనిచేస్తున్నాడు. నల్లగొండ జిల్లా కనగల్ మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన ఆయన ప్రాథమిక, హై స్కూల్ విద్యను చండూరులోని గీతా విద్యాలయం లో, నల్లగొండ లోని నాగార్జున డిగ్రీ కళాశాలలో గ్రాడ్యుయేషన్ విద్యాభ్యాసం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రబాబును మిత్రులు గుర్రాల సోమయ్య గౌడ్, డాక్టర్ గుండ గాని రాజయ్య గౌడ్, గంగపురి వీరారెడ్డి, కుందమల్ల నాగరాజు తో పాటు పలువురు అభినందించారు.

### బడా రాంమందిరం ప్రాంతంలో ఆగ్ని ప్రమాదం...

## గడ్డి వాములకు మంటలు అంటుకుని ప్రమాదం...



నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి జనవరి 23:నిజామాబాద్ నగరంలోని గాజుల్ పేట్ లో గల బడా రాం మఠ్ ( బడా రాంమందిరం) ప్రాంతంలో అగ్నీ ప్రమాధం జరిగింది. స్థానికంగా మందిరంను అనుకుని ఉన్న ఆవులకు సంబందించిన ( గోశాల) లో మేత కోసం నిల్వ ఉంచిన గడ్డికి మంటలు అంటడంతో గురువారం మద్యహ్నం ఈ ప్రమాధం జరిగింది. ఈ సంధర్బంగా గడ్డి వాములు మంటలకు అహుతి అయ్యాయి.స్థానికంగా 30 నుంచి 40 ఆవుల మేత కోసం ఉంచిన గడ్డికి మంటలు అంటిన సమయంలో పశువులు అక్కడే ఉండటంతో స్థానికులు అప్రమత్తమై వాటిని వదిలేశారు. దానితో ఆవులకు ఎలాంటి ప్రమాధం జరుగలేదు. స్థానికులు వేంటనే ఆగ్నిమాపక శాఖకు సమాచారం ఇవ్వడంతో పైరింజన్ తో మంటలను అర్పివేశారు. అగ్నీ కీలలు విస్తరించి పైరింజన్ కు నీరు సరిపడ లేకపోవడంతో అక్కడే ఉన్న బోర్ ద్వార మంటలను ఆర్పివేసేందుకు స్థానికులు సహాయ సహకారాలు అందించారు. గత ఎడాధి కుడా ఓక్కసారి ఆగ్నీ ప్రమాధం జరిగింది. ఈ ప్రమాధం షార్ట్ సర్కుట్ ద్వార జరిగిందా లేక ఎవరైన పశుగ్రాసంకు నిప్పు పెట్టారా అని సిసిటివి పుటేజిలు పరిశీలిస్తున్నారు.

### వసంత పంచమి వేడుకలకు బాసర

## ఆలయంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలి

**-కలెక్టర్ అభిలాష అభినవ్**



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 23:- గురువారం సాయంత్రం కలెక్టరేట్లోని తన చాంబర్లో బాసర సరస్వతి ఆలయంలో వసంత పంచమి వేడుకల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వసంత పంచమి పండుగను పురస్కరించుకొని ఫిబ్రవరి 2, 3 వ తేదీల్లో బాసరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. భక్తుల రద్దీని అంచనా వేసి తగిన విధంగా క్యూలైన్లను, అదనపు అక్షరాభ్యాస మండపాలను ఏర్పాటు చేయాలన్నారు. క్యూలైన్లలో చిన్నపిల్లలు, వృద్ధులకు పాలు, పండ్లను అందించాలన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా త్రాగునీరు, బయోటాయిలెట్ లను ఏర్పాటు చేయాలన్నారు. దూర ప్రాంతం నుంచి వచ్చే భక్తులకు వసతి సౌకర్యాన్ని కల్పించాలన్నారు. నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలను కొనసాగిస్తూ పరిశుభ్రతను పాటించాలన్నారు. ఎక్కువ సంఖ్యలు చెత్తబుట్టలను ఏర్పాటు చేయాలని తెలిపారు. రెండు రోజులపాటు భక్తులకు నిరంతరం అన్నదానం ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు సరిపడినంత ప్రసాదాన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు. శిశువులకు పాలిచ్చేందుకు వీలుగా బేబీ ఫీడింగ్ గదులను ఏర్పాటు చేయాలన్నారు. ఆలయ పరిసరాలన్నీ సీసీ కెమెరాలు పర్యవేక్షణలో ఉంచాలన్నారు. ఆలయం సమీపంలో అంబులెన్స్, అగ్నిమాపక యంత్రాలని అందుబాటులో ఉంచి ఎటువంటి వాంఛనీయ ఘటనలు ఏర్పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, వైద్యులను, అత్యవసర మందుల్ని అందుబాటులో ఉంచాలన్నారు. హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. రైల్వే స్టేషన్, బస్టాండ్ ల నుండి భక్తులు ఆలయానికి సులువుగా చేరుకునే విధంగా రోడ్డు మార్గాన్ని తెలిపే విధంగా బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఆలయంలో ప్రవేశం, నిష్క్రమణ, త్రాగునీరు, మరుగుదొడ్ల వివరాలు తెలిపే విధంగా సూచన బోర్డులను ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేటు వాహనాల్లో పరిమితికి మించి భక్తులను రవాణా చేయనీయకుండా, అధిక చార్జీలు వసూలు చేయకుండా పోలీసు శాఖ సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. గోదావరి నది, సరస్వతి ఆ లయం దగ్గర పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గోదావరి ఘాట్ ప్రాంత ప్రదేశంలో నిరంతర పారిశుధ్యాన్ని కొనసాగించాలన్నారు. ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ ను చల్లాలని సూచించారు. గోదావరి నదిలో స్నానమాచరించి దుస్తులు మార్చుకునేం దుకు వీలుగా గదులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. గోదావరి నది వద్ద గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని తెలిపారు.ఈ సమావేశంలో బాసర దేవాలయ ఈవో నవీన్ కుమార్. అసిస్టెంట్ ఈవో సుదర్శన్, భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, మత్స్యశాఖ ఏడి రాజ నరసయ్య, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ ఎమ్మెల్యే కార్యాలయంలో హైదరబాద్ న్యాక్ బృందం ...



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 23ఆర్మూర్ ఎమ్మెల్యేపైడి రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో గల్ఫ్ లో ఉపాధి పొందాలి అనుకున్న వారికి శిక్షణ తరగతుల కోసం రిజిస్ట్రేషన్ న్యాక్ నమోదు ప్రక్రియ నిర్వహించింది న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ అన్వర్ మాట్లాడుతూ వివిధ విభాగాల్లో నాణ్యమైన శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్స్ ఇవ్వడం జరుగుతుందని దీని ద్వారా విదేశాలలో ఉపాధి పొందడానికి సులభంతరమవుతుందని శిక్షణలో భోజనం మరియు వసతి సౌకర్యం ఉంటుందని పని చేయాలని తపన ఉండాలి అని ఏజెంట్లు నమ్మి మోసపోకూడదని , ఇటీవల శిక్షణ పొందిన వారికి గ్రీస్ దేశంలో ఉపాధి కోసం టామ్ కమ్ ఈ నెల 25న నిజామాబాద్ లో ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు వివిధ విభాగాల్లో శిక్షణ పొందడానికి దరఖాస్తు కోసం సుమారు 500 మంది ఎమ్మెల్యే కార్యాలయానికి రావడం జరిగింది.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



సూర్యాపేట జనవరి 23,తెలంగాణ పత్రిక : నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలు జిల్లాలో కాసరాబాద్ క్రాస్ రోడ్డు లో గల అపూర్వ బధిరుల మరియు మానసిక రెసిడెన్సియల్ పాఠశాల లో గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ డి. మదనచారి ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ ఆఫీస్ సిఐ నరసింహరావు ముఖ్య అతిథిగా పాల్గొని సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సుభాష్ చంద్రబోస్ జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. అనంతరం 2025 సంవత్సర అపూర్వ బధిరుల పాఠశాల నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారుఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.సరిత, ఏం పార్వతి,డి సమత, కె నీరజ, యం. మంజుల, బి స్వరూప, ఏ హేమ లత, కె కాంతమ్మ, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

### జిహెచ్ఎంసీ అధికారుల చేతుల మీదుగా

## తెలంగాణ పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ..






రంగారెడ్డి జిల్లా,శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 23, (తెలంగాణ పత్రిక)శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ మోహన్ రెడ్డి మరియు ఏఎంసీ కృష్ణ చేతుల మీద 2025 నూతన సంవత్సరం తెలంగాణ పత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించటం జరిగింది ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మోహనరెడ్డి మాట్లాడుతూహొ సర్కిల్ పరిధిలో తెలంగాణ పత్రిక ప్రజల సమస్యలపై పోరాడుతు నిజం మా విజన్ అంటూనిర్భయంగా ప్రజా సమస్యలనీ రాస్తున్న పత్రిక ఇలాగే ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా ముందుకు వెళ్లాలని అన్నారు తెలంగాణ పత్రికహొ యాజమాన్యానికి సిబ్బందికి విలేకరులకు మరొక్కసారి శుభాకాంక్షలు తెలియ జేశారు మరియు ఎఎంసి కృష్ణ మాట్లాడుతూసమాజం లో జరుగుతున్న విషయాలను ప్రతిరోజు పత్రిక పరంగాహొ ప్రజల వద్దకు చేరవేస్తున్న పత్రిక తెలంగాణ పత్రికహొ అని అన్నారు తెలంగాణ పత్రిక విలేకరులకి శుభకాంక్షలు తెలిపారు..

### గ్రామసభలో గ్రామస్తుల ఆందోళన

## అర్హులకు సంక్షేమ పథకాలు అందడం లేదు



కొడిమ్యాల, జనవరి 23.తెలంగాణ పత్రిక. కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలో ప్రజాపాలన గ్రామసభలో తహసిల్దార్ రమేష్ గ్రామపంచాయతీ కార్యదర్శి అధ్యక్షతన గురువారం నాచుపల్లి గ్రామ ప్రజలు ప్రభుత్వం ప్రకటించిన ఆరు పథకాలలో ఏ ఒక్కటి అమలు చేయలేదు.మా గ్రామంలో సమస్యలు చాలా ఉన్నాయి గ్రామం ప్రజలు వర్షాకాలంలో గ్రామపంచాయతీ ఏదో ఒక విషయంపై వెళ్లాలంటే కార్యాలయం ముందు సమీప ఆవరణలో ఉన్న కల్వర్టు చిన్నగా ఉండడంతో కొద్దిగా పెద్ద వర్షాలు కురిసినప్పుడు వర్షపు నీరు పంచాయతీ కార్యాలయం లోకి రావడంతో పాటు ప్రధాన రహదారిపై నీళ్లు ప్రవహించడంతో గ్రామ్ ప్రజల రాకపోకలు ఇబ్బందిలతో నిలిచిపోతున్నాయని అధికారులు గ్రామ ప్రజల సమస్యలు తీర్చాలని వాగ్వాదం తో మాట్లాడగా సమాచారం తెలుసుకున్న మల్యాల సిఐ నీలం రవి స్థానిక ఎస్సై సందీప్ పోలీస్ బృందంతో వచ్చి గ్రామ సభలో మాట్లాడు తున్న ప్రజలను అదుపు చేసిన అనంతరం పోలీసుల భద్రతతో అధికారులు గ్రామసభ ముగించుకొని ప్రజలు అధికారులు అక్కడ నుండి వెళ్లిపోయారు.

## వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు పాలకమండలి ప్రమాణ స్వీకారం

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో.**

**ముఖ్య అతిధులు తుమ్మల నాగేశ్వర్ రావు.**

తెలంగాణ పత్రిక ఒలిగొండ మండలం జనవరి 23: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో. దేవీశ్రీ గార్డెన్స్ లో. వలిగొండ. రావన్నపేట మార్కెట్ కమిటీ చైర్మెన్ భూక్య బీమానాయక్,వైస్ చైర్మన్ మల్లారెడ్డి,మరియు డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,నకిరెకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ సందర్భంగా రైతులకు రైతు భరోసా, పంటకు ఒక ఎకరానికి 12 వేల రూపాయలు వేస్తున్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకే గ్రామ సభలు

## ప్రజా పాలన గ్రామ సభలో పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్య మురళి నాయక్



కేసముద్రం ప్రతినిధి, జనవరి 23( తెలంగాణ పత్రిక)కేసముద్రం మండలం పేనుగొండ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు,మరియు ఇందిరమ్మ ఇండ్ల పథకాలపై అధికారులు ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామ సభలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్నా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళీ నాయక్. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలు కోసం గ్రామ సభ నిర్వహించి అభ్యంతరాలు,దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని,లిస్టులో పేర్లు రాని వారు ఎవ్వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి ఒక్కరికీ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను అందింపజేస్తమని, కేసముద్రం మండల అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు,మరియు ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దన్నసరి పిఎసిఎస్ వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్ రావు, డిసిసి ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి,ప్రాంతీయ అథారిటీ సభ్యులు రావుల మురళి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న,మార్కెట్ డైరెక్టర్స్ ఎండీ అయూబ్ ఖాన్,కాకి విజయ, పిఎసిఎస్ డైరెక్టర్ ఐలయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు కట్టయ్య,వేముల శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ వెంకన్న, గ్రామ కమిటీ అధ్యక్షులు,అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి అవార్డ్ వచ్చినందుకు గాను శుభాకాంక్షలు తెలిపేందుకు డిఆర్డీఓ ను కలిసిన నాయకులు-అధికారులు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 23:-** గతంలో జాతీయస్థాయి పురస్కారాన్ని అందుకున్న డిఆర్డీఓ పిడి విజయలక్ష్మిని కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శివకుమార్, ఏపీఓ శిరీష కాంగ్రెస్ పార్టీ ముథోల్ అధ్యక్షులు రావుల గంగారెడ్డి మరియు వైస్ చైర్మన్ సాయిరామ్, సాయిరెడ్డి, ముథోల్ సోషల్ మీడియా కన్వీనర్ ఎస్.కె నాజిమ్ లు ఉన్నారు. గతంలో జాతీయ స్థాయి పురస్కారం అందుకున్న డిఆర్డిఓ పిడి విజయలక్ష్మి కి క్షణం తీరిక లేకుండా గ్రామ సభలలో పాల్గొంటూ అర్హులను గుర్తించే పనిలో ఉన్న కూడా సమయం వెచ్చించి మరి ఎంపీడీవో శివకుమార్, ఏపీవో శిరీష లు వారితో రాజకీయ నాయకులు సైతం చివరికి సోషల్ మీడియా కన్వీనర్లుగా కొనసాగుతున్న వ్యక్తి రావడం పట్ల జిల్లా అభివృద్ధి కోసం జిల్లా స్థాయి అధికారులు ఎంతలా కష్టపడుతున్నారో తెలుసుకుని ఉండి ఉంటారు కాబట్టి రాజకీయ నాయకులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులు సైతం వచ్చి శుభాకాంక్షలు తెలపడం ఒకింత ఆశ్చర్యానికి గురిచేసిందని చెప్పవచ్చు. ఏదేమైనా గ్రామసభలను పక్కనపెట్టి మరి ఎంపీడీవో శివకుమార్ ఏపీఓ శిరీష లు జిల్లా స్థాయి అధికారిని కలిసి శుభాకాంక్షలు తెలపడం పట్ల వారికి అధికారులు అంటే ఎంత గౌరవంతో కూడుకున్న ఇష్టమో ఈ చిత్రం చూస్తే తెలిసిపోతుంది.

# కంటు అరవింద్ పేరుతో చేగువేరా ఆటో యూనియన్ సభ్యులు అన్నదాన కార్యక్రమం



**సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 23**సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలో గురువారం కంటు అరవింద్ పేరుతో చేగువేరా ఆటో యూనియన్ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాలో ఒకడైన కంటు అరవింద్ ఆటో డ్రైవర్ గా జీవనం సాగిస్తూ అకాల మృతి చెందడం బాధాకరమని అరవింద్ మరణానికి చింతిస్తూ అతని గుర్తుగా పాతబస్టాండ్ ఆవరణలో అన్నదాన కార్యక్రమం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు శివ నాగరాజు, ఆశీర్వాదం, చందు, హనుమంతరావు, బిక్షం, బాలు, రాంబాబు, మధు, సత్య నారాయణ, కోటి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి




నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతి నిధి జనవరి 23: ఆర్మూర్ వాహనదారులు రోడ్డుభద్రత నిబంధనలు పాటించాలని ఎంవీఐ వివేకానంద రెడ్డి సూచించారు. రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ సీఐ సత్యనారాయణ గౌడ్, ట్రాఫిక్ సీఐ రమేష్, రోటరీ క్లబ్ అధ్యక్షుడు రజనీష్, ప్రధాన కార్యదర్శి ఆనంద్, రోటరీ క్లబ్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విశ్వ వికాస్ జూనియర్ కళాశాల క్రికెట్ జట్టు ఘన విజయం



తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో జడ్చర్ల పట్టణంలో అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ ) ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విశ్వ వికాస్ జూనియర్ కాలేజ్ జట్టు విశేష ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచింది. ఈ టోర్నమెంట్ విద్యార్థులలో క్రీడా స్ఫూర్తి, బౌద్ధిక మరియు శారీరక అభివృద్ధి కొరకు ప్రత్యేకంగా నిర్వహించబడింది. పట్టణంలోని వివిధ కళాశాలల నుండి అనేక జట్లు పాల్గొని ఉత్సాహంగా పోటీపడ్డాయి. ఫైనల్ మ్యాచ్‌లో విశ్వ వికాస్ జట్టు, ఐటీఐ కాలేజ్ జట్టు పై అద్భుత ప్రదర్శనతో 54 పరుగుల తేడాతో విజయం సాధిం చింది. ఏబీవీపీ ప్రతినిధులు మాట్లాడుతూ, ఈ పోటీలు విద్యార్థుల క్రీడా సామర్థ్యాలను వెలికితీయడంతో పాటు, వాటిని మెరుగుపరచే లక్ష్యంతో నిర్వహిం చామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పోటీలను నిర్వహించి యువతకు ప్రోత్సాహం అందిస్తామని పేర్కొన్నారు. విజేత జట్టును అభినందించిన విజయం సాధించిన విశ్వ వికాస్ జూనియర్ కాలేజ్ జట్టును కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, జానకిరాములు గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, ఐజాక్, ఉపన్యాసకులు శివశంకర్, రాజారెడ్డి, రాములు, రమేష్ తదితరులు అభినందనలు తెలియజేశారు.విశ్వ వికాస్ జట్టు తమ క్రీడా ప్రతిభను చాటుకుంది మరియు ఇది విద్యార్థులలో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

# దూర విద్యా విధానంలో ఓపెన్ ఎస్ఎస్‌సి మరియు ఇంటర్



Rc.No.1065/B1/TOSS/2024. Date : 23-01-2025

PRESS NOTE

**Final Opportunity for Admissions to TOSS SSC and Intermediate Courses 2024–25 under Tatkal.**

The Telangana Open School Society (TOSS) is hereby issuing a final admission notification for enrollment in SSC and Intermediate courses for the academic year 2024–25 under the Tatkal scheme, from **27-01-2025, to 29-01 2025**. The Interested applicants/AI coordinators should adhere to the following instructions :

తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో తెలంగాణ స్టేట్ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఓపెన్ ఎస్ఎస్‌సి మరియు ఇంటర్ కోర్సుల ప్రత్యేక ప్రవేశాలకు ఈనెల 27 నుండి 29 వరకు షాద్‌నగర్ లోని ఎయిడెడ్ జియాన్ హైస్కూల్లో ప్రవేశాలు పొందవచ్చని ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ జి. సుధాకర్ రెడ్డి తెలిపారు.చదువు మధ్యలో ఆగిపోయిన వారికి ఓపెన్ స్కూల్ వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక అవకాశాలు అందిస్తుంది. పదో తరగతి ప్రవేశం: 14 సంవత్సరాల వయస్సు పూర్తిచేసిన వారు.బర్త్ సర్టిఫికేట్, పాఠశాల రికార్డ్ సీట్ లేదా టీసీ ఆధారంగా అడ్మిషన్ పొందవచ్చు. ఇంటర్మీడియట్ ప్రవేశం: పదో తరగతి పాసైన వారు లేదా ఇంటర్ ఫెయిల్ అయిన వారు ఒకే సంవత్సరంలో ఇంటర్మీడియట్ పూర్తి చేయవచ్చు.ఇష్టమైన ఏ ఐదు సబ్జెక్టులు ఎంచుకోవచ్చు. పాఠ్యపుస్తకాలు ఉచితంగా అందజేయబడతాయి. ఫెయిల్ అయిన సబ్జెక్టులు పునరావృత పరీక్షల ద్వారా పూర్తి చేసే అవకాశం ఉంటుంది.మహిళలు, వృత్తి రంగంలో ఉన్నవారు, ఉద్యోగస్తులు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఈ పథకం గొప్ప అవకాశాన్ని అందిస్తుంది.ఐటీఐ, డిప్లమా, పాలిటెక్నిక్ చదువుతున్న విద్యార్థులు కూడా ఇంటర్మీడియట్ పూర్తి చేయవచ్చు.ఎంపీసీ, బైపీసీ, హెచ్ఈసీ, సీఈసీ కోర్సులు ఇంగ్లీష్ మరియు తెలుగు మాధ్యమాల్లో అందుబాటులో ఉన్నాయి. చిరునామా: ఎయిడెడ్ జియాన్ హైస్కూల్, విజ్ఞాన్ కాలేజ్ వెనుక, గాంధీ నగర్ కాలనీ, షాద్‌నగర్. సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 9966 55 3924.

# ప్రియ డీలక్స్ రోడ్డు అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో 50 వేల రూపాయలు సీసీటీవీ కెమెరాల ఏర్పాటు కు అందజేత



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 23.కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో, ప్రియా డీలక్స్ రోడ్డులో ఉన్న వర్తక, వాణిజ్య, వ్యాపార సముదాయాల వారితో ఆ ఏరియా లో ఉన్న వ్యాపార సముదాయాల యజమానులతో, సీసీటీవీ కెమెరాల ను ఏర్పాటు చేయుట కొరకై మీటింగ్ ను ఏర్పాటు చేయడం జరిగిందనీ పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ఏరియా కౌన్సిలర్ లు అయిన చాట్ల రాజేశ్వర్ , మోటూరి శ్రీకాంత్, ఇతర పెద్దలు పాల్గొని సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేయుటకు తమ వంతుగా కృషి చేస్తామని మాట ఇవ్వడం జరిగిందన్నారు. అంతేగాక ప్రియ డీలక్స్ రోడ్డు అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో 50 వేల రూపాయలు సీసీటీవీ కెమెరా ల ఏర్పాటు కొరకై ఇవ్వడం జరిగిందనీ, కౌన్సిలర్ లు ఇద్దరు చెరో 25 వేల రూపాయలు ఇచ్చుటకు ఒప్పుకోవడం జరిగిందన్నారు. ప్రజలు మీ మీ ఏరియాలలో ఖచ్చితంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, నేరాలను అదుపు చేయుటకు, నేరస్తులను పట్టుకొనుటకు పోలీసు వారికి సహకరించాలని కోరడం జరుగుతుందన్నారు.

# వైద్యుని మృత్తదేహం మెడికల్ కాలేజ్ కు దానం..





నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి జనవరి 23 వైద్యుని మృత్తదేహం మెడికల్ కాలేజ్ కు దానం ప్రముఖ సీనియర్ చర్మ వ్యాధుల నిపుణులు డాక్టర్.విద్యాసాగర్ మృత దేహాన్ని మెడికల్ కాలేజ్ దానం చేశారు.అకాలంగా మృతి చెందిన విద్యాసాగర్ మృత దేహాన్ని ఇండియన్ మెడికల్ అసోసియేషన్,ఆఫీసర్స్ క్లబ్ ల ఆధ్వర్యంలో డొనేట్ చేశారు.తన పార్థివ దేహాన్ని మెడికల్ కాలేజ్ కు డొనేట్ చేసి అయన సమాజంలో ఆదర్శప్రాయుడిగా నిలిచారని పలువురు వైద్యులు పేరుకొన్నారు.ఈ కార్యక్రమం లో ఐ.ఎం.ఏ ప్రెసిడెంట్ డాక్టర్.అజ్జా శ్రీనివాస్,ఐ ఎంఏ స్టేట్ మెయిన్ అడవైజర్ డాక్టర్.ఏలేటి రవీందర్ రెడ్డి,మెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్.తిరుపతి రావు,జీజీహెచ్ సూపరిండెంట్ డాక్టర్.శ్రీనివాస్,డాక్టర్లు కౌలయ్య,రాంచందర్,డీఎల్ ఎన్ స్వామి,సత్య నారాయణ అనుమల, సుభాష్,బేజురెడ్డి, నందకుమార్, ఆర్.శ్రీనివాస్, చంద్ర శేఖర్ రావు,ఆఫీసర్స్ క్లబ్ ప్రతినిధులు స్వామీదాస్, నాగనాథ్, క్లబ్ మేనేజర్ సురేష్ లు పాల్గొన్నారు.

# బోయిని పెల్లి మండలం లో కొనసాగుతున్న ప్రజా పాలన



తెలంగాణ పత్రిక. బోయినిపెల్లి మండలం. జనవరి 23.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన లో భాగంగాచే పట్టిన ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలు కోసం అధికారులు దరఖాస్తులు తీసుకుంటున్నారు. బోయినపల్లి మండలం కోరేం గ్రామంలో గురువారం గ్రామ సభ నిర్వహించిన సందర్భంగా బోయినపల్లి మండల అధికారులు, మరియు ప్రజా ప్రతినిధులు , గ్రామ ప్రజలతో,గ్రామపం చాయతీ కిట కిట లాడింది

# వసతిగృహాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి..



నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధిజనవరి 23 :సంక్షేమ వసతిగృహాల్లో విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత ప్రమాణాలు విస్మరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా స్పష్టం చేశారు. గురువారం ధర్మారంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల, పాఠశాలను గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. రాత్రివేళల్లో ప్రత్యేక తరగతులు, కళాశాల నిర్వహణపై ప్రిన్సిపాల్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా డీఐఈవో రవికుమార్, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చిన్నయ్య, అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు నర్సయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు పంపిణీ నిమిత్తం నోట్ పుస్తకాలను యోగితా రాణాకు అందజేశారు. కార్యక్రమంలో డీఈవో అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మొగిలిపాక గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ





తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జనవరి 23.యాదాద్రి భువన గిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని మొగిలిపాక గ్రామంలో. తెలం గాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమం ఎండివో జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలోనిర్వహించినారు. స్పెషల్ ఆఫీసర్ మీడియాతో మాట్లాడుతూ సజావుగా నిర్వహించినామని సంక్షేమ పథకాలకు దరఖాస్తులు చేసుకున్న పేర్లు చదవడం జరిగిందని. ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకునేవారు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మామిడి సత్తిరెడ్డి, గ్రామ శాఖఅధ్యక్షులు పబ్బు ఎల్లయ్య గౌడ్, జయసిం హారెడ్డి గ్రామ శాఖ కమిటీ సభ్యులు, దరఖాస్తు లబ్ధిదారులు ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మూడున్నరేళ్లయినా.. ముందడుగేదీ..?

ఖమ్మం,:ఖమ్మం నగరంలో ఐటీ హబ్-1 సత్ఫలితాలిస్తుండటంతో మరికొంతమందికి ఉపాధి కల్పించాలనే సంకల్పంతో చేపట్టిన ఐటీ హబ్-2 నిర్మాణ పనులు అతీగతీ లేకుండా పోతున్నాయి. రూ.36 కోట్ల అంచనా వ్యయంతో ఐటీ హబ్-2 నిర్మించాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. ఏడాదిలోపే దీన్ని అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యం నిర్దేశించింది. గుత్తేదారుల అలసత్వం, అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో ఐటీ హబ్-2 పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు తయారయ్యాయి. సాంకేతిక విద్యనభ్యసించిన వారికి స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జిల్లా కేంద్రాల్లో ఐటీ హబ్‌ల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ఖమ్మం నగరంలో సకల హంగుల తో ఐటీ హబ్-1 నిర్మించింది. 14ఐటీ కంపెనీలు కొలువుదీరటం తో వందలాది మందికి ఉపాధి అవకాశాలు దక్కాయి. మరికొందరికి ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో 2021లో అప్పటి ప్రభుత్వం ఖమ్మం నగరానికి ఐటీ హబ్-2ను మంజూరు చేసింది. 2021 ఏప్రిల్ 2న పనులు ప్రారంభించింది. 2022 ఏప్రిల్ నాటికి ఐటీ హబ్-2ను అందుబా టులోకి తీసుకురావాలని లక్ష్యం నిర్దేశించుకుంది. మూడున్నరేళ్లు దాటినా పిల్లర్ల దశలోనే పనులు ఉన్నాయి. ఖమ్మం జిల్లా కేంద్రంలో తెలంగాణ పారిశ్రామిక, మౌలిక వసతుల కల్పన సంస్థ (టీజీఐఐసీ) అధికారులు ఉన్నప్పటికీ.. వరంగల్ నుంచి వచ్చి పర్యవేక్షిస్తున్నారని ఇక్కడివారు చెబుతుం డటం గమనార్హం.

# ఇంధనం కొరత..! నీటి సరఫరా నిలిపివేత..?



కరీంనగర్ : వేకువజామున 3 గంటలకు మిషన్ భగీరథ నీటిశుద్ధి కేంద్రం వద్ద ఉన్న విద్యుత్తు నియంత్రికలో సాంకేతిక సమస్య ఏర్పడింది. మరమ్మతులు చేయడంలో ఆలస్యం జరగగా ఉదయం 7 గంటలకు విద్యుత్తు సరఫరా పునరుద్ధరించారు. నాలుగు గంటలపాటు కరెంటు లేకపోవడంతో పక్కనే ఉన్న జనరేటర్‌ను నడిపించాల్సి ఉండగా నడిపించలేదు. అయిదు గంటలు ఆలస్యంగా నీటి సరఫరా ప్రారంభించారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం మధ్యాహ్నం వరకు అదే నియంత్రికపై రెండుసార్లు సీటీబీటీ కాలిపోయింది. 12 గంటలపాటు విద్యుత్తు అంతరాయం కలగక నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో ఎగువ ప్రాంతంలోని అత్యధిక డివిజన్లకు నీటి సరఫరా నిలిపివేశారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో తాగునీటి సరఫరా అస్తవ్యస్తంగా మారింది. విద్యుత్తు సరఫరాలో సాంకేతిక సమస్యలు నీటి సరఫరాపై ప్రభావం పడుతుండటంతో నగరవాసులు అవస్థలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. దసరా, బతుకమ్మ పండగ తెల్లవారి నుంచే నీటికి కటకట ఏర్పడటం, తాగేందుకు నీళ్లు లేక డబ్బాలు పట్టుకొని రిజర్వాయర్ల వద్దకు పరుగులు తీస్తున్నారు. లోలెవల్ పరిధిలో పాత నీటిశుద్ధి కేంద్రం నుంచి నీటిని పంపిణీ చేస్తుండగా, హైలెవల్ జోన్‌కు మిషన్ భగీరథ శుద్ధి కేంద్రం నుంచి పంపింగ్ చేస్తున్నారు. నగరంలో విద్యుత్తు అంతరాయం తరచూ ఉంటుంది. పలు కారణాలతో గంటల కొద్ది నిలిపివేస్తుండగా ఆ సమయంలో నీటి సరఫరాలో ఇబ్బందులు రాకుండా అధికారులు రెండు ఫిల్టర్‌బెడ్లు, రెండు ప్రధాన రిజర్వాయర్ల దగ్గర జనరేటర్ల సౌకర్యాలు కల్పించారు. జ్యోతినగర్ రిజర్వాయర్ దగ్గర నిరంతర విద్యుత్తు సౌకర్యం కూడా ఉంది. జనరేటర్లు నడవాలంటే డీజిల్ తప్పనిసరిగా నిల్వ ఉంచుకోవాలి. కనీసం మూడు గంటలు నడిచేలా నిల్వ ఉంచుకోవాల్సిన ఉండగా ఈ మధ్య బిల్లుల భారంతో పట్టనట్లుగా ఉంటున్నారు. మిషన్ భగీరథలోని జనరేటర్ నడవాలంటే గంటకు 150-200 లీటర్ల డీజిల్ అవసరముంటుంది. అందులో ఎప్పటికి 200 లీటర్లు నిల్వ ఉంచాలి. సామర్థ్యం మేరకు డీజిల్ లేకపోవడంతో మంగళవారం వేకువజామున నడిపించకుండా వదిలేశారు. చివరకు ఉదయం 11.30 గంటలకు డ్రమ్ముల్లో తీసుకొచ్చి పోశారు. మిగతా ప్రాంతాల్లో ఇదే పరిస్థితి ఉంటుండటంతోనే తరచూ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, అధికారులు పట్టించుకోవడంలేదని పాలకవర్గ సభ్యులు ఆగ్రహిస్తున్నారు. తరచూ విద్యుత్తు సరఫరాకు అంతరాయం వస్తోందని, జనరేటర్ ద్వారా పంపింగ్ చేసేలా చర్యలు తీసుకుంటామని డీఈఈ లచ్చిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని ఎగువ ప్రాంతంలోని విద్యానగర్, రాంనగర్, అంబేద్కర్‌నగర్, రిజర్వాయర్ నుంచి నీటిని పంపింగ్ చేస్తున్నారు. రెండు రోజులుగా రిజర్వాయర్లకు సకాలంలో నీరు చేరకపోవడంతో పంపిణీ పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. నీటిశుద్ధి కేంద్రం నుంచి శుద్ధజలం రాకపోవడంతో వీధుల్లో సరఫరా సమయాలు మారిపోతున్నాయి. ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం మధ్యాహ్నం వరకు నిలిచిపోగా, వేకువజాము నుంచి అయిదు గంటలు ఆపేయడంతో దీని ప్రభావం డివిజన్ల నీటి పంపిణీపై పడింది. ఉదయం 10 గంటలకు నీటి సరఫరా చేయాల్సిన ప్రాంతాలకు సాయంత్రం 4.30 గంటలకు నల్లా నీరు ఇచ్చారు.

# జనవరి 25న ఛలో సిద్దిపేట

### - వేల గొంతులు లక్షల డప్పుల సన్నాహక మహా ప్రదర్శన- వేలాది డప్పులతో భారీ ర్యాలీ

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 23, (తెలంగాణ పత్రిక):ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో నిర్వహించబోయే వేల గొంతులు లక్ష డప్పుల మండే మాదిగల గుండెచప్పుడు కార్యక్రమానికి మద్దతుగా జనవరి 25 న సిద్దిపేట జిల్లా కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి బీజేఆర్ విగ్రహం వరకు వేలాది మందితో వేలాది డప్పులతో వేల గొంతులు లక్ష డప్పుల సిద్దిపేట, మెదక్ జిల్లాల సన్నాహక మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ముంద్రాతి మాదిగ పిలుపునిచ్చారు. గురువారం ఆయన గజ్వేల్ లో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ పాల్గొనున్నారని తెలిపారు. కావున కార్యక్రమానికి విజయవంతం చేయడానికి అన్ని గ్రామాల నుండి మాదిగ, ఉప కులాలు అలాగే ఎస్సీ వర్గీకరణ సమర్థించే ఎస్సీ, ఎస్టీ బీసీ ఓసి, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రతి గ్రామం నుండి వచ్చే ప్రతి ఒక్కరు డప్పు జబ్బకు వేసుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు



ముంద్రాతి కృష్ణ మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర నాయకుడు మైసరాముల మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఉబ్బని ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మని మహేష్, గజ్వేల్ నియోజకవర్గ కన్వీనర్ శనిగరి రమేష్, నాయకులు బొంది స్వామి, పోసాని పల్లి రాజు, చిన్నారాజు గారి కిషన్, నవీన్, ప్రసాద్, సంపత్, రవి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అందరివాడే, ఏ ఒక్క వర్గానికి చెందినవారు కాదు”
## కొందుర్గ్ మండలంలో “సంవిధాన్ గౌరవ్ అభియాన్” నిర్వహణ

తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో : బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమం కొందుర్గ్ మండలం చిన్న ఉమ్మెంతల్‌లో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి బీజేపీ ఎస్సీ మోర్చ మండలాధ్యక్షుడు కృష్ణ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యెంకనోళ్ల వెంకటేష్ హాజరయ్యారు. కార్యక్రమం ముఖ్యాంశాలు: బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందే బాబయ్య మాట్లాడుతూ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఏ ఒక్క వర్గానికి చెందినవారు కాదని, ఆయన అందరి వాడని స్పష్టం చేశారు. అంబేద్కర్ గారి రాజ్యాంగ రచన ద్వారా ప్రతీ భారతీయుడు ప్రయోజనాలు పొందుతున్నారని, బీజేపీ ప్రభుత్వం ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తుందని తెలిపారు. దేశానికి నరేంద్ర మోదీ ప్రధాని అయిన తరువాత బడుగు, బలహీన వర్గాల జీవన విధానం మార్పు చెందిందని, కాంగ్రెస్ పార్టీ గతంలో దళితులను ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకుందని విమర్శించారు. యెంకనోళ్ల వెంకటేష్ వ్యాఖ్యలు: కాంగ్రెస్ పార్టీనే డాక్టర్ అంబేద్కర్ గారిని అడుగడునా అవమానం చేసిందని పేర్కొన్నారు. అంబేద్కర్ గారికి రాజ్యాంగ ముసాయిదా కమిటీలో చోటు కల్పించకుండా ప్రయత్నించడమే కాకుండా, పార్లమెంట్‌కు ఎన్నికలు నెగ్గకుండా అడ్డుకున్నట్లు ఆరోపించారు. అంబేద్కర్ చనిపోయిన తరువాత డిల్లీలో ఆయనకు స్మారక స్థూపం ఏర్పాటుకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుపడిందని విమర్శలు గుప్పించారు. బీజేపీ చర్యలు: బీజేపీ ప్రభుత్వ హయంలో పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో అంబేద్కర్ గారి చిత్రాన్ని ఏర్పాటు చేయడం, ఆయనకు భారత రత్న గౌరవాన్ని అందించడం, డిల్లీలోని



నివాసాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం వంటి ఘనతలను గుర్తుచేశారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం అంబేద్కర్ గారి ఐదు ముఖ్యమైన ప్రదేశాలను పంచతీర్థాలుగా అభివృద్ధి చేసి, ఆయన ఆశయాలను గౌరవించినట్లు పేర్కొన్నారు. అందరినీ ఆకర్షించిన హాజరు: ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు విట్యాల నరసింహ, మాజీ మండల అధ్యక్షులు బోయ శంకర్, ఫరూఖ్ నగర్ ఎస్సీ మోర్చ అధ్యక్షుడు సంగెం శ్రీకాంత్, షాద్‌నగర్ మున్సిపల్ ఎస్సీ మోర్చ అధ్యక్షుడు గంగాపురం సురేష్ తదితరులు పాల్గొన్నారు. ముఖ్య సందేశం: బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తూ, అంబేద్కర్ గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో బీజేపీ కృషిని హైలైట్ చేశారు. అంబేద్కర్ గారి ఆశయాలను ప్రతి ఒక్కరికి చేరువ చేసే సంకల్పాన్ని వ్యక్తం చేశారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు
# చట్ట రిత్యా నేరం కఠిన చర్యలు తప్పవు

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి-ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు జరిగేలా చూడాలి



తెలంగాణ పత్రిక,వేములపల్లి జనవరి 23:ప్రభుత్వ,ప్రైవేట్ ఆస్పత్రులలో లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా, వేములపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సిబ్బంది హాజరు రిజిస్టర్ ను, అవుట్ పేషెంట్లు, ఇన్ పేషెంట్లు రిజిస్టర్ లను, డెలివరీల రిజిస్టర్ను తనిఖీ చేశారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు జరిగేలా చూడాలని, అలాగే ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది సకాలంలో విధులకు హాజరుకావాలని, లేనట్లయితే చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు .ప్రతిరోజు ఎంత మంది రోగులు ఆసుపత్రికి వస్తున్నది? ఎలాంటి జబ్బులతో వస్తున్నది? ఆమె అడిగి తెలుసుకున్నారు. అంతేగాక ఆసుపత్రిలోని సౌకర్యాలను పరిశీలించిన అనంతరం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారితో మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులులో లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, ఆసుపత్రులను సీజ్ చేస్తామని, అంతేగాక అలా చేసిన వారిని చట్ట ప్రకారం శిక్షించడం జరుగుతుందని హెచ్చరించారు ఆస్పత్రికి వచ్చే రోగులకు అన్ని రకాల సౌకర్యాలు అందించాలని ,ముఖ్యంగా ప్రసవాలకు సంబంధించి హైరిస్కు కేసులను జాగ్రత్తగా చూడాలని,అవసరమైన కష్ట సమయంలో మాత్రమే ఏరియా ఆసుపత్రికి పంపించాలని ,అవసరం లేకున్నా పంపించకూడదని తెలిపారు. వారి వెంట మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు మండల అధికారులు వైద్య సిబ్బంది ఉన్నారు.

## గ్రామ సభల్లో అధికారుల నిలదీత



నంగునూరు, జనవరి 23 (తెలంగాణ పత్రిక):ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామ సభలో అధికారుల పని తీరుపై గ్రామస్తులు విరుచుకుపడ్డారు. ప్రజా పాలన గ్రామసభల కార్యక్రమంలో భాగంగా గురువారం నంగునూరు మండలం నర్మెట్ట, అప్పలాయ చెరువు, నాగరాజు పల్లి, అక్కనపల్లి, దర్గపల్లి, జేపి తాండా, నాగరాజుపల్లి గ్రామాల్లో ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో అర్హులకు అన్యాయం జరుగుతోందని వాపోయారు. కొంత మందికి మాత్రమే పథకాలు వర్తింప జేసి అర్హులైన వారిని విస్మరించడం పట్ల వివిధ గ్రామాల్లో ఆందోళన చేశారు. మండలంలోని అప్పలాయ చెరువు గ్రామంలో ఇందిరమ్మ కమిటీ చెప్పినట్లు అధికారులు పనిచేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. మార్పు రావాలి అంటే ప్రభుత్వ పాలన వల్ల ప్రజల ఆర్థిక పరిస్థితిలో మార్పు రావాలి, వారు అభివృద్ధి చెందేలా ఉండాలి తప్ప కేవలం గొప్పలు చెప్పుకోడానికి కాదన్నారు. గ్రామాల్లో అధికారులు సర్వేలు విచారణలు చేపట్టి అర్హులైన లబ్ధిదారులను గుర్తించకపోవడం ఎంతవరకు సమంజసం అని ఆయా గ్రామాల ప్రజలు అధికారులపై విరుచుకుపడ్డారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని వివిధ గ్రామాల ప్రజల ఆరోపించారు. నర్మెట గ్రామంలో బీఆర్ఎస్, బీజేపి వర్సెస్ కాంగ్రెస్ నాయకుల మధ్య ఫ్లెక్సీ వార్ జరిగింది. ప్రజాపాలన గ్రామ సభలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో స్థానిక ఎంపి, ఎమ్మెల్యేల ఫోటోలు ఎందుకు వేయలేదని అధికారులను నిలదీశారు.

## పౌష్టికాహార లోపంలేని సమాజాన్ని నిర్మిద్దాం:జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 23:పిల్లల్లో పౌష్టికాహారం లోపం లేని సమాజాన్ని నిర్మించాలి కలెక్టర్ ఇలా త్రిపాఠి. గురువారం చిట్యాల లోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు,చిన్నపిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం నాణ్యతతో కూడిన పౌష్టికాహారాన్ని అందించాలి తల్లి బిడ్డల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు అనంతరం పిల్లలకు అక్షరాలు నేర్పించారు ప్రతి చిన్నారి వయసుకు తగ్గ బరువు ఎత్తు ఉండేలా పోస్ట్ ఉదాహరణ అందించాలి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్, తదితర అధికారులు అంగన్వాడి సిబ్బంది ఉన్నారు.



## గణతంత్ర వేడుకలకోసం విద్యార్థులకి ఆటల పోటీలు
## ఆటలు పోటీ కోసమే కాదు వారి ఆరోగ్యం-ఆత్మస్థైర్యాన్ని నింపడానికి





నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 23:- గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోన్ మండలంలోని సిద్దులకుంట గ్రామ ఉన్నత పాఠశాలలో ఉప ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర రావు ఆటల పోటీలు ప్రారంభించారు. కబడ్డీ, ఖోఖో, క్రికెట్, బాలికలకు ముగ్గులు, తాడాట మొదలైనవి ఉంటాయని శరీర ధారుఢ్యానికి ఆటలు చాలా అవసరమని ఉపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో ఉప ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర రావు ఉపాధ్యాయులు కడారి దశరథ్, భూమా రెడ్డి, తగల పెల్లి నరేందర్, ముర్తుజాఖాన్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం హామీలు అమలు
# చేయకుండా కాలయాపన చేస్తుంది

### - అర్హులైన వారు దరఖాస్తు చేసుకునేందుకు దరఖాస్తు ఫారాలు కూడా లేవు-వార్డు సమావేశాలతో ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్న ప్రభుత్వం-6వ వార్డు సభలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ నిమ్మల స్రవంతి

సూర్యాపేట జనవరి 23,తెలంగాణ పత్రిక జనవరి 23 :ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో ఏ ఒక్క హామీని కూడా సరిగా అమలు చేయకుండా సర్వేలు సమావేశాల పేరుతో కాలయాపన చేస్తుందని జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ నిమ్మల స్రవంతి అన్నారు. గురువారం పట్టణంలోని 26వ వార్డు స్థానిక కౌన్సిలర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారిని ఎంపిక చేసేందుకు నిర్వహించిన వార్డు సభ కు కౌన్సిలర్ నిమ్మల స్రవంతితో పాల్గొని కలిసి మాట్లాడారు. ప్రజాపాలనలో చాలామంది అర్హులు దరఖాస్తు చేసుకున్నరని వారి పేర్లు జాబితాలో లేవన్నారు. జాబితాలో లేనివారు మరల దరఖాస్తులు చేసుకునేందుకు దరఖాస్తు ఫారాలు కూడా అందుబాటులో లేవని అన్నారు. కొంతమంది ప్రజలు దరఖాస్తు ఫారాలు సంపాదించి దరఖాస్తు చేసుకుంటే వారికి రిసిప్ట్ ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు కల్పిస్తామంటూ ఏ ఒక్కటి అమలు చేయకుండా సర్వేలు



సమావేశాలు పెడుతూ ప్రజలను ఆందోళనకు గురిచేయడం సరికాదు అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు నల్లపాటి అప్పారావు,ఉపేందర్, రమా, వెంకటేష్, నాగరాజు, శ్రీను, కృష్ణవేణి,మున్సిపల్ వార్డు అధికారులు ఆర్పీలు అంగన్వాడి కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## బోయినిపల్లి మండలం లో కొనసాగుతున్న ప్రజా పాలన



బోయినిపల్లి,జనవరి23,(తెలంగాణ పత్రిక )తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన లో భాగంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలు కోసం అధికారులు దరఖాస్తులు తీసుకుంటున్నారు. బోయినపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో గురువారం గ్రామ సభ నిర్వహించిన బోయినపల్లి మండల అధికారులు, మరియు ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలతో,గ్రామపంచాయతీ కిట కిట లాడింది.

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతరావు, మదన్ రెడ్డి

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం జనవరి 23 తెలంగాణ పత్రిక:వెల్దుర్తి మండలం మంగల్పర్తి గ్రామంలో ఇటీవల మృతి చెందిన మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు కుటుంబాన్ని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ నర్సాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి పరామర్శించారు శ్రీనివాసరావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు కాంగ్రెస్ పార్టీ శ్రీనివాసరావు కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారుజిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, శ్రీధర్ గుప్తా, మాజీ సర్పంచ్ రామకృష్ణారావు, గణేష్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# పేదల సంక్షేమమే ఏ జెండాగా ప్రజా ప్రభుత్వం

సూర్యాపేట జనవరి 23,తెలంగాణ పత్రిక : రాష్ట్రంలోని పేదల సంక్షేమమే ఏ జెండాగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని ఆకుల కవిత లవకుశ, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోడి శివ యాదవ్,యాట వెంకన్న, కోల నాగరాజు అన్నారు. గురువారం 25వ వార్డు ప్రజా పాలన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం లో పేదలకు న్యాయం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇంట్లో తప్పకుండా వస్తాయా అని అన్నారు. ఎవరైతే ప్రజా పాలనలో అసలు పెట్టుకోలేదు వారు ఇప్పుడు పెట్టుకుంటే అధికారులు వచ్చి ఎంక్వయిరీ చేసి అర్హులకు ప్రభుత్వ ఇచ్చే ప్రతి పథకం అందుతుందని తెలిపారు. ప్రజా పాలన ప్రజల వద్దకే పాలన కాబట్టి ఎవరు కూడా అధైర్యపడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గుంటి సైదులు ముదిరాజ్, గోంద్ర హరీష్, మోర శబరి, చందన బోయిన వెంకటేష్, పెండ్యాల మనీ, పవన్, మహేష్, శ్రీనివాస్ చారి, మల్సూర్, సుధీర్, శ్రీకాంత్, వెంకట లక్ష్మమ్మ, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుద్యోగుల సౌకర్యార్థం గ్రంథాలయంలో మద్యాహ్న భోజన ఏర్పాటు

### - పేట గ్రంథాలయంలో రూ 5 భోజనం ప్రారంభించిన చైర్మన్ వంగవీటి రామారావు

సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 23 సూర్యాపేట గ్రంథాలయంలో ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగుల సౌకర్యార్థమే జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో హరేకృష్ణ మూమెంట్ చారిటబుల్ పౌండేషన్ సహకారంతో అన్న పూర్ణ రూ 5 మధ్యాహ్నం బోజనాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా గ్రంథాలయ సంస్త చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో రూ 5తో అందించనున్న మద్యాహ్న భోజనాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఉద్యోగాలకు సన్నద్దమవుతున్న నిరుద్యోగుల సమయం వృదా కాకుండా ఉండేందుకు మద్యాహ్న భోజనాన్ని గ్రంథాలయంలో తక్కువ ధరలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బాగా చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించి జిల్లాకు మంచి పేరు తేవాలని



ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా గ్రంథాలయ కార్యదర్శి బాలమ్మ, శ్రావన్ కుమార్, లైబ్రేరియన్లు శ్యాంసుందర్ రెడ్డి, కె. విజయబాస్కర్, సృజన, హరేకృష్ణ మూమెంట్ చారిటబుల్ ఫౌండేషన్ నిర్వాహకులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.